


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

30-3-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 57 పేజీలు: 16 వెల: 8.00


డబ్బు ప్యాకెట్ కేసు.. మాజీ జడ్జి నిర్దోషి

ప్రధాని మోడీ ఒక గొప్ప నేత: ట్రంప్

5లో



## శుభాకాంక్షలు

శ్రీవిశ్వావసు ఉగాది సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు

-డా.గిరీష్ కుమార్ సంఘీ

'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

ఆదివారం అనుబంధం బదులుగా నేటి సంచికతో శ్రీవిశ్వావసు పంచాంగం అందుకోండి.

-సర్క్యులేషన్ మేనేజర్




# సంక్షోభాలెదురైనా..ముందుకే

43యేళ్లుగా వెనుకడుగు వేయని పార్టీ టిడిపి

రైతన్నలవెన్నంటి ఉండడమే లక్ష్యం

బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం తెచ్చిన జెండా

రాష్ట్ర అభివృద్ధిపై రాజీపడం

పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో సీఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:**తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్నో సంక్షోభాలు ఎదురైనా ఎన్నడూ వెన్నుచూపలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 43 ఏళ్లుగా సంక్షోభాలను అవకాశాలుగా మార్చుకుంటూ ముందుకు సాగుతోందని చెప్పారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాల్లో పాల్గొన్న చంద్రబాబు పసుపు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం పుట్టిన జెండా అని అన్నారు. తెలుగు వారిని అభివృద్ధి పథాన నడిపించిందన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటిన, తెలుగు వారికి ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఇచ్చిందన్నారు. పార్టీనే ప్రాణంగా బతికే పసుపు సైన్యానికి పాదాభివందనం చేస్తున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. 43 ఏళ్లుగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న పార్టీ మన తెలుగుదేశం పార్టీ అని అన్నారు. అన్న నందమూరి తారకరామారావు దివ్య ఆశీస్సులతో సంచలనంగా ఆవిర్భవించిన తెలుగుదేశం దేదీప్యమానంగా వెలుగుతున్నదంటే అందుకు కారణం కార్యకర్తల తిరుగులేని పోరాటం, నిబద్ధత, త్యాగగుణమని అన్నారు. పీకపై కత్తిపెట్టినా`జై తెలుగుదేశం' నినాదం తప్ప వేరే మాట వినిపించని గొంతుక ఉండే కార్యకర్తలు ఉన్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశమని కొనియాడారు. పేదల సంక్షేమానికి నాంది పలికిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడిన చంద్రబాబు తెలుగువారు ఉన్నంతవరకు పార్టీ ఉంటుందని ఉద్ఘాటించారు.

**వాళ్లంతా కాలగర్భంలో కలిసిపోయారు:** తెలుగుదేశం వారసత్వాన్ని భావితరాలకు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. తెలుగువారు ఉన్నంతవరకూ టీడీపీ శాశ్వతంగా ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీకి మనమంతా వారసులమే కానీ పెత్తందారులం కాదన్నారు. టీడీపీని లేకుండా చేస్తామన్న వాళ్లు కాలగర్భంలో కలిసిపోయారని అన్నారు. కార్యకర్తలు కేవలం కాగితాలు ఇస్తే పదవులు రావని, క్షేత్రస్థాయిలో పని చేయాల్సిందేనని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పార్టీకి మనమంతా వారసులమే కానీ పెత్తందారులం కాదన్నారు. పార్టీనే ప్రాణంగా బతికే పసుపు సైన్యానికి సీఎం చంద్రబాబు పాదాభివందనం తెలిపారు. పశంసించారు. భావితరాల భవిష్యత్తుకు అండగా నిలిచే పాలసీలు తెచ్చిన జెండా మన పసుపు జెండా అని చంద్రబాబు తెలిపారు. ప్రతీ కులానికి న్యాయం చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమేనని తెలుగుదేశం అధినేత చంద్రబాబు స్పష్టంచేశారు. రాజకీయాల్లో ఎప్పుడూ లేని సంస్కృతి గత 5 ఏళ్లలో చూశామన్నారు. ఆస్తుల విధ్వంసం జరిగినా, రాజకీయ హత్యలు చేసినా, ఆర్థిక మూలాలు దెబ్బతీసినా కార్యకర్తలు ధైర్యంగా ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. మంచికి మంచిగా ఉండే మనం, తప్పు చేసి తప్పించుకోవాలనుకునే వారిని మాత్రం ఉపేక్షించమని చంద్రబాబు హెచ్చరించారు. చెడును శిక్షించకపోతే మంచిని కాపాడలేమని అన్నారు. కార్యకర్తలు హుషారుగా ఉంటే తెలుగుదేశం పార్టీకి తిరుగేలేదని తెలిపారు. కార్యకర్తల్లో హుషారు తగ్గినప్పుడే విపక్షం పుంజుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రతీ తెలుగుదేశం కార్యకర్తకు తప్పనిసరిగా గుర్తింపు ఇస్తామన్నారు. ప్రజల చుట్టూ తిరిగే కార్యకర్తలకు, >>2



శనివారం మంగళగిరిలో టిడిపి ఆవిర్భావ సభనుంచి అభివాదం చేస్తున్న చంద్రబాబు

# మండుతున్న ఎండలు

## 35 మండలాల్లో తీవ్ర వడగాల్పులు

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ఎండలు మండుతున్నాయి. శనివారం ఏపీ వ్యాప్తంగా 35 మండలాల్లో తీవ్రస్థాయి వడగాల్పులు, 233 చోట్ల వడగాలులు వీచాయని రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ తెలిపింది. శ్రీకాకుళం జిల్లాలో 6 మండలాలు, విజయనగరం9, పార్వతీపురం మన్యం 12, అల్లూరి సీతరామరాజు3, కాకినాడ3, తూర్పుగోదావరిలో2 మండలాల్లో తీవ్ర వడగాలులు వీచినట్లుపేర్కొంది. శ్రీకాకుళం జిల్లాలో 19, విజయనగరం16, పార్వతీపురం మన్యం2, అల్లూరి సీతారామరాజు8, విశాఖపట్నం3, అనకాపల్లి16, కాకినాడ15, కోనసీమ12, తూర్పుగోదావరి 17, పశ్చిమగోదావరి10, ఏలూరు17, కృష్ణా 15, ఎన్టీఆర్12, గుంటూరు17, బాపట్ల8, పల్నాడు24, ప్రకాశం9, నెల్లూరు1, తిరుపతి2 మండలాల్లో మొత్తంగా 223 మండలాల్లో హీట్ వేవ్స్ వీస్తాయని వివరించింది. ఇక ఆదివారం నాడు 85 మండలాల్లో హీట్ వేవ్స్ ప్రభావం >>2

# మృతులు 1700 పైనే..

మయన్మార్‌లో మళ్లీ కంపించిన భూమి

శిథిలమైన పలు అంతస్తుల భవనాలు, బీటలు వారిన రోడ్లు

కొనసాగుతున్న సహాయక చర్యలు



మయన్మార్‌లో శిథిలాలను తొలగిస్తున్న దృశ్యం

**బ్యాంకాక్, మార్చి 29:** రెండుదేశాలను అతలాకుతలంచేసిన భూకంపాలు మరోసారి మైన్మార్‌లోప్రకంపనలు సంభవించాయి. ఈ పెను విపత్తులోమృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతూ పోతోంది. రెండుదేశాల్లోను మృతుల సంఖ్య 1700 దాటేసింది. ఒక్కమైన్మార్‌లోనే 1002 మంది మరణించి ఉంటారని జుంటా మిలిటరీ అధికారులు చెపుతున్నారు. మరో 3400 మంది గాయపడ్డారని చెపుతున్నారు. బ్యాంకాక్‌లో పదిమంది మరణించగా ఓ భారీ భవంతికూలిన ఘటనలో దాదాపు 100 మంది నిర్మాణరంగ కార్మికులు గల్లంతయ్యారు. ఈ విపత్తుకారణంగా మృతుల సంఖ్య 10వేలు దాటే అవకాశం ఉన్నట్లు అమెరికాఏజెన్సీ ఒకటి ఇప్పటికే హెచ్చరించింది. కాగా మైన్మార్‌లో శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత మరోసారి భూమి కంపించింది. రిక్టర్‌స్కేలుపై 4.2 తీవ్రతతో భూమి కంపించిందని అధికారులు వెల్లడించారు. భూకంప ప్రభావితప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

కాగా శనివారం కూడా భూమి కంపించిందని చెపుతున్నారు. ఉదయం 11.53 గంటలకు 4.3తీవ్రతతోభూమి కంపించింది. మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత 3.8 తీవ్రతతో ఒకసారి తాజాగా 2.50 గంటల సమయంలో 4.7 తీవ్రతతో మరోసారి ప్రకంపనలు వచ్చినట్లు భారత్‌లోని సీస్మాలజీ కేంద్రం ప్రకటించింది. కాగా రెండుదేశాలను ఆదుకునేందుకు అంతర్జాతీయ సమాజం ముందుకు వచ్చింది. భూగర్భంలో విస్తరించిన ప్రమాదకర ఫలకాల వల్లనే ఈభూకంపాలు సంభవిస్తున్నాయి.

### 80మంది ఎన్టీఆర్‌ఎఫ్ సిబ్బందిని పంపిన భారత్

**న్యూఢిల్లీ, మార్చి 29:** భారీ భూకంపాలతో మయన్మార్, థాయ్‌లాండ్‌లు వణికిపోతున్నాయి. అక్కడి ప్రజల జీవన విధానం అస్తవ్యస్తంగా మారింది. ఇప్పటివరకు మయన్మార్‌లో 1000మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ప్రకృతి విపత్తుతో అల్లాడిపోతున్న ఆ దేశానికి సాయం చేసేందుకు మరోసారి భారత్ ముందుకొచ్చింది. 80 మంది ఎన్డీఆర్‌ఎఫ్ సిబ్బందిని అక్కడికి పంపనుంది. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు వెల్లడించారు. మయన్మార్‌కు సాయం అందించేందుకు భారత్ సిద్ధమైంది. ఈ విషయంపై సమావేశమై చర్చించాం. సహాయక చర్యల్లో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. మరికొన్ని గంటల్లో 80 మంది ఎన్డీఆర్‌ఎఫ్ సిబ్బంది అక్కడికి బయలుదేరనున్నారు అని సీనియర్ అధికారి ఒకరు మీడియాకు >>2

## రెడ్‌బుక్ పేరు వింటేనే

# కొందరికి గుండెపోటు

## టిడిపి ఆవిర్భావ సభలో మంత్రి లోకేష్

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయాల్లో రికార్డులు సృష్టించాలన్నా, ఆ రికార్డులు బద్దలు కొట్టాలన్నా అది కేవలం ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఏపీ విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ అన్నారు. మూడు అక్షరాలు తెలుగువారి ఆత్మగౌరవం కోసం తొడగొట్టాయి. అవి తెలుగు ప్రజల గుండె చప్పుడుగా మారాయి. ఆయనే విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ ఎన్. టీ.ఆర్ అన్నారు. కేంద్రప్రభుత్వాలు శాసించే అవకాశాలు వచ్చినా రాష్ట్ర ప్రయోజనాల మేరకు పని చేశామన్నారు. తెలుగుదేశం పార్టీ జెండా పీకేస్తారని ఎంతో మంది అన్నారు. అలాంటివాళ్లు ఈ రోజు అడ్రస్ లేకుండా పోవడం మనం చూస్తున్నాం. క్లైమోర్‌మైన్‌కే భయపడం ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. వేడుకలకు పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు, మంత్రి నారా >>2



టీడీపీ ఆవిర్భావ సభలో ప్రసంగిస్తున్న మంత్రి నారా లోకేష్






# మరో భారీ ఎన్‌కౌంటర్

# 17మంది మావోయిస్టులు హతం

మృతుల్లో ఎస్‌జడ్‌సి సభ్యుడు జగదీష్

ఇద్దరు జవాన్లకు గాయాలు

కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్



మావోయిస్టులనుంచి స్వాధీనం చేసుకొన్న ఆయుధాలు

**చర్ల, మార్చి 29 ప్రభాతవార్త:** దండకారణ్యంలో ( అడవి) లో ఆకు రాలే కాలం అన్నలకు కష్టం కాలం ఈ వేసవి నాలుగు నెలల వ్యవధిలో ఉద్యమంలో అనేక ఆటుపోట్లను ఎదుర్కోవాల్సి వస్తుంది.ఇంతటి దారుణ పరిస్థితిలో తలదాచుకోవడం సవాళ్లతో కూడిన అంశం ఇటువంటి క్లిష్టి సమయంలో మావోయిస్టుల ఏరివేత సునాయసంగా సాందించ వచ్చని కేంద్రం ప్రభుత్వం మరింత దూకుడు ప్రదర్శిస్తుంది.కేంద్ర చత్తీస్‌గఢ్ రాష్ట్ర ఇంటిలిజెన్సీ వర్గాల సూచనలకు అనుగుణంగా భద్రతా బలగాలు అడవులను జల్లెడ పడుతున్నావు.ఈ క్రమంలో వరస ఎన్‌కౌంటర్లు జరుగుతున్నారు. చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా కెరల్ పాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోగుండ గొండ సమీపంలోని ఉప్పంపల్లి అటవి ప్రాంతంలో మావోయిస్టులే లక్షంగా చేసుకొని సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలు నక్సల్స్ స్థావరం కాల్పులు జరిపారు.భద్రతా బలగాలు జరిపిన కాల్పులకు మావోలు సైతం ఎదరుకాల్పులకు దిగారు.ఈ ఎదురు కాల్పుల్లో 17 మంది మావోయిస్టులు మృతిచెందగా నలుగురు జవాన్లకు గాయాలైయ్యాయి.మృతిచెందిన మావోయిస్టుల్లో 11 మంది మహిళలు ఉండగా 6గురు పురుషుల ఉన్నారు.

**ముగిసిన జగదీష్ ప్రస్థానం:** మృతుల్లో మావోయిస్టు అగ్రనేత >>2

# పోలీసు కస్టడీకి వల్లభనేని

**విజయవాడ మార్చి 29 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా జిల్లాలోని ఆత్కూరు భూ కబ్జా కేసులో వైకాంగ్రెస్‌పార్టీ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసులు ఒకరోజు కస్టడీకి తీసుకున్నారు. వైద్య పరీక్షల అనంతరం ఆయన్ను కంకిపాడు పీఎస్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించి ఆయనను పోలీసులు ప్రశ్నిస్తున్నారు. వైకాపా నేత వల్లభనేని వంశీని గన్నవరం కోర్టు శుక్రవారం ఒక రోజు పోలీస్ కస్టడీకి అనుమతించింది. ఆత్కూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ భూ వివాదానికి సంబంధించి శ్రీధర్‌రెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదుతో ఉంగుటూరు పోలీస్‌స్టేషన్‌లో వంశీపై కేసు నమోదైంది. గన్నవరం తెదేపా కార్యాలయంపై దాడి కేసులో ప్రస్తుతం వంశీ విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.



## అమరావతిలో ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేసేందుకు టెండర్లు

**రాజంపేట అర్బన్, మార్చి 29 ప్రభాతవార్త:** నూతన తెలుగు సంవత్సరం విశ్వావసు ఉగాది శుభవేళ కూటమి >>2

# త్వరలో విఐపి దర్శనాల వేళల్లో మార్పు!



టిటిడి పాత విధానం అమలుదిశగా అడుగులు

వేసవిసెలవుల్లో బ్రేక్ దర్శనాలు కుదింపు

**తిరుమల, మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఆలయంలో సామాన్యభక్తుల దర్శనాలకు పెద్దపీట వేస్తూ, సంతృప్తికరంగా శ్రీవారి దర్శనం చేయించాలని టిటిడి పాలకమండలి నిర్ణయించింది. ఇందులో భాగంగా ప్రస్తుతం అమలవుతున్న విఐపి బ్రేక్ దర్శనాల సమయాన్ని కూడా మార్పుచేసి, మళ్ళీ గతంలో అమలైన పాత విధానాన్ని తీసుకురావాలని ఆలోచన చేశారు. ఇప్పుడు ఉదయం వేళ 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటలవరకు కొన్ని రోజులు, కొన్ని రోజులు ఉదయం 10గంటల నుండి ఏకంగా మధ్యాహ్నం 1గంట వరకు కూడా విఐపి బ్రేక్ దర్శనాలు అమలవుతున్నాయి. ఈ కారణంగా సామాన్యభక్తులు గంటల తరబడి వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో నిరీక్షించడం, క్యూలైన్లలో బారులుతీరడం జరుగుతుంది. భక్తుల నుండి వస్తున్న విజ్ఞప్తులతో సామాన్యభక్తులకు మరింత త్వరితగతిన ,గంటల తరబడి నిరీక్షణ లేకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో టిటిడి పాలకమండలి విఐపి బ్రేక్ దర్శనాల సమయాన్ని మార్పు చేయాలని >>2

30-3pg2exHMNWJQE.qxd:30-3pg2exHMNWJQE.qxd 1/1/02 7:26 AM Page 1





మయన్మార్‌లో శిథిలాను తొలగిస్తున్న దృశ్యం

# మృతులు 1700 పైనే..

>> తెలిపారు. కాగా మయన్మార్‌లో 4.2 తీవ్రతతో భూమి కంపించినట్లు అధికారులు వెల్లడించారు. భూకంపం కారణంగా వెయ్యి మందికి పైగా చనిపోయారు. మరో 2 వేల మందికి పైగా ప్రజలు తీవ్రంగా గాయపడ్డారు. ఓ భారీ భవంతి కూలిన ఘటనలో దాదాపు 100 మంది నిర్మాణ కార్మికులు గల్లంతయ్యారు. ఈ విపత్తు కారణంగా మృతుల సంఖ్య 10 వేలు దాటే అవకాశం ఉందని అమెరికా ఏజెన్సీ హెచ్చరించింది. ఈ క్రమంలోనే బాధిత దేశానికి భారత్ ఆపన్నహస్తం అందిస్తోంది. ఇప్పటికే ‘ఆపరేషన్ బ్రహ్మ’ కింద మయన్మార్‌కు 15 టన్నుల సహాయక సామగ్రిని పంపించింది. టెంట్లు, దుప్పట్లు, స్లీపింగ్ బ్యాగ్‌లు, జనరేటర్లు ఆహార ప్యాకెట్లను అందించింది. అమెరికా, ఇండోనేషియా, చైనా కూడా అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించాయి. ప్రభావిత దేశాలకు సహాయక సామగ్రి పంపుతున్నామని ఐక్యరాజ్యసమితి జనరల్ సెక్రటరీ ఆంటోనియో గుటెరస్ వెల్లడించారు.



భారత్ నుంచి మయన్మార్‌కు వెళ్లిన ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం

# స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లిపోండి

**వాషింగ్టన్, మార్చి 29:** క్యాంపస్ ఆందోళనల్లో క్రియాశీలకంగా వ్యవహరించిన అమెరికాలోని విదేశీ విద్యార్థులకు అకనకడి విదేశాంగశాఖ హెచ్చరికలు జారీచేసింది. స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లిపోవాలంటూ ఈమెయిల్స్ పంపించింది. ఆందోళనల్లో పాల్గొన్నవారికే కాకుండా అక్కడి దృశ్యాలను జాతి వ్యతిరేక సందేశాలను సామాజిక మాధ్యమాల్లో పోస్టుచేసిన విద్యార్థులను కూడా హెచ్చరించారు. ఈజాబితాలోకొందరు భారతీయ విద్యార్థులు కూడా ఉన్నారు. అమెరికా తీసుకున్న ఈనిర్ణయంతో అక్కడి విద్యార్థులు ఆన్‌లైన్‌లో చురుకుగా ఉండటంవల్లకలిగే పరిణామాలు భావప్రకటనాస్వేచ్ఛ పరిమితులపై ఆందోళన రేకెత్తుతోంది. జాతి వ్యతిరేక ప్రచారంచేస్తున్నవారి సోషల్‌మీడియా ఖాతాలను అమెరికా విదేశాంగశాఖ జల్లెడపడుతోంది. అదేనిజమని తేలితే ఆ విద్యార్థులకు అమెరికాలోచదువుకునే వీలులేకుండా తక్షణమే వారి దేశాలకు పంపించేయోచనలో ఉంది. అమెరికా విదేశాంగశాఖ, కాన్సులేట్ అధికారుల సమావేశంలోనే ఈనిర్ణయం తీసుకున్నట్లు అక్కడి మీడియా పతాకశీర్షికల్లో వార్తలు ప్రచురించాయి. బ్యూరో ఆఫ్ కాన్సులర్ అఫైర్స్ వీసానుంచి విద్యార్థులకు విదేశీ విద్యార్థులకు ఈ మెయిల్స్ వెళుతున్నాయి. అమెరికా జాతీయ చట్టంలోని సెక్షన్ 221 (ఐ) ప్రకారం మీ వీసా రద్దయింది. ఈమేరకు స్టూడెంట్ ఎక్ఛేంజి విజిటర్‌ప్రోగ్రామ్‌కు బాధ్యత వహించే అధికారులకు సమాచారం పంపించాం. మీ వీసారద్దు అంశం గురించి ఆ కళాశాల యాజమాన్యానికి వారు తెలియజేస్తారు అన్నది ఇమెయిల్ సారాంశం. సరైన అనుమతిలేకుండా దేశంలో ఉంటే నిర్బంధించడంతోపాటు భవిష్యత్తులో వీసారాకుండాచేస్తామని హెచ్చరిక సందేశాల్లో అమెరికా విదేశాంగశాఖ వెల్లడించింది. వారంతా తమ దేశాలకు వెళ్లేందుకు సిబిపి హోమ్‌యాప్‌ను ఉపయోగించుకోవచ్చని వివరించింది.

# బొగ్గు రవాణాలో ఆల్ టైం రికార్డు

## ఒక్క రోజులో 3.25 లక్షల టన్నులు సప్లై

## సింగరేణి సిఎండి బలరామ్

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** సింగరేణి చరిత్రలో ఆల్ టైం రికార్డ్ నమోదైంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్క రోజులోనే 3.25 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసినట్లు సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడించారు. ఈ నెల 28వ తేదీన ఒకే రోజు మూడు షిఫ్టులలో కలిపి సింగరేణి మొత్తం మీద 3,25,243 టన్నుల బొగ్గును వినియోగదారులకు రవాణా చేసినట్లు వివరించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి శనివారం ఉదయం డైరెక్టర్లు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీనిలో రైల్వే రేకుల ద్వారా గత ఏడాదితో పోల్చితే అత్యధికంగా బొగ్గు రవాణా చేయటం కూడా మరో ఆల్ టైం రికార్డే నన్నారు. అందరూ సమష్టిగా కృషి చేయడం వల్లనే ఈ అరుదైన రికార్డు సాధ్యమైందనీ, ఇదే ఒరవడితో వర్షాకాలం వరకు అత్యధిక బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించి తద్వారా విద్యుత్ డిమాండ్ కు తగినంత బొగ్గును థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేయాలన్నారు. రానున్న మూడు నెలల కాలంలో ఇదే విధంగా పని చేస్తూ వచ్చే ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 76 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధనకు కృషి చేయాలని తెలిపారు. దేశంలో విద్యుత్ డిమాండ్ గరిష్ట స్థాయికి చేరుతున్నప్పటికీ నిరంతరాయంగా విద్యుత్ సరఫరాకు వీలుగా రాష్ట్రంతో పాటు, ఒప్పందం ఉన్న అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ప్రణాళికాబద్ధంగా, సరిపడా బొగ్గును సరఫరా చేయగలిగామన్నారు. ఫలితంగా గతంలో ఎన్నడూ లేనంతగా థర్మల్ విద్యుత్ కేంద్రాల వద్ద 7.24మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని గుర్తుచేశారు. రానున్న రోజుల్లోనూ ఇదే విధంగా అన్ని థర్మల్ కేంద్రాలకు సమృద్ధిగా బొగ్గు సరఫరా చేయడానికి సమష్టిగా కృషి చేయాలన్నారు. కాగా, ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కొత్త గూడెం వెంకటేశ్ ఖని (వీకే) ఓపెన్ కాస్ట్‌కు పూర్తిస్థాయి పర్యావరణ అనుమతులు లభించాయన్నారు. ఈ మేరకు ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ఎన్విరాన్మెంట్ అప్రైజల్ కమిటీ సమావేశంలో అనుమతులు లభించినట్లు వెల్లడించారు. వీకే ఓపెన్ కాస్ట్ ను అతి త్వరలో ప్రారంభించుకోబోతున్నామని, అనతి కాలంలోనే రొంపేడు ఓపెన్ కాస్టు (ఇల్లందు) గనికి కూడా అనుమతులు రానున్నాయని, కనుక వచ్చే ఏడాది నిర్దేశిత 76 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణరావు, ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, ఈడీ ఎస్‌డి ఎం.సుభానీ, జీఎంలు మనోహర్,రాజశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

# గుజరాత్ టైటాన్స్ ఆల్‌రౌండ్‌షో

## 36 పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్ ఓటమి

**అహ్మదాబాద్, మార్చి 29:** ఐపిఎల్ 2025 సీజన్‌లో 9వ మ్యాచ్‌లో గుజరాత్‌టైటాన్స్ ఆల్‌రౌండ్‌షో చూపించింది. ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 36 పరుగుల తేడాతో విజయం సాధించింది. 197 పరుగుల లక్ష్యఛేదనలో ముంబయి ఆరువికెట్ల నష్టానికి 160 పరుగులు మాత్రమే చేయగలిగింది. ముంబయి బ్యాటర్లలో సూర్యకుమార్‌యాదవ్48, తిలక్‌వర్మ 39లు మాత్రమే రాణించారు. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్‌కృష్ణ రెండు, మహ్మద్ సిరాజ్‌రెండు, కగిసోరబాడ, సాయికిశోర్‌లు తలో వికెట్‌తీసారు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లనష్టానికి 196 పరుగులుచేసింది. ఓపెనర్ సాయిసుదర్శన్ 41 బంతుల్లో 4 ఫోర్లు రెండుసిక్స్‌లతో 63 పరుగులుచేసి అర్ధశతకంతో రాణించాడు. శుభ్‌మన్‌గిల్ 27 బంతుల్లో నాలుగుఫోర్లు ఒకసిక్స్‌తో 38 పరుగులుచేస్తే జోస్ బట్లర్ 24 బంతుల్లో ఐదుఫోర్లు ఒక సిక్స్‌తో 39 పరుగులుచేసి జట్టు విజయానికి దోహదంచేసారు. కగిసో రబాడ ఏడు, సాయికిశోర్ ఒకే ఒక్కపరుగుచేసినా నాటౌట్‌గా నిలిచారు. ఈమ్యాచ్‌లో ముంబయి జట్టులోపటిష్టమైన బ్యాటింగ్ లైనప్ ఉన్నప్పటికీ గుజరాత్ బౌలర్ల ధాటికి ఖంగుతిన్నారు. ఈసీజన్‌లోనే ముంబయి వరుసగా రెండో ఓటమిని చవిచూసింది. మరోవైపు గుజరాత్ టైటాన్స్ ఈసీజన్‌లో బోణికొట్టింది.

# త్వరలో విఐపి దర్శనాల వేళల్లో మార్పు!

>> చూస్తున్నారు. ఇటీవల జరిగిన టిటిడి పాలకమండలి సమావేశంలోనూ టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఈ విషయంగా ప్రయోగాత్మకంగా పరిశీలించి ఆ తరువాత పూర్తిస్థాయిలో అమలుచేస్తామని తెలిపారు. ఇప్పుడు ఉగాది పర్వదినం తరువాత తిరుమల ఆలయంలో విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో మార్పు అమలుచేయనున్నారు. ఇందుకోసం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కూడా సాఫ్ట్‌వేర్‌లో అప్లికేషన్స్ మార్పుచేయాలని ఐటి విభాగాన్ని ఆదేశించారు. ప్రస్తుతం సాధారణరోజుల్లో కూడా ఐదువేలమందివరకు విఐపి బ్రేక్ దర్శనాలు చేయిస్తున్నారు. వారాంతంలోనూ ఇదే సంఖ్య ఉండటంతో వేసవిసెలవుల్లో సామాన్యభక్తుల సంఖ్య రెట్టింపయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రానున్న మూడునెలలు విఐపి దర్శనాలను కుదించి సామాన్య భక్తులకు ఎక్కువగా దర్శనం చేయించాలని భావిస్తున్నారు. విఐపిలు స్వయంగా వస్తేనే బ్రేక్ దర్శనాలు కల్పించాలని, లేకుంటే ఐఏఎస్, ఐపిఎస్,ఐఆర్ఎస్ విభాగాల అధికారుల సిఫార్సు లేఖలు మూడునెలలు వరకు తగ్గించాలని చూస్తున్నారు. అంతేగాక వేసవిసెలవులు ముగిసే వరకు వారాంతం శుక్ర,శని,ఆదివారాల్లో విఐపి బ్రేక్ పూర్తిగా రద్దుచేయాలని ఆలోచన చేస్తున్నారు. ఏది ఏమైనా వేసవిసెలవులు పూర్తిగా అమలుకాకముందే శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాల్లో విఐపి బ్రేక్ దర్శనాల వేళలను మార్పుచేయనున్నారు. తిరుమలలో విఐపి బ్రేక్ దర్శనాల వేళలు ప్రోటోకాల్ విఐపి దర్శనాలు ఉదయం 5గంటలకు మొదలైతే, శుక్రవారం రోజు 6గంటలకు అనుమతినిస్తున్నారు. విఐపిల సిఫార్సు లేఖల ద్వారా టిక్కెట్లు కలిగిన భక్తులను ఆది,సోమ,మంగళ,బుధ వారాలు ఉదయం 6.30గంటలకు ,గురువారం 7.30గంటల ప్రాంతంలో, శుక్రవారం 8.30గంటలసమయంలో ఇలా అనుమతించనున్నారు. ఇలా వేర్వేరు సమయాలు అమలుకానున్నాయి. ఇప్పుడు విఐపి బ్రేక్ దర్శనాల తో సామాన్యభక్తుల సర్వదర్శనాల సమయం మరింత ఆలస్యమవుతోంది. గంటలుగంటలు కంపార్టు మెంట్లలో, క్యూలైన్లలో వేచివుండే సామాన్యభక్తులు శ్రీవారి దర్శనం ముగించేలోపు మరీ అసహనం చెందుతున్నారు. ప్రస్తుతం విఐపి బ్రేక్ దర్శనాల వేళలు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు అమలవుతున్నాయి. రానున్న రోజుల్లో విఐపి బ్రేక్ దర్శనాల సమయాన్ని ప్రయోగాత్మకంగా ఉదయం 5గంటలకే ప్రారంభించేలా చూడనున్నారు. ఆచరణలో అమలుచేసి ఆ తరువాత పూర్తిస్థాయిలో అమలుచేయనున్నారు.

# మండుతున్న ఎండలు

>> ఉంటుందని అంచనా వేస్తోంది. రాష్ట్రంలో ప్రకాశం జిల్లా కొమరోలు, నంద్యాల, కమలాపురంలో అత్యధికంగా 42.5 డిగ్రీల మేర ఉష్ణోగ్రత రికార్డైంది. ఎస్ కోట, అనకాపల్లి, అన్నమయ్య జిల్లా రుద్రవరంలో 42 డిగ్రీలు, కర్నూలు జిల్లా కొసిగి, శ్రీకాకుళం జిల్లా మిళియాపుట్టు, సత్యసాయి జిల్లా తాడిమర్రి, సబ్బవరం, వీరఘట్టంలలో 41 డిగ్రీల చొప్పున నమోదయ్యాయి. అనంతపురం జిల్లా గుంతకల్లు, తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం, తిరుపతి,నెల్లూరు, చిత్తూరు, కృష్ణా జిల్లా మచిలీప ట్నం, పలనాడు జిల్లా నరసరావుపేట, ఏలూరు తదితర ప్రాంతాల్లో 40 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు వడగాలులు, తీవ్ర ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జనాలు బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ఇంట్లో ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు లేకుండా ఉండలేని పరిస్థితి నెలకొంది. ఇక ఏప్రిల్, మే నెలల్లో మండే సూర్యుడి భగభగలు అందరికీ తెలిసిందే.

# అమరావతిలో ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

>> ప్రభుత్వం రాష్ట్ర రాజధాని అమరావతికి తలమానికంగా చెబుతున్న ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఐకానిక్ బ్రిడ్జి ఏర్పాటుకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక రూపొందించేందుకు అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ శనివారం టెండర్ ఉత్తర్వులు జారీ చేసింది. ఐకానిక్ బ్రిడ్జి డిపిఆర్ రూపొందించేందుకు ఏప్రిల్ 21 చివరి గడువుగా పేర్కొన్నారు. ఇదే రోజున టెండర్ బిడ్లు కూడా ఓపెన్ చేస్తారు.సాంకేతిక బిడ్లు తెరిచి గుత్తేదారును ఖరారు చేస్తారు. కృష్ణా నదిపై నిర్మించే ఈ ఐకానిక్ బ్రిడ్జితో జాతీయ రహదారి 65 తో కలుపుతారు. అలాగే జాతీయ రహదారిని అమరావతి నిర్మాణంలో భాగంగా ఉత్తరాన (ఎన్ 13) వ రహదారికి కనెక్ట్ చేస్తారు. ఇప్పటికే అమరావతిలో ఎన్13 రహదారికి టెండర్లు కూడా పిలిచారు.దీంతో ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి కూడా ప్రభుత్వం రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఐకానిక్ బ్రిడ్జి కి సంబంధించి ఇప్పటికే పలు ఆకృతులు పలు ప్రముఖ సంస్థలు రూపొందించాయి. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం ప్రాథమిక అంచనా వ్యయం 800 కోట్లుగా తెలుస్తోంది. డిపిఆర్ సిద్ధం చేస్తే ఎంత ఖర్చు అవుతుందనేది తెలియనుంది.

# మున్సిపల్ కార్పొరేషన్ అధికారులపై చర్యలు

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** మున్సిపల్ కార్పొరేషన్ నిర్లక్ష్యానికి కమర్షియల్ కోర్టు అధికారులు చర్యలకు దిగారు. 13 ఏళ్లుగా బిల్లులు చెల్లించలేదని కాంట్రాక్టర్ ఫిర్యాదు మేరకు కమర్షియల్ కోర్టు అధికారులు కమిషనర్‌బంగ్లా, డి ఆర్ ఆర్ స్టేడియంలకు అటాచ్ నోటీసులు అంటించారు. ప్రజలందరికీ తెలిసేలా దండోరా వేయించారు. బిల్లులు చెల్లించాలని ఇటీవల కార్పొరేషన్ కు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయినా వారు స్పందించకపోవడంతో కోర్టు అధికారులు చర్యలకు తీసుకున్నారు.

# మట్టి పాత్రలు వాడండి

## ఆరోగ్యాన్ని రక్షించుకోండి

### గవర్నర్,సిఎం,మంత్రులకు మట్టి పాత్రలను పంపిణీ చేసిన బీసీ సంక్షేమ శాఖ

**హైదరాబాద్,మార్చి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రజలు మట్టి పాత్రలను వాడి ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మట్టిపాత్రలను ఉపయోగించి కుల వృత్తులను కాపాడాలని మంత్రి పిలుపునిచ్చారు. విశ్వావసు నామ ఉగాది పండగ సందర్భంగా శాలివాహన కుమ్మరి సంఘం, బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతోపాటు మంత్రులు ఇతర ముఖ్య నేతలకు ఉగాది పండగకు ఉపయోగపడే కుండ, మట్టి పాత్రలను మంత్రి పంపిణీ చేశారు. మట్టి పాత్రల్లో .. మట్టి కుండా, వాటర్ బాటిల్, జగ్, కప్స్ ఉన్నాయి. ప్రతి ఒక్కరూ ఈ ఉగాది నుండి మట్టి పాత్రలను వాడాలని.. ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ.. కుల వృత్తులను ప్రోత్సహించాలని సూచించారు.

**తెలుగు ప్రజలందరికీ విశ్వావసు నామ ఉగాది శుభాకాంక్షలు: మంత్రి పొన్నం ప్రభాకర్**

తెలుగు ప్రజలందరికీ విశ్వావసు నామ ఉగాది శుభాకాంక్షలను తెలిపారు బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ విశ్వావసు నామ ఉగాది పండగ సందర్భంగా .. అందరికీ శుభం జరగాలని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని ఆశీర్వాదం కోరుతున్నానని తెలిపారు. ప్రజా పాలనలో తీసుకున్న అనేక కార్యక్రమాలు ప్రజల బాగు కొరకు ప్రజలకు మంచి జరగాలని భవిష్యత్ పునాది ఉగాది పండగ ఉండాలన్నారు. ఉగాది పండగ పూట సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభిస్తున్నామని.. ప్రజా పాలన ప్రభుత్వంలో అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. సంక్షేమము- అభివృద్ధి జోడెద్దుల లాగా కార్యక్రమాలు జరుగుతున్నాయని.. ప్రజలంతా పాడి పంటలతో, సమృద్ధి వర్షాలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్టు మంత్రి తెలిపారు. ప్రజలందరికీ వృత్తి పరంగా, వ్యవహార పరంగా తెలంగాణ రైజింగ్ తెలంగాణగా ముందుకు కొనసాగాలని.. ఉగాది పండగ మన అందరికీ శుభం కలగాలని ఈ విశ్వావసు నామ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# రెడ్‌బుక్ పేరు వింటేనే కొందరికి గుండెపోటు

>> లోకేశ్, హోం మంత్రి అనిత హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఎగురవేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి చంద్రబాబు, నారా లోకేశ్, పార్టీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నివాళి అర్పించారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ పార్టీలో సంస్కరణలపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. 3 సార్లు ఒకే పదవిలో ఉన్న వారు ఆ తర్వాత స్థాయికి వెళ్లాలి లేదా బ్రేక్ తీసుకోవాలన్నారు. 4 సార్లు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న తన నుంచే ఈ సంస్కరణ ప్రారంభించాలని పార్టీ అధినేత చంద్రబాబుకు ప్రతిపాదించారు. ఎటువంటి కష్టనష్టాలకు తట్టుకున్న పార్టీ మనది ఈ కామెడీ పీస్‌లకు మనం భయపడతామా. నలుగురు ఎమ్మెల్యేలను లాక్కుంటే ప్రతిపక్షం పోతుందన్న వ్యక్తికి నేడు ఆ స్థానం కూడా దక్కకుండా చేసిన ఘనత మనది. తెలుగుదేశం పార్టీ ఎన్నో ఏళ్లు కొనసాగాలి దాని కోసం యువరక్తం కావాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు. సీనియర్లు, జూనియర్లకు సమ ప్రాధాన్యం ఇస్తామన్న ఆయన పని చేసే వారికి మాత్రమే ప్రమోషన్లు ఉంటాయని వెల్లడించారు. రెడ్ బుక్ పేరు వింటనే కొందరికి గుండెపోటు వస్తోందని, ఇంకొందరు బాత్ రూమ్‌ల్లో జారిపడుతు న్నారని విమర్శించారు. ఇగోలు, అధికార గర్వం పక్కన పెట్టి అంతా కలసికట్టుగా పని చేద్దామని శ్రేణులకు లోకేశ్ పిలుపునిచ్చారు.

# 17మంది మావోయిస్టులు హతం

>> ఎస్ జడ్ సిఎం సభ్యుడు జగదీష్ ఆలియాస్ బుధా శనివారం జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందటంతో ఉద్యమంలో ఆయన ప్రస్థానం నేటితో ముగిసింది.సుక్మా జిల్లా కుకనార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పిట్టేడబ్బా గ్రామానికి చెందిన జగదీష్ పార్టీ చురుగ్గా పనిచేసే వాడని ప్రస్తుతం దర్భా డివిజన్ ఇంచార్జ్ పనిచేస్తున్నాడు.ఇతని తలపై చత్తీస్‌గఢ్ లో 25 లక్షల రివార్డు ఉంది.భద్రతా బలగాలపై జరిపిన పలు కేసుల్లో నిందుతుడిగా ఉన్నాడు.

జీరామ్ ఊచకోత కేసులో 2023లో సుక్మా జిల్లాలోని అరన్ పూర్ లో డిఆర్జీ బలగాలపై దాడి చేసిన ఘటనలో నిందుతుడిగా ఉన్నాడని ఇతనిపై చత్తీస ఘడ్ లో వివిధ పోలీస్ స్టేషన్లలో 12 కేసులు ఉన్నట్లు సుక్మా ఎస్పీ కిరణ్ చావాన్ తెలిపారు.నక్సల్ జరిపిన కాల్పుల్లో గాయపడిన భద్రతా బలగాలను హుటాహుటిన అంబులెన్స్ సాయంతో స్థానికంగా ఉన్న వైద్యశాలకు తరలించి అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం రాయ్ పూర్ తరలించారు.గాయపడిన జవాన్ల అరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలిపారు.

**పట్టుబడిన ఆయుధాలు**

నక్సల్స్ పై భద్రతా బలగాలు జరిపిన దాడిలో మావోయిస్టు లకు చెందిన ఆయుధాలు లభ్యమయ్యాయి. ఏకే 47, ఇన్సాస్ రైఫిల్ 303 రైఫిల్ రాకెట్ లాంఛర్స్ బిజీఎల్ రైఫిల్ పేలుడు సామాగ్రీ ఇతర వస్తువులను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.ఈ ఆపరేషన్ సుక్మా డిఆర్జీ సిఆర్పీఎఫ్ 159బిఎన్ కంపెనీ జాయింట్ ఆపరేషన్ చేపట్టాయి.



శనివారం మంగళగిరిలో టిడిపి పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు

# సంక్షోభాలెదురైనా..ముందుకే

కార్యకర్తల చుట్టూ తిరిగే నాయకులకు పార్టీ అండగా ఉంటుందని చంద్రబాబు హామీ ఇచ్చారు. రాష్ట్ర జనాభాను పెంచుకోవాల్సిన అవసరం ఉం దని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. కనీసం ఇద్దరు పిల్లలకు తక్కువ కాకుండా దంపతులు ఆలోచన చేయాలని కోరారు. పేదరికం లేని సమాజం కోసం పీ4, మార్గదర్శిబంగారు కుటుంబం తీసుకొస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. సంపద సృష్టించాలి, ఆ సంపద పేదలకు చేరాలనేదే తన లక్ష్యమన్నారు. అట్టడుగున ఉన్నవారిని సంపన్నులు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేస్తే తెలుగుదేశం పార్టీకి తిరుగు ఉండదని సీఎం చంద్రబాబు శ్రేణులకు సూచించారు. ఆడపడు చులకు అండగా నిలిచిందని, రైతన్నల కన్నీరు తుడిచి, వెన్నంటే ఉన్న జెండా అని సీఎం కొనియాడారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో రాజకీయానికి అర్థం మార్చిన జెండా, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం తెచ్చిన జెండా అని అన్నారు. భావితరాల భవిష్యత్తుకు అండగా నిలిచే పాలసీలు తెచ్చిన జెండా మన పసుపు జెండా అని చంద్రబాబు కొనియాడారు. దేశంలో మరే రాజకీయ పార్టీ కూడా తెలుగుదేశం స్థాయిలో ప్రజల జీవితాలను ప్రభావితం చేయలేదని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి అనేది తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ముందు, ఆ తరువాత అని ప్రతి ఒక్కరు గుర్తించే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ప్రజల జీవితాల్లో ఆ స్థాయి మార్పులు తెచ్చిన ఏకైక పార్టీ తెలుగు దేశమ న్నారు. కోటికి పైగా సభ్యత్వాలతో అసాధారణ రికార్డును సృష్టించి, తెలుగువాడి పౌరుషంలా రెపరెపలాడుతున్న మన తెలుగు దేశం జెండాకు, ఆ జెండా మోస్తున్న కార్యకర్తలకు, నాయకులకు సెల్యూట్ చేస్తూ, చారిత్రాత్మక దినమైన నేటి రోజున ప్రజా సేవకు పునరంకితం అవుతామని సంకల్పం చేశారు. జై తెలుగుదేశం, జోహార్ ఎన్టీఆర్ అని చంద్రబాబు నినదించారు. ఏప్రిల్‌లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. అలాగే మేలో తల్లికి వందనం పథకం అమలులోకి తీసుకువస్తామని తెలిపారు. అంతేకాకుండా రేపు మరో చరిత్రకు శ్రీకారం చుట్టబో తున్నామని చెప్పారు. పేదరికం లేని సమాజం కోసం పీ4, మార్గదర్శి బంగారు కుటుంబం తీసుకొస్తున్నామని తెలిపారు. ఏపీని అప్పుల కుప్పగా మార్చి వెళ్లారని మండిపడ్డారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని నిలబెట్టాలని ఆలోచించామని.. రాష్ట్రం కోసం జనసేన, బీజేపీతో జతకట్టామని తెలిపారు. 93 శాతం స్ట్రయిక్ రేట్‌తో అద్భుత విజయం సాధించామని.. నాడు టీడీపీ చేసిన పనులతో ఇప్పుడు తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందన్నారు. ఐటీ విప్లవాన్ని తీసుకొచ్చింది తెలుగుదేశం పార్టీయే అని చెప్పుకొచ్చారు. 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు చేసిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, చంద్రబాబు నాయుడు పార్టీ ప్రధాన కార్యదర్శి, ఐటీ విద్య శాఖల మంత్రి నారా లోకేష్ టీడీపీ కేంద్ర కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యాలయంలో పార్టీ పతాకాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు. అనంతరం స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావునివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం దేదీప్యమానంగా వెలుగుతున్నదంటే అందుకు కారణం కార్యకర్తల తిరుగులేని పోరాటం, నిబద్ధత, త్యాగగుణమేనని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీని అభివృద్ధి చేసి నెంబర్ 1గా నిలబెడతానని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే బాధ్యత తనదన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసేవారికి అండగా ఉంటానని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. టీడీపీ ఏపీఅధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు,వర్ల రామయ్య,హోంమంత్రి అనిత, విద్యామంత్రి నారా లోకేష్,కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్,కొనకళ్ళ నారాయణ తదితరులుసభలో పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవాలు

## ఆడియో విడుదల చేసిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

## అట్లూరిని ప్రశంసించిన పార్టీ శ్రేణులు

**విశాఖపట్నం, మార్చి 29, ప్రభాత వార్త :** తెలుగు దేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం పార్టీ కార్యాలయంలో అట్టహాసంగా జరిగింది. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అట్లూరి నారాయణరావు రూపొందించిన ఆడియో సీడీలను రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అట్లూరి ని పలువురు పార్టీ నాయకులు ప్రశంసలతో



ముంచెత్తారు. పార్టీ ని వాడుకుని పైకి ఎదిగిన వారు ఉన్నారు. కానీ పార్టీ అభివృద్ధికి సొంత నిధులు వెచ్చించే వారు అతి కొద్దిమందిలో అట్లూరి అగ్రభాగాన నిలుస్తారని కొనియాడారు. చాలామంది కార్యక్రమాలు జిల్లా స్థాయిలో చేపడతారని, కానీ అట్లూరి మాత్రం పార్టీ కార్యక్రమం ఏదైనా రాష్ట్ర స్థాయిలో చేపడతారని అన్నారు. పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు, లోకేష్ వరకూ అందరికీ సేవలు అందించిన చరిత్ర అట్లూరి కి ఉంది. నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర విజయవంతం కావడానికి అట్లూరి కృషి చేశారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీ ని అంటిపెట్టుకుని ఉండేవారు అతి తక్కువ మంది ఉంటారని, వారిలో అట్లూరి ది ప్రథమ స్థానం అని కొనియాడారు. ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ కన్వీనర్ గా అట్లూరి నారాయణరావు పోషించిన పాత్ర కూడా చిన్నదేమీ కాదని, అందుకే ఆయన అటు నందమూరి కుటుంబానికి ఇటు నారా కుటుంబానికి ఆత్మీయులు కాగలిగారని ప్రశంసించారు.

## వారం - వర్జ్యం

తేది : 30-03-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
పాడ్యమి మ.12.49
రేవతి సా.4.53
వర్జ్యం ఉ.10.14-11.39
దు.సా.4.39-5.28
శుభసమయం : ఉ.8.15-8.50
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ సభ్యులతో సఖ్యత. ప్రయాణాలు లాభిస్తాయి. కొత్త పనులు చేపడతారు.

**వృషభం:** దూరప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు. ఒక సంఘటన ఆశ్చర్య పరుస్తుంది. ఇంటా బయటా అనుకూలం.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహపరుస్తాయి. ఆరోగ్య సమస్యలు చికాకుపెడతాయి.

**కర్కాటకం :** ఆదాయం పెరుగుతుంది. వ్యవహారాలలో పురోగతి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**సింహం:** కొత్త మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. ముఖ్యమైన పనులలో విజయం సాధిస్తారు.

**కన్య :** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**తుల :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సోదరుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు.

**వృశ్చికం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. అనారోగ్యం, ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**ధనుస్సు:** వాహనయోగం. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది.

**మకరం:** శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:** ప్రయాణాలు ముందుకు సాగవు. ఆలోచనలు కలిసి రావు. అనారోగ్యం, ఔషధ సేవనం.

**మీనం:** ఆదాయం కంటే ఖర్చులు అధికంగా ఉంటాయి. ఇంటా బయటా ప్రోత్సాహం. ఇతరుల విషయాలలో జోక్యం వద్దు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

30-03Pg3fV.qxd:30-03Pg3fV.qxd 1/1/02 7:27 AM Page 1



# నడిరోడ్డుపై చెలరేగిన మంటలు

## - ఆక్సిజన్ ట్యాంకర్‌ను ఢీకొన్న లారీ

**బంగారుపాళ్యం, మార్చి 29 ప్రభాతవార్త:** చెన్నై-బెంగుళూరు జాతీయ రహదారి కెజి సత్రం సమీపంలో శనివారం జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో రహదారిపై మంటలు ఎగిసిపడ్డాయి. ముందు వెళ్తున్న ఆక్సిజన్ ట్యాంకర్‌ను అతి వేగంగా లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆక్సిజన్ ట్యాంకర్ నుండి ఆక్సిజన్ వాయువు లీక్ కావడంతో మంటలు చెలరేగాయి. లారీలో వెళ్తున్న కొత్త ఆటోలు రోడ్డుపై పడ్డాయి. సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కత్తి శ్రీనివాసులు వెల్లడించిన వివరాల మేరకు మహారాష్ట్ర బారామతి నుండి తమిళనాడు కాంచీపురంకు నూతనంగా తయారైన ఆటోలను వెళ్తున్న లారీ ముందు వెళ్తున్న ఆక్సిజన్ సిలెండర్ల ట్యాంకర్‌ను అతివేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో బారామతికి చెందిన లారీ డ్రైవర్ జావేద్ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన జావేద్‌ను చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లారీ అతివేగంగా ఆక్సిజన్ సిలెండర్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో గ్యాస్ లీక్ అయి రహదారిపై మంటలు చెలరేగాయి. చిత్తూరు నుండి అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలం చేరుకుని మంటలను అదుపు చేశారు.

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)**
Lenin Center, Governorpet, Vijayawada - 520 002 (A.P.)

**ప్రకటన**

అటవీ ప్రతిపాదన నం.: FP/AP/ROAD/514574/2024, తేది: 18/02/2025

విషయం: రాజధాని అమరావతి నగరంలోని E13 ట్రంక్ రహదారిని NH16కి అనుసంధానించే రహదారి నిర్మాణం కోసం గుంటూరు డివిజన్‌లోని తాడేపల్లి రిజర్వ్ ఫారెస్ట్ (RF) లోని కంపార్ట్మెంట్ నం.132లో 9.59 హెక్టార్ల అటవీ భూమి మళ్లింపుకు (కొత్త అటవీ భూభాగం: 9.38 హెక్టార్లు, రీ డైవర్షన్‌కు అవసరమైన భూభాగం: 0.21 హెక్టార్లు) సంబంధించి, విజయవాడలోని కమిషనర్, ఏపీసీఆర్డీఏ తరఫున ప్రతిపాదన.

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను సమగ్రంగా పరిశీలించిన అనంతరం ప్రాదేశిక అధికృత కమిటీ ఆమోదం ఆధారంగా పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, ప్రాదేశిక కార్యాలయం, చెన్నైకు అనుబంధంగా విజయవాడలోని ఉప కార్యాలయం, 1980 వన సంరక్షణ ఏవం సంవర్ధన్ అధినియం సెక్షన్‌లోని '2 (1)' ప్రకారం, తాడేపల్లి రిజర్వ్ ఫారెస్ట్‌లోని కంపార్ట్మెంట్ నం.132 లో 9.38 హెక్టార్ల అటవీ భూమిని రహదారి నిర్మాణం కోసం మళ్లింపుకు కమిషనర్, ఏపీసీఆర్డీఏ వారికి ప్రాథమిక అనుమతిని (స్టేజ్-1) మంజూరు చేసింది.

ఈ అనుమతి క్రింది నిబంధనలకు లోబడి మంజూరు చేయబడింది:

**1. సాధారణ షరతులు**

| క్ర.సంఖ్య | షరతులు |
|---|---|
| 1.1 | మార్చబడిన అటవీ భూమి యొక్క చట్టపరమైన స్థితిలో ఎటువంటి మార్పు లేదు. |
| 1.2 | ప్రివైలింగ్ రేటు వద్ద నికర ప్రస్తుత విలువ(ఎన్‌పివి) యొక్క చెల్లింపు సమయానికి గౌరవనీయ భారత అత్యున్నత న్యాయస్థానం యొక్క తుదినిర్ణయం ప్రకారం ఒకవేళ నిర్ణయించబడితే ఎన్‌పివి యొక్క అదనపు మొత్తం చెల్లించుటకు వినియోగదారు ఏజెన్సీ అండర్‌టేకింగ్ జతపరచాలి. |
| 1.3 | రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అటవీ భూమిలో ఎటువంటి కార్మికుల క్యాంపులు నిర్వహించకూడదు. |
| 1.4 | వినియోగదారు ఏజెన్సీ, సైట్‌లో పనిచేస్తున్న కార్మికులు మరియు సిబ్బందికి ఇంధనం, సాధ్యమైనంత వరకు ప్రత్యామ్నాయ ఇంధనం అందించాలి. తద్వారా సమీప అటవీ ప్రాంతాలకు ఎటువంటి హాని మరియు ఒత్తిడి రాకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలి. |
| 1.5 | అటవీ భూమి ప్రతిపాదనలలో ఉద్దేశించిన ప్రాజెక్టులో నిర్దేశించినవి మినహా మరే ఇతర ఉద్దేశ్యాలకు ఉపయోగించకూడదు. |
| 1.6 | ప్రతిపాదించిన లేఅవుట్ ప్లాన్ కేంద్ర ప్రభుత్వం యొక్క ముందస్తు ఆమోదం లేకుండా మార్పు చేయకూడదు. |
| 1.7 | మార్చుటకు ప్రతిపాదించబడిన అటవీ భూమి కేంద్ర ప్రభుత్వం యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఏదేని ఇతర ఏజెన్సీ, శాఖ, లేదా వ్యక్తులకు ఎట్టి పరిస్థితులలోనూ బదలాయించకూడదు. |
| 1.8 | అటవీ భూమి పరిసర ప్రాంతాలలో వృక్ష, జంతుజాలమునకు ఎటువంటి నష్టం కలుగకూడదు. |
| 1.9 | వృక్షాలను నరికే పనిని తప్పనిసరి అయినప్పుడే మాత్రమే చేయాలి మరియు రాష్ట్ర అటవీ శాఖ యొక్క పర్యవేక్షణలో మాత్రమే ఆ పని చేయాలి. |
| 1.10 | ఈ అనుమతిలో పేర్కొన్న భూవినియోగపు కాలం, వినియోగదారు ఏజెన్సీకి మంజూరు చేయబడే లీజు వ్యవధి లేదా ప్రాజెక్ట్ యొక్క జీవనకాలం, ఇందులో ఏది తక్కువగా ఉంటుందో, దాని వరకు మాత్రమే పరిమితం అవుతుంది. |
| 1.11 | ప్రాజెక్టు పని చేపట్టుట కొరకు నిర్మాణ మెటీరియల్స్ యొక్క రవాణా కొరకు అటవీ ఏరియా లోపల ఎటువంటి అదనపు లేదా కొత్త మార్గాలను నిర్మించకూడదు. |
| 1.12 | ప్రాజెక్టు కొరకు ఉపయోగించిన మొత్తం అటవీ ఏరియాలో 9.38 హెక్టార్లకు మించకూడదు. |
| 1.13 | సంబంధిత డివిజనల్ అటవీ అధికారి పరిసర ప్రాంతాలలో అటవీ ప్రాంతంలో ఎటువంటి ప్రభావం పడకుండా నిర్ధారించుటకు అవసరమైన తగిన చర్యలు చేపట్టాలి మరియు పర్యవేక్షించాలి. |
| 1.14 | వినియోగదారు ఏజెన్సీ ప్రతి సంవత్సరం మార్చి చివరన రాష్ట్ర ప్రభుత్వం లేదా ప్రాంతీయ కార్యాలయమునకు పైన తెలిపిన షరతులకు సంబంధించి వార్షిక స్వయం సమన్వయ నివేదికను సమర్పించాలి. |
| 1.15 | వినియోగదారు ఏజెన్సీ ప్రాజెక్టుకు వర్తించే విధంగా సమయానికి అమలులో ఉన్న వాటి కొరకు ఏవేని ఏ ప్రాజెక్టునకు చెందిన ఎన్‌జిటి ఉత్తర్వు(లు) మరియు అన్ని చట్టాల యొక్క నిబంధనలు, నియమావళి, రెగ్యులేషన్స్, మార్గదర్శకాలు గౌరవనీయ న్యాయ స్థాన ఉత్తర్వు(లు) యొక్క అన్నింటిని పాటించాలి |
| 1.16 | వర్కింగ్ పర్మిషన్ జారీ చేయుట మరియు అదేవిధముగా మార్పు చేయుటకు ముందు షెడ్యూలు తెగలు మరియు ఇతర సాంప్రదాయ అటవీ నివాసితులు(అటవీ హక్కుల యొక్క గుర్తింపు) చట్టాలు 2006 కింద రాష్ట్ర ప్రభుత్వం హక్కులను పరిష్కరించాలి. |
| 1.17 | పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు యొక్క మంత్రిత్వ శాఖ వారు ఏదేని ఇతర నిబంధనను అడవులు మరియు వన్యప్రాణుల యొక్క సంరక్షణ, ప్రొటెక్షన్ మరియు అభివృద్ధి యొక్క ఆసక్తితో సమయానుకూలముగా నిర్దేశించవచ్చు. |
| 1.18 | వినియోగదారు ఏజెన్సీ అవసరమైతే, 1986లోని పరిసరాల పరిరక్షణ చట్టం ప్రకారం నిర్ణీత విధానంలో అనుమతి పొందాలి. |
| 1.19 | ఏదైనా షరతులు పాటించుటలో ఉల్లంఘనకు వన(సంరక్షణ్ ఇవం సంవర్ధన్) అధినియం, 1980 చట్టం, నియమావళి మరియు సంబంధిత మార్గదర్శకాల ప్రకారం నిర్దేశించిన విధంగా చర్యలు తీసుకోబడును. |

**2. ప్రామాణిక షరతులు**

| క్ర.సంఖ్య | షరతులు |
|---|---|
| 2.1 | రోడ్డు వెడల్పు వెలుపల ఓవర్ బర్డెన్ వేయకూడదు. మట్టి త్రవ్వకాలలో వచ్చే బురద తగిన స్థలాలలో వేయవలెను మరియు ఎట్టి పరిస్థితులలోనూ బురద/ వ్యర్థాలు గుట్టల ఏటవాలులో దిగువన వేయుటకు అనుమతించబడదు. |
| 2.2 | ఏవేని కల్వర్టులు/బ్రిడ్జిల యొక్క నిర్మాణం సహజ స్ట్రీమ్స్/నదులు/కాలువలలో నీటి యొక్క సహజ విధానాలకు అటంకంలేని పద్ధతిలో చేపట్టాలి. వాటర్ లాగింగ్‌నకు పెంపు చేయకూడదు మరియు వన్యప్రాణుల యొక్క కదలికలకు హాని కూడా తలపెట్టకూడదు. |
| 2.3 | వినియోగదారు ఏజెన్సీ రాష్ట్ర అటవీ శాఖ వారితో సంప్రదింపుల మేరకు ప్రాజెక్టు వ్యయంలో సమగ్ర భూసంరక్షణ చర్యలు చేపట్టాలి. |
| 2.4 | వినియోగదారు ఏజెన్సీ స్లోప్ నిలకడగా చేయుటకు అవసరమైన విధంగా రిటైనింగ్ గోడలు, బ్రెస్ట్ వాల్స్ మరియు డ్రైనేజి ఏర్పాటు చేయాలి. |

**3. నిర్దిష్టమైన షరతులు**

| క్ర.సంఖ్య | షరతులు |
|---|---|
| 3.1 | లెటర్ నెం.5- 3/2011 - ఎఫ్‌సి(వాల్యూమ్-I) తేదీ 06/01/2022లో మంత్రిత్వ శాఖ వారిచే జారీ చేయబడిన మార్గదర్శకాల ప్రకారం ఈ ప్రతిపాదన కింద మార్చబడిన అటవీ భూమి యొక్క నికర ప్రస్తుత విలువ(ఎన్‌పివి) ఆన్‌లైన్‌లో బదలాయించాలి. అవసరమైన నిధులు సంబంధిత రాష్ట్రం యొక్క కాంపా(CAMPA) ఖాతాలోకి ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా బదలాయించాలి. |
| 3.2 | వైఎస్ఆర్ కడప జిల్లాలోని సావిసెట్టిపల్లె, ప్లాట్ నెం./సర్వే నెం.1178, 12.14 హెక్టార్ల విస్తీర్ణంలో గుర్తించబడిన అటవీయేతర భూమి కంపన్సేటరీ అఫోరెస్టేషన్ కోసం వినియోగించబడునట్లుగా ఆ యొక్క అటవీ సర్వే భూమిని రాష్ట్ర అటవీ శాఖకు బదిలీ చేయబడి మ్యూటేషన్ చేయబడాలి. |
| 3.3 | రాష్ట్ర అటవీ శాఖకు బదిలీ మ్యూటేట్ చేయబడిన అటవీయేతర భూమిని రాష్ట్ర ప్రభుత్వం..భారత అటవీ చట్టం, 1927 యొక్క సెక్షన్ 29 కింద లేదా స్థానిక అటవీ చట్టం యొక్క సంబంధిత సెక్షన్ల కింద రక్షిత అటవీ ప్రాంతంగా ప్రకటించాలి. అటవీ భూమిని వినియోగదారు ఏజెన్సీకి రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసే ముందు ఈ ప్రకటన చేయబడాలి. సంబంధిత నోడల్ అధికారి, ఆ అటవీయేతర భూముల ప్రకటన తర్వాత, ఆ ప్రకటనను పరివేశ్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలి. |
| 3.4 | గుర్తించబడిన అటవీయేతర భూమిలో కంపెన్సేటరీ అఫోరెస్టేషన్‌ను నిర్వహించి పటిష్టపరిచేందుకు అవసరమైన వ్యయం, ఆమోదించిన కాంపిటెంట్ అథారిటీ పథకం ప్రకారం వినియోగదారుల ఏజెన్సీ నుండి వసూలు చేయబడుతుంది. |
| 3.5 | ప్రత్యామ్నాయ అటవీ సంరక్షణ పథకం ఆమోదించబడిన విధంగా సంబంధిత అటవీ భూమి మళ్లింపునకు ఆదేశాలు జారీ అయిన తేదీ నుండి రెండు సంవత్సరాలలోపు ప్రాజెక్ట్ వ్యయంతో రాష్ట్ర అటవీ శాఖ ద్వారా అమలు చేయబడుతుంది. |
| 3.6 | నిర్దేశిత రహదారి ప్రణాళిక, ఎయిమ్స్ మధ్య మిగిలిన భూభాగంలో ఆక్రమణలను నివారించేందుకు పట్టణ అటవీకరణ ప్రాంతంగా అభివృద్ధి చేసే పనులను రాష్ట్ర అటవీ శాఖ చేపట్టాలి. దీనికి సంబంధించిన ఖర్చును వినియోగదారు ఏజెన్సీ నుండి వసూలు చేయాలి. |
| 3.7 | అటవీ ప్రాణుల సంరక్షణ ప్రణాళికలో అండర్‌పాస్‌లు/ఇతర కట్టడాల వలన, అదేవిధంగా వీటి యొక్క రూపకల్పనను, మౌలిక సదుపాయాల వల్ల అటవీ ప్రాణుల మరణాన్ని నివారించేందుకు 2021 ఫిబ్రవరి 12న వన్యప్రాణి సంరక్షణ శాఖ వారు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం నిర్దేశించబడిన విధానంలో అమలు చేయాలి. ఈ ప్రణాళికను ప్రధాన వన్యప్రాణి సంరక్షణాధికారి ఆమోదించాలి. అటవీ ప్రాణుల సంరక్షణ ప్రణాళికను అమలు చేసే ఖర్చును వినియోగదారు ఏజెన్సీ నుండి వసూలు చేయాలి. |
| 3.8 | ఈ ప్రాజెక్టు క్రింద వినియోగదారు ఏజెన్సీ నుంచి స్వీకరించిన నిధులు అన్నీ ఇ-పోర్టల్ (https://parivesh.nic.in/) ద్వారా మాత్రమే కాంపా (CAMPA) ఫండ్‌నకు బదలాయించాలి /జమచేయాలి. |
| 3.9 | మార్పు చేయనున్న అటవీ ఏరియా మరియు సిఏ ఏరియా యొక్క కెఎంఎల్ ఫైల్ అన్ని అవసరమైన వివరాలతో ఇ-గ్రీన్ వాచ్ పోర్టల్‌లో అవసరమైనటువంటి పూర్తి వివరాలతో అప్‌లోడ్ చేయాలి. |
| 3.10 | ప్రభావిత అటవీ ప్రాంతాన్ని సమీక్షించి గుర్తించేందుకు, సంబంధిత అటవీ అధికారి(DFO) నిర్ణయించిన అనువైన దూరంలో, 4 అడుగుల ఎత్తైన సిమెంట్ కాంక్రీట్ స్తంభాలను సంఖ్యలు సూచిస్తూ ఏర్పాటు చేయాలి. దీనికి సంబంధించిన ఖర్చును వినియోగదారు ఏజెన్సీ భరించాలి. |
| 3.11 | రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత ప్రాజెక్ట్‌కై అవసరమైన 0.21 హెక్టార్ల అటవీ భూమి రీ డైవర్షన్ కొరకు ఒక ప్రత్యేక ప్రతిపాదనను సమర్పించాలి. ఈ భూభాగం గతంలో 0.941 హెక్టార్ల అటవీ భూమిగా మళ్లించబడిన భాగంగా ఈఈ, ఆర్&బీ డివిజన్, గుంటూరు కొరకు తాడేపల్లి రిజర్వ్ ఫారెస్ట్ యొక్క కంపార్ట్మెంట్ నం.132లో, NH 16 నుండి ఎయిమ్స్ స్థలానికి రహదారి నిర్మాణానికి మంజూరు చేయబడింది. ఇది MoEF&CC,GoI,RO, చెన్నై, F.No. 4-AP B038/2017-CHN/376, తేది 11.06.2024 ప్రకారం, వన సంరక్షణ ఏవం సంవర్ధన్ అధినియం, 1980 కింద జారీ చేసిన నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం అమలు చేయాలి. |

పైన పేర్కొన్న నిబంధనలు అమలైనట్లుగా నివేదిక అందిన అనంతరం, ఈ ప్రతిపాదనను 1980 వనం సంరక్షణ ఏవం సంవర్ధన్ అధినియం యొక్క విభాగం 2 (1) ప్రకారం తుది అనుమతికి పరిశీలించబడుతుంది. అదనంగా, ఈ ప్రాథమిక అనుమతి ఈ లేఖ జారీ తేదీ నుండి 2 సంవత్సరాల పాటు మాత్రమే చెల్లుబాటుగా ఉంటుందని గమనించాలి. నిర్దేశించిన 2 సంవత్సరాల్లో పై నిబంధనలను పాటించకపోతే, ఈ ప్రాథమిక అనుమతి దానికదే రద్దయినదిగా పరిగణించబడుతుంది.

సం/- కమిషనర్, ఏపీసీఆర్డీఏ, విజయవాడ



పార్టీ జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే ఎస్‌సివి నాయుడు

# సమాజ సేవే లక్ష్యంగా

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**శ్రీకాళహస్తి,మార్చి 29 ప్రభాతవార్త** సమాజసేవే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు అన్నారు.శనివారం ఆయన పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి పూజలు జరిపారు. 1983లో ఎన్‌టిఆర్ రాజకీయాల్లో ప్రభంజనం సృష్టిస్తూ పార్టీని స్థాపించి భారతదేశ రాజకీయ చరిత్రలో సరికొత్త ప్రభంజనం సృష్టించారన్నారు. పార్టీ ఏర్పాటు చేసిన నెలల్లోనే విజయబావుటా ఎగురవేసిన ఘనత ఎన్‌టిఆర్‌ది అన్నారు. మళ్ళీ గత ఏడాది జరిగిన ఎన్నికల్లో రాజకీయ చతురత కల్గిన మేధావి నారాచంద్రబాబు నాయుడు సారథ్యంలో నభూతో అన్నట్లు 175కి 164 స్థానాల్లో విజయం సాధించి రికార్డు సృష్టించారని వివరించారు. ఆది నుంచి తెలుగుదేశం జెండా నిరుపేదలకు అండగా సాగుతుందన్నారు. చంద్రబాబునాయుడు నాయకత్వంలో పార్టీ ప్రజాదరణ పొందుతోందన్నారు. పార్టీకి కార్యకర్తలే వెన్నుముకగా సాగుతుందన్నారు. కూడు,గుడ్డ,గూడు నినాదంతో ప్రజల గుండెల్లో నిలిచిన పార్టీ నేడు యువతకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగిస్తున్నారని వివరించారు. మహోన్నత భావజాలాలు కల్గిన నాయకుడు చంద్రబాబునాయుడు అని నేడు సాంకేతిక పరిజ్ఞానానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తూ చదువుకున్న వారికి ఉపాధి లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్నారని ఆంధ్ర దేశ సర్వతోముఖాభివృద్ధికి పారిశ్రామికీకరణకు కంకణం కట్టుకొని పని చేస్తున్నారని వివరించారు. ఇక యువతకు ఆదర్శంగా యువ నాయకుడు నారాలోకేష్ ఆహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. బూజుపట్టించిన విద్యావ్యవస్థను గాడిన పెట్టడానికి ఆయన పడుతున్న శ్రమ ఇంతా అంతా కాదన్నారు. ఇద్దరు నాయకులను ఆదర్శంగా తీసుకొని స్వార్థరహితంగా పార్టీ కోసం సమాజం కోసం పని చేద్దామని ఎస్‌సివి నాయుడు పిలుపు నిచ్చారు.ఎస్‌సివి నాయుడు తో పాటు మరో మాజీ శాసనసభ్యుడు సత్రవాడ మునిరామయ్య, ఎస్‌సివి దిలిప్, నారాయణ యాదవ్, ప్రకాష్ నాయుడు, అంజూరు సుధాకర్, ప్రసాద్‌నాయుడు పాల్గొన్నారు.

# రైల్వే పదోన్నతుల ఎంపికలో అక్రమాలకు చెక్

**గుంతకల్లు రైల్వే,మార్చి 29,ప్రభాతవార్త** భారతీయ రైల్వేలో పనిచేస్తున్న సిబ్బందికి పదోన్నతులు కల్పించే డిపార్ట్‌మెంటల్ పరీక్షల ఎంపికలో అక్రమాలకు చెక్‌పెడుతూ రైల్వేబోర్డు తాజాగా నూతన సంస్కరణలను అమలులోకి తీసుకొచ్చింది. పాత విధానాన్ని స్వస్తిచెప్పి నూతన విధానాన్ని అమలుకు తెచ్చింది. దేశవ్యాప్తంగా రైల్వేలోని అన్ని విభాగాలలో ఇకపై నిర్వహించే డిపార్ట్‌మెంటల్ పదోన్నతుల నియామకాల ఫలితాలను ఆయా రైల్వే జోన్‌లు, ఉత్పత్తి కర్మాగారాలకు చెందిన హెచ్‌ఆర్‌డి ఉన్నతాధికారులు,ఆయా రైల్వే జోన్‌లకు చెందిన ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్‌లు తుది ఫలితాలు వెల్లడించే ముందు పర్సనల్‌గా సంతకం చేసి ఆమోదించాల్సి ఉంటుంది. ఈ మధ్యకాలంలో వివిధ రైల్వేజోన్‌లలోని కొన్ని డివిజన్‌లలో పదోన్నతుల నియామకాల ప్రక్రియలో అవినీతి ఆరోపణలు వస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే. తూర్పు మధ్య రైల్వేజోన్ పరిధిలోని మొగల్ సరాయ్ డివిజన్‌లో సిఎల్‌ఐల పదోన్నతుల పరీక్షలో అవినీతి, అక్రమాలు జరగడం, బాధ్యులైన ఇద్దరు ఉన్నతాధికారులు, 17మంది లోకో పైలట్లతో సహా 26మందిని సిబిఐ అరెస్టు చేయడంతో, వ్యవహారం కాస్త బట్టబయలు ఆయిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన రైల్వే బోర్డు ఈ ఏడాది మార్చి 4కి ముందు నిర్వహించిన డిపార్ట్‌మెంటల్ పరీక్షలన్నింటిని రద్దు చేసి వాటి నిర్వహణ బాధ్యతలను ఆర్‌ఆర్‌బిల ద్వారా సిబిటి విధానంలో పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది. అయితే కార్మిక సంఘాల నుంచి వస్తున్న ఒత్తిడికి తలొగ్గిన రైల్వే బోర్డు దేశవ్యాప్తంగా 17రైల్వే జోన్‌లు,మరో 6ఉత్పత్తి కర్మాగారాలలో పెండింగ్‌లో ఉన్న 266పదోన్నతుల నియామకాల ప్రక్రియను సజావుగా సాగేందుకు ప్రిన్సిపల్ సిపిఓలు అంతిమంగా నిర్ణయం తీసుకొని తది ఫలితాలను తమ స్వీయ సంతకంచేసాకే తదుపరి ప్రక్రియ ముందుకు వెళ్తుంది. ఈ మేరకు ఆయా రైల్వే జోన్‌లో జనరల్ మేనేజర్(పర్సనల్)లకు రైల్వే బోర్డు ఆదేశించింది.

# ఢిల్లీలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాలు

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాలను ఆ పార్టీ ఎంపీలు ఢిల్లీలో ఘనంగా జరుపుకున్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు నివాసంలో నిర్వహించిన వేడుకల్లో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు సహా టీడీపీ ఎంపీలు పాల్గొన్నారు. పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి పరస్పరం తినిపించుకున్నారు. అనంతరం కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు మీడియాతో మాట్లాడుతూ ఖిఖిఎన్టీఆర్ స్ఫూర్తి, చంద్రబాబు దార్శనికత, లోకేశ్ పట్టుదల, కార్యకర్తల కష్టం వల్ల టీడీపీ దేశంలోనే కీలకపాత్ర పోషించే స్థితికి చేరింది. ఎలాంటి కష్టాలు వచ్చినా టీడీపీ తట్టుకొని నిలబడింది. చంద్రబాబు నాయకత్వంలో కలిసికట్టుగా ముందుకెళ్తున్నాం. బడుగు, బలహీన వర్గాలను ఆదుకుంటున్న పార్టీ తెలుగుదేశం. తెలుగుదేశం పార్టీ మాకు కన్నతల్లి వంటిది. ఎన్నో సవాళ్లు, కష్టాలను అధిగమిస్తూ ముందుకెళ్తున్నాం. దేశ రాజకీయాల్లోనే టీడీపీ కీలకపాత్ర పోషిస్తోంది. తెలుగువాళ్లు ఎక్కడున్నా పార్టీ అక్కున చేర్చుకుంటోంది. విజన్ 2047 స్వర్ణాంధ్రతో కొత్త అభివృద్ధికి నాంది పలుకుతున్నాం. 9 నెలల కాలంలో రాష్ట్రానికి కేంద్రం సహకారం అందిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలు కొత్త వెలుగు చూస్తున్నారు. కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటాం. కార్యకర్తలే పార్టీని నడిపించే రథసారథుల అని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు.

# మచిలీపట్నం-ధర్మవరం ఎక్స్‌ప్రెస్ అనంతపురం వరకే

**గుంతకల్లు రైల్వే,మార్చి 29,ప్రభాతవార్త** సీమాంధ్రలో మచిలీపట్నం-ధర్మవరం- మచిలీ పట్నం మధ్య తిరిగే ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ వరకు అనంతపురం-మచిలీపట్నం-అనంతపురం మధ్య మాత్రమే నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లోని ధర్మవరం రైల్వే స్టేషన్‌లో 5వ నెంబర్ ప్లాట్‌ఫామ్‌లో జరుగుతున్న మౌలిక సదుపాయాల కల్పన పనుల కారణంగా మచిలీపట్నం నుంచి ధర్మవరం వెళ్లే నెంబర్ 17215ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 31నుంచి ఏప్రిల్ 30వరకు అలాగే ధర్మవరం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17216ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ 1నుంచి మే 1వరకు మచిలీ పట్నం-అనంతపురం-మచిలీపట్నం మధ్య మాత్రమే నడుపుతున్నట్లు తెలిపారు.

# పరివారదేవతలకు అభిషేకాలు, శనీశ్వరునికి విశేషాభిషేకాలు

**శ్రీకాళహస్తి, మార్చి 29 ప్రభాతవార్త** శనిగ్రహం కుంభరాశి నుంచి మీనరాశికి ప్రవేశించే సందర్భంగా ఉత్తర భాద్ర నక్షత్రముతో కూడిన శనివారం మరియు అమావాస్య అయినందువల్ల శనీశ్వరునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభిషేక టిక్కెట్లు ఒక్కొక్కటి రూ.300లు తెలిపారు. ఉభిషేకాలు ఉదయం 10 మరియు సాయంత్రం 5గంటలకు నిర్వహించారు. కిట కిట లాడిన శనీశ్వరాలయం ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. అంతేకాక శనివారం సందర్భంగా శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు, అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహు కేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిథులతో కళకళ లాడింది. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసాక ఒక్క సారిగా శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 30వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయు లింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్య భక్తుల తాకిడి మరో వైపు అతిథుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది.



# కరాటం జలాశయంలో ఇద్దరు యువకులు మృతి

**జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త :** కరాటం కృష్ణమూర్తి జలాశయం కుడి కాలువలో పడి ఇరువురు యువకులు శనివారం మృతి చెందారు. జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన కాసర గౌడ వంశీ సుబ్రహ్మణ్యం (25),రామ నారాయణ వంశీకృష్ణ (23) అనే యువకులు స్నానానికి దిగి ప్రమాదవశాత్తు మునిగి పోయారు. సమాచారం తెలుసుకున్న లక్కవరం పోలీసులు యువకుల యొక్క ఆచూకీ తెలుసు కొని కేసు నమోదు చేశారు. సుబ్రహ్మణ్యం మేస్త్రిగా పనిచేస్తుండగా వంశీకృష్ణ ఖాళీగానే ఉంటున్నాడు.కుటుంబాన్ని ఆసరాగా నిలబడే యువకులు చనిపోవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరు అయ్యారు.

# మున్సిపల్ ఉపాధ్యాయుల దీర్ఘకాల సమస్యలను పరిష్కరించాలి

## - విద్యాకమీషనర్‌కు 17న జరిగే ధర్నా నోటీసు అందించిన పిఎంటిఎఫ్

**గుంటూరు విద్య,మార్చి 29,ప్రభాతవార్త :** మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై ప్రత్యక్ష పోరాటానికి సిద్ధపడుతూ శనివారం విద్యాశాఖ కమీషనర్ కి ప్రొగ్రెసివ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (పిఎంటిఎఫ్) రాష్ట్ర నాయకత్వం విద్యాశాఖ కమీషనర్‌కు ధర్నా నోటీసును అందజేశారు.ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ పరిధిలో ఉన్న మున్సిపల్ ఉపాధ్యాయుల న్యాయబద్ధమైన సమస్యలను ఎన్నో సంవత్సరాలుగా ఎన్నో ప్రాతినిధ్యాలు చేసినప్పటికీ ప్రభుత్వం సంబంధిత అధికారుల నుండి సరైన స్పందన లేకపోవడంతో న్యాయబద్ధమైన మున్సిపల్ ఉపాధ్యాయుల హక్కుల సాధనకై కమీషనర్ కార్యాలయం, ఆత్మకూరు,విజయవాడ ఎదుట ఏప్రిల్ 17న ధర్నా చేయడానికి ధర్నా నోటీసులను, డిమాండ్‌ల వినతిపత్రాన్ని కమీషనర్‌కు పిఎంటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస రావు,నవంత్‌లు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...1975 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ అమలుచేయాలని,జీవో నెంబర్ 84అమలు జరగాలి,జీవో నెంబర్ 84(24- 06-2022) ప్రకారం మున్సిపల్ ఉపాధ్యాయులకు స్కూల్ ఎడ్యుకేషన్ లోఉన్న అందరూ ఉపాధ్యాయుల మాదిరిగా సమాన పదోన్నతులు మరియు ఇతర సరీ్వసు అవకాశాలు కల్పించాలి. మున్సిపల్ పాఠశాలల అప్ గ్రేడేషన్ అండ్ పోస్టుల మంజూరు చేయాలి, మున్సిపల్ ఉర్దూ ఉపాధ్యా యులు సమస్యలు పరిష్కారం చేయాలి అని కోరారు .మున్సిపల్ పరిధిలోని ఇతర యాజమాన్య పాఠశాలల విలీన ప్రక్రియను పునఃప్రారంభించాలి. మున్సిపల్ ఉపాధ్యాయులకు ప్రదానోపాధ్యాయుల తదుపరి పదోన్నతుల అవకాశాలు కల్పించాలి, మునిసిపల్ ఉపాధ్యాయులకు అంతర్ జిల్లా బదిలీలను అమలు చేయాలి, పదోన్నతులల్లో 70:30 నిష్పత్తిని పాటించాలి, మున్సిపల్ టీచర్లకు ఏంఈవో -2 పదోన్నతులు కల్పించాలని కమిషనర్‌ను వినతిపత్రం ద్వారా కోరారు.జిపిఎఫ్ ఖాతాలను ప్రారంభించాలి,వర్క్ అడ్జస్ట్‌మెంట్ పేరుతో మున్సిపల్ టీచర్లను అన్యాయంగా ఇతర యాజమాన్యాలకు వైస్ వెర్సా బదిలీ చేయడాన్ని నిలిపివేయాలని కోరారు.

మంత్రులకు ఉన్నతాధికారులకు గతంలో వినతిపత్రాలు సమస్యల పరిష్కారంపై ఇచ్చామని రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు.

# 86మందికి కళారత్న,116 మంది ఉగాది పురస్కారాలునేడు విజయవాడలో ప్రదానం

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం ఆరేళ్ళ తరువాత ఉగాది పురస్కారాలను ప్రకటించింది.2018లో ఏపీ ప్రభుత్వం ఉగాది పురస్కారాలను అందజేసింది.తరువాత సంవత్సరం నుంచి ఈ పురస్కారాలు ఇవ్వలేదు.ఈ పర్యాయం ఉగాది పురస్కారాలు ప్రకటించడంతో పలువురు కవులు,కళాకారులు,చిత్రకారులు,పాత్రికేయులు ఈ అవార్డులపట్ల ఆసక్తి చూపారు.దీనికి తోడుగా సృజనాత్మక,సంస్కృతిక శాఖ గతంలో ఉగాది పురస్కారాలు ఇచ్చిన వారికి ఈ ఏడాది ఇవ్వమని ప్రకటించడంతో పలువురిలో ఈ అవార్డులపై ఆసక్తి పెరిగింది.అయితే ఈ ఎంపిక కమిటీ ఈ నిబంధనను పాటించలేదు.వరుసగా రెండు నుంచి నాలుగు పర్యాయాలు ఈ పురస్కారాలను అందుకున్న వారికే ఇచ్చారు. అయినప్పటికి ఆరేళ్ళ తరువాత పురస్కారాలు ప్రకటించడం సంతోషం కలిగిస్తోందని పలు వ్యాఖ్యానిస్తున్నారు.కళరత్న అవార్డులు పొందిన వారిలో డాక్టర్ కృత్తివెంటి శ్రీనివాసరావు, ఆచార్య శలకా రఘునంద,గుత్తికొండ సుబ్బా రావు, నశీర్ అహ్మద్,దాట్ల దేవానంద రాజు,రాగినేని సత్య నారాయణ(రసరాజు)జెఎస్ మూర్తి,ఆముదాల మురళీ,డాక్టర్ వీఆర్ రసని,బోయి హైమవతి, నందివెలుగు ముకంతే శ్వరరావు, మెండపు ప్రసాద్, ఎస్వీరామారావు. డాక్టర్ కంపెల్ల రవిచంద్రన్,డాక్టర్ ఓటేటి పార్వతీశం,మన్నె శ్రీనివాసరావు,బొర్ర గోవర్ధన్, బివి పద్మనాభం, పోపూరి గౌరీనాథ్, డాక్టర్ ద్వారం లక్ష్మి,డాక్టర్: సాదుల మునిరత్నం, పారుపల్లి శ్రీరంగనాథ్, ప్రొఫెసర్ కె,సరస్వతి, పాలగుమ్మి రాజగోపాల్, మల్లాది బ్రదర్స్, కుమార సూర్యనారాయణ, పసుమర్తి వెంకటే శ్వరశర్మ, పార్వతి రామచంద్రన్,పిల్లా ఉమా మహేశ్వరపాత్రుడు, డాక్టర్ ఖాజా వెంకట సుబ్రహ్మణ్యం,.శ్రీమతి సాయి సౌజన్య శ్రీనివాస్,,డాక్టర్ ఎస్, ఉషారాణి, వి.మాధవ్ రావు, సుంకర చలపతిరావు, విజయకుమార్ సోమంచి, టీవీ రావు, కాటూరి వెంకటేశ్వరరావు, దోర్నాల హరిబాబు, కావూరి సత్యనారాయణ, పట్టి ఓబులయ్య,సింగంశెట్టు ఆరుణకుమారి తదితర 86 మందికి కళారత్నను ప్రకటించారు.

116మంది ఉగాది పురస్కారాలు ప్రకటించారు. విజయవాడ శ్రీతుమ్మలపల్లి శ్రీక్షేత్రయ్య కళా క్షేత్రంలో ఈ నెల30 మంత్రి కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో ఉత్సవాల్లో సీఎం అందజేస్తారు.

# రాష్ట్రంలో అరాచక పాలన

**చిత్తూరు, మార్చి 29 ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అరాచక పాలన సాగుతున్నదని ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమాన కరుణాకర్‌రెడ్డి ఆరోపించారు. చిత్తూరులో అధికార తెలుగుదేశం పార్టీ నాయకులు, మద్దతుదారులు వైకాపా నాయకులు మురళీరెడ్డి ఇంటిపై శుక్రవారం రాత్రి దాడి చేసి తీవ్రంగా గాయపరచడంతో మురళీరెడ్డిని పరామర్శించడానికి శనివారం వచ్చిన భూమన కరుణాకర్‌రెడ్డి తెలుగుదేశం ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతున్నదని, అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందన్నారు. జిల్లా కేంద్రం చిత్తూరులో ఇంత జరుగుతున్నప్పటికీ పోలీసులు మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని, దాడి చేసిన వారిని వదలిపెట్టి దాడిలో గాయపడ్డ బాధితులపై కేసులు నమోదు చేస్తున్నారని ధ్వజమెత్తారు. క్రిమినల్ కేసులను 48 గంటల్లో పరిష్కరిస్తున్నామని గొప్పలు చెప్పుకునే పోలీసులు ప్రస్తుతం సిసి కెమెరా ఫుటేజ్‌ల ఆధారంగా దాడి చేసిన వారిని సత్వరం పట్టుకుని అరెస్టు చేయవచ్చున్నారు.

**కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం**
ఒక పార్లమెంట్ చట్టంచే స్థాపించబడింది
(భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖ అధీనంలోని పూర్వపు రాష్ట్రీయ సంస్కృత సంస్థాన్)
56-57, ఇనిస్టిట్యూషనల్ ఏరియా, జనక్‌పురి, న్యూఢిల్లీ-110058
ఫోన్ నం. 011-28524993, 28524995, 28520979, 28520966
వెబ్‌సైట్: www.sanskrit.nic.in

ప్రకటన నం.CSU/36014/Advt./S-I/2025-26/01 తేది: 25.03.2025

**"సంస్కృతం అభివృద్ధి కొరకు పథకాలు" క్రింద 2025-26 సంవత్సరానికి ఆర్థిక సహాయం నిమిత్తం ఆన్‌లైన్ దరఖాస్తులు కోరబడుతున్నవి**

కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఢిల్లీ, సంస్కృత భాషాభివృద్ధి కొరకు భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖ యొక్క కేంద్ర పథకాలు అమలు చేయటానికి ఒక నోడల్ ఏజెన్సీ. ఆ ప్రకారం 'సంస్కృత అభివృద్ధికి పథకాలు' ఈ దిగువ వాటి కేంద్ర వాటికి వర్తించే విధంగా ఆన్‌లైన్ ద్వారా ఆసక్తిగల NGOs/స్వచ్ఛంద సంస్థలు/విశ్వవిద్యాలయాలు/సంస్థలు/ప్రచురణకర్తలు/వ్యక్తులు/విద్యార్థులు నుండి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు కోరబడుతున్నాయి.

| క్ర. సం. | పథకం పేరు | ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభ తేది | ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ముగింపు తేది |
|---|---|---|---|
| 1. | **సంస్కృతం బోధించటం:-** సంస్కృతం లేదా ఆధునిక సబ్జెక్ట్ ఉపాధ్యాయులను సంప్రదాయ సంస్కృత పాఠశాలలు/మహా విద్యాలయాలు/ప్రభుత్వ పాఠశాలలు/గురు-శిష్య పరంపర సంస్థలు మరియు రెసిడెన్షియల్ స్కాలర్‌షిప్‌ల నియామకం. | 01.04.2025 | 30.06.2025* (ఏమైనా దరఖాస్తు కొరకు పోర్టల్ సంవత్సరం అంతా తెరిచే ఉంటుంది) |
| 2. | **సమ్మాన్ రాశి:-** పేదరికం స్థితిలో నివసించే ప్రఖ్యాత సంస్కృత పండితులకు సాంవత్సరిక గ్రాంట్. | | |
| 3. | ప్రచురణ, అరుదైన సంస్కృత గ్రంథాల భారీ కొనుగోలు మరియు పునర్ముద్రణ. | | |
| 4. | **శాస్త్ర చూడామణి:-** ప్రఖ్యాత శాస్త్రిక విద్వాంసులు లేదా రిటైర్డ్ సంస్కృత పండితుల యొక్క సర్వీస్‌లను వినియోగించుట కొరకు. | | |
| 5. | **సంస్కృతం అభివృద్ధికి కార్యక్రమాలు మరియు కార్యకలాపాలు:-** వివిధ సంస్కృత కార్యక్రమాలకు మరియు కార్యకలాపాల అమలుకు ఆర్థిక సహాయం. | | |
| 6. | **వృత్తి విద్యా శిక్షణ:-** రిజిస్టర్డ్ సంప్రదాయ సంస్కృతం సంస్థల విద్యార్థులకు వృత్తి విద్యా శిక్షణ నిర్వర్తించుట. | | |
| 7. | **అష్టా దశి:-** సంస్కృతం యొక్క పెంపుదల ఐలోపేతం చేయటానికి 18 ప్రాజెక్టులు (నిర్దేశింపబడిన ప్రాంతాలకు మాత్రమే దరఖాస్తు చేయండి). | | |
| 8. | **ఉపకారవేతనాలు:-** సంప్రదాయ/ఆధునిక విద్యా విధానంలో 9వ తరగతి నుండి పి.హెచ్.డి స్థాయి వరకు సంస్కృతం/పాలి, ప్రాకృత భాషలు రెగ్యులర్‌గా చదివే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల ప్రదానం. | | |

* పై పథకాలన్నింటికీ వెబ్‌సైట్ యొక్క ఆన్‌లైన్ పోర్టల్, ఆర్థిక సంవత్సరం అంతా తెరిచే ఉంటుంది. ఏమైనా పైన సూచించబడినట్లుగా 30.06.2025 నాటికి స్వీకరించబడిన దరఖాస్తులు, అపై వెంటనే నిర్వహించే GIAC సమావేశంలో ఆర్థిక సహాయానికి పరిగణించబడతాయి. పైన పేర్కొన్న తేదీ తర్వాత అందిన దరఖాస్తులు, బడ్జెట్ వగైరా అందుబాటునుబట్టి మరియు GIAC (ఛైర్మన్ మరియు సభ్యులు) యొక్క వీలునిబట్టి తర్వాతి GIAC సమావేశాలలో సాధ్యమైనంతగా పరిగణించబడవచ్చు. ఈ విషయంలో, ఒక ఆర్థిక సంవత్సరంలో మాత్రమే అందుబాటయ్యే బడ్జెట్ వీలునిబట్టి ఆర్థిక సహాయం పరిమితి/పరిగణించబడటం జరుగుతుందని గమనించవలెను.

ఆసక్తిగల దరఖాస్తుదారులు ఆర్థిక సహాయం వారి దరఖాస్తులు దాఖలు చేసేటప్పుడు ఈ క్రింది సూచనలను దయచేసి దృష్టిలో ఉంచుకొనవలెను.

i) ఆసక్తిగల దరఖాస్తుదారులు పైన-పేర్కొనబడిన పథకాలను సంబంధించిన వారి దరఖాస్తులను ఆన్‌లైన్ పద్ధతి ద్వారా మాత్రమే పంపవలసినదిగా సూచించడమైనది. ఏ ఇతర పద్ధతి ద్వారా దాఖలు చేసిన దరఖాస్తులు పరిగణించబడవు.
ii) పైన-పేర్కొనబడిన పథకాల మార్గదర్శకాల ప్రకారం, ఆసక్తిగల దరఖాస్తుదారులు అర్హతగల అధారిటీచే విధిగా ధృవీకరించబడిన, నింపిన వారి ఆన్‌లైన్ దరఖాస్తు యొక్క హార్డ్ కాపీతో ప్రచురణలు/పుస్తకాలు/అవశ్యక డాక్యుమెంట్‌లు వగైరాల హార్డ్ కాపీలను దాఖలు చేయవలసి ఉంది. దరఖాస్తు యొక్క అన్ని పేజీలు మరియు అనుబంధాలు ఇంక్‌తో సంతకం మరియు స్వయం-ధృవీకరించబడాలి.
iii) ఆన్‌లైన్ దరఖాస్తులు నింపిన తర్వాత, పూర్తయిన దరఖాస్తుల యొక్క హార్డ్ కాపీ తప్పనిసరిగా వేరుగా **"రిజిస్ట్రార్, సెంట్రల్ సంస్కృత యూనివర్సిటీ, 56-57 ఇనిస్టిట్యూషనల్ ఏరియా, జనక్‌పురి, న్యూఢిల్లీ-110058** వారికి 20 రోజులలో రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపించాలి. కవర్ పైన పథకం యొక్క పేరు రాయాలి.
iv) దరఖాస్తు ఫారం నింపటానికి ముందు, పథకం మార్గదర్శకాలు క్షుణ్ణంగా రిఫర్ చేయవలసినదిగా సూచించడమైనది.
v) ఒక్కొక్క పథకం యొక్క మార్గదర్శకాలు, వేతనం, అవశ్యక డాక్యుమెంట్‌లు, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసే విధానం, దరఖాస్తు పంపే విధానం, వగైరా మరింత ఎక్కువ వివరాలకు సెంట్రల్ సంస్కృత యూనివర్సిటీ వెబ్‌సైట్ www.sanskrit.nic.in/schemes వీక్షించండి.
vi) ప్రతీ పథకంలో ఆటోమేటిక్ రిన్యూయల్ పరిగణించబడదు. అందువలన గత సంవత్సరాల అన్ని గ్రాంటీ సంస్థలు ఒక్కొక్క పథకానికి, పథకాల ప్రమాణాల ప్రకారం తాజాగా దరఖాస్తు పెట్టుకోవాలి.
vii) తదుపరి, ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు పరిగణన లేదా తిరస్కారం నిధుల లభ్యత మరియు GIAC ఆమోదం వగైరా పథక నియమాలపై ఆధారపడి ఉంటుంది. అందువలన ఆర్థిక సహాయం కొరకు ప్రతీ సంవత్సరం స్కీమ్-టు-స్కీమ్ ప్రాతిపదికపై వేర్వేరుగా దరఖాస్తు చేయటం తప్పనిసరి.
viii) ఆసక్తిగల దరఖాస్తుదారులు ఏవైనా స్పష్టతలు లేదా సందేహాలకు, ఇ-మెయిల్ ద్వారా help.schemes@csu.co.in వద్ద లేదా పైన పేర్కొన్న ఫోన్ నంబర్లు లేదా పోస్టల్ చిరునామా ద్వారా సెంట్రల్ సంస్కృత యూనివర్సిటీని సంప్రదించవచ్చును.

గమనిక: దరఖాస్తు నమూనా (పై i) మరియు పథక వివరాలు (పై v) రెండూ పేర్కొనబడిన యూనివర్సిటీ యొక్క వెబ్‌సైట్ దయచేసి సంప్రదించవచ్చును.

CBC 21212/12/0005/2425 సం/- రిజిస్ట్రార్ I/c



## ఇంద్రకీలాద్రిలో అమ్మవారికి పుష్పార్చన

**ఇంద్రకీలాద్రి, మార్చి 29, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో 30 నుండి ఏప్రిల్ 7 వరకు వసంత నవ రాత్రోత్సవాలు నిర్వహిస్తామని ఈవో కె రామచంద్రమోహన్ శనివారం తెలిపారు. మార్చి 30న ఉగాది పర్వదినం రోజున ప్రారంభమయ్యే ఈ వసంత నవరాత్రోత్సవాల్లో వర్ణమయ పుష్పాలతో కొండపై కొలువైన కనకదుర్గమ్మకు ప్రత్యేక పుష్పార్చన నిర్వహిస్తామన్నారు. ఉగాది రోజున ఉదయం 3 గంటలకు శ్రీ అమ్మవారికి ఉపాలయాలలోని దేవతామూర్తులకు స్నప నాభిషేకం, అలంకారం, అర్చన, నివేదన, హారతి నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఉగాది పర్వదినాన ఉదయం 9 గంటలకు శ్రీ అమ్మవారి దర్శనం ప్రారంభమవు తుందన్నారు. ఉగాది పర్వదినం ఒక్కరోజు మాత్రం శ్రీ అమ్మవారి ఆర్జిత సేవలు ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతాయన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు నటరాజస్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన పూజా మండపంలో దేవస్థానం ఆస్థాన సిద్ధాంతి బ్రహ్మశ్రీ చల్లా శ్రీనివాస శర్మ పంచాంగం శ్రవణం చేస్తారని, మధ్యాహ్నం 4 గంటలకు మండప పూజ, అగ్ని ప్రతిష్టాపన, రుద్రహోమం (యాగశాలలో), సాయంత్రం 6 గంటలకు వెండి రథోత్సవం ( శ్రీ మల్లిఖార్జున మండపం నుండి ప్రారంభం) జరుగుతాయన్నారు. ఏప్రిల్ 5, చైత్రమాస శుద్ధ అష్టమి రోజున ఉదయం 6 గంటలకు ఇంద్రకీలాద్రి స్థిత క్షేత్రపాలక హనుమకు, ఘాట్‌రోడ్డు శ్రీ అభయాంజనేయ స్వామివార్లకు అభిషేకం, నాగవల్లీ దళార్చన (తమలపాకు అర్చన), ఏప్రిల్ 6న శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా ఉదయం 10 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహిస్తామన్నారు. ఏప్రిల్ 7న ఉదయం 9 గంటలకు పూర్ణాహుతి, ఉదయం 10.30 గంటలకు శ్రీరాముల వారి పట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తామన్నారు. పుష్పార్చన టికెట్లు భక్తులు ఆన్‌లైన్లో, దేవస్థానం ఆర్జిత సేవా టికెట్ల కౌంటర్లో పొందవచ్చన్నారు.

## బియ్యం కార్డుదారుల ఇకెవైసి నమోదుకు ఏప్రిల్ 30 వరకు గడువు పొడిగింపు

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** బియ్యం కార్డుదారుల ఈకేవైసీ నమోదుకు ఏప్రిల్ 30 పౌరసరఫరాలశాఖ వరకు గడువు పొడిగించింది. తొలుత ఈ నెల 31 వరకే సమయం ఉందని అధికారులు చెప్పినా గుంటూరు జిల్లాలో ఇంకా 1.50 లక్షల మంది మిగిలిపోయారు. చాలామందిలో సందేహాలు ఉండడం, ప్రస్తుతం పరీక్షల కారణంగా పిల్లలు అందుబాటులో లేకపోవడంతో ఇది అనివార్యమైంది. రేషన్ లబ్ధిదారులు ఈకేవైసీ నమోదు చేయించాలని కేంద్ర ప్రభుత్వం, సుప్రీం కోర్టు తీర్పుల ద్వారా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఎవరెవరు చేయించుకోవాల్సి ఉందో ఆ వివరాలను అధికారులు డీలర్లు, సచివాలయాల సిబ్బందికి పంపించారు. ప్రతీ సచివాలయం పరిధిలో కార్డుదారులను మ్యాపింగ్ చేశారు. ఒక దుకాణం పరిధిలో ఉన్నవారిని వేరే దుకాణానికి మార్చారు. పౌరసరఫరాల శాఖ అధికారులు మాత్రం లబ్ధిదారులు ఆయా సచివాలయాల పరిధిలోనే ఉంటారని భావించారు. తీరా చాలామంది వేరే ప్రాంతాలకు వెళ్లడం, ఫోన్ నంబర్లు లేకపోవడంతో ఈకేవైసీ పూర్తి కాలేదు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఈ ప్రక్రియను పట్టించుకోలేదు. చిన్నారుల వేలిముద్రలు అప్‌డేట్‌కాక : బియ్యం కార్డులోని వారంతా ఈకేవైసీ నమోదు చేసుకోవాలని చెప్పటంతో కార్డుదారులు పిల్లలను డీలరు వద్దకో, సచివాలయానికో తీసుకెళ్తున్నారు. ఐదేళ్ల లోపు చిన్నపిల్లలకు గతంలో తల్లిదండ్రుల వేలిముద్రలతో ఆధార్ విశిష్ట గుర్తింపు సంఖ్యను కేటాయించారు. ఇందులో చాలామంది ఐదేళ్ల తర్వాత వారు పిల్లల వేలిముద్రలను అప్‌డేట్ చేయలేదు. దీంతో వీరు ఆధార్ కేంద్రాలకు వెళ్లాల్సి వస్తోంది.

# నేషనల్ క్రికెట్ అకాడమీకి ఎంపికైన జగ్గయ్యపేట యువకులు

### - అభినందించిన కేశినేని చిన్ని, నెట్టెం రఘురామ్, శ్రీరాం రాజగోపాల్



వరుణ్ సాత్విక్, రాజేష్‌లను అభినందిస్తున్న విజయవాడ ఎంపి కేశినేని చిన్ని, నెట్టెం రఘురామ్, జగ్గయ్యపేట శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, మార్చి 29, ప్రభాతవార్త :** నేషనల్ క్రికెట్ అకాదమికి (ఎన్‌సిఏ) ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన ఇరువురు యువకులు టి వరుణ్ సాత్విక్, ఎన్ రాజేష్ ఎంపికయ్యారు. ఈసందర్భంగా శనివారం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు, విజయవాడ ఎంపి కేశినేని చిన్ని, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అభినందించారు. అండర్ 19 ఆల్ ఇండియా స్థాయి కుచ్ బెహార్ ట్రోఫీలో ఆంధ్ర రాష్ట్ర జట్టు నుండి ఉత్తమ ప్రతిభ కనపర్చిన ఆరుగురు క్రీడాకారులను ఎన్‌సిఏ ఎంపికచేసింది. వీరిలో ఇరువరు సాత్విక్, రాజేష్ జగ్గయ్యపేటకు చెందినవారు. వరుణ్‌సాత్విక్ ఆరు మ్యాచ్‌లలో 470 అత్యధిక పరుగులు చేశాడు. రాజేష్ స్పిన్ బౌలర్‌గా రాణించి ఆరు మ్యాచ్‌లలో అత్యధికంగా 34 వికెట్లు తీయటం ద్వారా ఎన్‌సిఏకి ఎంపికయ్యారు. కాగా ఈకార్య క్రమంలో కోచ్ రాజేంద్రప్రసాద్, బివి సుధీర్, కుంచపు హరి తదితరులు పాల్గొన్నారు జగ్గయ్యపేట పట్టణం లోని అమ్మాణి కళాశాలలో శనివారం ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కేంద్రంను ప్రారంభించారు. ఈకార్యక్రమం లో ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, మాజీ వైస్‌చైర్మన్ నూకల కుమారరాజ, యాజమాన్య ప్రతినిధులు కొత్తమాసు మల్లిఖార్జునరావు, రంగాపురం రాఘవేంద్ర, పెనుగొండ సతీష్, జూటూరి అబ్బులు, కెఎన్ రమేష్, జె తిరుపతిరావు, సుధీర్‌బాబు, రాజు, రామతులసి పాల్గొన్నారు. తెలుగు ప్రజల రుణం తీర్చుకునేందుకు తెలుగుదేశం పార్టీ అవిర్భవిం చిందని పలువురు టిడిపి నాయకులు అన్నారు. పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో ప్రధాన నాయకులు రాజగోపాల్, రాఘవేంద్ర, శ్రీరాం సుబ్బారావు, శ్రీరాం ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## మానవసేవే మాధవ సేవ స్ఫూర్తితో ఎన్టీఆర్ స్మారక ట్రస్ట్

### - సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి



కుప్పంలో ట్రస్ట్ తరపున శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందిస్తున్న నారా భువనేశ్వరి

**కుప్పం, మార్చి 29 ప్రభాతవార్త** మానవసేవే మాధవసేవ అని దివంగత ఎన్టీఆర్ స్ఫూర్తితో ఎన్టీఆర్ స్మారక ట్రస్ట్ పనిచేస్తోందని సిఎం చంద్రబాబునాయుడు సతీ మణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజి ంగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా శనివారం కుప్పం టిటిడి కళ్యాణ మండపంలో చిరువ్యాపారులకు తోపుడుబళ్లు, కుట్టుశిక్షణ పొందిన మహిళలకు కుట్టుమిషన్లు, పలువురు దివ్యాం గులకు ట్రైసైకిళ్లను ఆమె ట్రస్ట్ తరపున పంపిణీ చేశారు. ఈసందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ 28 ఏళ్ల క్రితం సిఎం చంద్రబాబు నాయుడు ఆలోచనలు, సహకారంతో ఎన్టీఆర్ ట్రస్ట్ స్థాపించామన్నారు. అప్పటినుంచి పేదలకు, ప్రజలకు ట్రస్ట్ తరపున ఇతోధికసాయంతో పాటు సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఎంతోమంది దాతలు ట్రస్ట్‌కు సహకారం అందిస్తున్నారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు రక్తదాన శిబిరాలు సైతం నిర్వహిస్తున్నామన్నారు. రక్తదానం ఎంతో గొప్పదన్నారు. రక్తదానం చేసేవారు ఎంతోమంది జీవితాలను వెలిగించవచ్చన్నారు. ట్రస్ట్ తరపున అర్ధరా త్రి అయినా ఆపదలో ఉన్న వారికి తమ వాలంటీర్లు రక్తాన్ని ఉచితంగా సరఫరా చేస్తున్నారన్నారు. ట్రస్ట్ ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటుచేసి ఇప్పటిదాకా 7531మందికి శిక్షణ ఇపి ్పంచగా 2500మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య క్లినిక్‌ల ద్వారా 1.60లక్షల మందికి ఉచిత వైద్య సేవలు అందించామన్నారు. ఇందుకై 4.2కోట్లు ఖర్చు చేశామన్నారు. ట్రస్ట్ ద్వారా 14056వైద్య శిబిరాలు నిర్వహించగా 20లక్షలమందికి ప్రయోజనం కలిగిందన్నారు. ఇందుకు 22.43కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్‌చే గండిపేటలో స్కూల్, మహిళా డిగ్రీ కాలేజ్, చల్లపల్లిలో పాఠశాల నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## రాష్ట్ర వ్యాప్తంగా కరువు ప్రభావిత మండలాలుగా ప్రకటించేందుకు సూత్రప్రాయ నిర్ణయం

### రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా



**సిసోడియావిజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా కరువు ప్రభావిత మండలాలుగా ప్రకటించేందుకు సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నామని రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా వెల్లడించారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ కార్యాలయంలో శుక్రవారం హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహించిన కరువు ప్రభావ కమిటీ సమావేశంలో ఆయన ఈ ప్రకటన చేశారు. కరువు మండలాలకు సంబంధించి అధికారిక ఉత్తర్వులు రెండు మూడు రోజుల్లో వెలువడనున్నాయన్నారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ.. జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖలు సమర్పించిన నివేదికలను కమిటీ నిశితంగా పరిశీలించిందన్నారు. ప్రభుత్వం ఎండల తీవ్రత ప్రభావిత మండలాల కోసం అవసరమైన చర్యలను తీసుకోవడానికి కట్టుబడి ఉందన్నారు. ఈ సమావేశం పరిస్థితులను సమగ్రంగా అంచనా వేసి, సాంకేతిక పరిశీలన ఆధారంగా నిర్ణయం తీసుకునేందుకు కీలకంగా నిలిచిందన్నారు. అదనంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన నివేదికలను తాము దృష్టిలో ఉంచుకుని, వర్షపాతం లోటు, పంటల నష్టం, భూగర్భ జలాల స్థాయి, వ్యవసాయ స్థితిగతులను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. "డ్రౌట్ మేనేజ్‌మెంట్ మాన్యువల్ ప్రకారం, రైతులకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం వేసవి తీవ్రతను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తోందని, ఒకసారి అధికారిక ప్రకటన వెలువడిన వెంటనే ప్రభుత్వం తగిన విధంగా సహాయ చర్యలు చేపడుతుందన్నారు. అవసరమైన నిధులు, సబ్సిడీలు, సహాయక కార్యక్రమాలను అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## పార్టీల ఫిరాయింపులు సమకాలీన రాజకీయాల్లో అలవాటుగా మారాయి:మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీల ఫిరాయింపులు సమకాలీన రాజకీయాల్లో ఓ అలవాటు,అభిరుచులుగా మారాయని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో రాజకీయ పార్టీల నేతలు వారి అజెండా ప్రాతిపదికన ఎన్నికలకు వెళ్లేవారని అన్నారు. ఇప్పుడు కేవలం కొంతమంది నాయకుల పేర్లతో వెళ్తున్నారని చెప్పారు. అధికారంలోకి వస్తే ఈ పనులు చేస్తామని చెప్పేవాళ్లు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. ఇప్పుడు పార్టీలు మారడం బాగా అలవాటుగా మారిందన్నారు. పార్టీ ఫిరాయింపులు అనేవి ప్రజాస్వామ్య విరుద్ధం.. ఇటీవల మంచినీళ్లు తాగినంత ఈజీగా పార్టీ మారిపోతున్నారని వెంకయ్యనాయుడు షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆ పార్టీలో వారు ఇటు.. ఈ పార్టీలో వారు అటు.. రావడం పరిపాటిగా మారిందని వెంకయ్యనాయుడు ఆరోపించారు. పార్టీ ఫిరాయింపులను నిషేధిస్తూ... చట్టం తేవాలని కోరారు. ప్రస్తుతం ఉన్న చట్టాల్లో లొసుగులు ఉండటంతో.. వాటిని చూసుకుని మారిపోతున్నారని విమర్శించారు. పార్టీ మారినా పదవులు తీసుకోకుండా ఉంటే... అది ఉల్లంఘన కింద రాదంట అని చెప్పారు. ఎంతమంది పార్టీలు మారినా... ఆ పదవికి రాజీనామా చేయాలనే విధంగా చట్టం చేయాలని అన్నారు.

## హైటెక్ సిటీ, ఎయిర్ పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణాలు విజనరీ లీడర్ బాబు చలువే

### టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యురాలు, హోంమంత్రి వంగలపూడి అనిత

**విజయవాడ, మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీకి బలం, బలగం కార్యకర్తలేనని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు, హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. అవమానాలు, సంక్షోభాలెన్నొచ్చినా పసుపుజెండా రెపరెపలా డుతూనే ఉంటుందని ఆమె స్పష్టవ చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో 43వ టీడీపీ ఆవిర్భావ వేడుకలకు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు అనిత హాజరయ్యారు. అనంతరం ఆమె ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రజలకు 2047 నాటికి ఏం కావాలి.. వచ్చే ఐదేళ్లలో రాష్ట్రాభివృద్ధి ఎలా జరగాలి అని ప్రణాళికలు వేసుకుంటూ ప్రతి ఒక్కరి భవిష్యత్ మార్చే దిశగా శ్రద్ధగా రాసుకుంటున్నవ్యక్తి చంద్రబాబు అన్నారు. మనకు ఏం కావాలో ఆలోచిస్తూ ఏజ్ ఈజ్ జస్ట్ ఏ నంబర్ అంటూ నడిపిస్తున్న నాయకుడు చంద్రబాబు అని చెప్పారు. "నేను కమ్యూనిస్టునో.. సోషలిస్టునో.. క్యాపిటలిస్టునో కాను.. ప్రజల మేలు కోరే హ్యూమనిస్టును" అని ఆనాడు ఎన్టీఆర్ చెబితే..ఆ మాటలను తూచా తప్పకుండా పాటిస్తూ.. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న చంద్రబాబు తనకి తండ్రి సమానులన్నారు. అమెరికాలోని ఇల్లినాయిస్ గవర్నర్ జిమ్ ఎడ్గార్ చంద్రబాబు దార్శనికతకు నిదర్శనంగా "నాయుడు డే"ని ప్రకటించిన విషయాన్ని హోంమంత్రి గుర్తుచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ 2020 అన్నప్పుడు నవ్వారు.. ఇప్పుడు ఫలాలను కళ్లారా చూస్తున్నారన్నారు. హైటెక్ సిటీ,ఎయిర్ పోర్ట్,ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణాలు సహా హైదరాబాద్ అభివృద్ధి విజనరీ లీడర్ బాబు చలువేనన్నారు. పేదరిక నిర్మూలన , తలసరి ఆదాయం పెంపు లక్ష్యంగా పీ4 విధానాన్ని ఉగాది సందర్భంగా ప్రారంభించబోతున్నారని హోంమంత్రి పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 కు అమరావతి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలవడం ఖాయమని తెలిపారు. తరాలు మారినా చరిత్రలో అమరావతి పేరు వినగానే చంద్రబాబే గుర్తొచ్చేలా అభివృద్ధి చేసి చూపుతారన్నారు. 2020 విజన్ గురించి మాట్లాడుకునే సమయానికి తానొక సాధారణ స్టూడెంట్ అని.. ఆ కల తీరే సమయానికి మహిళా అధ్యక్షురాలిగా చంద్రబాబు పక్కన కూర్చునే స్థాయికి ఎదిగానన్నారు.



## పాస్టర్ ప్రవీణ్ సెల్ఫ్ యాక్సిడెంట్

### ఐ.జి అశోక్ కుమార్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో మార్చి 29, ప్రభాతవార్త** ప్రముఖ క్రైస్తవ మత ప్రచారకుడు పగడాల ప్రవీణ్ కుమార్ సెల్ఫ్ యాక్సిడెంట్ వలన మృతి చెంది ఉంటాడని ఐ.జి. అశోక్ కుమార్ తెలిపారు. దీనిపై జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ నర్సింహా కిషోర్ కలిసి ఐజి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. దీనిలో ఐజి మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ కుమార్ 24 హైదరాబాద్‌లో బయలుదేరి విజయవాడ నుండి రాజమహేంద్రవరం రావడానికి మధ్య మూడు గంటలు ఏమి జరిగింది పూర్తి దర్యాప్తు జరుపుతుందన్నారు. ఆయన మృతదేహంపై రాపిడి గాయాలు ఉన్నట్లుగా పోస్ట్ మార్టం చేసిన వైద్యులు గుర్తించారని చెప్పారు. పోస్ట్ మార్టం వీడియో రికార్డింగ్ చేశామన్నారు. దీనిపై సామాజిక మధ్యమలలో రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ కుమార్ ప్రయాణం ప్రారంభం నుండి ప్రతి టోల్ ప్లాజా లో సీసీటీవీ ఫుటేజ్ లు తీసుకున్నామన్నారు. అయితే ఆయన ముందు వెనుక వెలుతున్న నాలుగు కార్లు వెతికే పనిలో ఉన్నాయని దీనితో పాటు ఇంకా పోస్టుమార్టం సంబంధించి పూర్తి నివేదిక రావాల్సి ఉందని వచ్చిన వెంటనే పూర్తి వివరాలు వస్తాయని చెప్పారు.

## కేంద్ర కార్యాలయానికి చేరిన తిరువూరు టిడిపి పోరు

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తపతినిధి:** తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ వ్యవహారశైలిపై తెలుగుదేశం అధిష్టానం తీవ్ర అసహనం ఉంది.తిరువూరు నియోజకవర్గంలో కొలికపూడి సొంత పార్టీలోనే తీవ్ర అసంతృప్తి ఉంది.ఈ క్రమంలో 48 గంటల్లో ఏఎంసీ మాజీ చైర్మన్ రమేశ్‌రెడ్డిపై చర్యలు తీసుకోకపోతే తాను పార్టీకి రాజీనామా చేస్తానని కొలికపూడి అల్టిమేటం జారీ చేయడాన్ని అధినాయకత్వం తీవ్రంగా పరిగణించింది. గత 10 నెలలుగా తిరువూరులో చోటుచేసుకున్న ఘటనలు, క్షేత్రస్థాయి పరిస్థితులు, కొలికపూడి వ్యవహారశైలిపై నివేదిక ఇవ్వాల్సిందిగా మాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, ఎంపీ కేశినేని శివనాథ్, పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త మంతెన సత్యనారాయణరాజుల్ని అధిష్ఠానం ఆదేశించింది.తిరువూరులో జరుగుతున్న వ్యవహారాలు, పార్టీ కార్యకర్తల అభిప్రాయాలు, కొలికపూడిపై వస్తున్న ఆరోపణలు, తరచూ వివాదాల్లో చిక్కుకుంటున్న ఆయన తీరుపై పార్టీ ఇప్పటికే వివిధ మార్గాల ద్వారా నివేదిక తీసుకున్నట్లు తెలుస్తోంది.

# తిరుమల సమాచారం

## వెంకన్న సన్నిధిలో నేడే 'విశ్వావసు' ఉగాది వేడుకలు - విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు




**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగునూతన సంవత్సరం "విశ్వావసునామ" ఉగాది పర్వదినం వేడుకలు తిరుమల ఆలయంలో ఘనంగా జరగనున్నాయి. ఆదివారం ఉగాది ఆస్థానం శాస్త్రోక్తంగా ఆలయ అర్చకుల నిర్వహించనున్నారు. శీనివాసుడు కొలువైన ఆనందనిలయంలోపల బంగారు వాకిలిలో నేటి తెల్లవారుజామున 3గంటలకు సుప్రభాతం అనంతరం ఆలయ శుద్ధి చేస్తారు. ఉదయం 6గంటలకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారికి ,విశ్వక్సేనుల వారికి విశేష సమర్పణ జరుగుతుంది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు విమానప్రాకారం, ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశిస్తారు. ఆ తరువాత వెంకన్న మూలవిరాట్టుకు ,ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపజేస్తారు. ఆ తరువాత పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉగాది ఆస్థానాన్ని బంగారు వాకిలివద్ద ఆగమపండితులు, అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. నేడు ఆలయంలో స్వామివారికి జరిగే ఆర్జితసేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం టిటిడి రద్దు చేసింది. ఉగాది పర్వదినం పురస్కరించుకుని నేటి ఉదయం విఐపి బ్రేక్ దర్శనాలు టిటిడి రద్దు చేసింది.

దర్శనాలకు సంబంధించి సిఫార్సు లేఖలు స్వీకరించలేదు. కేవలం ప్రోటోకాల్ పరిధిలోని విఐపిలను మాత్రమే అనుతిస్తారు. దేవలోకంలో వైకుంఠాన్ని తలపించేలా కలియుగక్షేత్రం తిరుమలను టిటిడి అధికారులు అద్భుతంగా ఫల,పుష్ప అలంకరణలు, విద్యుద్దీపకాంతులతో ఆలయాన్ని చక్కగా తీర్చిదిద్దారు. అన్నిటికంటే మించి తిరుమల ఆలయం ఎదురుగా శ్రీరామచంద్ర మూర్తిని, గజరాజులు, గోమాత వంటి పుష్పాలతో అద్భుతంగా అలంకరిం చారు. ఆలయంలోపల, వెలుపల సువాసనల పుష్పాలతో బంగారువాకిలి, ఆనందనిలయం, వెండివాకిలి, ధ్వజస్తంభం, బలిపీఠం, మహద్వారం ,గోపురం ప్రాంతాలను ఆధ్యాత్మిక అనుభూతి కలిగించేలా తీర్చిదిద్దారు.

## స్వామివారి అనుగ్రహంతో శుభాలు కలగాలి



**తిరుమల,మార్చి 29ప్రభాత వార ప్రతినిధి:** కలియుగప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని శాసనమండలి చైర్మన్ మోషన్‌రాజు ఆకాంక్షించారు. శనివారం ఉదయం ఆయన విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో సినీనటి ఈషారెబ్బ



**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** సినీనటి ఈసారెబ్బ,సినీ దర్శకుడు తరుణ్‌భాస్కర్ శనివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.తెలుగు నూతన సంవత్సరంలో అంతా శుభాలు కలగలని వేడుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయం వద్దకు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన ఆమెను చూడటానికి అభిమానులు ఉత్సాహం చూపారు.

## వేదాంత గురుకుల మహావిద్యాలయంలో వేదవిద్యకు దరఖాస్తులు

**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** శృంగేరి శారదాపీఠం ఆధ్వర్యంలో పల్నాడు జిల్లాలోని మాదిపాడు గ్రామంలో వేదవేదాంత గురుకుల మహావిద్యాలయంలో వేదవిద్యనభ్యసించడానికి ఆసక్తి గల వారినుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ధర్మాధికారి ఆచార్య డివిఆర్ శేషాద్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల్లోని తెలుగు విద్యార్థులకు ఇది ఓ సువర్ణ అవకాశమన్నారు. శనివారం తిరుపతిలో మీడియాప్రతినిధుల సమావేశంలో శేషాద్రి మాట్లాడారు. మహావిద్యాలయంలో వేద విద్యకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, వేదవిద్యఅభ్యసించదలచిన విద్యార్థులు 9963057025నంబర్‌కు వాట్సాప్ సందేశం పంపి మరింత సమాచారం పొందవచ్చని తెలిపారు. దరఖాస్తులను కూడా ఈ వాట్సాప్ ద్వారా విద్యార్థులు నమోదు చేసుకోవచ్చన్నారు. వివిధ శాఖల బోధన అవదుబాటులో ఉంటుందని, పరిశోధన కీలకంగా కొనసాగుతుందన్నారు. కృష్ణ యజుర్వేదం-తైత్తిరీయంశాఖ, శుక్లయజుర్వేదం-కాణ్వశాఖ, రుగ్వేదం-పాకలశాఖ వంటి వేదాలకు సంబంధించిన పూర్తిస్థాయి విద్య అందుబాటులో ఉంటుందన్నారు. ఏడాదికి ఇద్దరు ఘనాపాఠీలు, ముగ్గురు క్రమపాఠులు ఉత్తీర్ణులవుతారని తెలిపారు. వేదవిద్యవికాసానికి 1993లో శృంగేరి శారదపీఠం ఆశీస్సులతో స్థాపించబడిందన్నారు. ఈ గురుకుల మహావిద్యాలయం వేదజ్ఞానం, సనాతనధర్మ పరిరక్షణ, అభ్యసన లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు.గిరిజన విద్యార్థులకు ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేయనున్నామని ఆచార్య శేషాద్రి తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు హరితవనం, వేదవిద్యార్థులకు ప్రత్యేక వసతులు మహావిద్యాలయంలో కల్పించబడు తాయన్నారు. 2035 నాటికి ప్రపంచస్థాయి విద్యాసంస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా శృంగేరి జగద్గురువు సంకల్పిం చారన్నారు. నిజాయితీ, జవాబుదారీతనం, కరుణ,పర్యావరణ పరిరక్షణ విలువలను పాటిస్తూ వేదవిద్యను ప్రచారం చేయడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

# గ్రీన్ ఎనర్జీ కారిడార్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహాయం అవసరం

### - విద్యుత్ శాఖ మంత్రుల సమావేశంలో కేంద్రాన్ని కోరిన మంత్రి గొట్టిపాటి



కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ అధ్యక్షతన వివిధ రాష్ట్రాలకు చెందిన ఇంధన శాఖ మంత్రులు సమావేశంలో మంత్రి

**విజయవాడ,మార్చి29.ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ నుంచి ఉత్తరాంధ్ర వరకు నిరంతర విద్యుత్ సరఫరా కోసం... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే గ్రీన్ ఎనర్జీ కారిడార్ కు కేంద్రం సహాయం చేయాలని కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ కు మంత్రి గొట్టిపాటి రవికుమార్ విజ్ఞప్తి చేశారు. ఇంధన శాఖ కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ అధ్యక్షతన వివిధ రాష్ట్రాలకు చెందిన ఇంధన శాఖ మంత్రులు లక్నోలో శనివారం సమావేశం అయ్యారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో డిస్కంలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి., డిస్కంలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం తీసుకుంటున్న చర్యల్ని కేంద్ర సహాయ మంత్రికి వివరించారు. గడిచిన ఐదేళ్లలో ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ రంగం సర్వనాశనం అయ్యిందని గొట్టిపాటి కేంద్రానికి వివరించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ.50,000 కోట్ల అప్పుల భారం డిస్కంలపై పడినట్లు తెలిపారు. జగన్ ప్రభుత్వంలో డిస్కంలకు రావాల్సిన సబ్సిడీలను కూడా సకాలంలో చెల్లించలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 11,352 కోట్లు డిస్కంలకు చెల్లించి వాటికి పునర్జీవం పోసినట్లు మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. అంతే కాకుండా ఈ ఏడాది ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో కూడా రూ.13,000 కోట్లకు పైగా విద్యుత్ రంగానికి కేటాయించామని తెలిపారు. డిస్కంలను అప్పుల ఊబిలో నుంచి బయట పడేసేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రికి వివరించారు.రాయలసీమ జిల్లాల్లో ఏర్పాట వుతున్న పునరుత్పాదక ఇంధన యూనిట్లలో ఉత్పత్తి అయిన విద్యుత్ ను ఉత్తరాంధ్ర వరకు వాడుకునేలా సరఫరా చేసేందుకు.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే గ్రీన్ ఎనర్జీ కారిడార్‌కు, బ్యాటరీ స్టోరేజ్ విద్యుత్ ప్రాజెక్ట్ లకూ ఆర్థిక సహాయం చేయాలని కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ ను ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి కోరారు. అదే విధంగా ఇంటర్ స్టేట్ ట్రాన్స్ మిషన్ ఛార్జీలను తగ్గించాలన్నారు. ఈగివి ఛార్జీల తగ్గింపుతో ట్రాన్స్ కో బలోపేతం అవుతుందని తద్వారా రాష్ట్ర ఇంధన రంగానికి పునర్వైభవం వస్తుందని గొట్టిపాటి తెలిపారు.

30-3Pg5exH.qxd:30-3Pg5exH.qxd 1/1/02 5:50 AM Page 1



# డబ్బు ప్యాకెట్ కేసులో హైకోర్టు మాజీ జడ్జి నిర్దోషి..

## ప్రత్యేక సిబిఐ కోర్టు తీర్పు



**చండీగఢ్, మార్చి 29:** జడ్జి ఇంటివద్దకు డబ్బు ప్యాకెట్ చేరవేత కేసులో పంజాబ్ హర్యానా హైకోర్టు మాజీ న్యాయమూర్తి నిర్మల్ యాదవ్ నిర్దోషిగా తేలారు. చండీగఢ్‌లోని ప్రత్యేక సిబిఐ కోర్టు శనివారం తీర్పునిస్తూ నిర్మల్ యాదవ్‌ను నిర్దోషిగా వెల్లడించింది. మరో ముగ్గురు నిందితులు కూడా నిర్దోషులేనని తేల్చింది. మరొక నిందితుడు సంజీవ్‌బన్సాల్ కేసు విచారణ సమయంలోనే మరణించాడు. 17 ఏళ్లనాటి అవినీతికేసుపై సిబిఐ ప్రత్యేక కోర్టు అదనపు సెషన్స్ జడ్జి జస్టిస్ అల్కామాలిక్ ఈమేరకు ఉత్తర్వులు జారీచేసారు. 2008 ఆగస్టు 13న నాటి పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిర్మల్‌జిత్‌కౌర్ నివాసానికి ప్రకాశ్‌రామ్ అనే వ్యక్తి వచ్చాడు. ఢిల్లీనుంచి వచ్చినపత్రాలు ఉన్నాయంటూ ఒక ప్యాకెట్ ఇచ్చాడు. కాగా ఆప్యాకెట్‌ను తెరిచి చూడాలని తన ప్యూన్‌కు జస్టిస్ నిర్మల్‌జీత్‌కౌర్‌చెప్పారు. దానిని తెరిచి చూడదా రూ.15 లక్షల నోట్లకట్టలు బయట పడ్డాయి. జస్టిస్ నిర్మల్‌యాదవ్‌నివాసానికి బదులు జస్టిస్ నిర్మల్ జిత్‌కౌర్ ఇంటికి ఆ డబ్బుప్యాకెట్ చేరినట్లు తెలిసింది. దీనితో ప్రకాశ్‌రామ్‌ను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. కేసు నమోదుచేసారు. నాటి గవర్నర్‌ఎస్‌ఎఫ్ రోడ్రిగ్స్ పాలనాయంత్రాంగం ఈకేసు దర్యాప్తును సిబిఐకి అప్పగించింది. మరోవైపు హర్యానా మాజీ అదనపు అడ్వకేట్ జనరల్ సంజీవ్‌బన్సాల్ తన ప్యూన్‌ప్రకాశ్‌రామ్ ద్వారా రూ.15లక్షల సొమ్మును జస్టిస్ నిర్మల్ యాదవ్‌కు పంపినట్లు దర్యాప్తులో తేలింది. అనంతరం ఉత్తరాఖండ్ హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ నిర్మల్ యాదవ్ పదవీ విరమణ రోజయిన 2011 మార్చి 4న సిబిఐ ఛార్జిషీటు దాఖలుచేసింది. డబ్బుచేరవేసిన న్యాయవాది సంజీవ్ బన్సాల్,రూ.15 లక్షలు పంపించిన ఢిల్లీ వ్యాపారి రవీందర్‌సింగ్, ఆయన వ్యాపారభాగస్వామి రాజీవ్‌గుప్తా డబ్బుప్యాకెట్ డెలివరీచేసిన మరో వ్యక్తి నిర్మల్ సింగ్‌పై అభియోగాలు మోపింది. జస్టిస్‌నిర్మల్ యాదవ్ అవినీతికి పాల్పడినట్లు సిబిఐ కోర్టు ఆరోపించింది. అవినీతి నిరోధక చట్టం ఐపిసి లోని పలు సెక్షన్లకింద నిందితులపై అభియోగాలునమోదుచేయాలని కోర్టు ఆదేశించింది. జస్టిస్ నిర్మల్‌యాదవ్ ఈఆరోపణలను ఖండించారు. న్యాయవ్యవస్థలోని సహచరులు తనను టార్గెట్‌చేసి ఈ కుట్రకు పాల్పడ్డారని ఆరోపించారు. తనపై జరుగుతున్న సిబిఐ విచారణను హైకోర్టులో సవాల్‌చేసారు. 84 మంది సాక్షుల్లో 69 మందిని సిబిఐ విచారించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో 10 మంది సాక్షులను నాలుగు వారాల్లోగా మళ్లీ విచారించేందుకు సిబిఐకి హైకోర్టు అనుమతినిచ్చింది అలాగే అనవసరంగా వాయిదాలు వేయవద్దని ట్రయల్ కోర్టుకు సూచనలు జారీ చేసింది. ఈక్రమంలోనే ఈకేసులోని నిందితులందరినీ నిర్దోషులుగా సిబిఐ ప్రత్యేక కోర్టు ప్రకటించింది.

# పాకిస్థాన్ ఇప్పటికైనా ఉగ్రవాదాన్ని వదులుకోవాలి..

## జమ్మూకాశ్మీర్ డిప్యూటీ సిఎం సురీందర్ చౌధరి



**జమ్మూకశ్మీర్, మార్చి 29:** సరిహద్దు అవతల పన్నుతున్న కుట్రల వల్ల తమ పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారని జమ్మూకశ్మీర్ డిప్యూటీ సిఎం సురీందర్ చౌధరి ఆవేదన వ్యక్తం చేశారు. హింసతో ఏమీ సాధించలేమనే విషయాన్ని తెలుసుకుని పాకిస్థాన్ ఇప్పటికైనా ఉగ్రవాదాన్ని వదులుకోవాలని హితవు పలికారు. మూడు దశాబ్దాలుగా అక్కడ ఉన్న ఉగ్రవాదం అంతమై మంచి పరిస్థితులు రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కేంద్ర, ప్రభుత్వం కానీ, జమ్మూకశ్మీర్ ప్రభుత్వం కానీ మన పిల్లల బలిదానాలను ఎప్పటికీ కోరుకోవు. సరిహద్దు అవతల పనుతున్న కుట్రల కారణంగానే వారు ప్రాణాలు కోల్పోతున్నారు. గత 30 ఏళ్లుగా మనపై దాడులుచేస్తున్నా వారు ఏమీ సాధించలేదని ఉగ్రచర్యలకు భారత్ లొంగదని పాకిస్తాన్ గుర్తుపెట్టుకోవాలి. ఆ దేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం వల్ల తనకు తానుగా ప్రమాదాన్ని తెచ్చిపెట్టుకుంటోంది అని సురీందర్ చౌధరి అన్నారు. కథువా జిల్లాలోని సఫియాన్ అడవిలో ఉగ్రవాదులతో రెండు రోజులపాటు జరిగిన ఎన్‌కౌంటర్‌లో పాకిస్థాన్‌కు చెందిన ఉగ్ర సంస్థ జైష్ ఎ మొహమ్మద్‌తో సంబంధం ఉన్న ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా బలగాలు హతమార్చాయి. ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు పోలీసులు ప్రాణాలు కోల్పోగా, ఒక డిఎస్పీతో పాటు నలుగురు సైనికులు గాయపడ్డారు. ఈ ఆపరేషన్ ఇప్పటికీ కొనసాగుతోంది. మృతిచెందిన పోలీసులకు నివాళులర్పించిన అనంతరం సురీందర్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కథువా జిల్లాలోని అడవుల్లో టెర్రరిస్టులు ఉన్నారన్న సమాచారంతో నేషనల్ సెక్యూరిటీ గార్డ్, బిఎస్ఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు, స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ బృందాలు గత అయిదు రోజులుగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఇంకా ముగ్గురునలుగురు ఉగ్రవాదులు స్థానికంగా నక్కి ఉన్నట్లు సమాచారం. ఆర్మీ దుస్తుల్లో ఉన్న ఉగ్రవాదులుతమను మంచినీళ్లు అడిగారని స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో అప్రమత్తమైన భద్రతా బలగాలు వారికోసం వేట కొనసాగిస్తున్నాయి.


# వియత్నాంలో ఉన్న రాహుల్ సభలో ఎలా మాట్లాడతారు?

## అమిత్‌షా ప్రశ్న



**న్యూఢిల్లీ, మార్చి 29:** లోక్‌సభలో తనకు మాట్లాడేందుకు సమయం ఇవ్వడంలేదని విపక్షనేత రాహుల్‌గాంధీ ఆరోపించిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. సభలో మాట్లాడే సమయంలో ఆయన వియత్నాంలో ఉన్నారని వ్యాఖ్యానించారు. సభలో మాట్లాడటానికి నియమాలు ఉన్నాయనే సంగతి బహుశా ప్రతిపక్ష నాయకుడికి తెలియకపోవచ్చు. సభలను ఇష్టానుసారం నడపలేము. బడ్జెట్‌పై చర్చల్లో మొత్తం సమయంలో 42 శాతం సమయం ఆయనకు ఇచ్చారు. పార్లమెంటులో చర్చ జరుగుతున్నప్పుడు ఆయన వియత్నాంలో ఉన్నారు. తిరిగి వచ్చి మాట్లాడతానని పట్టుబట్టారు. పార్లమెంటు అన్నది వారి పార్టీలా కాకుండా, నిబంధనలకు అనుగుణంగా నడుస్తోంది. వారు సభా నియమాలు, నిబంధనలు పాటించాలి అని షా పేర్కొన్నారు. ఇక, దేశంలో ఎమర్జెన్సీ లాంటి పరిస్థితి నెలకొందని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల గురించి రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు షా బదులిస్తూ నిజంగా ఎమర్జెన్సీ ఉంటే కాంగ్రెస్ నేతలు జైల్లో ఉండేవారన్నారు. కర్ణాటక ప్రభుత్వం కాంట్రాక్టుల్లో ముస్లింలకు 4 శాతం కోటా ప్రకటించడాన్ని షా తప్పుబట్టారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం హస్తం పార్టీ మతం ప్రాతిపదికన కాంట్రాక్టులు ఇవ్వడం సమంజసం కాదన్నారు. ఈ సందర్భంగా తమిళనాడులో జరిగే ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందన్నారు.


# మూసివేత దిశగా 'యుఎస్ ఎయిడ్'!



**వాషింగ్టన్, మార్చి 29:** ప్రపంచంలో అతిపెద్ద సహాయ సంస్థ అయిన అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ మూసివేస్తానని ముందే ప్రకటించిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌అన్నంత పని చేశారు. ఇప్పటికే అందులోని వేలమంది సిబ్బందిని తొలగించిన అమెరికా అధ్యక్షుడు తాజాగా సంస్థలో మిగిలిన అన్ని ఉద్యోగాలను తొలగిస్తామని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న యుఎస్ ఎయిడ్ మిషన్లను మూసివేస్తామని ప్రకటించారు. కాగా వినాశకరమైన భూకంపం సంభవించిన మయన్మార్‌కు తమ తరఫున సహాయం అందిస్తామని అన్నారు. మయన్మార్‌కు సహాయక సామగ్రి అందచేస్తామని ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలోనే ఈ నిర్ణయాన్ని వెలువరించారు. చట్టం ప్రకారం అవసరంలేని పదవులను జులై, సెప్టెంబర్‌లలో తొలగిస్తామని ఏజెన్సీ ఉద్యోగులకు మెయిల్స్ అందాయని అధికారిక వర్గాలు పేర్కొన్నట్లు తెలుస్తోంది. దాదాపు 120 దేశాలకు మానవతా దృక్పథంతో సహాయం చేయడానికి, ఆ దేశాల అభివృద్ధికి, భద్రతకు నిధులు సమకూర్చడానికి యుఎస్ ఎయిడ్‌ను నెలకొల్పారు. ఆయా దేశాలకు ఈ సంస్థ వందల కోట్ల డాలర్లను సహాయంగా అందిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా 60 సంవత్సరాలకు పైగా సేవలందించి ఎంతో మంది ప్రాణాలను కాపాడిన ఏజెన్సీని మూసివేస్తే ఎన్నో దేశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని మానవతా సహాయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యుఎస్‌ఎయిడ్‌లోని 83 శాతం కార్యక్రమాలకు అధికారికంగా ముగింపు పలుకుతున్నామని విదేశాంగ మంత్రి మార్కొ రుబియో ఇటీవల పేర్కొన్నారు. '5200 కాంట్రాక్టులను రద్దు చేశాం. ఇప్పటివరకు వేలాది కోట్లడాలర్లు ఖర్చు పెట్టినా ఫలితమివ్వకపోగా కొన్ని సందర్భాల్లో ప్రతికూల ఫలితాలు ఇచ్చాయి. ఏదేమైనా అమెరికా జాతీయ ప్రయోజనాలే ముఖ్యం. ఈ సంస్కరణల కోసం తీవ్రంగా శ్రమించిన డోజ్ సిబ్బంది ధన్యవాదాలు అని ఆయన తెలిపారు.

# కొత్త పన్ను రేట్లు ఏప్రిల్1 నుంచి అమలు

## యుపిఐ చెల్లింపుల వ్యవస్థలోనూ మార్పులు



**న్యూఢిల్లీ, మార్చి 29:** కొత్త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి అమలుకు వస్తోంది. బడ్జెట్‌లోపొందుపరిచిన కొత్త పన్ను శ్లాబ్‌రేట్లు అమలవుతాయి. వీటితోపాటు యుపిఐ చెల్లింపుల వ్యవస్థలోకూడా మార్పులు వస్తున్నాయి. అలాగే యునిఫైడ్ పింఛన్ స్కీం వంటి కొత్త స్కీంలు కూడా అమలుకు రాబోతున్నాయి. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో కొత్తశ్లాబ్‌లను పన్నురేట్లను ప్రకటించిన సంగతి తెలిసిందే. వ్యక్తులు ఎవ్వరైనా 12 లక్షల వరకూ సాలీనా ఆదాయం పొందుతున్నవారిని పన్ను చెల్లింపుల వ్యవస్థనుంచి మినహాయించారు. ఇక వేతన జీవులు మాత్రం ప్రామాణిక తగ్గింపు 75 వేలవరకూ అనుమతులు వచ్చాయి. దీన్నిబట్టిచూస్తే ఎవరైతే సాలీనా 12.75 లక్షల జీతం పొందుతున్నారో వారు ఆదాయపు పన్నునుంచి మినహాయింపు పొందుతారు. ఆదాయపు పన్నులపరంగా నాలుగు లక్షలవరకూ ఎలాంటి పన్నులేదు. నాలుగు నుంచి 8 లక్షలవరకూ ఐదుశాతం, ఎనిమిదినుంచి 12 లక్షల వరకూ పదిశాతం,12 నుంచి 16 లక్షలవరకూ 15శాతం, 16 నుంచి 20 లక్షలవరకూ 20శాతం, 20 నుంచి 24 లక్షలవరకూ 25శాతం, 24 లక్షలకు మించి ఆదాయం ఉన్న వారు 30శాతం చొప్పున పన్నులు చెల్లించే నిబంధనలు అమలుకు వస్తున్నాయి. గత ఏడాది ఆగస్టులోనే యూనిఫైడ్ పెన్షన్‌స్కీంను కేంద్రం ప్రారంభించింది. అయితే ఏప్రిల్ 2025నుంచి అమలుచేస్తామని ప్రకటించింది. ఈ వ్యవస్థ 23 లక్షలమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకుమేలుచేస్తుందని వెల్లడించింది. 25 ఏళ్ల కనీస సర్వీసు ఉన్న వ్యక్తులు 12నెలల సగటు జీతంలో 50శాతం పదవీవిరమణ అనంతరం పింఛన్‌గా వస్తుంది. మరింత భద్రత, సామర్ధ్యంతోకూడినయుపిఐ చెల్లింపులు వ్యవస్థను ఎన్‌పిసిఐ ప్రకటించింది. ఇవన్నీ కూడా ఏప్రిల్ ఒకటినుంచే అమలుకు వస్తున్నాయి. థర్డ్‌పార్టీయుపిఐ ప్రొవైడర్లు అంటే ఫోన్‌పే, గూగుల్‌పే వంటివి ఎన్పీసీఐ నిబంధనలు ఖచ్చితంగా అమలుచేయాలి. అలాగే చెల్లుబాటులోలేని ఫోన్‌నెంబర్లను తొలగించాలన్న ఆదేశాలు అమలుచేస్తాయి. ఇన్ యాక్టివ్ నంబర్లను తొలగించాలని ఆదేశించింది. బ్యాంకులు, పిఎస్‌పి యాప్ మేర మొబైల్‌నంబర్ రద్దు, డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్‌లు వారి డేటాబేస్‌ను ఎన్పీసీఐ నిబంధనలక అనుగుణంగా అప్‌డేట్‌చేయాలని ఆదేశించింది. సుదీర్ఘకాలంగా ఇనాక్టివ్‌గా ఉన్న నంబర్లన్నింటినీ థర్డ్‌పార్టీ యాప్‌లు కూడా తమ డేటాబేస్‌నుంచి తొలగించాలి. ఇక కొత్త ఆర్థికసంవత్సరంలో జిఎస్టీ వ్యవస్థ కూడా ప్రక్షాళనకు వస్తోంది. పన్ను చెల్లింపుదారులకు మరింతభద్రత కల్పించేందుకు జిఎస్టీపోర్టల్‌లోమల్టీ ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ ప్రవేశపెడుతోంది. ఈవేబిల్లులు 180 రోజులకు మించకుండా జారీ అవుతాయి. మూలవనరులవద్ద పన్ను తగ్గింపునకు సంబంధించి జీఎస్టీఆర్ 7 దాఖలు ద్వారా నెలలతరబడి వేచి ఉండాల్సిన అవసరం లేదు. ప్రమోటర్లు, డైరెక్టర్లు జిఎస్టీ సువిధా కేంద్రానికి వెళ్లి బయోమెట్రిక్ ఆథెంటికేషన్ చేసుకోవచ్చు.

# బ్రిటన్ ప్రభుత్వం భారత్‌కు క్షమాపణలు చెప్పాల్సిందే..

## జలియన్ వాలాబాగ్ మారణహోమంపై బ్రిటన్ ఎంపి బాబ్ బ్లాక్‌మాన్

**లండన్, మార్చి 29:** భారత్‌లో శతాబ్దం కిందట చోటుచేసుకున్న జలియన్‌వాలాబాద్ ఊచకోత ఉదంతం ఎప్పటికీ మరిచిపోలేని సంఘటన. భారతీయులపై నాటి బ్రిటిష్ పాలకులు జరిపిన మారణహోమాన్ని ఆదేశ ఎంపి బాబ్ బ్లాక్‌మన్ బ్రిటన్‌పార్లమెంటులో గుర్తుచేసారు. 1919 ఏప్రిల్ 13న జరిగిన ఆ దారుణఘటనను పార్లమెంటులో లేవనెత్తిన విపక్ష కన్సర్వేటివ్ పార్టీ ఎంపి భారత ప్రభుత్వానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసారు. ఆరోజు జరిగిన కాల్పుల్లో వేలాదిమంది అమాయక పౌరులు చనిపోయారని పలువురు గాయపడ్డారని ఎంపి విచారం వ్యక్తంచేసారు. 1919 ఏప్రిల్ 13న జలియన్ వాలాబాద్ వద్దశాంతియుత సమావేశంపై జనరల్ డయ్యర్ బ్రిటిష్ బలగాలను ఆదేశించడంతో బలగాలు తమ వద్ద ఉన్న బుల్లెట్లు పూర్తయ్యేవరకూ కాల్పులు జరిపారన్నారు. 1500మందికిపైగా ప్రాణాలు కోల్పోయారన్నారు. మరో 1200 మంది గాయపడ్డారని తెలిపారు. జనరల్ డయ్యర్ చర్య బ్రిటిష్ సామ్రాజ్యంపై మాయని మచ్చగా మిగిలిపోయిందని, 2019లో అప్పటి ప్రధాని థెరిసా మే ఈ ఘటన ఓ మచ్చగా అభివర్ణించారని గుర్తుచేసారు. ఆసమయంలో ప్రభుత్వం ప్రకటన చేయలేదని, మళ్లీ ఏప్రిల్ 13 రాబోతోందని, దానికంటేముందు ప్రస్తుత ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని కోరారు. భారతప్రజలకు బ్రిటన్ ప్రభుత్వం అధికారికంగా క్షమాపణలు చెప్పాలని ఎంపి బాబ్ బ్లాక్‌మాన్ డిమాండ్ చేసారు.




# పార్లమెంటులో చర్చలను అడ్డుకొనేందుకు కేంద్రం వ్యూహం: ప్రియాంకా గాంధీ




**న్యూఢిల్లీ, మార్చి 29:** పార్లమెంటులో సరైన చర్చలు జరగకుండా బిజెపి అడ్డుకుంటోందని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా విమర్శించారు. చర్చలను ఎలాగైనా నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ వ్యూహాలు పన్నుతోందన్నారు. పార్లమెంటు బయట మీడియాతో మాట్లాడిన ప్రియాంక ప్రజాస్వామ్య ప్రక్రియను కేంద్రం చిన్నచూపు చూస్తోందని దుయ్యబట్టారు. గత కొన్ని పార్లమెంటు సమావేశాలను గమనిస్తున్నా ఏ విధంగానైనా చర్చలను అడ్డుకోవడమే వారి విధానంగా కనిపిస్తోందని ప్రియాంకా గాంధీ వాద్రా పేర్కొన్నారు.

# చైనా ఒక మంచి మిత్రుడే..

## బంగ్లా కేర్‌టేకర్ చీఫ్ మహ్మద్ యూనస్

**బీజింగ్, మార్చి 29:** చైనాను ఒక మంచి మిత్రుడిగా చూడటం తమ దేశానికి ఎంతో ముఖ్యమని బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి మహ్మద్‌యూనస్ అన్నారు. బంగ్లాదేశ్,చైనాల మధ్యసంబంధాలు కొత్తదశలోకి ప్రవేశిస్తాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా మా బంధం బలంగా ఉంది. ఇరుదేశాలమధ్య వ్యాపారం ఇంకా బలంగా ఉంది.చైనా సహకారం వల్ల మేం చాలాప్రయోజనం పొందుతున్నామని అన్నారు. నాలుగురోజుల పర్యటనలో భాగంగా బుధవారం చైనాకువెళ్లిన యూనస్ పర్యటన ముగించుకుని బిమ్స్‌టెక్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు థాయిలాండ్‌కు వెళ్లనున్నారు. పర్యటనలో భాగంగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశం అయిన యూనస్ బంగ్లాదేశ్ ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణకోసం చైనానుంచి పెట్టుబడులు పెంచాలని కోరారు. తీస్తానది సమగ్ర నిర్వహణ, పునరుద్ధరణ ప్రాజెక్టుల్లో పాల్గొనేందుకు చైనా కంపెనీలను బంగ్లాదేశ్ ఆహ్వానించింది. చైనా ఇస్తున్న రుణాలకు వడ్డీలను తగ్గించాలని ఆదేశ నిధులు అందుతున్న ప్రాజెక్టులకు కమిట్‌మెంట్ ఫీజును మాఫీ చేయాలని యూనస్ కోరారు. అలాగే పలు అభివృద్ధిపనులకు మద్దతు ఇవ్వాలన్నారు. షేక్ హాసీనా పదవిని కోల్పోయిన తర్వాత తాత్కాలికసారథి నేతృత్వంలోని బంగ్లాదేశ్ విదేశాంగ విధానంలో మార్పులు వచ్చాయి. భారత వ్యతిరేక దేశాలయిన పాకిస్థాన్, చైనాలకు బంగ్లాదేశ్ దగ్గరవుతూ వస్తోంది ఆదేశాలతో వాణిజ్యసంబంధాలు బలోపేతం చేస్తోంది. దానిలో భాగంగానే 53 ఏళ్లలో తొలిసారి ఇటీవల పాక్ నుంచి నేరుగా బంగ్లాకు కార్గోషిప్, సరకు రవాణానౌకలు చేరుకున్నాయి. ప్రస్తుతం చైనాతో వాణిజ్యసంబంధాలు బలోపేతం చేసుకోడానికి యూనస్ ఎంతో ఆసక్తితో ఉన్నారు.






# ప్రధాని మోడీ ఒక గొప్పనేత

## నాకు మంచి మిత్రుడు: ట్రంప్

**వాషింగ్టన్, మార్చి 29:** భారత ప్రధాని నరేంద్ర మోడీ ఒక గొప్ప ప్రధానమంత్రి అని తనకు మంచి స్నేహితుడని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ కితాబునిచ్చారు. ఆయన చాలా తెలివైన వ్యక్తి అని తనకు అత్యంత మిత్రుడని అన్నారు. మోడీ ఇటీవలే అమెరికాలో పర్యటించారు. ఆయన చాలా తెలివైన వ్యక్తి. మేమిద్దరం మంచి స్నేహితులం. మా మధ్య మంచి చర్చలు జరిగాయి. అవి ఇరుదేశాలకు ఉపయోగకరమైనవిగా భావిస్తున్నానన్నారు. భారత ప్రజలకు గొప్ప ప్రధానమంత్రి ఉన్నారని, ఆదేశంతో నాకు మంచి సంబంధాలున్నాయి. కానీ ఆదేశంతో నాకున్న ఏకైక సమస్య సుంకాలు. ప్రపంచం లోనే అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్‌కూడా ఉంది. వారు బహుశా వాటిని గణనీయంగా తగ్గించబోతున్నారని తాను విశ్వసిస్తున్నానన్నారు. ఏప్రిల్ 2న వారు మన దిగుమతులపై ఎంతసుంకాలు వసూలుచేస్తే నేను కూడా వారినుంచి అంతే వసూలుచేస్తానని ట్రంప్ అన్నారు. మోడీ తన అమెరికా పర్యటనలో సుంకాలు, వసలు, ఇరుదేశాల వ్యూహాత్మక అంశాలపై ప్రధానంగా ఇరువురునేతలు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ట్యారిఫ్‌ల విషయంలో ఎవరికీ మినహాయింపులేదని మోడీతో స్వయంగా చెప్పానన్నారు. ఇరు దేశాలకు ఉపయోగకరంగా ఉండేలా వాణిజ్య ఒప్పందంచేసుకోవాలని నిర్ణయించుకున్నామన్నారు. భారత్ అమెరికా ట్రేడ్ అండ్ ట్యారిఫ్ చర్చల్లో భారత్ ధృఢవైఖరిని ప్రదర్శించింది. కొన్ని వస్తువులపై ట్యారిఫ్ కోతలకు అంగీకరించినప్పటికీ దేశప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యం ఇస్తోంది. సుంకాలు తగ్గించినంత మాత్రాన అమెరికా ఒత్తిడికి లొంగినట్లు కాదని కేంద్ర ప్రభుత్వ అధికారి ఒకరు వెల్లడించిన సంగతి తెలిసిందే.

# కార్నీతో మాట్లాడా..ఇరువురం చర్చించుకున్నాం

## ఫోన్‌చాట్ తర్వాత డొనాల్డ్‌ట్రంప్ వెల్లడి



**టొరంటో, మార్చి 29:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ పొరుగుదేశం కెనడాతో సుంకాల పేరుతోకయ్యానికి కాలుదువ్వుతున్నారు. ఈక్రమంలోనే కెనడా ప్రధాని మార్క్ కార్నీ ట్రంప్‌లు ఫోన్‌లో సంభాషించుకన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ తన సోషల్‌మీడియా వేదిక ట్రూత్‌లో స్వయంగా వెల్లడించారు. తాను కార్నీతో మాట్లాడానని మామధ్య మంచి సంభాషణ జరిగిందన్నారు. చాలా విషయాలపై ఒక అంగీకారానికి వచ్చామని కెనడా ఎన్నికలు ముగిసిన అనంతరం భేటీ అవుతామన్నారు. వాణిజనయం, రాజకీయం వంటి పలు అంశాలపై చర్చిస్తామన్నారు. అది ఇరుదేశాలను గొప్పగా చేస్తోందని ట్రంప్ అన్నారు. అయితే కెనడా ప్రధాని కార్యాలయం మాత్రం స్పందించలేదు. ఏప్రిల్ 28న ఆదేశంలో ఎన్నికలు జరుగుతున్నాయి. ట్రంప్ ఇప్పటికే కెనడా దిగుమతులపై భారీగా ట్యారిఫ్‌లు విదించగా ఇటీవల వాహనదిగుమతులపైనా 25శాతం సుంకం ప్రకటించారు. ఈ కార్యాచరణపై కార్నీ తీవ్రంగా స్పందించారు. ట్రంప్ ట్యారిఫ్ ప్రకటన అనంతరం కార్నీ ఎన్నికల ప్రచారాన్ని అర్థంతరంగా ముగించుకుని కేబినెట్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. వాణిజ్య యుద్ధంలో అనుసరించే వ్యూహాలపై చర్చించారు. అమెరికా సుంకాల విధింపు అన్యాయమని ఇరుదేశాలమధ్య ఉన్న స్నేహబంధం నేటితో ముగుస్తోందన్నారు. సుంకాలుప్రతీకార వాణిజ్యచర్యలతోనే ఎదుర్కొంటామన్నారు. వచ్చేనెల 2నుంచి అమెరికాకు దిగుమతిఅయ్యే వాహనాలపై 25శాతంసుంకాలు అమలులోకి వస్తాయని ట్రంప్‌ప్రకటించారు. ఈ నిర్ణయం కెనడా ఆటోపరిశ్రమకు విఘాతం వంటిదని కెనడాపారిశ్రామికవేత్తలు పేర్కొంటున్నారు. సుమారు ఐదు లక్షల ఉద్యోగాలపై ప్రతికూల ప్రభావంపడుతుందని అంచనావేసారు.

# వివాదాల సుడిలో పెంటగాన్ చీఫ్ పీట్ హెగ్సెత్




**వాషింగ్టన్, మార్చి 29:** అమెరికా బలగాలు ఇటీవల యెమెన్‌పై భీకర దాడులు చేయ డానికి సంబంధించిన ప్రణాళికలు ముందుగానే ఓ పాత్రికేయుడికి తెలియడం అమెరికాలో కలకలం సృష్టిస్తోంది. దీనిపై విచారణకు అధికారులు ఆదేశించారు. ఈ ఆరోపణల వేళ మరో వివాదం తెరపైకి వచ్చింది. సమాచారం లీక్ విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న యుఎస్ రక్షణ శాఖ మంత్రి పీట్ హెగ్సెత్ తన భార్యతో కలిసి పలు కీలక విదేశీ సమావేశాలకు హాజరవడం ఆరోపణలకు దారితీసింది. రెండు ముఖ్యమైన సమావేశాలకు రక్షణమంత్రి భార్య జెన్నీఫర్ హాజరైనట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. అందులో ఒకటి మార్చి 6న బ్రిటన్ రక్షణమంత్రి జాన్ హీలేతో జరిగిన సమావేశం కావడం గమనార్హం. దేశానికి సంబంధించిన సున్నితమైన అంశాలను చర్చించిన ఆ సమావేశాల్లో జెన్నీఫర్ పాల్గొన్నట్లు సమాచారం. యుకె సాయుధ దళాల అధిపతి అడ్మి రల్ టోనీ రాడాకిన్ కూడా ఇందులో పాల్గొని ఇరుదేశాల మధ్య భవిష్యత్ సైనిక సహకారంపై చర్చించినట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఉక్రెయిన్‌తో సైనిక నిఘా భాగస్వామ్యాన్ని నిలిపివేసినట్లు అమెరికా ప్రకటించిన ఒకరోజు తర్వాత ఈ సమావేశం జరిగినట్లు తెలిపాయి. గత నెలలో బ్రెస్సెల్స్‌లోని నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ (నాటో) ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశానికి కూడా హెగ్సెత్ సతీమణి హాజరైనట్లు తెలుస్తోంది. ఆ సమావేశంలో నాటో దేశాలు ఉక్రెయిన్ యుద్ధం, కీవ్‌కు మద్దతు, ఇతర విషయాల గురించి చర్చించారు. విదేశీ నేతలతో సమావేశం అయ్యే సమయంలో ప్రతినిధులు తమ కుటుంబసభ్యులను వెంట తీసుకెళ్లే అవకాశం ఉంటుంది. అయితే చర్చల స్థాయి, రహస్యం, సున్నితత్వం ఆధారంగా కుటుంబసభ్యులు అందులో పాల్గొనాలా, లేదా అనే విషయం ఆధారపడి ఉంటుంది. అధికారుల కుటుంబసభ్యులు జాతీయ భద్రతా చర్చల్లో పాల్గొనడం చాలా అరుదు. హెగ్సెత్ భార్య జెన్నీఫర్ గతంలో ఫాక్స్‌న్యూస్ ప్రొడ్యూసర్‌గా పనిచేశారు. అదే సమయంలో ఆయనను కలిశారు. 2019 లో వీరు వివాహబంధంతో ఒక్కటయ్యారు. అనంతరం కొద్దికాలంపాటు ఆమె ఫాక్స్‌నేషనల్ వైస్‌ప్రెసిడెంట్‌గా వ్యవహరించారు.

# బంగ్లా మాజీ పిఎం షేక్ హసీనాపై సిఐడి కేసు



**ఢాకా, మార్చి 29:** దేశం విడిచి పారిపోయిన బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. మహ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కుట్ర పన్నుతున్నారనే అభియోగంపై హసీనాతోపాటు మరో 72 మందిపై కేసులు నమోదైనట్లు అక్కడి ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. 'కుట్ర వ్యవహారంలో షేక్ హసీనాపై ఢాకా మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో కేసు నమోదైంది. కోర్టు ఆదేశాల మేరకు దీనిపై క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సిఐడి) విచారణ ప్రారంభించింది' అని పోలీసు ఉన్నతాధికారి ఒకరు మీడియాకు వెల్లడించారు. గతేడాది డిసెంబరు 19న షేక్ హసీనా ఆన్‌లైన్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సిఐడికి స్పష్టమైన సమాచారం ఉంది. 'జాయ్ బంగ్లా బ్రిగేడ్' పేరుతో వ్యవస్థను ఏర్పాటు చేసి తద్వారా బంగ్లాలో మళ్లీ హసీనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్నది ఆ సమావేశం ముఖ్య ఉద్దేశం. ఈ నేపథ్యంలో ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు హసీనా కుట్ర పన్నుతున్నారంటూ సిఐడి ఆమెపై కేసు నమోదు చేసింది. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటు చేసుకున్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో గతేడాది ఆగస్టు 5న దేశం వీడిన షేక్ హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి విదితమే. ఈ క్రమంలో హసీనాతోపాటు ఆమె మంత్రివర్గంలో ఉన్న నేతలు, సలహాదారులు, సైనికాధికారులపైనా నేరారోపణలు నమోదయ్యాయి. ఈ క్రమంలో ఢాకా కేంద్రంగా ఉన్న ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ (ఐసిటి) ఇప్పటికే ఆమెకు అరెస్టు వారెంట్ జారీ చేసింది.

# రవి కళారూపం అద్భుతం.!






(నక్కపల్లి ,ప్రభాతవార్త)

మండలంలోని చిన్న దొడ్డి గల్ళు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు దార్ల రవి ఉగాది సందర్భంగా కలశం, మామిడి, కోయిలతో తెలుగు సంస్కృతిని ప్రతిబింబించేలా చెక్కతో రెండు గంటలు సమయం హెచ్చించి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒక రూపాన్ని తయారు చేశాడు.

## సాహసోపేతంగా ఇద్దరు మావోయిస్ట్ మమాండర్లు అరెస్ట్

**తుపాకులు పేలుడు సామాగ్రి స్వాధీనం: అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడి:**

పాడేరు,మార్చ్29,ప్రభాతవార్త



నిషేదిత మావోయిస్టు పార్టీ సభ్యులు పోలీసుల పై ఏవిదంగా దాడిచేయాలి...పోలీస్ లను హతమార్చడానికి పేలుడు పదార్ధాలు ఏవిదంగా పెట్టాలి.. అనే విషయం పై మోతుగుడెం పోలీస్ స్టేషన్ పరిదిలో ని తడిక వాగు గ్రామ శివారు అటవీ ప్రాంతంలో అయుదాలతో మావోయిస్టులు సమావేశం అయ్యారనే ముందస్తు సమాచారం ఈ నెల 28వ తేదీ శుక్రవారం పోలీసు బలగాలు కూంబింగ్ నిర్వహిస్తుండగా కూంబింగ్ చేస్తున్న పోలీసు పార్టీల పై తుపాకులు, కత్తులు లతో దాడి చేయడానికి ప్రయత్నించి. పోలీస్ లను హతమార్చాలనే ప్రయత్నించే క్రమం లో పోలీస్ లు దైర్య సాహసాలతో చాకచక్యంగా మావోయిస్ట్ మడకం మంగ అలియాస్ మంగల్, మావోయిస్ట్ మడివి రమేష్ అలియాస్ ప్రదీప్ లను పట్టుకుని ఇద్దరు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి తుపాకులు, మారణాయుధాలు ఇతర పేలుడు సామాగ్రి,విప్లవ సాహిత్య పుస్తకాలను స్వాధీనం చేసుకున్నామని అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడించారు. శనివారం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడారు.అల్లూరి జిల్లా చింతూరు మండలం, మోతుగుడెం పోలీస్ స్టేషన్ పరిదిలో తడిక వాగు గ్రామ శివారు అటవీ ప్రాంతంలో మావోయిస్ట్ పార్టీ కి చెందిన శబరి ఎల్ ఓ ఎస్ కమాండర్ మడకం మంగ అలియాస్ మంగాల్ ,మడివి రమేష్ అలియాస్ ప్రదీప్ మావోయిస్టు సభ్యులను అరెస్ట్ చేశారన్నారు. అరెస్ట్ చేసిన మావోయిస్ట్ మడకం మాంగా అలియాస్ మంగల్(35) గుత్తికోయా కమ్యూనిటీ. దోకుపదు గ్రామంలో నివాసి. కిస్టారామ్ పిఎస్ పరిమితులు. సుకుమా జిల్లా, చత్తీస్ఘర్ స్టేట్, ఏసిఎం. సబారి లాస్ కమాండర్, సిపిఐ మావోయిస్ట్ యొక్క బి కె – ఎ ఎస్ ఆర్ డివికే, మరో మావోయిస్ట్ మాడివి రమేష్ అలియాస్ ప్రదీప్(25), గుత్తికోయా కమ్యూనిటీ. దబ్బపాదు గ్రామంలో నివసిస్తున్నది. కుంటా పిఎస్ పరిమితులు. ఎన్ / ఓ రీగార్గబా గ్రామం. బెట్టీ పిఎస్ పరిమితులు సుకుమా జిల్లా, చత్తీస్ఘర్ స్టేట్. చెర్లా లాస్ యొక్క పిఎం సి పి ఐ మావోయిస్ట్ యొక్క బి కె – ఎ ఎస్ ఆర్ డి వి కె మడకం మంగ అలియాస్ మంగాల్ (ఎ సి ఎం) అన్నారు. మడివి రమేష్ అలియాస్ ప్రదీప్ వీరిద్దరు పలు హింసాత్మక,విధ్వంసం,ఎదురు కాల్పులు,మావోయిస్ట్ లతో సమావేశాల్లో చురుగ్గా పాల్గొంటూ వస్తున్నారన్నారు.

**మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న సామాగ్రి:-**

303 -(0)1,తుపాకీ, 303 తుపాకీ లైవ్ తూటాలు-05, ?-02,బావోఫెంగ్5, 01,25,900,,ు 01,24,900 విప్లవ సాహిత్య పుస్తకాలు-06 మందు బిల్లలు కల్గిన ప్లాస్టిక్ బాక్స్ లు-02,నలుపు రంగు ప్లాస్టిక్ షీట్స్-02,-02.. -02 నిషేదిత మావోయిస్టు పార్టీకి బి బి ఎవరైనా సహకరించి సంఘ విద్రోహ చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అదేవిధంగా మావోయిస్టులకు సంబంధించిన సమాచారం ఏదైనా ఉంటే వెంటనే పోలీసులు తెలియపరచాలని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ కోరారు.ఈ కార్యక్రమంలో రంపచోడవరంఅడిషనల్ సూపరింటెండెంట్ అఫ్ పోలీసు(ఆపరేషన్స్) ఎ.జగదీష్,అడిషనల్ సూపరింటెండెంట్ అఫ్ పోలీసు. చింతూరు సబ్-డివిజన్ పంకజ్ కుమార్ మీనా,సి ఆర్ పి ఎఫ్ అధికారులు టి దుర్గా రావు, చింతూరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. నిషేధించబడిన మావోయిస్టు పార్టీతో సహకరించే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటారని మరియు సామాజిక వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడివారు. అలాగే మావోయిస్టులకు సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని ఎస్పీ కోరారు.

## భీమిలి ప్రజల సౌభాగ్యం శ్రీ నూకాలమ్మ తల్లి

### విశాఖ ఎంపి శ్రీభరత్

విశాఖపట్నం, మార్చి 29, ప్రభాత వార్త :

భీమిలి ప్రజలు సౌమ్యులు, ఆలోచనపరులు, దైవభక్తి సంపున్నులని విశాఖపట్నం పార్లమెంట్ మెంబెర్ మతుకుమిల్లి శ్రీభరత్ అన్నారు. భీమిలి గ్రామదేవత శ్రీ నూకాలమ్మ అమ్మవారి మహోత్సవాలు సందర్భంగా శనివారం సాయంత్రం టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజుతో దేవాలయంను సందర్శించి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. దేవాదాయ శాఖ అధికారులు స్వాగతం పలుకగా ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి తీర్ధ ప్రసాధములు అందించారు. అనంతరం మీడియాతో ఎంపి శ్రీభరత్ మాట్లాడుతూ ముందుగా భీమిలి ప్రజలు మరియు విశాఖ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు అని చెప్పారు. శ్రీ నూకాలమ్మ తల్లి దివ్యాశీస్సులు ప్రతీ ఒక్కరికీ కలగాలని, అందరూ భాగుండాలని కోరారు. భీమిలి ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారని కానీ ఎన్నడూ ఎటువంటి చిన్న సంఘటన కూడా జరగకుండా నిర్వహించడం చాలా గొప్ప విషయమని అన్నారు. దీనికి కారణం భీమిలి ప్రజల ఐక్యతకు నిదర్శనమని అన్నారు. అన్ని కులాల వారు సాంప్రదాయంగా బద్ధంగా చర్చించుకొని ఒక కమిటీ వేసి గ్రామ పెద్దలు, సంఘ పెద్దలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో అధికారుల ఆలోచనతో నిర్వహిస్తారని అన్నారు. అందుకే భీమిలి ఉత్సవాలు ఎటువంటి చిన్న సంఘటనకు దారితీయవని అన్నారు. విశాఖ పార్లమెంట్ నియోజకవర్గంలో భీమిలి కూడా ఉండటం నా పూర్వజన్మ సుకృతమని అన్నారు. అందరికీ శ్రీ నూకాలమ్మ తల్లి ఆశీస్సులు కలగాలని మనస్ఫూర్తిగా కోరుతున్నానని భరత్ అన్నారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు అల్లిపిల్లి వేణుబాబు, సెక్రటరీ ఎచ్చెర్ల హరి, కోశాదికారి పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, పాసి వినోద్ కుమార్, సన్యాసిరావుతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ ఆవిర్భావ దినోత్సవ ఆడియో విడుదల చేసిన పల్లా శ్రీనివాస్

### అట్లూరి ని ప్రశంసించిన పార్టీ శ్రేణులు

విశాఖపట్నం, మార్చి 29, ప్రభాత వార్త :

తెలుగు దేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం పార్టీ కార్యాలయంలో అట్టహాసంగా జరిగింది. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అట్లూరి నారాయణరావు రూపొందించిన ఆడియో సీడీలను రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అట్లూరి ని పలువురు పార్టీ నాయకులు ప్రశంసలతో ముంచెత్తారు. పార్టీ ని వాడుకుని పైకి ఎదిగిన వారు ఉన్నారు....కానీ పార్టీ అభివృద్ధికి సొంత నిధులు వెచ్చించే వారు అతి కొద్దిమందిలో అట్లూరి అగ్రభాగాన నిలుస్తారని కొనియాడారు. చాలామంది కార్యక్రమాలు జిల్లా స్థాయిలో చేపడతారని, కానీ అట్లూరి మాత్రం పార్టీ కార్యక్రమం ఏదైనా రాష్ట్ర స్థాయిలో చేపడతారని అన్నారు. పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు, లోకేష్ వరకూ అందరికీ సేవలు అందించిన చరిత్ర అట్లూరి కి ఉంది. నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర విజయవంతం కావడానికి అట్లూరి కృషి చేశారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీ ని అంటిపెట్టుకుని ఉండేవారు అతి తక్కువ మంది ఉంటారని, వారిలో అట్లూరి ది ప్రధమ స్థానం అని కొనియాడారు. ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ కన్వీనర్ గా అట్లూరి నారాయణరావు పోషించిన పాత్ర కూడా చిన్నదేమీ కాదని, అందుకే ఆయన అటు నందమూరి కుటుంబానికి ఇటు నారా కుటుంబానికి ఆత్మీయులు కాగలిగారని ప్రశంసించారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

(7వ పేజీ నుంచి తరువాయి)

రికార్డ్ సృష్టించిందని చెప్పారు విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ టీడీపీ వచ్చిన తరువాత బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగిందని చెప్పారు. కార్యకర్తలు ఎమ్మెల్యేలు, మంత్రులు అయింది ఒక్క తెలుగు దేశం పార్టీలోనే అని అన్నారు. కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, ఉత్తర నియోజకవర్గం నాయకులు వెల్లంకి భరత్, టిడిపి నాయకులు గొంపా కృష్ణ, ఈతలపాక సుజాత, రాజమండ్రి నారాయణ, అనసూరి మధుసూధన రావు, తమ్మిన విజయ్ కుమార్ లొడగల కృష్ణ, ఊరుకూటి డేవిడ్, కోటా నరేష్ తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

**వి ఎం ఆర్ డి ఎ పార్క్ ల్లో సదుపాయాల కల్పన కు ప్రాధాన్యత**

## వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్

విశాఖపట్నం, మార్చి 29, ప్రభాత వార్త :

వి ఎం ఆర్ డి ఎ కి చెందిన పార్క్ ల్లో మౌలిక సదుపాయాలు, వాకర్లు కోరిన వసతులు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ అన్నారు. శనివారం ఉదయం హెల్త్ ఏరినా లో నిర్వహించిన ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలని, అందుకు అనుగుణంగా వి ఎం ఆర్ డి ఎ పార్క్ లు తీర్చిదిద్దుతున్నామన్నారు. అన్ని పార్క్ ల్లో ఆరుబయట వ్యాయామ పరికరాలు ఉంచుతామని తెలిపారు. అనంతరం హెల్త్ ఏరినా వాకర్ సంఘం ప్రతినిధులతో వారికి అవసరమైన సదుపాయాలు కోసం చర్చించారు.

## గీతంలో ఉగాండా విద్యార్థుల సమావేశం

(7వ పేజీ నుంచి తరువాయి)

విద్య యొక్క ప్రాముఖ్యతపై చర్చించారు. గీతం విశ్వవిద్యాలయంపై ప్రశంసలు కురిపించారు. గీతం ప్రో వైస్-చాన్సలర్ ప్రొ. వై. గౌతమరావు ఉగాండా ప్రతినిధులతో జరిగిన సమావేశంలో గీతంలో అంతర్జాతీయ విద్యార్థులకు సంబంధించిన ప్రత్యేక సౌకర్యాలను, విద్యా మరియు సాంస్కృతిక మార్పిడి ప్రోగ్రామ్స్ గురించి వివరించారు. గీతం లో ప్రపంచ స్థాయి అధ్యాపకులు, పరిశోధన ఆధారిత అభ్యాసం మరియు పరిశ్రమకు సంబంధించిన అనుభవం ద్వారా అంతర్జాతీయ స్థాన్న విద్య కేంద్రంగా బలోపేతం చేస్తున్నట్లు వెల్లడించారు. గీతం అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డైరెక్టర్ డా.కే.పి.కిషన్, అంతర్జాతీయ విద్యాధికారి చంద్రనేష్ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## జీవీఎంసీ కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకోకుండా రక్షించాలి

(7వ పేజీ నుంచి తరువాయి)

భయపడకుండా లంచాలు డిమాండ్ చేస్తున్నారని, అంతే కాకుండా కొందరు అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు అవుట్ సోర్సింగ్ సిబ్బంది కాంట్రాక్టర్ల అవతారం ఎత్తి కోట్లాది రూపాయలు జీవీఎంసీ నుంచి కొల్లగొడుతున్నారని అన్నారు. దీనికంతటికి కారణం ఇద్దరు ముగ్గురు చిన్న కాంట్రాక్టర్లు బ్రోకర్ల అవతారం ఎత్తి కొందరు అధికారులతో కుమ్మక్కై అవినీతిని ప్రోత్సహిస్తున్నారని, దీనిపై అవినీతి నిరోధక శాఖ అధికారులు పూర్తిగా దృష్టి సారించాలని అన్నారు. దీనిపై కలెక్టర్, జీవీఎంసీ చీఫ్ ఇంజనీర్ స్పందించి సమగ్ర విచారణ జరిపి దర్యాప్తు చేయాలని డిమాండ్ చేసారు.

## తండ్రికి తగిన తనయ ప్రియాంక

(7వ పేజీ నుంచి తరువాయి)

దూసుకుపోతుంది. తన తండ్రి మంత్రి గా యంయల్ఏ గా ఇదే భీమిలి నియోజకవర్గం లో వైసిపి పార్టీ తరుపున ఓ ప్రజా ప్రతినిది గా సేవలు అందించే సమయంలో వైసిపి పార్టీ కార్పొరేటర్ గా (జీవియంసి చీఫ్ విప్) గా సంక్షేమం అభివృద్ధి క్రింద 130 కోట్ల కు పైగా వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. ఆమె గత వైసిపి ప్రభుత్వం లో మధురవాడ ప్రజలు ఎదుర్కొనే ప్రదాన సమస్య చంద్రంపాలెం ప్రభుత్వ పాటశాల నుంచి విద్యార్ధులు తో పాటు పాదచారులు ఇటు నుంచి అటు వైపు వెళ్ళే విదానంలో పలు వాహనాలు డీకొట్టి ప్రమాదాలు గురై చనిపోవడం జరిగింది అని అప్పుడు మధురవాడ జాతీయ రహదారి పై ఫుట్ ఓవర్ క్రాసింగ్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలనే ఉద్దేశంతో 12-01-2024 లో శంకుస్థాపన చేయడం జరిగింది. ఫుట్ ఓవర్ క్రాసింగ్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం ఎంత ప్రాముఖ్యమో అనే విషయాన్ని మరొక మారు గుర్తెరిగి బ్రిడ్జి నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ శనివారం విశాఖ జిల్లా జీవియంసి ప్రదాన కార్యాలయం లో మేయర్ గొలగాని హరి కుమారి కి , జిల్లా కలెక్టర్ (ఇంచార్జ్ జీవియంసి కమిషనర్) యం.యన్ హరింద్ర ప్రసాద్ కి ముత్తంశెట్టి ప్రియాంక వినతి పత్రం సమర్పించారు.

## శ్రీ నూకాంబిక అమ్మవారికి ప్రత్యేక పూజలు

అనకాపల్లి, మార్చి 29, ప్రభాత వార్త :



గవరపాలెం శ్రీ భోగ లింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీ నూకాంబిక అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఫాల్గన మాస శివరాత్రి శుభ సందర్భంలో ఆలయ అర్చకులు పేరూరి చిన్ని స్వామి , సాత్విక్ ఆధ్వర్యంలో ప్రదోషకాలంలో మహాన్యాస రుద్రాభిషేక అనంతరం శ్రీ నూకాంబిక అమ్మ వారిని కొత్త అమావాస్య శుభ సందర్భంగా అలంకరించి దీపాలంకరణ సేవ చేశారు. ఆలయ చైర్మన్ ఎస్ఎఫ్ఐ సత్యనారాయణ, ధర్మకర్తల మండలి, .ఆలయ కార్యనిర్వహణాధికారి మురళీకృష్ణ. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాల స్వీకరించారు .

# మీ కుటుంబానికి న్యాయం చేస్తా

### డాక్టర్ సుధాకర్ కుటుంబాన్ని ఓదార్చిన హెూం మంత్రి అనిత




విశాఖపట్నం, మార్చి 29, ప్రభాత వార్త :

వైసీపీ ప్రభుత్వ వేధింపులకు ప్రాణాలు కోల్పోయిన నర్సీపట్నం ఆస్పత్రి మత్తు వైద్యుడు డాక్టర్ సుధాకర్ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హెూం మంత్రి అనిత హామీ ఇచ్చారు. కరోనా సమయంలో మాస్కులు అడిగినందుకు డాక్టర్ సుధాకర్పై కేసులు పెట్టారు. నడిరోడ్డుపై లాఠీలతో కొట్టి, మానసిక వైద్యశాలలో చేర్చి తీవ్రంగా వేధించిన సంగతి తెలిసిందే. ఆ తరువాత ఆయన చనిపోయారు. ఆ కేసుల విచారణ ఇంకా పూర్తికాలేదు. ప్రస్తుతం డాక్టర్ సుధాకర్ కుటుంబం ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఆయన తల్లి కావేరీబాయి ఇటీవల మంత్రి అనితకు ఫోన్ చేసి 'ఓసారి కలుస్తాం. న్యాయం చేయాలి' అని కోరారు. తానే స్వయంగా ఇంటికి వచ్చి కలుస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఆ మేరకు శుక్రవారం విశాఖపట్నం సీతమ్మధారలో ఉంటున్న కావేరీబాయి ఇంటికి వెళ్లి పరామర్శించారు. డాక్టర్ మరణం తరువాత జరిగిన విషయాలు అడిగి తెలుసుకున్నారు. తమ కేసును సీబీఐతో విచారణ చేయించాలని హైకోర్టు ఆదేశించిందని, అయితే అది ఇంకా పూర్తికాలేదని కావేరీబాయి తెలిపారు. అన్ని విషయాలు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన న్యాయం జరిగేలా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## పెద వాల్తేరు లో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, మార్చి 29, ప్రభాత వార్త



: 20 వ వార్డు గాంధీ సెంటర్ పెద్ద వాల్తేర్ వద్ద తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు కి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి చోడే వెంకట పట్టాభి రాం, బైరెడ్డి పోతన్న రెడ్డి చేతుల మీదుగా నివాళులు అర్పించే కార్యక్రమం జరిగింది. అనంతరం జండా వందనము కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పట్టాభిరాం మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత ఎన్టీఆర్ ది అన్నారు. బైరెడ్డి పోతన్న రెడ్డి మాట్లాడుతూ అటు సినిమా రంగంలో నటుడిగా, నిర్మాతగా, దర్శకుడు గా ప్రత్యేక గుర్తింపు పొంది ఇటు రాజకీయ రంగంలో తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ఎన్టీఆర్ ది అని, ఎన్టీఆర్ కి భారత రత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి. వాసు, మద్ది శ్రీను, కాళ్ళ శంకర్, చినిపిల్లి రామిరెడ్డి, మరడ సితన్న రెడ్డి, జ్యోతి, మూర్తి, గోవింద రెడ్డి, పి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో ఘోరరోడ్డు ప్రమాదం

**- ఒకరు మృతి ..మరొకరికి గాయాలు**

(విశాఖ క్రైమ్ – ప్రభాత వార్త)



విశాఖ నగరంలోని ఎంవీపీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదంలో జరిగింది..ఈ ఘటనలో యువకుడు మృతి చెందాడు. వివరాల్లోకెళ్తే పెందూరుపేట, ఫిషింగ్ హార్బర్ కు చెందిన పిల్లా పైడిరాజు (23),పిల్లా చంటి ( 25) లు శనివారం ఏపీ 39 అర్జీ 5980 నెంబరు గల ద్విచక్ర వాహనంపై హనుమంతువాక మీద వెంకోజీపాలెం మార్గంలో అతివేగంగా ప్రయాణిస్తూ డివైడర్ను ఢీకొన్నారు.. దీంతో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించి పిల్లా పైడ్రాజు అక్కడికక్కడే మృతి చెందాడు మృతి చెందాడు.. కాగా పిల్లా చంటి అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న ఎంవీపీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కేజీహెచ్ కు తరలించారు.. జతగాత్రుడని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.. ఎంవిపి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

# మహా బడ్జెట్...

(7వ పేజీ నుంచి తరువాయి)

మేయర్ పై కార్పొరేటర్ లు విరుచుకుపడ్డారు. తర్వాత అధికారులు ఇచ్చిన సమాధానం కూడా వారు సంతృప్తి చెందగా బడ్జెట్ ప్రవేశపెట్టమని మేయర్ ని టిడిపి ఫ్లోర్ లీడర్ పీల శ్రీనివాస్ కోరారు. దీంతో బడ్జెట్ ను మేయర్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025 బి26 గాను బడ్జెట్ అంచనాలు తెలిపారు. ఆదాయ వెయ్య అంచనాలను తయారు చేయుటకు ముందు గత ఏడాది డిసెంబర్ 14వ తేదీ స్థాయి సంఘంలోకి సమర్పించామని వారు క్షుణ్ణంగా పరిశీలించి బడ్జెట్ తయారు చేశామని చెప్పారు.

**2025బి26 సంవత్సరపు జమల అంచనాలపై వివరణ...**

ఆదాయం... ఈ ఏడాదికి గాను ఆదాయంలో సాధారణ జమల క్రింద 1,79,119 లక్షల మూలధనం , జమల కింద 2,48,842 లక్షలు మొత్తం 4,27,961 లక్షలు జమలు ఆశించినట్లు చెప్పారు. పన్నులు.. ప్రస్తుతం నగరపాలక సంస్థ వసూలు చేస్తున్న పన్నులలో ఈ బడ్జెట్లో 69,900 లక్షలు అంచనా వేశారు. నీటి సరఫరా చార్జీలు పట్టణ ప్రణాళిక విభాగము వసూళ్లు, దుకాణాలు తోపాటు ఇతరత్రా పనులకు గాను ఈ ఏడాది 86,219 లక్షలు గా అంచనా వేశారు. ప్రభుత్వం నుండి సంక్రమించు ఆదాయం... ఈ పద్దు కింద స్టాంపు డ్యూటీ పై సర్ చార్జీ, వృత్తి పన్ను, తలసరి గ్రాంటు, మోటారు వాహనాల పన్ను రాయితీ నష్టపరిహారాలు మెజిస్టీరియల్ జరిమానాలు ప్రభుత్వం నుంచి వచ్చే ఆదాయంగా బడ్జెట్లో చూపబడిందని చెప్పారు. ఈ పద్దుల కింద 23,000 లక్షలు అంచనా వేశారు.

**ప్రభుత్వ గ్రాంట్లు...**

పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి నిధులనుండి 2025బి26 కుగాను బడ్జెట్ అంచనాలో 1000 లక్షలు , 2024బి25 ఏడాదిలో సవరించిన బడ్జెట్ అంచనాలలో 1850 లక్షలు వచ్చేయ్ అని ఆశించినట్లు పేర్కొన్నారు.

**బ్యాంకులు ఆర్థిక సంస్థలు బాండ్ల ద్వారా రుణాలు...**

నగర పాలక సంస్థ జోన్ 2 మధురవాడ ప్రాంతంలో భూగర్భ మురుగునీటి వ్యవస్థ అభివృద్ధి కొరకు నగరపాలక సంస్థకు అవసరమైన సొమ్మును 2025బి26 ఏడాదిలో రూ 55,300 లక్షలు, 2024బి25 ఏడాదిలో 55,300 లక్షలు బ్యాంకు, ఆర్థిక సంస్థలు బాండ్లు, ఇంటర్నేషనల్ ఫైనాన్సు కార్పొరేషన్ ద్వారా రుణాలు తీసుకుని నిధులు సమకూర్చుకునేందుకు బడ్జెట్ నందు పొందుపరచడమైనదని తెలిపారు.

**2025బి26 ఏడాదిలో ఖర్చులు అంచనా పై వివరణ....**

మహావిశాఖ నగరంలో ప్రజలందరూ అవసరమైన మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యము, వీధి దీపాలు, రోడ్లు, ఫ్లేవర్ , కాలువలు, భూగర్భ డ్రైనేజీ, పార్కులు, భవనములు, కళ్యాణ మండపాలు, ఆడిటోరియంలు, స్టేడియంలు నిర్వహణ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించుటకు అన్ని వాటిల్లో చేపట్టవలసిన పనులు ప్రతిపాదనలు అమల కొరకు వివిధ పద్దుల కింద బడ్జెట్ ను కేటాయించామని తెలియజేశారు. 2025బి26 సంవత్సరంలో బడ్జెట్ అంచనాలలో అన్ని పద్దుల కింద రూ 4,60,140 లక్షలు ఖర్చు అంచనా వేయగా 2024బి25 ఏడాదిలో సవరించిన బడ్జెట్ అంచనాలో 4,58,254 లక్షలు ఖర్చు కాగలదని అంచనా వేసినట్లు పేర్కొన్నారు. గతంలో చేపట్టిన పూర్తికాని పనులకు ప్రస్తుత ఏడాదిలో మంజూరైన పనులకు , జరుగుతున్న పనులకు సవరించి అంచనాలలోనూ, ఈ బడ్జెట్ అంచనాలలోనూ తగు కేటాయింపులు చేసినట్లు చెప్పారు.

**ఇంజనీరింగ్...(పబ్లిక్ వర్క్స్)**

నగరపాలక సంస్థ జోన్ టు మధురవాడ ప్రాంతంలో భూగర్భ మురుగునీటి వ్యవస్థ అభివృద్ధి కొరకు 2025బి26 ఏడాదిలో బడ్జెట్ అంచనాలు రూ 55,300 లక్షలు తోపాటు 2024బి25 సవరించిన బడ్జెట్ అంచనాలో రూ 47,100 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. రోడ్ల నిర్వహణ తోపాటు గుంతలు పోచడం కొరకు ఈ బడ్జెట్ అంచనాలో 7,700 లక్షలు కేటాయించినట్లు చెప్పారు.

**ఆధునిక విద్యుద్దీకరణ....**

నగరంలో ప్రధాన సాధారణ రహదారుల్లో ఆధునిక విద్యుతికరణ నిమిత్తం ఈ బడ్జెట్ అంచనాలలో 14 కోట్ల కేటాయిస్తున్నట్లు చెప్పారు. వీధి దీపాల నిర్వహణ నిమిత్తం 2025 26 ఏడాదిలో బడ్జెట్ అంచనాలలో మూడు వేల లక్షలు కేటాయించామని నగరంలో పార్కుల విద్యుత్కరణ నిర్వహణ కొరకు ఈ బడ్జెట్లో 700 లక్షలు కేటాయిస్తున్నట్లు చెప్పారు.

**మంచినీటి సరఫరా....**

నగరంలోని మంచినీటి సరఫరా పథకముల నిర్వహణ నిమిత్తం 2025బి26 ఏడాదిలో బడ్జెట్ అంచనాలలో 3600 లక్షలు కేటాయించామని, మంచినీటి సరఫరా పైప్ లైన్లు విస్తరణకు గాను 800 లక్షలు ప్రతిపాదించామని చెప్పారు. నగర ప్రాంతాల్లో ఘటబ్బావులు వేయుట నిర్వహణ కొరకు బడ్జెట్ అంచనాలలో 770 లక్షలు , నగర ప్రాంతాల్లో రిజర్వాయర్లు నిర్మాణము నిర్వహణ కొరకు ఈ బడ్జెట్ అంచనాలలో ఒక వెయ్యి 60 లక్షలు ప్రతిపాదించామని తెలియజేశారు.

**అమృత్ ప్రాజెక్ట్స్....**

అమృత్ పథకం కొరకు 2025బి 26 కు గాను బడ్జెట్ అంచనాలలో 31 వేల లక్షలు కేటాయించామన్నారు.

**ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంక్ ప్రాజెక్ట్స్.....**

మంచినీటి పథకం నార్త్ వెస్ట్ ఏరియా ప్రాజెక్ట్ కొరకు 2024బి25 సంవత్సరము సవరించిన బడ్జెట్ అంచనాలలో 6000 లక్షలు, 2025బి 26 సంవత్సర బడ్జెట్ అంచనాలలో 14000 లక్షలు కేటాయించినట్లు పేర్కొన్నారు.

**ఆర్థిక సంఘం నిధులు....**

15వ ఆర్థిక సంఘం నిధులు పనుల కొరకు 2025బి 26 సంవత్సరమునకు సవరించిన బడ్జెట్ అంచనాలలో 450 కోట్లు, 2024బి25 సంవత్సరమునకు బడ్జెట్ అంచనాలలో 500 కోట్లు ప్రతిపాదించినట్లు చెప్పారు.

**సిటీ ప్లానింగ్....**

నగరపాలక సంస్థ అవసరమైన భూసేకరణ నిమిత్తం 2025బి26 ఏడాది బడ్జెట్లో అంచనాలకు ఒక కోటి 500 లక్షలు, 2024బి25 ఏడాదిలో సవరించిన బడ్జెట్ అంచనాలలో 50 లక్షలు కేటాయించినట్లు తెలిపారు.

**పట్టణ సామాజిక అభివృద్ధి.....**

నగరంలో పట్టణ పేద జీవన ప్రమాణములు మెరుగుపరుచుటకు సంఘ పరంగాను, ఆర్థిక పరంగాను బలోపేతం చేయుటకు స్వయంగా సంఘములను ఏర్పాటు చేసి వారికి వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి బ్యాంకుల ద్వారా రుణాలు అందజేశామని అన్నారు.

**విద్యా విభాగం.....**

బాల్య పథకం కింద మూడు సంవత్సరాల నుండి ఏడు సంవత్సరాల లోపు బాలికలకు చిన్న బడి కార్యక్రమం అంగన్వాడీ కేంద్రాల్లో మున్సిపల్ పాఠశాలలను అనుసంధానం చేసే పోషకాహారం విద్య క్రీడా సదుపాయాలు కల్పించుటకు 150 లక్షలు తెలిపారు.

**ఉద్యానవనములు....**

నగరంలోని ప్రధాన సాధారణ కాలనీ పార్కులు ట్రాఫిక్ ఐలాండ్స్ సెంట్రల్ మీడియం వర్టికల్ గ్రూప్ గార్డెన్స్ నిర్వహణ అభివృద్ధి చేయటం గాను ఈ ఏడాది బడ్జెట్ లో 56 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

**ప్రజారోగ్యము.....**

విశాఖపట్నం నగరాన్ని అత్యంత పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి నుండి తడి పొడి హానికరమైన చెత్తను స్వీకరించుటకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ సుమారుగా 611 టాటా ఏఎస్ వాహనాలు నడుపుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా వార్డుల్లో ఉత్తర్నమైన చెత్తను ఆధునిక చెత్త తరలింపు కేంద్రాల ద్వారా కాపులపడం తరలించుటకు వివిధ రకాల వాహనాలను వినియోగించుట జరుగుతుంది అని ఈ వాహన నిర్వాహన నిమిత్తం ఈ బడ్జెట్లో 9,763 లక్షలు కేటాయించుటకు ప్రతిపాదించినట్లు చెప్పారు.

**షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, స్త్రీ, శిశు సంక్షేమం అభివృద్ధి పనుల కు కేటాయింపులు......**

ప్రభుత్వం ఉత్తరంలో అనుసరించి మహావిశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో షెడ్యూల్ కులాలకు 15 శాతం, షెడ్యూల్ తగలకు 7.5 శాతం, స్త్రీ తో పాటు శిశు సంక్షేమం నిమిత్తం 5 శాతం అభివృద్ధి పనులకు కేటాయించిన విధుల్లో మొత్తం 27.5 శాతం నాకు తగ్గకుండా బడ్జెట్ అంచనాలలో 239 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. ఈ బడ్జెట్ ప్రతిపాదనలను వాస్తవిక పద్ధతిలోనే తయారు చేశామని సూచనలు సలహాలు స్థాయి సంఘం సభ్యులు కమిషనర్ అధికారులు సిబ్బంది ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు

వార్త

ఆదివారం 30 మార్చి 2025




# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## పెద్ద ఎత్తున తరలి వచ్చిన కార్యకర్తలు - సీనియర్ కార్యకర్తలకు సన్మానం చేసిన టిడిపి పెద్దలు



**విశాఖపట్నం, మార్చి 29, ప్రభాత వార్త :**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్,జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి అధ్యక్షతన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని విశాఖ లోక్ సభ సభ్యులు శ్రీభరత్, భీమిలి శాసనసభ సభ్యులు గంటా శ్రీనివాసరావు ఎగురవేశారు. ఈ సందర్భంగా విశాఖ లోక్ సభ సభ్యులు ఎం శ్రీ భరత్ మాట్లాడుతూ టీడీపీ లో కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని, యువ నాయకులు లోకేష్ నాయకత్వంలో పార్టీ మరెంతో ముందుకు వెళ్తుందని అన్నారు. టీడీపీ సీనియర్ కార్యకర్తలను యువత ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు . భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని దేశ విదేశాల్లో పండగ వాతావరణంలోజరుపుకుంటున్నారని, అన్న ఎన్ టి ఆర్ తెలుగువారి ఆత్మ గౌరవం కోసం తెలుగుదేశం పార్టీ స్థాపించారని అన్నారు. టీడీపీ పెట్టిన తొమ్మిది నెలలో పార్టీ అధికారంలోకి వచ్చింది. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ఎన్ టి ఆర్ ప్రజలలోకి వెళ్లారు అని గుర్తు చేశారు. ఎన్ టి ఆర్ పాలన లో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని పాలన ను ప్రజల వద్దకు తీసుకువెళ్లారు అని అన్నారు సభ్యత్వాలలో ఒక కోటి మార్క్ దాటి టీడీపీ


తరువాయి 6లో..




# మహా బడ్జెట్...

- గత బడ్జెట్ కంటే తక్కువ బడ్జెట్ తోనే జీవీఎంసీ బడ్జెట్
- బడ్జెట్ ప్రవేశ పెట్టడంలో ఆలస్యంపై అభ్యంతరం వ్యక్తం చేసిన కూటమి
- బడ్జెట్ ను ప్రవేశపెట్టిన మేయర్
- బడ్జెట్ ఆమోదిస్తున్నట్లు ప్రకటించిన టిడిపి , జనసేన, బిజెపి
- జీవీఎంసీ బడ్జెట్ పై అభ్యంతరాలు వ్యక్తం చేసిన కార్పొరేటర్ గంగారం

**విశాఖపట్నం, మార్చి 29 ప్రభాతవార్త**

జీవీఎంసీ బడ్జెట్ ను నగర మేయర్ గొల్ల గాని హరి వెంకట కుమారి శనివారం జీవీఎంసీ కౌన్సిల్ హాల్ లో ప్రవేశపెట్టారు. ఈ సమావేశానికి టిడిపి, జనసేన, బిజెపి పూర్తిస్థాయిలో హాజరు కాగా వైసిపి ఐదుగురు కార్పొరేటర్లు మేయర్ , ఎంపీ గొల్ల బాబురావు హాజరు అయ్యారు. ముందుగా







కూటమి కార్పొరేటర్లు డిసెంబర్ లో ప్రవేశపెట్టాల్సిన బడ్జెట్ ఎందుకు ఇంత ఆలస్యమైందని ప్రశ్నించారు. దీంతో కొంతసేపు


తరువాయి 8లో..


# తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం అవతరించిన జెండా

## తెలుగుదేశం పార్టీ టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న ఎంపీ శ్రీభరత్



**విశాఖపట్నం, మార్చి 29, ప్రభాత వార్త :**

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నం జిల్లా టీడీపీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్ పాల్గొని పార్టీకి అమూల్యమైన సేవలు అందించిన నాయకులు, కార్యకర్తలకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, "తెలుగుదేశం పార్టీ ప్రజల కోసం, వారి అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తూ, దేశ రాజకీయ చరిత్రలో ఓ ప్రత్యేక అధ్యాయంగా నిలిచింది. 43 ఏళ్లుగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఈ పార్టీ విజయ పరంపరకు మూలస్తంభాలు కార్యకర్తలే. వారి అంకితభావాన్ని ఎప్పుడూ గౌరవిస్తూ, అన్ని విధాలుగా అండగా ఉంటాము" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ మరియు ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గీతంలో ఉగాండా విద్యార్థుల సమావేశం

**విశాఖపట్నం, మార్చి 29, ప్రభాత వార్త :**



భారతదేశంలో ఉగాండా విద్యార్థుల సంఘం (అసోసియేషన్ ఆఫ్ ఉగాండా స్టూడెంట్స్ ఇన్ ఇండియా) ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా మార్చి 28 మరియు 29 తేదీల్లో ఉగాండా విద్యార్థుల రాష్ట్ర స్థాయి సమావేశాలను నిర్వహించారు. ఈ సమావేశాలకు గీతం తో పాటు ఆంధ్రవిశ్వవిద్యాలయం, , కేఎల్‌యూ తదితర విద్యాలయాల నుండి ఉగాండా విద్యార్థులు మరియు న్యూఢిల్లీ లోని ఉగాండా హైకమిషన్ కార్యాలయం నుంచి ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందం పాల్గొంది. ఈ సమావేశాలలో ఉగాండా విద్యార్థులు మరియు ముఖ్య ప్రభుత్వ అధికారుల మధ్య పరస్పర చర్చలకు ఒక కీలక వేదికను అందించింది. విద్య, కెరీర్ అవకాశాలు మరియు విద్యార్థి సంక్షేమంపై ఉగాండా అధికారిక బృందం చర్చలు జరిపాయి. ఉగాండా హైకమిషన్ నుండి వచ్చిన ప్రతినిధులలో విద్యాశాఖ అధికారి బలున్యా బేకర్, పౌరసత్వ మరియు వలసల డివిజన్ డైరెక్టర్ మేజర్ జనరల్ అపోలో కాసీతా, వలసల నియంత్రణ కమిషనర్ కల్నల్ జోఫ్రీ బ్రైయన్ కబేరు, సీనియర్ వలసల అధికారి ఇమ్మాన్యుయేల్ అజిజి, ఉగాండా హైకమిషన్ (న్యూ ఢిల్లీ) డిఫెన్స్ సలహాదారు కాలనల్ సైమన్ ఒయో, మిలటరీ అసిస్టెంట్ టు ది డైరెక్టర్ ఆఫ్ ఇమ్మిగ్రేషన్ లెఫ్టినెంట్ కాలనల్ సైమన్ కాళుంబా విద్యార్థులతో వివిధ అంశాలపై చర్చించారు. ప్రతినిధులు విద్యార్థులతో , విద్యా అవకాశాలు, కెరీర్ మార్గాలు మరియు అంతర్జాతీయ


తరువాయి 6లో..


# విశాఖపట్నం పోర్టును సందర్శించిన అమెరికా బృందం

**విశాఖపట్నం, మార్చి 29, ప్రభాత వార్త :**



విశాఖపట్నం పోర్టు ను అమెరికా ప్రతినిధి బృందం శనివారం సందర్శించింది. యునైటెడ్ స్టేట్స్ నేవీ కెప్టెన్ అలన్ ఎం. బేకర్ నేతృత్వంలోని అమెరికా ప్రతినిధి బృందానికి పోర్ట్ డిప్యూటీ చైర్‌పర్సన్ శ్రీ దుర్గేశ్ కుమార్ దూబే, సాదర స్వాగతం పలికారు. విశాఖపట్నం పోర్టులో అందుబాటులో ఉన్న విభిన్న మౌలిక సదుపాయాలు, కార్గో నిర్వహణ సామర్థ్యాలు, ఆధునికీకరణ, యాంత్రీకరణ, కవర్డ్ స్టోరేజ్ సదుపాయాలు, సోలార్ పవర్, పారిశ్రామిక అవసరాల కోసం ఎస్ టీపీ వాటర్ ట్రీట్మెంట్, పెట్టుబడి అవకాశాలు, భారతదేశం-అమెరికా మధ్య పోర్టు ద్వారా వాణిజ్య సంబంధాల ప్రాధాన్యత గురించి పోర్ట్ అధికారులు అమెరికా ప్రతినిధి బృందానికి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. డిప్యూటీ చైర్‌పర్సన్ దుర్గేశ్ కుమార్ దూబే, భారతదేశంతో వ్యాపార అవకాశాలను పరిశీలించాల్సిన అవసరాన్ని, అలాగే విశాఖపట్నం పోర్టులో ఉన్న మౌలిక వసతుల ప్రయోజనాలను ఉపయోగించుకోవాలని అమెరికా ప్రతినిధులకు సూచించారు. విశాఖపట్నం పోర్ట్ లో ఉన్న ఫ్రీ ట్రేడ్ జోన్, క్రూయిజ్ టూరిజం వంటి అవకాశాలను, వినియోగించుకోవాలని సూచించారు. భారత ప్రభుత్వ లుక్ ఈస్ట్ పాలసీ తో విశాఖపట్నం పోర్ట్ కు అమిత ప్రాధాన్యత కలిగిందని వెల్లడించారు. ఈ సమావేశానికి వీపీఏ విభాగాధిపతులు మరియు సీనియర్ అధికారులు హాజరయ్యారు.

# ఆంధ్రప్రదేశ్ అమెరికన్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖపట్నం, మార్చి 29, ప్రభాత వార్త :**

అమెరికా దేశంలో కురాకో లో వున్న విల్లెంస్టాండ్ లో సెయింట్ మార్టినస్ యూనివర్సిటీలో ఆంధ్రప్రదేశ్ అమెరికన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫస్ట్ నేషనల్ కన్వెన్షన్ సమావేశంలో జనసేన పార్టీ విశాఖపట్నం నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ యొక్క ప్రాముఖ్యత పై పలు అంశాలను మాట్లాడారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అమెరికన్ అసోసియేషన్ పెద్దలు ,సభ్యులు పాల్గొన్నారు.



# భీమిలి ప్రజల సౌభాగ్యం శ్రీ నూకాలమ్మ తల్లి

## విశాఖ ఎంపి శ్రీభరత్




6 లో..


# సాహసోపేతంగా ఇద్దరు మావోయిస్ట్ కమాండర్లు అరెస్ట్..

తుపాకులు పేలుడు సామాగ్రి స్వాధీనం:

అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడి:




6 లో..


# శ్రీ నూకాంబిక అమ్మ వారి జాతర మహెూత్సవాలు ప్రారంభోత్సవం

## రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించిన జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర



**అనకాపల్లి, మార్చి 29, ప్రభాత వార్త :**

అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మ వారి వార్షిక జాతర మహెూత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మ వారి వార్షిక జాతర మహెూత్సవాలను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించింది. జాతర మహెూత్సవాలు ప్రారంభోత్సవం సందర్భంగా శనివారం ఉదయం రాష్ట్ర గనులు, భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ ఎమ్.జాహ్నవి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయకుమార్, కె.ఎస్.ఎన్.రాజు, కొప్పులవెలమ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషను చైర్మన్ పి.వి.జి. కుమార్ అతిథులుగా పాల్గొన్నారు. అమ్మవారి దర్శనం అనంతరం అతిథులకు ఆలయ అధికారులు వేద ఆశీర్వచనాలు, అమ్మవారి ప్రతిమ, ప్రసాదాలు అందజేసారు.

# జీవీఎంసీ కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకోకుండా రక్షించాలి

## వారికి వెంటనే బిల్లులు చెల్లింపులు జరపాలి

## ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్స్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రొంగలి జగన్నాథం

**విశాఖపట్నం, మార్చి 29, ప్రభాత వార్త :**



జీవీఎంసీ కాంట్రాక్టర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, వారు ఆత్మహత్యలకు పాల్పడకుండా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రొంగలి జగన్నాథం డిమాండ్ చేశారు. ఆయన తన కార్యాలయంలో జీవీఎంసీ లో పలు సమస్యల పై కొందరు గుత్తేదారులు పడుతున్న ఇబ్బందులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు జీవీఎంసీ కాంట్రాక్టర్ల కు చెల్లించవలసిన సుమారు నాలుగు వందల (400) కోట్లు బకాయి పడిందని అంతే కాకుండా ఇయండిలు, ఎస్ యస్ డి లు, ఏ యస్ డి లు సుమారు యాభై కోట్ల రూపాయలు బకాయి పడిందని వారి కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకోకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి చెల్లింపులు జరపాలని అన్నారు. ఈ వ్యవస్థ పై సుమారు ఇరవై ఒక్క (21) రకాల వ్యవస్థ లు అనగా సిమెంట్, స్టీల్, లారీ యజమానులు, హార్డ్ వేర్, ఎలక్ట్రికల్, పేయింటింగ్, లేబర్, మెకానికల్, ప్లంబింగ్, మొదలగు వ్యవస్థ లు జీవిస్తున్నాయని, అంతే కాకుండా అంతకు ముందు ప్రభుత్వం లో ఆరున్నర సంవత్సరాలు గా సుమారు ఆరు కోట్లు వరకూ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ బిల్లు లు పెండింగ్ లో ఉన్నాయి ఇప్పటివరకు చెల్లించలేదు, కోర్టు కు వెళ్లిన కొంత మందికి చెల్లించి యున్నారు చిన్న చిన్న కాంట్రాక్టర్లు వడ్డీ లు కట్టలేక ఇల్లు ఆస్తులు అమ్ముకుని రోడ్డున పడ్డారు వారిని రక్షించాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి కోట్లాది రూపాయలు పన్నులు రూపం లో వసూలైంది కాబట్టి సుమారు ఆరు నెలల బిల్లులైనా చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ముఖ్యంగా జీవీఎంసీ లో అకౌంట్స్ విభాగంలోనూ మరియు నీటి సరఫరా విభాగం లోను అవినీతి ఎక్కువగా జరుగుతుందని చాలా మంది కాంట్రాక్టర్లు ఫిర్యాదు చేస్తున్నారు, కొందరు అధికారులు బరితెగించి


తరువాయి 6లో..


# నూకాలమ్మ ను దర్శించుకున్న గంటా

**భీమిలి, మార్చి 29, ప్రభాత వార్త :**



భీమిలి నూకాలమ్మ అమ్మవారిని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శనివారం దర్శించుకున్నారు. అర్చకులు, అధికారులు ఆలయ సంప్రదాయం ప్రకారం ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పండితులు ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, పార్టీ నాయకులు గంటా నూకరాజు, గాడు అప్పలనాయుడు, గొలగాని నరేంద్ర, తాట్రాజు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రికి తగిన తనయ ప్రియాంక



**విశాఖపట్నం, మార్చి 29, ప్రభాత వార్త :**

విది విధానాలు విషయంలో చిత్తశుద్ధి తో పాటు పడే గొప్ప నాయకురాలు 6వ వార్డు వైసిపి పార్టీ కార్పోరేటర్ ప్రియాంక. తండ్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు వారసురాలిగా గుర్తింపు పొందింది. తండ్రి వేసిన ప్రజాసేవా బాటలో పయనించడం, ఓట్లేసి గెలిపించిన ప్రాంతానికి తమ వంతుగా అభివృద్ధి కి బాట వేయడంలో


తరువాయి 6లో..

## ఆరిలోవలో తెదేపా 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆరిలోవ, మార్చి 29, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్బవ దినోత్సవం వేడుకలు తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు ఆరిలోవలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డ్ కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ హాజరయ్యారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమములో పార్టీ నాయకులు అద్దూరి వెంకటరమణ, ట్రావెల్స్ రాజు మాధవ్ సాహూ తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆరిలోవ, మార్చి 29, ప్రభాతవార్త**

స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక 13వ వార్డు ఆరిలోవ లో వార్డ్ అధ్యక్షులు పాత్రికొండ ధర్మారావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి యల్లమిల్లి సురేష్, క్లస్టర్ ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, బీసీ సెల్ నాయకులు వడివేలు శీను పాల్గొన్నారు.

## ప్రజలకు అందించే సేవలలో అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలి.

### విశాఖ నగర అభివృద్ధికి మరింత కృషితో పనిచేయాలి.

**మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్.సురేష్ కుమార్.**




**విశాఖపట్నం, మార్చి 29 ప్రభాతవార్త**

విశాఖ నగర ప్రజలకు అందించే సేవలలో, కల్పిస్తున్న మౌలిక సదుపాయాల్లో జీవీఎంసీ అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని, ప్రజల కోసం జీవీఎంసీ యంత్రాంగం కృషి చేస్తుందనే భావన ప్రజలకు కలిగేలా, విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి పరిచేలా కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్.సురేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన విశాఖ జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్, వి .ఎం. ఆర్.డి.ఎ మెట్రోపాలిటన్ కమిషనర్ కె.ఎస్ విశ్వనాథన్ లతో కలిసి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశం మందిరంలో నగరంలో జీవీఎంసీ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా జీవీఎంసీ కమిషనర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ జీవీఎంసీ లో గల విభాగాల ద్వారా నిర్వహిస్తున్న తాగునీటి సరఫరా, వీధిలైట్లు, యు జి డి, పబ్లిక్ వర్క్స్, రోడ్లు, కాలువల అభివృద్ధి,రెవెన్యూ వసూళ్లు, పారిశుధ్య పనుల పనితీరు, ఇంటింటి నుండి వ్యర్థాల సేకరణ ,నిర్వహణ, తరలింపు, హోమ్ కంపోస్టింగ్, నగర పచ్చదనం పెంపుదల , సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ , ప్రత్యామ్నాయం, ఆర్ ఆర్ సెంటర్ల నిర్వహణ, బిల్డింగ్ ప్లాన్లు మంజూరు, టిడిఆర్ల విడుదల, స్మార్ట్ సిటీ ప్రాజెక్టుల అభివృద్ధి, అన్నా క్యాంటీన్ల నిర్వహణ,యు సి డి ద్వారా ప్రజలకు కల్పిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, టిడ్కో గృహాల మంజూరు, 2025 సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రతిపాదనలు తదితర వాటిపై పి పి టి ద్వారా ప్రిన్సిపల్ సెక్రెటరీ కు వివరించారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు కావలసిన సేవలు అందించుటకు ,అవసరమగు మౌలిక సదుపాయాలు ,సంక్షేమ కార్యక్రమాలు అందించుటకు గాను పురమిత్ర యాప్ ను విడుదల చేసి ఉన్నదని, ఈ పురమిత్ర యాప్ ద్వారా ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం నుండి అన్ని సేవలు సులభంగా తెలుసుకునేలా, వారి వారి సమస్యలను పరిష్కరించుకునేలా , అధికారులు పనితీరుకు సులభంగా ఉండేలా ఈ యాప్ ఉపయోగపడుతుందన్నారు. అలాగే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కూడా సేవలను మెరుగుపరుచుకునేందుకు గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వాట్సాప్ 9552300009 నంబర్ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఆయన అధికారులకు సూచిస్తూ పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా వీధి దీపాలు , త్రాగునీటి సరఫరా నిర్వహించాలని, ఇంటింటి నుండి విభజించిన వ్యర్థాలను సేకరించి, నిత్యం తరలించి, వ్యర్థాలు నిర్వహణ కార్యక్రమాలు చేపట్టాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ శాశ్వత నిర్మూలనకు చర్యలు చేపట్టాలని, శుద్ధి చేసిన నీటిని పరిశ్రమలకు సరఫరా చేస్తూ నీటి చార్జీల ద్వారా, ఇంటి పన్ను వసూళ్ల ద్వారా జీవీఎంసీ ఆర్థిక పరిపుష్టిని పెంచుకోవాలని, ప్రతి ఇంటికి నీటి కనెక్షన్లు ఉండేలా ప్రణాళికలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. నగరంలో రోడ్లు ,కాలువలు ,బహిరంగ ప్రదేశాలు నిత్యం పరిశుభ్రంతో ఉండాలని, వీధుల్లో , కాలనీలలో బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు పార వేయకుండా అపరిశుభ్ర ప్రదేశాలను నిత్యం పరిశుభ్రపరచాలని,నగర ప్రజలకు సేంద్రియ ఎరువు తయారీ పై అవగాహన కల్పిస్తూ, మిద్దె తోటలు నిర్వహిస్తూ, నగరంలో కాలుష్య నియంత్రణకు, ప్రజల ఆహ్లాద వాతావరణానికి పచ్చదనాన్ని పెంపొందించేలా చర్యలు చేపట్టాలని, పూర్తయిన టిడ్కో హౌసింగ్ లే అవుట్ లలో ప్రజలు నివసించేలా చర్యలు చేపట్టాలని, మెప్మా ద్వారా ప్రజల లైవ్లీహుడ్ కార్యక్రమాలను నిర్వహిస్తూ , ఎస్ హెచ్ జి గ్రూపు సంఖ్యలను పెంచాలని, ఓఎన్డిసి, రాపిడో కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవలు అందించాలన్నారు. నగరంలో వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు అవసరమాకు సస్టేనబిలిటీ ఇనీషియేటివ్స్ 2025 26 డిస్ట్రిక్ట్ యాక్షన్ ప్లాన్ కింద ప్రణాళికలు చేపట్టాలన్నారు. అన్న క్యాంటీన్ల ను నిత్యం పర్యవేక్షిస్తూ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్ ఎస్ వర్మ ,ఆర్. సోమన్నారాయణ, ప్రధాన ఇంజనీర్ పి శివప్రసాద్ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్, పిడి యూసిడి పీఎం సత్యవేణి, డి సి ఆర్ ఎస్.శ్రీనివాసరావు,పట్టణ ప్రణాళిక అధికారులు మీనా కుమారి, ధనుంజయ రెడ్డి, అందరు పర్యవేక్షక ఇంజనీర్లు, అందరు జోనల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి 43వ ఆవిర్భావ దినోత్స వేడుకలు

### తెలుగు ప్రజల ఆత్మగౌరవం టిడిపి - 98 వ వార్డు కార్పొరేటర్ పి. వి. నరసింహం



**సింహాచలం ప్రభాత వార్త మార్చి 29.**

...98 వ వార్డు సింహాచలం లో వార్డ్ కార్పొరేటర్ పీవీ నరసింహం ఆధ్వర్యంలో 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి స్వర్గీయ ఎన్టీఆర్ కు నివాళు లర్పించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి పేదవాడికి కూడు, గూడు, గుడ్డ కల్పించడమే ధ్యేయంగా అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ నీ స్థాపించారని , తెలుగు ప్రజల ఆత్మగౌరవం నినాదంతో ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తూనే ఉందని ఈ సందర్భంగా తెలిపారు .బడుగు ,బలహీన, వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ ప్రభుత్వాన్ని ,పార్టీని, నడిపిస్తున్నారని కొనియాడారు. త్వరలోనే ఎన్టీఆర్ విగ్రహాన్ని సింహాచలంలో గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నిర్మించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస రావు , రాజనాల సత్య రావు , యూత్ అధ్యక్షుడు గుసిడి అవినాష్, సిరిపరపు సురేష్, గోపాల్, తాళ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అత్త మామలను హత్య చేసేందుకు అల్లుడు కుట్ర

### నిందుతుడు అల్లుడు కరణం శ్రీనివాస్ ను అరెస్ట్ చేసిన దువ్వాడ పోలీసులు



**గాజువాక,మార్చి 29,ప్రభాతవార్త:**

తనకాపురంలో అత్త మావలు చిచ్చుపెడుతున్నారని,తన భార్యను,కుమారుడిని తనకు కాకుండా అడ్డుతగులుతున్నారని కోపంతో అత్త మావలను చంపాలని సుపారీ పురమాయించిన అల్లుడుని దువ్వాడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు. ఇందుకు సంబందించిన వివరాలను దువ్వాడ పోలిస్టేషన్ లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సౌత్ సబ్ డివిజన్ ఏసీపీ త్రినాధ్ తెలిపిన వివరాలు...గాజువాక ప్రాంతానికి చెందిన కరణం శ్రీనివాస్ అగనంపూడి లో నివాసం ఉంటున్న చల్లంగి మౌనికను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు.మూడేళ్ళ బాబు ఉన్నాడు. అయితే ఇద్దరికి మనస్పర్ధలు రావడంతో గతంలో వీరిద్దరికి పోలీసులు కౌన్సలింగ్ ఇచ్చారు. అయినా శ్రీనివాస్ ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో మళ్ళీ మనస్పర్ధలు రావడంతో అగనంపూడి లో ఉన్న తల్లిదండ్రులు చల్లంగి సూర్యనాయరాయణ,సరస్వతిల వద్ద మౌనిక కుమారుడుతో ఉంటుంది. దింతోకోపంపెంచుకున్న అల్లుడుశ్రీనివాస్ అత్త మావలను ఎలాగైన అంతంచేయాలని, అప్పుడు తనభార్య,కుమారుడు తనవద్దకు వస్తారని ఆలోచించిన అల్లుడు శ్రీనివాస్ అత్త మామలను హత్య చేసేందుకు కుట్ర పన్నాడు. లక్ష రూపాయల సుపారీ కి మాట్లాడుకొని ముందుగా 20వేలు ఇచ్చి ఒప్పందం చేసుకున్నాడు. మావ చల్లంగి సూర్యనారాయణ స్టీల్ ప్లాంట్ ఉద్యోగి అయినందున పగలు,రాత్రులు డ్యూటీకి వెళ్తుంటాడు. ఈనెల 26వ తేదీ రాత్రి 10 గం సమయంలో విధులు ముగించుకొని ఇంటికి వస్తున్న మావను అగనంపూడి వద్ద ఆక్సిడెంట్ రూపంలో బైక్ తో ఢీ కొని హత్యకు పాల్పడాలని ప్రయత్నించగా మావతప్పించుకొని పారిపోయి పోలీస్కమీషనర్ శంఖబాత్ర బ్యాగ్చి వ్యక్తగత ఫోన్ నెం 7995096799కు కు సమాచారం అందించడం తో అప్రమత్తమైన సీపీ సౌత్ ఏసీపీ త్రినాధ్ కు కేసు ను చేదించాలని బాధితులకు రక్షణ కల్పించాలని ఆదేశాలు జారీ చేయడంతో రంగంలోకి దిగిన పోలీసులు నిందుతుడుని అదుపులోనికి తీసుకొని శనివారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. నగర పోలీస్ కమిషనర్కు వాట్సావ్ 7995096799కు చల్లంగి సూర్యనారాయణ సరస్వతి ఫిర్యాదు చేయడం వలన స్పందించిన సిపి శంకబత్రా బాగ్చి ఆదేశాలతో విచారణ చేపట్టామని నిజాలు వెలుగు చూడడం తో అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఏసీపీ త్రినాధ్ తెలిపారు.

## భీమిలిలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**భీమునిపట్నం మార్చి 29 ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు తనయుడు ఘంటా రవితేజ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గంటా. రవితేజ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు.

అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలు నాయకులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు 1వ వార్డు చిలకా.నర్సింగరావు,3 వ వార్డు నాయకులు చురకల.రమణ మరియు 4వ వార్డ్ కు చెందిన పాసి. నర్సింగరావులు గంటా. రవితేజ ను దుస్సాలువాలతో, పూలమాలలు తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గంటా. రవితేజ మాట్లాడుతూ స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ గల పార్టీఅనీ, ఆ పార్టీ గుర్తు సంకేతాలు ప్రకారం 'కూడు గుడ్డ నీడ ' అనేటటువంటి సిద్ధాంతంతో ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కాగానే పేదవారందరికీ సమకూర్చిన స్ఫూర్తి ప్రదాతగా నిలిచారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ మాటలు శిరసా వహించి ఆయన బాటలోనే పార్టీని క్రమశిక్షణ గల పార్టీగా నడిపి ఎన్నో సంక్షేమ సంస్కరణలు తీసుకువచ్చి ప్రజలకి అండదండగా నిలిచారన్నారు. అదేవిధంగా నారా లోకేష్ తాత నందమూరి తారకరామారావు మరియు తండ్రి నారా చంద్రబాబునాయుడు యొక్క ఘనతను పునికి పుచ్చుకొని వారి పంథాలోనే కొనసాగుతూ సేవలు చేయుచున్నారనీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రెండవ వార్డ్ కార్పొరేటర్ గాడు.చిన్ని కుమారి లక్ష్మి , రాష్ట్ర పార్టీ కార్యదర్శి గంటా.నూకరాజు, ఒకటో వార్డు సూరిబాబు, క్లస్టర్ ఇంచార్జ్ పిట్టా. సురేష్, జీవీఎంసీ కో ఆప్షన్ నెంబర్ కొప్పుల. ప్రభావతి రమేష్, గొలగాని. నరేంద్ర మాజీ మండల వైస్ ప్రెసిడెంట్ పాసి. నరసింహారావు, త్రినాథ్ కుమార్ సీనియర్ నాయకులు, గరికిన.కింగ్ మరియు భీమిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు వార్డు ప్రెసిడెంట్లు కార్పొరేటర్లు నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సీతం కళాశాలలో మెగా రక్తదానం శిబిరం



**మాధవధార :మార్చ్ 29**

గాజులరేగలోని గల సీతం కళాశాల ప్రాంగణంలో శనివారం మెగా రక్తదానం,వైద్య శిబిరాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు,ఎన్ సి సి క్యాడెట్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఇందులో భాగంగా సుమారు 100 మంది రక్తదానం చేసి 100 యూనిట్ల రక్తదానం చేశారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి,డైరెక్టర్ డాక్టర్ ఎం. శశిభూషణరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో సామాజిక స్ఫూర్తిని కల్పించేందుకు ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఏడాదికి రెండు దఫాలు రక్తదాన శిబిరాల్లో రక్తాన్ని దానం చేయడం జరుగుతుందని వివరించారు.రక్తదానం లెక్కలేనన్ని ప్రాణాలను ఎలా కాపాడుతుందో విద్యార్థులకు మరియు సిబ్బందికి అవగాహన కల్పించారు.విజయ దుర్గ యువజన సంఘం, సీతం కళాశాల సహకారంతో కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ ఎన్.సతీష్ కుమార్,ఎన్ సి సి ఆఫీసర్ ఎం. వరలక్ష్మి,ఎస్. ప్రశాంత్ మరియు సిఎస్ఓ సత్యనారాయణ,రాజు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ అవిర్బావ దినోత్సవం



**జగదాంబ మార్చి 29 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ అవిర్బావ దినోత్సవం సంధర్బంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం జివిఎంసి 55వ వార్డులో రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డా"ఈతలపాక సుజాత ఆధ్వర్యంలో పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి పార్టీ జెండాను అవిష్కరణ గావించి సీనియర్ కార్యకర్తలు శ్రీ సకురు బాబూరావు, శ్రీమతి చెంగల వీరమ్మ శాలువ కప్పి సత్కరించారు కార్యక్రమంలో వార్డు నాయకులు జి.వీరుబాబు, ఈ.ఈశ్వరరావు, జె.ప్రకాష్, పి.చంద్రరావు, ఎస్.చిన్నారెడ్డి, పి.సత్యవతి, డి.లీలావతి, సి హెచ్. రమా, ఎమ్.దేవి, ఎమ్.తాతారావు, తదితరులు పాల్గొన్నారు

## భైరవ స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

### భక్తులకు తప్పని తిప్పలు



**సింహాచలం ప్రభాతవార్త మార్చి 29....**

శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి అనుబందదేవాలమైన భైరవ స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుండి భక్తుల రాకతో ఆలయ పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి . అరకొర సౌకర్యాలతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. భక్తులు మొక్కులు తీర్చుకోవడానికి కాలనడకనే వెళ్లడంతో రాళ్లు, ముళ్ళు పై నడిచే వెళ్లడం కష్టతరంగా మారింది. దీని పై దేవస్థాన అధికారులు స్పందించి భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించాలని భక్తుల కోరుకుంటున్నారు, రవాణా సౌకర్యం లేక టెక్కలి ప్రాంతానికి చెందిన భక్తురాలు నీ కావిడి పై కూర్చోబెట్టి, తన భర్త ,కుమారుడు తీసుకుని రావడం భక్తులకు తీవ్ర నిరాశ కలిగింది . వికలాంగులకు వృద్ధులకు బ్యాటరీ వాహనాలైన ఏర్పాటు చేయాలని భక్తుల భావిస్తున్నారు .

## పద్మనాభం మండలంలో కోలాహలంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



**పద్మనాభం, మార్చి 29, ప్రభాతవార్త:**

మండలంలో వివిధ గ్రామాలలో మండల టీడీపీ అధ్యక్షుడు కె.రమణ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర టీడీపీ ఆదేశాలు మేరకు 43 వ టీడీపీ ఆవిర్భావ దినోత్సవంను నాయకులు, కార్యకర్తలు కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో రచ్చబండల పసుపు రంగులు వేసి సిద్దం చేసిన దిమ్మల వద్ద పార్టీ జెండాలను ఎగురవేసారు.జై తెలుగు దేశం అని నినాదాలు చేసారు. పండగ వాతావరణంలో ఈ కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత మండలంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 65 వ వార్డులో టీడీపీ ఆవిర్భావ వేడుకలు



**గాజువాక,మార్చి 29,ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జీవీఎంసీ 65 వ వార్డులో వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. బీసీ రోడ్డు,కాకతీయ కూడలిలో మహానేత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బి ఎన్ పాత్రుడు మాట్లాడుతూ నాడు దివంగత ఎన్టీఆర్ స్థాపించిన పార్టీని నేడు ప్రపంచానికి తెలియజేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు. పేదలకు అండగా నిలిచేలా పార్టీని బలోపేతం చేస్తూ సభ్యత్వ నమోదులో కూడా తనదైన ముద్ర వేసుకుంది అని తెలిపారు. కూటమి సర్కారు పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో పరుగులు తీస్తున్నదని తెలిపారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు పుచ్చ విజయ్ కుమార్,కృష్ణ,జగదీష్,ఈశ్వరరావు,ముర్తాజా,నాగేశ్వరరావు,కామేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## శిబిరంలో 30 మంది రక్తదానం



**ఆనందపురం, మార్చి 29, ప్రభాతవార్త:**

మండలంలోని గుడిలోవ లో ఉన్న ఏ క్యు జే కళాశాలలో శనివారం జాతీయ సేవా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన శిబిరంలో 30 మంది రక్తదానం చేశారు. విశాఖ రోటరీ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది విద్యార్దులు వద్ద రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఐ హెచ్ ఫరూకీ, కరస్పాండెంట్ డాక్టర్.పి.సుధా రాణి, ఎన్ ఎస్ ఎస్ పీవో పవన్ కుమార్ పాల్గొన్నారు.

## గంటా చొరవతో అభివృద్ధి పధంలో పయనిస్తున్న పాండ్రంగి



**పద్మనాభం, మార్చి 29, ప్రభాతవార్త :**

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చొరవతో మండలంలో పాంద్రంగి గ్రామం అభివృద్ధి పథంలో పయనిస్తుందని గ్రామ టీడీపీ సీనియర్ నాయకుడు కె.రామరాజు అన్నారు. శనివారం గ్రామంలో ఉన్న అల్లూరి సామాజిక భవనం సమీపంలో టీడీపీ జెండాను ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవంను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ గ్రామంలో కోటి ముప్పై లక్షల రూపాయలతో సి.సి.రోడ్లు, డ్రెయినేజీ నిర్మించుకున్నట్లు ఆయన అన్నారు. అలాగే గ్రామంలో ఉన్న కాజువే మరమ్మతులకు ఐదు లక్షల రూపాయలు మంజూరైనట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అప్పలరమణ,శ్రీనివాసరావు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 74వ వార్డ్ లో ఘనంగా శ్రీ శ్రీ శ్రీ స్వర్ణ నూకాంబికా అమ్మవారి పండుగ మహెూత్సవం



**గాజువాక,మార్చి 29,ప్రభాతవార్త:**

జీవీఎంసీ 74వ వార్డు కోరిరోడ్డులో శ్రీశ్రీశ్రీ స్వర్ణనూకాంబిక ఆలయం ప్రాంగణంలో కొత్త అమావాస్య పండుగ సందర్భంగా శ్రీశ్రీశ్రీ స్వర్ణ నూకాంబిక ఆలయంకమిటీ,మహిళాకమిటీ,ఆధ్వర్యంలో శనివారం నూకాలమ్మ పండుగఉత్సవాలు ఘనంగాసాగాయి. దీనికి ముఖ్యఅతిథిగా 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశి రెడ్డి పాల్గొని ముందుగా స్వర్ణ నూకాంబిక అమ్మవారికి క్షీరాభిషేకం,పసుపు కుంకుమ,పంచామృతాభిషేకాలు పూజా కార్యక్రమాలు జరిపించారు. వంశి రెడ్డి మాట్లాడుతూ నెల రోజుల నుంచి ఈ కొత్త అమావాస్య పండుగ ఉత్సవాలు రోజు కో అమ్మవారికి పూజలు,అలంకరణ,జరిపించామని,భారీ అన్న సమాఆరాధన,కల్చరల్ ప్రోగ్రామ్స్ రోజు కో కార్యక్రమం జరిపించినట్లు తెలిపారు. అమ్మవారి దీవెనలు గాజువాక నియోజకవర్గం ప్రజలందరిపైన ఉండాలని,వారంతా సుఖ సంతోషాలతో ఆయురా ఆరోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పల అప్పలస్వామి. శ్రీ స్వర్ణ నూకాంబిక ఆలయకమిటీ,మహిళాకమిటీ,గ్రామ పెద్దలు,యువకులు,భక్తులు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై లోత్తైన విచారణ జరిపించాలి

**గాజువాక,మార్చి 29,ప్రభాతవార్త:**



పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై లోతెన విచారణ జరిపించాలని గాజువాక పారిశ్రామిక ప్రాంత క్రైస్తవుల ఐక్య వేదిక డిమాండ్ చేసింది. ఈ మేరకు పాత గాజువాక చర్చిలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఐక్య వేదిక ప్రతినిధులు మాట్లాడారు. ప్రవీణ్ మరణం క్రైస్తవ సమాజానికి తీరని లోటు అని అన్నారు. ఆయన పేదలకు, అనాథలకు ఎన్నో గొప్ప సేవాలందించారని కొనియాడారు. ప్రభుత్వం నిందుతులను వదలకుండా చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఐక్య వేదిక ప్రతినిధులు బిషప్ ఎల్ శామ్యూల్, అద్దేపల్లి రవిబాబు, పుచ్చ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిన్న చైర్మన్‌గా పదోన్నతి నేడు అనంతలోకాలకు టీడీపీ నాయకుడు రుత్తల శేషు కుమార్ మృతి పై ద్రిగ్భాంతి




మాకవరపాలెం మార్చి 28 ప్రభాతవార్త :
తెలుగుదేశం పార్టీకి చెందిన మాకవరపాలెం మండల సీనియర్ నాయకుడు రుత్తల శేషు కుమార్ కాలేయ సంబంధ వ్యాధితో బాధపడుతూ అకాల మరణానికి గురవడం పట్ల గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.రుత్తల శేషు కుమార్ తెలుగుదేశం పార్టీకి దాదాపు 25 సంవత్సరాలుగా అంకితభావంతో సేవలందించారు. టీడీపీ మండల అధ్యక్షుడిగా, మాకవరపాలెం సర్పంచ్‌గా, జెడ్పీటీసీ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహించారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన ఆయన సేవలను గుర్తించిన గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించడానికి అధిష్టానం వెల్లడించింది.పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజునే ఆయన మరణించడం ఎంతో బాధాకరమని గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు విచారం వ్యక్తం చేశారు. పార్టీకి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

**స్వర్గీయ శేషు కుమార్ కి ఘన నివాళులర్పించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

మాకవరపాలెం మండల సీనియర్ టీడీపీ నాయకుడు రుత్తల శేషు కుమార్ పార్థివ దేహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు, సతీమణి చింతకాయల పద్మావతి గారు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ గారు.

## తాకాశివీధి అమ్మవారిని దర్శించుకున్న సీఎం రమేష్

అనకాపల్లి, మార్చి 29, ప్రభాత వార్త :



తాకాశి వీధి పుట్టలో స్వయంభూగా వెలసిన శ్రీ నూకంభిక అమ్మవారు కొత్త అమావాస్య మహోత్సవ భాగంగా శనివారం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. అమ్మవారిని పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వీరిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తాకాసి రాజేష్, జనసేన పార్టీ నాయకులు గెడ్డం బుజ్జి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త తాకాశి కన్నబాబు, ఉత్సవ కమిటీ చైర్మన్ తాకాసి కిషోర్, తాకాశి కొండల రావు, తాకాశి సూర్యారావు, బేతి ఈశ్వర రావు, బోయిన వరహాలు తాడి రామకృష్ణ, గంగుపోవు మహేష్ దోర, తాకాశి సత్యం దోర, తాకాశి నాగేష్, తాకాశి విశ్వేశ్వరావ్,అదట రమణ బాబు, పలక చంటి, దొండ రామారావు,తాకాశి కిషోర్, తాకాశి నరేష్, తాకాశి అనిల్, కారుకొండి కన్నా, పల్లెల సురేష్, బలి రెడ్డి సత్య, చింతల నవీన్,బుర్ర అశోక్, బుగత అశోక్,తాకాశి వీధి ప్రజలు పాల్గొన్నారు.

## సబ్బవరం లో ఘనంగా 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సంబరాలు.




సబ్బవరం మార్చి 29 ప్రభాత వార్త:
తెలుగు రాష్ట్ర ప్రజల గౌరవాన్ని దశ దిశల కు చాటిచెప్పిన మహా నాయకుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు అని,ఏపీ సీడ్స్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తెలుగుదేశం నాయకులు గండి బాబ్జిఅన్నారు.శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావక దినోత్సవ సందర్భంగా ఆయన సబ్బవరం మూడు రోజుల కూడలి లో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసిన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ అడుగుజాడల్లో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి అహర్నిశలు అలుపెరిగిన పోరాటం చేస్తున్నారన్నారు. కోట్లాది రూపాయలు హెచ్చించి రాష్ట్ర ప్రజల శ్రేయస్సునుఆకాంక్షిస్తున్నారన్నారు.ఉమ్మడి రాష్ట్ర విడిపోయిన తర్వాత ఎటువంటి నిధులు లేకపోయినా, గడ్డు పరిస్థితుల్లో ఉన్న రాష్ట్రాన్ని మరింత దయానియమైన పరిస్థితికి గత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చారన్నారు. ఇది గ్రహించిన రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డిని గద్ది దింపి నారా చంద్రబాబు నాయుడు ఒక్కడే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలడన్న దృఢ సంకల్పంతో తెలుగుదేశం పార్టీకిపగ్గాల అప్పగించారన్నారు. ప్రజల ఇచ్చిన తీర్పులు శిరసా వహిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు.రాబోవు రోజుల్లో తెలుగు రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో అగ్రగామిగా నిలపటంఖాయమన్నారు. ముఖ్యంగా విశాఖపట్నాన్ని క్యాపిటల్సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక దృష్టి సాధించారన్నారు.మరో కొన్నేళ్లపాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో చెక్కుచెదరని పాలన కొనసాగించడం జరుగుతుందని ఇందుకోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలని సందర్భంగా కోరారు.అనంతరం ఆయన తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కష్టపడి పని చేసిన సీనియర్ కార్యకర్తలకు దుస్సాల వాళ్ళు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు గండి వంశీ సీనియర్ నాయకులు బర్నికాను సాయినాథరావు గండి ముత్యాల నాయుడు బోండా సత్యారావు గండి దేవుడు కోన సోమేశ్వరరావు కొట్లాన అప్పారావు కోరాడ శ్రీనివాసరావు పళ్ళ తాతారావు బోకం సత్యనారాయణ దొడ్డి సూర్యప్రకాశరావు కొత్తూరు గడ్డప్ప ఆక్కు బాబు తదితరులు పాల్గొన్నారు

## నాగులపల్లి లో గణంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు



అనకాపల్లి, మార్చి 29, ప్రభాత వార్త :
తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నాగులపల్లి గ్రామంలో అట్టహాసంగా నిర్వహించారు. గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శి పోలవర శెట్టి నాగు, మల్ల అప్పలనాయుడు ఆధ్వర్యంలో దొడ్డి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని నాగులపల్లి లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద పార్టీ జెండా ఎగరవేసి ఘనంగా ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీ రామారావు గారు ఆలోచన మేరకు పుట్టిన ఈ తెలుగుదేశం పార్టీ పేదవాడి కూడు గూడు నీడ అనే నినాదంతో కూడిన ఆశయాలను అభ్యుదయ బలహీన వర్గాలకు చేరవేయడం తెలుగుదేశం పార్టీ కృషి చెప్పా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోసాల గోవిందా, పెకెం శెట్టి రాజు , దొడ్డి వీర వెంకట రావు, మొల్లేటి అప్పలనాయుడు, పంచాయతీ వార్డ్ మెంబర్లు నీటి సంఘం చైర్మన్ లు డైరెక్టర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాగరపువానిపాలెంలో నూకాలమ్మ తల్లి నీ దర్శించుకున్న పంచకర్ల



సబ్బవరం మార్చి 29 ప్రభాతవార్త :
ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షులు మరియుపెందుర్తినియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు శనివారం నాడు ఉదయం సబ్బవరం మండలం గాలి భీమవరం పంచాయతీ జాగరపువాని పాలెం గ్రామంలో వెలిసి ఉన్న శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ తల్లి పండుగ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు , ఈ కార్యక్రమంలో సబ్బవరం ఎన్డీఏ కూటమి నాయకులు బలిరెడ్డి అప్పారావు, బర్నికాన సాయినాధరావు, మిడతాడమహాలక్ష్మి నాయుడు, జనసేన మండల అధ్యక్షులు కర్రి కనకరాజు గవర అప్పారావు, కర్రి నరసింగరావు , మామిడి శంకర్రావు,మామిడి కొండాబ గవర సత్తిబాబు, ఉప అప్పలరాజు, నొల్లి శ్రీను, చిట్టి పోయిన అప్పారావు, కామిశెట్టి సత్తిబాబు నొల్ల అప్పారావు పాలిక బాబూరావు, పోలారపు చెన్నారావు, పోలారపు రమణ ,పోలిట్ల కృష్ణ, పల్ల మంగరాజు కాపుశెట్టి రమణ, బోకం సామి నాయుడు, సింగంపల్లిశ్రీనివాసరావు ,సబ్బవరపు నాయుడు, దాసరి రాము ,మరియు చిట్టి బోయిన వారి ఫ్యామిలీ ,మండల ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు వీర మహిళల పాల్గొనడం జరిగింది, అంతేకాకుండా మండలంలో పెదనాపెపాలెం ,మల్లు నాయుడుపాలెం గ్రామంలో గల శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ గుడిలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ కమిటీ వారు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా వచ్చిన భక్తులకు మజ్జిగ పులిహోర ప్రసాదాలను అందించారు ,సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.

## పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకే టిడిపి ఆవిర్భవించింది.. ప్రగడ..

ఎలమంచిలి, మార్చి 29, ప్రభాతవార్త:
పట్టణములోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు , రాష్ట్ర రజకుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ , ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. [illegible]

## అంగరంగ వైభవంగా వేంపాడు నూకాలమ్మ జాతర.. భారీగా తరలివచ్చిన భక్తులు... ప్రత్యేక అలంకరణతో అమ్మవారు..!

(నక్కపల్లి,ప్రభాతవార్త)



చరిత్ర కలిగిన మండలంలోని వేంపాడు నూకాలమ్మ పండుగ అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ పండుగ అంగరంగ వైభవంగా వేలాదిమంది భక్తులు నడుమ ఘనంగా జరిగింది. ఈ పండుగ ప్రతీ ఏటా కొత్త అమావాస్య ముందు రోజు నిర్వహిస్తుంటారు. దేశంలో ఉన్న ఈ ప్రాంతానికే కాకుండా వేంపాడు చుట్టు ప్రక్కల గ్రామాలైన డిఎల్ పురం, నెల్లిపూడి, అమలాపురం గునుపూడి, చందనాడ, చినదొడ్డి గల్లు ప్రాంతాలకు చెందిన భక్తులు నూకాలమ్మ పండుగను వేంపాడు వద్ద ఉన్న ఆలయం వద్దకే చేరుకుని అమ్మవారికి పూజలు చేస్తారు. శుక్రవారం తెల్లవారు జామునుంచే వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని క్యూలైన్లలో దర్శించుకున్నారు. ప్రధానంగా మోటారు వాహనదారులు ఈ జాతరను ప్రతిష్టాత్మ కంగా ప్రతి ఏడాది నిర్వహిస్తుంటారు. ఆ విధంగానే ఈ ఏడాది కూడా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది కూడా పెద్దఎత్తున గ్రామపెద్దలు, ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం జరగకుండా అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయడంతో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. దేశం నలుమూలల నుంచి కాకుండా చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో భాగంగా అమ్మవారికి పలు రకాల పళ్ళతో అలంకరించారు. ముందుగా గ్రామానికి వస్తుండగా చెరువు వద్ద ఉన్న అమ్మవారి ప్రతిమలకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయానికి చేరుకుని పూజలు కుటుంబ సమేతంగా చేశారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా మారు మ్రోగింది. ఈ సందర్భంగా వేలాదిగా వచ్చిన భక్తులకు క్షత్రియ సేవా సంఘం హైదరాబాద్, వేంపాడు ప్రాంతాలకు చెందిన వారు వేలాదిమంది మజ్జిగ, మంచినీరు, లడ్డూ, పులి హోరీర ప్రసాదాలను పంపిణీ చేశారు. భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. గుడిచర్ల వైద్యాధికారి ముందస్తుగా రామాలయం వద్ద ప్రత్యేక మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా శుక్రవారం రాత్రి జరిగిన తీర్థంలో ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా సిఐ కే. కుమార స్వామి ఆధ్వర్యంలో ఎస్ఐ సన్నీ బాబు ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు. పాయకరావుపేట నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున వచ్చిన పలువురు ప్రముఖులు నూకాలమ్మను దర్శించుకున్న దర్శించుకున్నారు. వేంపాడు నూకాలమ్మ జాతర సందర్భంగా అమ్మవారిని నక్కపల్లి మండలానికి చెందిన రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, డిసిఎంఎస్ మాజీ ఉపాధ్యక్షులు అయినంపూడి మణిరాజు, సురేష్ రాజు, ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, పేర్రాజు (బాబు), మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు కళ్లేపల్లి బాబ్జి రాజు , కళ్లేపల్లి నాగుల రాజు, కల్లేపల్లి సుబ్బరాజు రవి రాజు, శీను రాజు, వెంకటపతి రాజు, వరహాల రాజు( బుజ్జి), ఐనంపూడి సూర్యనారాయణ రాజు (సూరిబాబు) ,చింతామణి రాజు, క్షత్రియ సేవా సంఘం సభ్యులు లతో పాటు పలువురు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ఆకట్టుకున్న ప్రదర్శనలు...**

వేంపాడు నూకాలమ్మ జాతరలో కోలాటాలు, తప్పెడగుళ్లు, భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రధానంగా విద్యుత్ దీపాలంకరణలు భక్తులను ఆనంద భరితులను చేశాయి. దర్శనాల కోసం వచ్చిన భక్తులకు ఆలయం చుట్టు టెంట్లు, సైడ్ వాల్స్ ఏర్పాటు చేయడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

**భక్తుల్లో సంతోషం...**

చరిత్ర కలిగిన వేంపాడు నూకాలమ్మ జాతర సందర్భంగా కొద్ది రోజుల ముందు నుంచే నూకాలమ్మ ఘటాలు, ప్రతీ ఇంటివద్దకు పూజారులు తీసుకెళ్లడం, కుటుంబాల సమేతంగా ఆ ప్రతిమలకు పసుపు, కుంకుమలు ఇచ్చి మొక్కుబడులు చెల్లించడంతో వారితో సంతోషం ఇంతా అంతా కాదు.. అమ్మవారు మా ఇంటిని దర్శించారనే ఆనందంతో భక్తు శ్రద్ధలతో పూజలు చేశారు.

## ఉపమాకలో ప్రత్యేక పూజలు



(నక్కపల్లి ,ప్రభాతవార్త)
మండలంలోని ఉపమాక గ్రామంలో నూకాలమ్మ తల్లి జాతర సందర్భంగా ఏరువాక పురస్కరించుకొని రైతులు కర్రలతో నాగలి తయారుచేసి పిల్లలతో దుక్కు దున్నుంచే కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఏడాది కొత్త అమావాస్య రోజున ఇలా చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఇలా చేయడం వల్ల పంటలు సమృద్ధిగా పండుతాయని రైతుల నమ్మకం. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో రైతులు, యువకులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మ వారి కొత్త అమావాస్య జాతరకు పోటెత్తిన భక్తులు...



ఎలమంచిలి, మార్చి 29, ప్రభాతవార్తబీ
కొత్త అమావాస్య పురస్కరించుకుని శనివారం పట్టణంలోనీ ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గల నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో భక్తులు దర్శనాల కోసం పోటెత్తారు. తెల్లవారుజామున రెండు గంటల నుండి అమ్మవారి గుడి వద్ద భక్తులు బారులు తీరి పసుపు, కుంకుమ, చీర, రవిక సమర్పించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి గుడికి వచ్చే భక్తులకు ఇటువంటి అసౌకర్యం కాకుండా ఉండేందుకు ఆలయ కమిటీ ప్రెసిడెంట్ ఎస్ లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎండ దెబ్బ తగలకుండా షామియా నాలు ఆలయ కమిటీ ఏర్పాటు చేయగా, మజ్జిగ చలివేంద్రాలు ఆర్ట్ ఆఫ్ లివింగ్ రవిశంకర్ గురూజీ శిష్య బృందం, సత్యసాయి సమితి వారు నిర్వహించి ప్రజలకు దాహత్తని తీరుస్తున్నారు. ప్రసాద వితరణ నడిగట్ల ఏర్పాటు చేసి భక్తులకు అందజేస్తున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ వారు, పట్టణ ఎస్ఐ సావిత్రి ఆధ్వర్యంలో రక్షణ కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త, కొట్టారు శ్రీరాములనాయుడు, గంధం శివ, నాని పాల్గొన్నారు

## పింఛన్ పంపిణీలో ప్రతి ఒక్కరిని గౌరవిద్దాం: ఎండిఓ "దెందుకూరి"

(నక్కపల్లి, ప్రభాతవార్త)
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉగాది నామ సంవత్సర పురస్కరించుకొని ఏప్రిల్ నెల పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని ఒక పండగ వాతావరణం లో నిర్వహించడంతోపాటు పింఛనుదారులకు గౌరవం కల్పిస్తూ వారికి నమస్కరించి వారి యోగక్షేమాలు తెలుసుకొని పంపిణీ చేయాలని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు పిలుపునిచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు ,కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. నూటికి నూరు శాతం అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్నిచోట్ల ప్రజాప్రతినిధులను గౌరవిస్తూ ఈ పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగస్వాములు చేయాలని అన్నారు ఎక్కడ ఎటువంటి పరిస్థితి ఎదురు కాకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపీఎం కె. శ్రీనివాసరావు, ఇన్చార్జ్ ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాసరావు, నక్కపల్లి ఈవో మూర్తి ,కార్యదర్శి పీవీపీ రాజశేఖర్, సిహెచ్. జయప్రకాష్, నర్సింగరావు తదితరులు ఉన్నారు.

## పలు సమస్యలపై మండల స్థాయి కమిటీ సమీక్ష!



(నక్కపల్లి, ప్రభాతవార్త )మండలంలో పెండింగ్ లో ఉన్న పలు సమస్యల పరిష్కారానికి సంబంధించి మండల పరిషత్ ప్రత్యేక అధికారి జిల్లా మత్స్యశాఖ అధికారి ప్రసాద్ ఆధ్వర్యంలో మండల స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో పెండింగ్లో ఉన్న ఫిర్యాదులను సంబంధిత వ్యక్తు లకు సమాచార అందజేసి వారి సమక్షంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, మండల సర్వేయర్ పొడగట్ల సత్తిబాబు ,వీఆర్వో వసంతరావు ఉన్నారు.

## అనకాపల్లిలో ఉగాది వేడుకలు

### జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



అనకాపల్లి , మార్చి 29, ప్రభాత వార్త :
జిల్లాలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను 30వ తేది ఆదివారం ఉదయం అనకాపల్లి శ్రీ నూకాంభిక అమ్మ వారి ఆలయ ప్రాంగణం లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉగాది వేడుకల ఏర్పాట్ల బాధ్యతలను ఇంచార్జి జిల్లా టూరిజం అధికారి ఎస్.డి.సి. రమామణికి, పర్యవేక్షణ బాధ్యతలను రెవిన్యూ డివిజినల్ అధికారి షేక్ ఆయిషాకు అప్పగించారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని మంగళ వాయిద్యాలు, పంచాంగ శ్రవణం, వేద పండితుల ఆశీర్వచనం, ఉగాది పచ్చడి, పులిహోర వంటి సంప్రదాయ ప్రసాదాల ఏర్పాట్లను చేయాలని దేవాదాయశాఖ అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. జిల్లా మంత్రివర్యులు, ఇతర ప్రజా ప్రతినిధులను ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులకు ఘనంగా దుస్సాలువ, జ్ఞాపికతో సత్కరించాలని కలెక్టర్ అన్నారు. ఉగాది వేడుకలకు జిల్లా అధికారులు అందరూ సంప్రదాయ దుస్తులతో హాజరు కావాలని సూచించారు.

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందే..

### పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకి



గొలుగొండ మార్చి 29, ప్రభాతవార్త:
మండలంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 27 గ్రామపంచాయతీలో పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు అభిమానులతో జెండా ఆవిష్కరణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ పేద బడుగు బలహీన వర్గాలప్రజల అభ్యున్నతి కొరకు పనిచేస్తుందని, తెలుగు వాళ్ళ ఆకాంక్షలకు అనుగుణంగా మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత నందమూరి తారక రామారావు ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందని అన్నారు. తెలుగువారి ఆత్మ గౌరవానికి ప్రతీక తెలుగుదేశం పార్టీ అని, అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు , జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలుగుదేశం పార్టీని మరింత ముందుకు నడిపిస్తున్నారని ఉన్నారు. పార్టీ సీనియర్ నాయకులు చిటికెల సాంబమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు అడిగళ్ల అప్పలనాయుడు, మాజీ జడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్, చోద్యం సర్పంచ్ ఆదపరెడ్డి గోపాలకృష్ణ, సుర్ల బాబ్జి, కొల్లు రాంబాబు, కొల్లు సత్యనారాయణ, చింతల సూర్యకాంతం, గండేపల్లి రాము, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లేటికుర్తి రమేష్, బొడ్డు జమీలు, కొలగాన రామారావు, బెల్లపు కొండలరావు, కామిరెడ్డి గోవింద పుట్టినరోజు పాల్గొన్నారు.

## పదికోట్ల రూపాయలతో శ్రీ నూకాంబిక అమ్మ వారి ఆలయ నిర్మాణం, అభివృద్ధి పనులు

### జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర



అనకాపల్లి, మార్చి 29, ప్రభాత వార్త :
అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మ వారి వార్షిక జాతర మహోత్సవాలు ప్రారంభోత్సవం సందర్భంగా శనివారం ఉదయం రాష్ట్ర గనులు, భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ నూకాంబిక అమ్మ వారి వార్షిక జాతర మహోత్సవాలు పార్లమెంటు సభ్యులు సి.ఎం.రమేష్, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కృషి ఫలితంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర పండుగగా ప్రకటించడం ఆనందదాయకమని తెలిపారు. రాష్ట్ర పండుగగా ప్రకటించిన తరువాత తొలిసారిగా నిర్వహిస్తున్న వార్షిక జాతర మహోత్సవాలకు అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించడం తన అదృష్టమన్నారు. దేవాలయాన్ని సుమారు పదికోట్ల రూపాయలు నిధులతో నిర్మాణం, అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. దేవాలయ నిర్మాణం, అభివృద్ధి పనులు పూర్తయిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వారి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. దేవాలయం అభివృద్ధి పనులు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు మూలంగా భవిష్యత్తులో ఎక్కువ మంది భక్తులు వస్తారని, అనకాపల్లి పర్యాటకంగా కూడా అభివృద్ధి చెందుతుందని తెలియజేసారు. దేవాలయం అభివృద్ధికి ప్రభుత్వం తరపు నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంటు కార్పొరేషను చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, ఎ.పి.గవర సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషను చైర్మన్ మల్ల సురేంద్ర, కొప్పులవెలమ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషను చైర్మన్ పి.వి.జి. కుమార్, ఆలయ చైర్మన్ పీలా నాగశీను, దాడి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం..

### తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు




( నక్కపల్లి, ప్రభాతవార్త)
పాయకరావుపేట నియోజకవర్గంలో టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శనివారం ఘనంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం, హెూం మంత్రి అనిత క్యాంప్ కార్యాలయం వద్ద కన్నబాబు అట్టహాసంగా నిర్వహించారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఆ గ్రామ శాఖ అధ్యక్షులు ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆ గ్రామ శాఖ అధ్యక్షులు ముందుగా స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జెండాను టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ తో అమలకంటి అబద్ధం తదితరుల నాయకత్వంలో ఎగురువేశారు. ముందుగా టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నక్కపల్లి పార్టీ కార్యాలయం వద్ద జెండాను ఎగరవేసి చంద్రబాబు నాయకత్వం వర్థిల్లాలి, అనితమ్మ నాయకత్వం వర్థిల్లాలి అంటూ నినాదాలు చేశారు. పాయకరావుపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నక్కపల్లి హెూంమంత్రి క్యాంప్ కార్యాయం వద్ద టిడిపి నాయకులు జెండా ఆవిష్కరించి,ఎన్టీఆర్ విగ్రహానికి పూలను మాలలు వేసి, నివాళులర్పించారు. ఎన్టీఆర్ కు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. అణగారిన వర్గాలకు అండగా నిలిచింది పసుపు జెండానే అని వెంకటేష్ అన్నారు. నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం జెండాలను పాయకరావుపేట నియోజకవర్గంలో ప్రతీ గ్రామంలో ఎగురవేసి కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల అధ్యక్షులు,ముఖ్యనాయకులు కుర్రందాసు నూకరాజు, కొప్పిశెట్టి బుజ్జి, కొప్పిశెట్టి కొండబాబు, దేవర సత్యనారాయణ ,గుర్రం రామకృష్ణ ,గింజల లక్ష్మణరావు, వైబోయిన వెంకటరమణ, వెలగా శ్రీనివాసరావు, రెడ్డి వరహాలు, ఆకేటి శాంతి, పిక్కి కోదండరావ్, అల్లు చంటి, నల్లల దొరబాబు, కొప్పిశెట్టి జగదీష్, వాసు, తోలేటి శ్రీను ,గింజల శ్రీనివాసరావు, అయినంపూడి అప్పలరాజు, కుంచె మధు పలా రాంబాబు అడ్డూరి లోవరాజు ,మీసాల బాబులు, అల్లాడ సన్యాసిరావు, తాతారావు ,కక్కిరాల సురేష్, కొప్పిశెట్టి వీరబాబు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా నూకాలమ్మ సంబరాలు




(నక్కపల్లి, ప్రభాతవార్త)
మండలంలోని కొత్త అమావాస్య సందర్భంగా అన్ని గ్రామాల్లో నూకాలమ్మ సంబరాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. నక్కపల్లి పట్టణంలో ఉన్న అమ్మవారి గుడి వద్ద పెద్ద ఎత్తున భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమంలో నిర్వహించారు. ఈ ఏడాది పంటలు బాగా పండాలని కోరుతూ ఏరువాక కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో ఊరేగింపులు చేపట్టారు. అమావాస్య పురస్కరించుకొని ఆలయం ఆవరణలో సందడి చేశారు. అమ్మవారిని గ్రామానికి చెందిన పలువురు పెద్దలు వీసం రామకృష్ణ, కొప్పిశెట్టి వెంకటేష్, వీసం నానాజీ తోపాటు పలువురు దర్శించుకున్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న "కొప్పిశెట్టి"




(నక్కపల్లి ,ప్రభాతవార్త)
కొత్త అమావాస్య సందర్భంగా నక్కపల్లి నూకాలమ్మ వారి ఆలయంలో మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు అమ్మవారికి మొక్కుబడులు చెల్లించారు. గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని అమ్మవారి ఆశీస్సులు అందజేయాలని వెంకటేష్ పూజలు చేశారు.

## వేంపాడు నూకాలమ్మ ఆలయంలో వీసం ప్రత్యేక పూజలు




(నక్కపల్లి, ప్రభాతవార్త)
మండలంలోని వేంపాడు నూకాలమ్మ ఆలయంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ ప్రత్యేక పూజలు చేశారు మండలం సుభక్షంగా అందరూ ఉండాలని పూజలు నిర్వహించారు. ముందుగా గరగలకు పూజలు నిర్వహించారు. ఆయనతోపాటు మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు ఐనంపూడి బంగారు రాజు, పొడగట్ల పాపారావు, మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, అయినంపూడి సురేష్ రాజు తదితరులు దర్శించుకున్నారు.

## పార్టీ ఆవిర్భావ వేడుకలలో పాల్గొన్న ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర



అనకాపల్లి, మార్చి 29, ప్రభాత వార్త :
తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అనకాపల్లి తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఎక్సైజ్ అనకాపల్లి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొల్లు రవీంద్ర ముఖ్య అతిథిగా హాజరై నందమూరి తారక రామారావు విగ్రహానికి భారీ గజమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండా ను ఎగరవేసి మా తెలుగు తల్లి గీతాన్ని ఆలపించి జెండా కు సెల్యూట్ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొల్లు రవీంద్ర మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం నుండి పుట్టిన పార్టీ తెలుగుదేశం అని అన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ 40 సంవత్సరాల పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందక పేదలకు ఎటువంటి సహాయ%శీ% లేకపోవడం చూసి నందమూరి తారక రామారావు పేదల ఆర్తనాధాలను చూసి తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల కాలంలోనే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి వచ్చారని అన్నారు. అదేవిధంగా నారా చంద్రబాబు నాయుడు 4 వ సారి ముఖ్యమంత్రిగా అమరావతి రాజధాని ని అభివృద్ధి చేస్తూ అన్ని జిల్లాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం చూస్తూ యువత భవిష్యత్తుకు పరిశ్రమలను తీసుకొచ్చి 20 లక్షల ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు. అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, కేఎస్ఎన్ రాజు, బుద్ధ నాగ జగదీశ్వరరావు, బత్తుల తాతీయ్య బాబు, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, డాక్టర్ కే కే వివి నారాయణరావు, కాంద్రేగుల సత్యనారాయణ, బొలిశెట్టి శ్రీనివాసరావు, మల్ల గణేష్, కుప్పిలి జగన్, బోడి వెంకటరావు, మల్ల శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ నూకాలమ్మ తల్లి కొత్త అమావాస్య జాతర



కసింకోట, మార్చి 29, ప్రభాతవార్తబీ
కొత్త అమావాస్య పర్వదినం పురస్కరించుకొని మండలంలోని కసింకోట, తాళ్లపాలెం, నరసింగపల్లి, సుందరయ్య పేట తదితర గ్రామాల్లో గల శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయాల్లో కొత్త అమావాస్య జాతర మండల ప్రజలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక అలంకరణ చేసి ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి సారే, చీర, రవిక, పసుపు కుంకుమ, తలపుస్పాదులతో పూజలు జరిపి అమ్మవారికి మొక్కలు తీర్చుకున్నారు. అమ్మవారి ఆలయాల్లో భక్తుల క్యూ లైన్లతో కిటకిటలాడాయి. ఆలయాల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేశారు.

## ఎటపాక లో ఘనంగా టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు....

### సీనియర్ నాయకులు పాటి చలపతి ఆధ్వర్యంలో వేడుకలు...



ఎటపాక: మార్చి 29 ( ప్రభాత వార్త):

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఎటపాక మండల కేంద్రంలో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు పాటి చలపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండా ఆవిష్కరించి ,కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు పాటి చలపతి మాట్లాడుతూ రాజకీయాలలో ఎన్టీఆర్ సారథ్యంలో 1982 మార్చి 29న ఆవిర్భవించిన టీడీపీ 43 వసంతాలు పూర్తిచేసుకొని శనివారం 44వ ఏట అడుగుపెడుతోంది. ఈ 43 ఏళ్ల ప్రస్థానంలో అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులోనూ.. అధికారంలో లేనప్పుడు ప్రజల సమస్యలపై వారి పక్షాన నిలబడటంలోనూ ఉమ్మడి జిల్లాలో ప్రత్యేక ముద్ర వేసుకుంది. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన టీడీపీ ప్రభుత్వ హయాంలోనే పెద్దఎత్తున జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాటి సంపత్,బాచినేని శ్రీకాంత్ ,సక్రు,చిక్కాల సత్యనారాయణ, వెంకన్న,స్వద్దెనపుసత్యనారాయణ,నరసింహరావు,దాడి సూరయ్య,నాగేశ్వరరావు,రాసాల మధు,సిద్రా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయ లో ఏప్రిల్ 7న యోగాభ్యాసం, 108 సూర్య నమస్కారములు

### ప్రపంచ రికార్డు సాధనకు కృషి జిల్లా కలెక్టర్ - ఎఎస్ దినేష్ కుమార్



అరకులోయ, మార్చి 29: ప్రభాతవార్త :-

అరకులోయ లో ఏప్రిల్ ఏడవ తేదీన ప్రపంచ ఆరోగ్య దినోత్సవంను పురష్కరించుకుని 20 వేల మంది విద్యార్థినీ, విద్యార్థులతో 108 సూర్య నమస్కారములు యోగాభ్యాసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేసారు. శనివారం యోగ సాధన చేయనున్న అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానాన్ని పరిశీలించిన కలెక్టర్ ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేసారు. ఎంత మేర మైదానాన్ని వినియోగించాలి. తిలకించడానికి వచ్చే ప్రజలు వేచి ఉండాల్సిన స్థలం, విద్యార్థుల కోసం ఏర్పాటు చేయనున్న బస్సుల పార్కింగ్, విఐపీ పార్కింగ్, ద్విచక్ర వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు పరిశీలించి తగు సూచనలు జారీ చేసారు. ఈ సందర్భంగా మైదానంలో ఉన్న చిన్న కాలువను సిమెంట్ పైపులుతో డ్రైనేజ్ సౌకర్యం కల్పించి మరింత మైదానాన్ని వినియోగంలోకి తీసుకురావాలని గిరిజన సంక్షేమ ఇఇని ఆదేశించారు. అదే విధంగా విద్యార్థుల తరలింపు, వారి భోజన సదుపాయాలు, మంచి నీటి ఏర్పాటు, ఓఆర్ఎస్ పికెట్లు సిద్ధం చేయాలని గిరిజన సంక్షేమ డిడి, డిఇఓ, ఎపిసి, ఆర్టీసి, రవాణా శాఖ, పౌర సరఫరాల అధికారులకు అప్పగించారు. మైదానం నలుమూలలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, విద్యార్థులు డిహైడ్రేషన్ కు గురి కాకుండా చూడాలని వైద్య శాఖాధికారులను, అవసరమైన అన్ని ప్రాంతాలలో లైటింగ్ ఏర్పాటు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ను కలసిన పాత్రికేయులతో మాట్లాడుతూ, యోగా కార్యక్రమం ద్వారా విద్యార్థులలో చైతన్యం నింపటమే కాకుండా వారి మానసిక, శారీరక దేహ ధారుడ్యానికి ఉపయోగ పడుతుందని, అంతే కాకుండా చలి ఉత్సవాల నిర్వహణ ద్వారా పర్యాటక రంగ పరంగా పర్యాటకులు పెరిగినట్లే ఈ కార్యక్రమం ద్వారా పర్యాటకుల పెంపునకు కృషి చేస్తున్నామని చెప్పారు. అదేవిధంగా సింగల్ యూస్ ప్లాస్టిక్ ను ఏప్రిల్ ఒకటి నుండి నియంత్రించే చర్యలలో భాగంగా ఇప్పటినుండి చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటిల్, గిరిజన సంక్షేమ డిడి ఎల్. రజని, ఎన్డీసీ లోకేష్ కుమార్, ఇఇ కె. వేణుగోపాల రావు, డిఇఓ పి. బ్రహ్మాజీ రావు, ఎసిపి స్వామి నాయుడు, గురుకుల సంస్థల ఓఎస్టి పీఎస్ఎన్ మూర్తి, ఆర్టిసి డీఎం ఉమా మహేశ్వర రావు, రావాణాశాఖాదికారి లీలా ప్రసాద్, డిపిఆర్ గోవింద రాజులు, యోగ గురువు పతంజలి శ్రీనివాస్, స్థానిక అరకు తహసీల్దార్, ఎంపిడిఓ, తదితరులు పాల్గొన్నారు.

## పోడుభూమిలో మట్టి తరలింపుపై రూ.9.84 లక్షల జరిమానా



రాజవొమ్మంగి, మార్చి 29, ప్రభాత వార్త

పొడు భూమిలో అక్రమంగా మట్టిని తరలిస్తూ అటవీ అధికారులు పట్టుకొన్న మూడు వాహనాలకు రూ. 9.84.398లు అపరాద రుసుం చెల్లించడంతో శనివారం వాహనాలను విడుదల చేసినట్లు అటవీ క్షేత్రాధికారి ఉషారాణి తెలిపారు. గత నెల 17వ తేదీన 516ఈ జాతీయ రహదారి పనుల్లో భాగంగా కొండపోడు భూమిలో అక్రమంగా ఎస్కలేటర్ పెట్టి రెండు లారీలతో మట్టిని అక్రమంగా తరలిస్తుండగా రాజవొమ్మంగి అటవీ క్షేత్రాధికారి ఉషారాణి ఆధ్వర్యంలో సెక్షన్ ఆఫీసర్ రాము, బీట్ ఆఫీసర్ సూర్యప్రసాద్, అటవీ సిబ్బంది, సంయుక్తంగా మూడు వాహనాలు అడవి క్షేత్రస్థాయి కార్యాలయానికి తరలించి సీజ్ జరిగింది. అటవి చట్టం నిబంధనల ప్రకారం పోడు భూమిలో పలసాయాన్ని మాత్రమే అనుభవించే హక్కు ఉందన్నారు

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



రాజవొమ్మంగి, మార్చి 29, ప్రభాత వార్త

రాజవొమ్మంగి మండల కేంద్రంలో నలభై మూడవ టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలను మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి , స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పెద్దిరాజు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్బంగా పెద్దిరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు కోసం ఎంతో కృషి చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఈకార్యక్రమంలో గొల్లపూడి పెద్దిరాజు, జెట్టి మధు, మరిచర్ల గోపి, రాజు, అద్దేపల్లి చిన్న, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## అరకులోయ లో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

### దొన్నుదొర ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



అరకురూరల్ , మార్చి 29, ప్రభాతవార్త :-

అరకులోయ లో శనివారం టిడిపి అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జి , ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సివేరి దొన్ను దొర ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం తెలుగు తమ్ముళ్లు సమక్షంలో ఘనంగా జరిగింది. దీనిలో భాగంగా ముందుగా చైర్మన్ సివేరి దొన్ను దొర, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసు బాబు, ఉప సర్పంచ్ విజయనిర్మల, పద్మాపురం మేజర్ పంచాయితీ మాజీ సర్పంచ్ లోకోయి మహదేవ్ , సీనియర్, పార్టీ మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు, నాయకుడు ఎస్ కె రెహమాన్, సీనియర్ మహిళా నాయకురాలు ఎల్బి భీమరాజు, బూర్జలక్ష్మి ఇతర నాయకులు కార్యకర్తలతో కలిసి టిడిపి జెండా ఆవిష్కరణ జరిపి, స్థానిక స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అరకులోయ ప్రధాన రహదారి మీదిగా ర్యాలీ నిర్వహించి, కేకు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా దొన్ను దొర మాట్లాడుతూ పేద ప్రజల కోసం స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించినట్లు తెలిపారు. నేటికీ టిడిపి పార్టీ స్థాపించి 43 ఏళ్లు పూర్తి చేస్తుందని చెప్పారు. టిడిపి ప్రజల పార్టీ అని, బడుగు బలహీన వర్గాల యొక్క పార్టీ అని , సమాజమే ఒక దేవాలయం గా స్వర్గీయ నందమూరి తారక రామారావు భావించేవారన్నారు. ప్రజలే పార్టీకి శ్రీరామరక్షని , ప్రజల కోసం నాడు అనేక సంక్షేమ పథకాలను ఎన్టీఆర్ ప్రవేశపెట్టినట్లు తెలియజేశారు. టిడిపి ఆవిర్భావానికి ముందు కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే వారిని చెప్పారు. నేడు టిడిపి, జనసేన, బిజెపి కూటమి పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, నాగరాజు, చందు పాడి, గొల్లూరి బాబురావు, కుమారు, ఆర్కే, త్రినాథ్, ద్రౌపతి, నూకరత్నం, బోరి బోరి లక్ష్మి, కళావతి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామి కూలీల బకాయిలు తక్షణమే చెల్లించండి

### సిఐటియు డిమాండ్



అరకులోయ, మార్చి 29, ప్రభాత వార్త :-

మాత్మ గాంధీ గ్రామీణ ఉపాదామి పథకం కింద పనిచేస్తున్న కూలీలకు గత ఐదు వారాలుగ డబ్బులు చెల్లించలేదని, తక్షణమే బకాయి లు చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం అరకులోయ మండలం, పెదలబుడు పంచాయితీ నువ్వు గూడ గ్రామంలో కూలీలతో కలిసి పని చేస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కూలీలకు పనిముట్లు ఇచ్చేవారని అదేవిధంగా టెంట్లు, మంచినీళ్లు వంటి సౌకర్యం కల్పించే వారిని తెలిపారు. నేడు పూర్తిగా అటువంటి సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, దీని దృష్టిలో పెట్టుకొని ఉపాది హామీ పథకంలో 200 రోజులు పనులు కల్పిస్తూ, రోజు కూలి 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో కూలీలతో కలిసి సమస్యలు పరిష్కారం కు పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ప్రభాకర్, మధు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ పథకాలే దేశానికి ఆదర్శం..

### టిడిపి నాయకులు గణజాల తాతారావ్




రాజవొమ్మంగి, మార్చి 29, ప్రభాత వార్త

జడ్డంగి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. , సొసైటీ మాజీ అధ్యక్షులు గణజాల తాతారావ్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ పేద ప్రజలే నా దేవుళ్ళు –సమాజమే నా దేవాలయం అన్న నినాదంతో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఏర్పడిందన్నారు, స్వర్గీయ నందమూరి తారకరామారావు వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామరావు ప్రవేశపెట్టిన పథకాలే దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. రెండు రూపాయల కిలో బియ్యం, జీడి మామిడి పెంపకం, మహిళలకు ఆస్థిహక్కు, రిజర్వేషన్లు తదితర పథకాలు నేటి ఉపాధి పొందేవిధంగా తెలుగుదేశం అధినేత. మన యువ కిశోరం నారా లోకేష్ పాదయాత్ర చేసి పేదల కష్టాలు తెలుసుకుని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అందుకు అనుగుణంగా పథకాలు పరిపాలన చేయడం జరుగుతుందన్నారు మంచి పరిపాలన చేస్తున్న పార్టీ తెలుగుదేశం అటువంటి పార్టీలో నాయకులు, కార్యకర్తలుగా ఉండడం మన అదృష్టంగా భావించాలన్నారు. మన ఎమ్మెల్యే మిరియాల శిరీష, విజయ్ భాస్కర్ వారు కూడా తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను తీసుకుని అభివృద్ధి, సంక్షేమంను లోతట్టు ప్రాంతాలకు, బడుగు బలహీన వర్గాలకు చేరువయ్యేలా చేస్తున్నందుకు మండల పార్టీ నాయకుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ జెండా ఆవిష్కరణ మాజీ సర్పంచ్ కోపూరి రత్నం చేశారు. స్థానిక ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రోగులకు పండ్లు పంచారు. డా. నాగార్జున, ఆసుపత్రి సిబ్బంది వెంట ఉన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు గణజాల తాతారావ్, కోపూరి రత్నం, చెక్కా పండుబాబు,తెడ్ల రాంబాబు, కంఠపురెడ్డి వీరబాబు, రేలంగి శ్రీనివాస్, సాయిన చిన్నమ్ములు, చిలకచర్ల వీరబాబు, గణజాల త్రిమూర్తులు, గుత్తా గోపాలకృష్ణ, తోట వీరబాబు, దబ్బా దివాకర్, బత్తుల లక్ష్మి, గూడెం సీత, రాటా సోమరాజు, వేమగిరి వెంకటేష్, బారంగి పండు, బారంగి రాజేష్, తలారి లక్ష్మణ్, ముదుసు శ్యామ్, పులిమెట్ల చందు, సింగర్ల వీరభద్రం, మొల్ల అభిషేక్,పూజారి సత్యవతి, కోపూరి లక్ష్మి, గూడెం కృష్ణ, గూడెం శ్రీను, సింహాచలం, కొఠారి అప్పారావు, గణజాల గిరిధర్, చిలకచర్ల వీరబాబు,బూత్ ఇంచార్జి చవల కుమార్, గణజాల నారాయణరావు పాల్గొన్నారు.

## దేశ రాజకీయలలో సంచలనం సృష్టించిన పార్టీ తెలుగుదేశం, తెలుగు రాష్ట్రాల ప్రజలకు రాజకీయ చైతన్యం చేసినది స్వర్గీయ ఎన్టీఆర్:

### రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్:






పాడేరు,మార్చ్29,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా కేంద్రంలో తెలుగు దేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో నందమూరి తారక రామారావు చిత్ర పటానికి పూల మాల వేసి నివాలు అర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ మంత్రి రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ రాజకీయలలో తెలుగు దేశం పార్టీ స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 9 నెలలోనే ప్రజలలో రాజకీయ చైతన్యం నింపి అధికారం లో వచ్చిన ఎకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని పేద ప్రజల అభివృద్ధి సంక్షేమంమే ద్వేయంగా పేద ప్రజల కోసం కిలో బియ్యం 2రూపాయలకే అందిస్తూ వృద్ధులు వితంతులకు పింఛను పథకం మొదలు పెట్టిందే కాకుండా ఆదివాసి ప్రజలు కు 275 జీవో నెంబర్ 3 ద్వారా గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగ ఉపాధ్యాయ పోస్టులు అంట్రైన్డ్ డీఎస్సీ ఉపాధ్యాయ పోస్టులతో పాటు అన్ని శాఖలతో పోస్టులు భర్తీ చేసే విధంగా ఐటిడిఎ లు ఏర్పాటు చేయడం మండల స్థాయి లో ఆసుపత్రులు ఏర్పాటు చేయడం పీవీటీజీ కులాలను గుర్తించి ట్రైకార్ ద్వారా లోన్లు మహిళలకు ప్రత్యేక డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ అవకాశాలు కల్పించి జీవివికే ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసే ఘనత టీడీపీ దే గురుకులం స్కూల్ కాలేజ్ లు అరకు పాడేరు చింతపల్లి డిగ్రీ కళాశాలు మారుమూల గ్రామాలలో రోడ్లు విద్యుత్ మంచి నీరు కల్పించిన ఘనత టీడీపీ ది అని మహిళా అభివృద్ధి కోసం డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి వారి ఆర్థిక అభివృద్ధి కి కృషి చేసిన ఘనత తెలుగు దేశం పార్టీ ది అని అరకు కాఫీ ని ప్రపంచ స్థాయి లో గుర్తింపు తీసుకెళ్లి రైతుల ఆర్థిక అభివృద్ధి కృషి చేస్తున్నామని గిరిజన ప్రాంత అభివృద్ధి సంక్షేమం తెలుగు దేశం పార్టీ తోనే సాధ్యం అని భవిష్యత్తులో ట్రైకార్ ద్వారా రుణాలు ఇచ్చి నిరుద్యగులకు ఆదుకుంటాం అని త్వరలో మెగా డీఎస్సీ ద్వారా నిరుద్యోగులకు తీపి కబుర్లు అందుతుంది అని పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం ద్వేయంగా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పదంలో ముందు అడుగు నడుస్తుంది అని మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, ఎంపీపీ రమణ మూర్తి, సీనియర్ నాయకులు బొర్రా నాగరాజు, విజయరాణి, బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు ,దారేల సర్పంచ్ పాండు రంగ స్వామి, అందిబ సర్పంచ్ సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ శశి భూషణ్ నాయుడు, లగిశపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ, కిందంగి సూపర్ సర్పంచ్ విశ్వనాథం ,రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు మాజీ వైస్ ఎంపీపీ అమ్మన్న రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజేషన్ కార్యదర్శి సాయిరాం, టీడీపీ మహిళా నాయకులు గబ్బడ శాంతి కుమారి ,కూడా వెంకట కుమారి, టీడీపీ నాయకులు జగదీష్, జ్యోతి కిరణ్ త్రినాథ్, మురళి, మాజీ సర్పంచ్ వెంకటరావు, ముంచింగి పుట్టు మండల ప్రధాన కార్యదర్శి జగత్, గుత్తులపుట్టు సర్పంచ్ బాబూరావు పడాల తదితరులు పాల్గొన్నారు.

## ఎవరికి వారే తోపులు.. అందుకే ఇన్ని గ్రూపులు..!

### ఎంవివి , గొలిసింగి, తోట దొరబాబు నేతృత్వంలో వేర్వేరుగాటిడిపి ఆవిర్భావ దినోత్సవాలు



కొయ్యూరు మార్చి 29 ప్రభాతవార్త

మండలంలో టిడిపి కార్యకర్తలు అధికంగా ఉన్నట్టుగానే, నేతలు కూడా అధికంగా ఉండడంతో, ఎవరికి వారే తోపులుగా భావించి, గ్రూపులుగా ఏర్పడి 43వ టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేరువేరుగా ఘనంగా నిర్వహించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ నేతృత్వంలో మండలంలోని ఆర్.కొత్తూరు, కొయ్యూరు గ్రామాలలో ఆవిర్భావ దినోత్సవం నిర్వహించగా, టిడిపి మండలాధ్యక్షుడు గొలిసింగి సత్యనారాయణ, మండల నేతలు కొర్రు రామమూర్తి, పోటుకూరి సన్యాసిరావు, బండేని సన్యాసిరావు, వై.వరహాల బాబు తదితరుల నేతృత్వంలో మండల కేంద్రమైన రాజేంద్రపాలెంలో, అలాగే పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు నేతృత్వంలో కొయ్యూరు, డౌనూరు, నడింపాలెం గ్రామాలలో ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రాముఖ్యతను గూర్చి, పార్టీ ఆవిర్భావ ప్రాముఖ్యతను గూర్చి చక్కగా వివరించారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో మండల టిడిపి పార్టీ నాయకులు బోనంగి సత్యవతి, సురేష్ పట్నాయక్, జంపా వెంకటరమణ, కొర్రు పుల్లారావు, ఆడాకుల గోవింద్, ఖాన్, సర్పంచులు పీట సింహాచలం, మాకాడ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

**ఆవిర్భావ దినోత్సవం రోజున పార్టీలో చేరికలు :**

ఇదిలా ఉండగా జిసిసి మాజీ చైర్మన్ ఎం వి వి ప్రసాద్ నేతృత్వంలో జరిగిన మండలంలోని ఆర్. కొత్తూరు ఆవిర్భావ దినోత్సవం లో పలువురు ఇతర పార్టీ నేతలు ఎం వి వి ప్రసాద్ నేతృత్వంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.

## ఉమ్మడివరంలో ఘనంగా టిడిపి 43.వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వి.ఆర్.పురం, మార్చి 29,ప్రభాతవార్త

మండలంలోని ఉమ్మడివరం గ్రామంలో శనివారం తెలుగుదేశం పార్టీ 43.వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని గ్రామంలోని ప్రధాన కూడలిలో కేక్ కత్తిరించి, ఒకరి కొకరు మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మాజీ జడ్.పి.టి.సి సభ్యులు ముత్యాల.రామారావు మాట్లాడారు. నందమూరి.తారక రామారావు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల ఆరాధ్యుడని కొనియాడారు. ఎన్.టి.ఆర్ 1982 మార్చి 29.న తెలుగుదేశం పార్టీ ని స్థాపించి, పార్టీ స్థాపించిన 9.నెలల్లోనే అప్పటి వరకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని గద్దెదింపారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు కాంగ్రెస్ ఏతర తొలి ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించారని గుర్తు చేశారు. ఎన్.టి.ఆర్ దేశ రాజకీయాలను శాసించారన్నారు. తన పాలనలో అనేక కొత్త సంస్కరణలు తీసుకొని వచ్చి,వాటిని అమలుచేసి ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేసుకున్నారని అన్నారు. చరిత్ర ఉన్నంత వరకు ఎన్.టి.ఆర్ పేద ప్రజల గుండెల్లో చిరస్మరణీడన్నారు. అనంతరం 383.వ బూతు సభ్యులకు సభ్యత కార్డులను అందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శి బురక కన్నారావు, ఆ పార్టీ సీనియర్ నాయకులు బీరకా.సూర్య ప్రకాష్ రావు, బొర్రా.నరసింహారావు, పెందుర్తి.సుదర్శన్, ముత్యాల.సిద్ధార్థ, ఆకోజు.వెంకటరమణ, బురకా.సారయ్య, ముత్యాల.చంద్రశేఖర్ రావు, పాయం.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మలకపోలం శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఉత్సవాలు:



పాడేరు,మార్చ్29,ప్రభాతవార్త:

కొత్త అమావాస్య సంద ఉత్సవాలు:ర్భంగా అల్లూరి జిల్లా పాడేరు మండలం మలకపొలం గ్రామంలో శ్రీ నూకాలమ్మ అమ్మవారు జాత అంగరంగ వైభవంగా ఉత్సవ నిర్వాహకులు నిర్వహించారు. మూడురోజులు నూకాలమ్మ జాతరణని ఘనంగా నిర్వహించారు. అమావాస్య సందర్భంగా మలక పొలం గ్రామంలో ప్రతిష్టించిన శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని,ఘటాలను ఉత్సవ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి మందుగుండు కాల్చుతు,మహిళలు కోలాటాలు ఆడుతూ మాదిగ డప్పుల వాయిద్యాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించి గ్రామం నుంచి 12 వ మెయిలు రై వద్ద ఉన్న శ్రీ నుకాలమ్మ అమ్మవారి ఆలయం వరకూ భక్తులతో భారీ ఉరేగింపుగా వచ్చి ఆలయంలో ఉత్సవ విగ్రహాన్ని, ఘటాలను అనుపు చేసారు. దీంతో అమావాస్య శ్రీ నూకాలమ్మ అమ్మవారు ఉత్సవాలు ఘనంగా ముగిశాయి

## గిరిజన ప్రాంతంలో టీడీపీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి .

### అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి.



చింతపల్లి మార్చి 29 ప్రభాతవార్త.

గిరిజన ప్రాంతంలో టీడీపీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ అరకు పార్ల మెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి అన్నారు. శనివారం మండల కేంద్రంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు ఆధ్వర్యంలో టీడీపీ ఆవిర్భవదినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ జెం డాను గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆవిష్కరించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జ్ఞానేశ్వరి మాట్లాడుతూ ఎన్టీఆర్ స్థాపించిన పార్టీని ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థవంతంగా నడిపిస్తున్నారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ము ఖ్యమంత్రి అలుపెరగక కష్టపడ్డారన్నారు. గిరిజన ప్రాంతంలోనూ పార్టీ బలోపేతం కావాలంటే ప్రభుత్వ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు అత్యధిక స్థానాలు సాధించాలన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి లక్ష్మణరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు, మండల కమిటీ నాయకుడు పెదిరెడ్ల బేతాళుడు. పీసా కమిటీ ఉ పాధ్యక్షుడు దూరి రామకృష్ణ, కార్యదర్శి సత్యనారాయణ, సీనియర్ నాయకులు నాగభూషణం, అర్జున్, ఆ ప్పారావు, గాందిపడాల్. గోవిందు, సత్యనారాయణ, మంగ్లు, బాలక్రిష్ణ, బాస్కరరావు, లింగన్నపడాల్ , చిన్న పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం:




పాడేరు,మార్చ్ 29, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం శనివారం పాడేరు పట్టణంలో ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి ఏపీ టూరిజం డైరెక్టర్, రాష్ట్ర కార్యదర్శి కిల్లు వెంకట రమేష్ నాయుడుఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాత పాడేరు తన స్వగృహం నందు తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేసి అన్నా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే 43 వసంతాల కేక్ కోసి ఎన్టీఆర్,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మణికుమారి,మాజీ జిల్లా చైర్మన్ వంజంగి కాంతమ్మ,రాష్ట్ర కార్యదర్శి కొత్తగుల్లి సుబ్బారావు, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహన కార్యదర్శి కోడా.వెంకట సురేష్ కుమార్, జనసేన నాయకులు జర్ర అంకిత్,సీనియర్ నాయకులు,తమర్భ గంతన్న,రామ్మూర్తి నాయుడు,ఎంపిటిసిలు అప్పారావు,ఈశ్వరరావు,మాజీ సర్పంచులు వెంకటేశ్వరవు,బాకురు బాలరాజు,కిల్లు వెంకటరత్నం,శోభ శ్రీనివాస్,యూనిట్ ఇంచార్జ్ లు మూర్తిబాబు,కొంతేలి వెంకట ప్రసాద్,బూత్ కమిటీ మజ్జి సతీష్ ,బోయిని రాధాకృష్ణ, యూత్ కమిటీ వంతాల మూర్తి తదితరులున్నారు.

## పంచాయితీ కార్యాలయంలో అయోమయం



వి.మాడుగుల, మార్చి 29,(ప్రభాతవార్త :

మాడుగుల పంచాయతీ పరిధిలోని షాపుల వేలం పాటలో అయోమయం నెలకొంది. శనివారం పంచాయతీ కార్యాలయం పాట నిర్వహించవలసి ఉండగా నిరవధిక వాయిదా పడిది. ఈనెల 28వ తేదీన మాడుగుల పంచాయతీ షాపులకు బహిరంగ వేలం పాట నిర్వహించడానికి ప్రకటన విడుదల చేసి ప్రచారం చేశారు. 28వ తేదీన షాపుల వేలంపాటలో పాల్గొనేవారు వెయ్యి రూపాయల రుసుము చెల్లించి వేలం పాటలో పాల్గొనడానికి అర్హతను పొందాలని తెలియజేయగా మాడుగుల పంచాయతీ షాపులు 30 కి గాను 114 మంది అభ్యర్థులు వేలంపాటలో పాల్గొనడానికి రుసుము చెల్లించారు. అయితే ఈ షాపులలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఎక్స్ సర్వీస్ మెన్ వంటి వారికి రిజర్వేషన్ కల్పించాలని కోరడంతో 29 వ తేదీ శనివారానికి పంచాయతీ కార్యదర్శి కే మూర్తి బాబు వేలంపాటను వాయిదా వేశారు. ఇది సమస్యగా మారడంతో మాడుగుల పంచాయతీ పాలకవర్గం 29 శనివారం ఉదయం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ యొక్క 30 షాపులు మార్చి 31వ తేదీ నాటికి పాతవారికి ఖాళీ చేయించి కొత్తవారికి షాపులు అప్పగించడం మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మరియు ఎక్స్ సర్వీస్మెన్ కూడా మాకు రిజర్వేషన్ తో షాపులు కేటాయించమని అడిగిన కారణంగా అది సాధ్యం కాని పని కావున ఈ సంవత్సరం పాతవారిని కొనసాగిస్తూ డి ఎల్ పి ఓ నర్సీపట్నం వారి మద్దతు ధర ఉత్తర్వులపై 10 శాతం ఎక్కువ అద్దె చెల్లించు నిమిత్తము నిర్ణయిస్తూ ఈరోజు జరపవలసిన షాపుల వేలంపాట నిరవధికముగా వాయిదా నిమిత్తము పాలకవర్గం ఆమోదించడమైనదని మాడుగుల సర్పంచ్ ఎడ్ల కళావతి ప్రకటన తెలియజేయడంతో మాడుగుల పంచాయతీ కార్యాలయంలో అయోమయం నెలకొంది.

**వేలంపాట పెట్టకుండా గ్రామ పంచాయితీ ప్రజలను మోసం చేసింది - వేలంపాటలో పాల్గొన్న సభ్యులు పోలీస్ శాఖకు విన్నపం**

మాడుగుల గ్రామపంచాయతీ సంబంధించి 30 షాపులకు వేలంపాట నిర్వహిస్తామని ప్రకటన చేసి, 114 మంది వేలం పాట అభ్యర్థుల ఒక్కొక్కరి దగ్గర నుండి దగ్గర నుండి వెయ్యి రూపాయలు చొప్పున పంచాయితీ ఈవో మరియు పాలకమండలి సభ్యులు 114 మంది సభ్యులను మోసం చేసి వేలంపాట పెట్టకుండా గ్రామపంచాయతీ సహకరించకుండా గ్రామ ప్రజలను మోసం చేసిందని సభ్యులు పంచాయితీ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. మాకు న్యాయం చేయాలంటూ 29వ తేదీన వేలంపాట నిర్వహిస్తానని ప్రకటించిన పంచాయతీ కార్యదర్శి కే మూర్తిబాబుని బెదిరించి బలవంతముగా నిరవధిక వాయిదా వేసింది అని వేలంపాట దారులు మాడుగుల పోలీస్ స్టేషన్ లో తమ విన్నపాన్ని మాడుగుల సబ్ ఇన్స్పెక్టర్ జి నారాయణరావు అందించారు.

## బ్యాంకు సిబ్బందితో ఎండిఓ చర్చ.!

(నక్కపల్లి ,ప్రభాతవార్త)



మండలంలోని పింఛన్ దారులకు అందజేసే సొమ్ము డ్రా చేసే విషయమై మండల స్థాయిలో ఉన్న గ్రామ పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో కలసి ఐఓబి బ్యాంక్ సిబ్బందితో ఎండిఓ దెందుకూరు సీతారామరాజు చర్చించారు. రెండు రోజులు బ్యాంకు సెలవు రావడంతో ముందుగా పింఛన్దారులకు సంబంధించిన సొమ్ము ఎండిఓ దెందుకూరు సీతారామరాజు సమక్షంలో బ్యాంకు నుంచి తీసుకొని పోలీస్ స్టేషన్లో భద్రపరిచారు.

## మాడుగుల విద్యుత్ శాఖ నూతన డిఇఇగా అడపాక సురేష్ కుమార్



వి.మాడుగుల, మార్చి 29, ప్రభాతవార్త :

మాడుగుల సబ్ డివిజన్ పరిధి విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అడపాక సురేష్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. శనివారం మాడుగుల కేంద్రంలో మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తిని ఆయన మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. తర్వాత మండల నాయకులను డి ఇ ఇ సురేష్ కుమార్ పరిచయం చేసుకున్నారు.

## చోడవరంలో ఘనంగా తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చోడవరం, మార్చి 29, ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం చోడవరం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ నాగ గంగాధర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కే మచ్చిరాజు, చోడవరం పట్టణ అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు, పార్టీ నాయకులు గూనూరు పెద్ద అచ్చిబాబు, గూనూరు సురేష్ , తానవరపు శ్రీనివాస్,ఈర్లి శ్రీను, బొబ్బిలి ప్రసాద్, మళ్లీ బాబు, సత్తిబాబు, పార్ధ,గొర్లి కృష్ణవేణి, సకురు కోటి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం.

అగనంపూడి ప్రభాత వార్త.



85 అవార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కర్రి దశేంద్ర గారి ఆధ్వర్యంలో 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు వార్డులో మినీ జగదాంబ జంక్షన్లో శివాలయం దగ్గర హైవే లో దిబ్బపాలెం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు అధ్యక్షులు దశేంద్ర గారు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు గారు బడుగు బలహీన వర్గాల కోసం 1982 సంవత్సరములో మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి చరిత్ర సృష్టించారని, అప్పటి నుండి కూడా కార్యకర్తలు అందరూ పార్టీ కోసమే అనునిత్యం పనిచేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారని, తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలన్నీ ప్రజలలో తీసుకెళ్లాలని యువతరాన్ని రాజకీయాల్లో తీసుకొచ్చి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంతకోరు అప్పారావు, ఇల్లపు ప్రసాద్, డొక్కా రమేష్, శీరంశెట్టి బాబ్జి, కత్తి తిలక్ ,ధంధు రమేష్, గీతా అన్నపూర్ణ, గంతకోరు సత్యవతి, ఈగల పోలినాయుడు,పొన్నగంటి వెంకటరమణ, తలారి వెంకటరమణ, ముచ్చురాజు, ఊరుకూటి రామనాయుడు, ఈగల నర్సింగరావు,గజ్జల నూకరాజు, గొడ్డు గురుమూర్తి, పూడి సత్యారావు, గుదే శంకర్రావు, ఈగల రమణ,ఎలమంచిలి రమణ, కరణం అప్పారావు, శీరంశెట్టి జగదీష్, జెర్రిపోతల సంజీవరావు, కోమటి కనకరాజు, పచారి రాము, పైడి రాజు, అప్పన్న, తదితరులు పాల్గొనారు.

**పెద్దమడకలో నెల్లి శ్రీను ఆధ్వర్యంలో......**

ఘనంగా జరిగిన అగనంపూడి పునరావాస కాలనీలో టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం అగనంపూడి పునరావాస్ కాలనీ ఎన్టీఆర్ ఫ్యాన్స్ సంఘం తరపున పెదమడక జగదాంబ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహమునకు విశాఖ పార్లమెంటరీ టిఎన్టియుసి అధికార ప్రతినిధి పువ్వుల దండలు వేయగా విశాఖ పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి నెల్లి శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు ప్రసంగిస్తూ పేదవాడు గుండె చప్పుడు నుండి వారు పడుతున్న ఆవేదన పరిష్కరించడానికి నందమూరి తారక రామారావు 1982 సంవత్సరం మార్చి 28న తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించడం జరిగింది ఆనాటి నుండి నేటి వరకు ప్రపంచ దేశాల్లో తెలుగుదేశం పార్టీ ఉనికి నిలబెట్టడం జరిగిందని జాతీయ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కూటమి ప్రభుత్వం ద్వారా పేదవారికి సంక్షేమం ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో తీసుకెళ్లడానికి అహర్నిశల కృషి చేస్తున్నారు. టిడిపి ఆశయాలతో అంకితభావం లక్ష కి పైగా సభ్యత్వం చేసుకోవడం జరిగిందని అన్నారు. ఎన్టీఆర్ కి భారతరత్న ప్రకటించాలి అని అన్నారు. టిడిపి శ్రేణులకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్టీఆర్ అభిమాని సంఘ అధ్యక్షులు బేత హనుమంతరావు సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వంకర రాము లంక రాము నాయుడు మింది కనకారావు గుదే శంకర్రావు పలక రాము ఎం నారాయణరావు పైడ్రాజు నరసింహారావు పైడ్రాజు మరియు ఎన్టీఆర్ అభిమానులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతకానికి బాలుడికి తీవ్ర గాయాలు...

ఎలమంచిలి, మార్చ్ 29, ప్రభాతవార్త:

పట్టణంలోని భూలోకమాంబ గుడి సమీపంలో శనివారం మధ్యాహ్నం క్రికెట్ ఆడుతున్న పిల్లలు క్రికెట్ బాలు షెడ్డు మీద పడటంతో ఏడో తరగతి చదువుతున్న రాజాన గుణశేఖర్ (13) బాలు తీయడానికి షెడ్డు మీదకి ఎక్కడంతో విద్యుత్ వైరులు ఉన్నవని తెలియకపోవడంతో ఆ విద్యుత్ వైర్లకు బాలుడికి తగలడంతో విద్యుత్ ఘాతకానికి గురై బాలుడు షెడ్ మీద పడిపోయాడు . తీవ్ర గాయాలు పాలైన బాలుడిని అక్కడ పక్కనే పనిచేస్తున్న తాపీ మేస్త్రులు చూసి స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర చికిత్స అందిస్తున్నారు. బాలుని తండ్రి ఒక ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నారు.

## నవోదయం టు పాయింట్ జీరో కార్యక్రమంలో భాగంగా నాటు సారా, పై అవగాహన సదస్సులు..

ఎలమంచిలి, మార్చ్ 29, ప్రభాతవార్త:



ఎక్సైజ్ ప్రొహిబిషన్ శాఖ ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు నవోదయం టు పాయింట్ జీరో వి సంబంధించిన కార్యాచరణలో భాగంగా ఎలమంచిలి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాలుగు నాటు సారా కేసులు పెట్టి నలుగురు ముద్దాయిలను రిమాండ్కు తరలించినట్లు, 11.8 లీటర్ల నాటు సారాని సీజ్ చేసి, 15 పోలిసిన బెల్లపు ఓటను కేసులు పెట్టి 6500 లెటర్లు బెల్లపు ఓట్లను 50 కేజీలు అమ్మోనియాను, 80 కేజీల బెల్లం పొడిని ధ్వంసం చేసినట్లు 40 బెల్ట్ షాపులపై కేసులు పెట్టి 40 మంది ముద్దాయిలు అరెస్టు చేసి 114 లీటర్లు నిక్కర్లు 14.3 లీటర్ల బీర్లు సీట్ చేసి రెండు ద్విచక్ర వాహనాలు సీజ్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ తేజ వెంకట కుమార్ తెలిపారు, ఒక గంజాయి కేసు కూడా పెట్టి ఇద్దరు ముద్దాయిలు అరెస్టు చేసి 98 కేజీలు గంజాయిని సీజ్ చేసినట్లు కూడా తెలిపారు. ఎలమంచిలి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బెల్ట్ షాపు నాటి సారా గంజాయి ప్రత్యేకంగా పెట్టినట్లు తెలియజేశారు. ఎవరికైనా ఎటువంటి సమాచారం ఉన్నచో 9440902390 తెలుపగలరని కోరారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం

**ఉపవాస దీక్ష ద్వారా మానసిక, శారీరక పవిత్రత - జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

అనకాపల్లి, మార్చి 29, ప్రభాత వార్త :



సర్వ మానవాళి సుఖ సంతోషాలు రంజాన్ ప్రార్ధనల ముఖ్యోద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక వేగి వీధి క్రీ రమేశ్ ఫంక్షన్ హాల్ లో శనివారం సాయంత్రం జరిగిన 'ఇఫ్తార్ విందు' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసమని, రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని, ఓర్పు, సహనం ప్రతీ ఒక్కరూ సత్ప్రవర్తనతో మెలగాలన్నది రంజాన్ ఉపవాస దీక్షల ప్రధాన సందేశమన్నారు. మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నాదని , వాటిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. ఇమామ్ మరియు మౌజాన్ లకు 6 నెలల గౌరవ వేతనం విడుదల చేశామన్నారు. ముస్లిం యువత కోసం ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష కోసం మరియు డి ఎస్సి కోచింగ్ కోసం ఉచితంగా విశాఖపట్నం లో ఏప్రిల్ 6 నుండి శిక్షణ ఇవ్వనున్నట్లు కావున పోటీ పరీక్షలకు సన్నద్ధాం అయ్యే ముస్లిం అభ్యర్దులు ఈ అవకాశన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉపవాస దీక్ష చేసిన చిన్నారులతో, ముస్లిం మత పెద్దలతో మరియు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అనకాపల్లి, యలమంచిలి శాసనసభ్యులు కొణతల రామకృష్ణ, సుందరాపు విజయ కుమార్ తో కలిసి 'ఇఫ్తార్' విందులో కలెక్టర్ పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా ముస్లిం సోదరులు ఇఫ్తార్ ఉపవాస దీక్ష విరమించి, నమాజు ప్రార్ధనలు చేశారు. అలాగే ప్రపంచ శాంతి కోసం ప్రత్యేక దువా ప్రార్ధనలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున ముందుగా ముస్లింల అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సర్వమతాల సారం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్ధనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందిస్తాయన్నారు. ముస్లింల భద్రత పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నా మని, జిల్లాలో ముస్లిం యొక్క రక్షణ కోసం 24 గంటలు నిమగ్నమై ఉంటామని అయన తెలిపారు అనకాపల్లి శాసనసభ్యులు కొణతల రామకృష్ణ మాట్లాడుతూ ముందుగా ముస్లిం సోదరలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ రంజాన్ మాసంలో చేసే ఉపవాస దీక్ష ద్వారా మానసిక, శారీరక పవిత్రత చేకూరుతుందన్నారు. మైనార్టీల సంక్షేమంతో పాటు వారి అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికి కట్టుబడి ఉందని తెలిపారు. ప్రస్తుతం మసీదుల మరమ్మతులకు మరియు షాదీ ఖానా నిర్మాణం, బరియల్ గ్రౌండ్ ప్రహరీ గోడ నిర్మాణాలు కోసం నిధులు మంజూరు చేయటానికి కృషి చేస్తానని తెలిపారు. యలమంచిలి శాసనసభ్యులు సుందరాపు విజయ్ కుమార్ మాట్లాడుతూ 30 రోజులపాటు ఎంతో నిష్టగా ఉంటూ కఠోర దీక్షలను పాటిస్తూ పవిత్ర ఖురాన్ మహమ్మద్ ప్రవక్త ఆదేశాలను అమలు చేసి దైవభీతితో నెల రోజులు పాటు గడపడం ఎంతో స్ఫూర్తిదాయక మన్నారు. ఈ రంజాన్ మాసంలో హిందూ ముస్లిం భాయి భాయి అనే వాతావరణం లో అందరిని ఎంతో ఆత్మీయ కలయికగా ఇలాంటి ఇఫ్తార్ వేడుకలలో కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రంజాన్ మాసాన్ని కేవలం ముస్లింలే కాదు అందరూ గౌరవిస్తారని సోదర భావంతో మెలిగే ఈ పవిత్ర రంజాన్ కార్యక్రమంలో తాను పాల్గొనడం ఎంతో అదృష్టంగాభావిస్తున్నాన న్నారు. యలమంచిలి నియోజకవర్గంలోని షాదీ ఖానా, బరియల్ గ్రౌండ్, పప్రహరీ గోడ నిర్మాణాల కోసం మరియు ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వై సత్యన్నారాయణ రావు, అనకాపల్లి ఆర్డీఓ షేక్ అయిషా, జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి ఎం సత్య పద్మ, జామా మషీద్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పి ఎస్ ఎన్ హుస్సేన్, కార్యదర్శి ఎం.డి.జిలాని, ముస్లిం మతపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుపల్లిలో నూకాలమ్మకు ప్రత్యేక పూజలు

నర్సీపట్నం,మార్చి 29,ప్రభాతవార్త:



శనివారం కొత్త అమావాస్యను పురస్కరించుకొని నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో శ్రీనూకాలమ్మ అమ్మవారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గజాల నాగరత్నం, వైస్ ఎంపిపి ఇన్నం రత్నం రమణ, జనసేన పార్టీ రూరల్ జిల్లా అధ్యక్షులు ఊడి చక్రవర్తి దంపతులు, రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్ట పాపారావు దంపతులు, మోపాడ సత్య ప్రసాద్ దంపతులు, టిడిపి నాయకులు అప్పికొండ రాజు దంపతులు, ఎంపీటీసీ మట్ట అమ్మాజీ సతీష్ కరణం సంతోష్, కలిమి సత్తిబాబు తదితరులు కూడా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బాలల న్యాయ మండలి సభ్యల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం:

**జిల్లా పర్యవేక్షణ అధికారి చంద్ర శేఖర్:**

పాడేరు, మార్చ్29, ప్రభాతవార్త:


బాలల సంక్షేమము, సంస్కరణల సేవలు మరియు వీధి బాలల సంక్షేమ శాఖ వారు రక్షణ, ఆదరణ కరవైన పిల్లలు మరియు నేరారోపణ చేయబడిన పిల్లల కేసులను పరిష్కరి%శీ%చేందుకు గాను బాలల సంక్షేమ సమితి, బాలల న్యాయ మండలిలలో సభ్యలను నియమించుటకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పర్యవేక్షణ అధికారి వై.చంద్ర శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. బాలల న్యాయ మండలి సభ్యల నియామకం గురించిన పూర్తి సమాచారం,అర్హతల వివరాలు, దరఖాస్తుఫారం కొరకు అనే వెబ్ సైట్ నుంచి పొందవచ్చని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు సదరు వెబ్ సైట్ నుండి అప్లికేషన్ డౌన్లోడ్ చేసుకొని ఏప్రిల్ 9 వ తేదీ లోగా డైరెక్టరు, బాలల సంక్షేమము, సంస్కరణల సేవలు మరియు వీధి బాలల సంక్షేమ శాఖ, విజయవాడవారికి పంపవలసినదిగా వారు కోరారు. ఇతర వివరాలకు వై.చంద్ర శేఖర్, జిల్లా పర్యవేక్షణ అధికారి వారిని 9030153369 నంబరులో సంపదించవచ్చన్నారు.

## పింఛన్లు గౌరవంగా పంపిణీ చేయాలి

**ఐదు సచివాలయాల ఫరిధిలో పైలట్ గా ఎఐ సాంకేతికత వినియోగం**

**జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**

పాడేరు,మార్చ్29, ప్రభాతవార్త:



ప్రతి పించన్ లబ్దిదారుని ఇంటికి వెళ్లి స్వయంగా పించన్ పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. శనివారం జిల్లాలోని మండల అభివృద్ధి అధికారులు, ప్రత్యేక అధికారులు, డిఆర్డిఎ అధికారులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 30, 31 తేదీలు ప్రభుత్వ సెలవు పురష్కరించుకొని 29వ తేదీ శనివారం నాడే పించన్ సొమ్ము మొత్తం డ్రా చేయాల్సిందిగా ప్రభుత్వ ఆదేశాల మేరకు డ్రా చేసిన మండలాల పై ఆరా తీసిన కలెక్టర్ డ్రా చేసిన మొత్తాలను జాగ్రత్తగా భద్రపరచాలని ఆదేశించారు. ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా ఏప్రిల్ ఒకటవ తేదీన లబ్దిదారుని ఇంటివద్దనే పించన్ పంపిణీ చేయాలని ఆదేశించారు. 300 మీటర్లు దాటితే డివైస్ అడుగుతుందని, దానిని దృష్టిలో పెట్టుకుని ఆసుపత్రి లేదా ఇతర కార్యక్రమాల నిమిత్తం బయటకు వెళ్ళిన పించనుదారులకు మినహా మిగిలినవారికి తప్పనిసరిగా వారి ఇంటి వద్దనే పంపిణీ చేయాలన్నారు. అదేవిధంగా పంపిణీ సమయంలో లబ్దిదారు నుండి ఎటువంటి ధన, వస్తు రూపేణా కానుకలు స్వీకరించరాదని, అలాంటి వారిపై కటిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి సచివాలయంకు 8 నుండి 10 డివైస్ లు నూతనంగా పంపిణీ చేసినందున ఎక్కడా ఎటువంటి సమస్య లేకుండా పంపిణీ చేయాలన్నారు. పంపిణీ ఐన వెంటనే ఆయ డివైస్ లకు సంక్షిప్త సమాచారం అందుతుందన్నారు. అదేవిధంగా ఎఐ (ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్) ద్వారా పించన్ పంపిణీ ఐన వెంటనే లబ్ది దారుని పేరు ఉచ్చరిస్తూ వారికి ఎంత పించన్ అందినది పేరు, నగదు మొత్తం తదితర వివరాలతో వాయిస్ మెసేజ్ వస్తుందని, ఈ ఎఐ సాంకేతికతను జిల్లాలో ఐదు పంచాయతీలలో పైలట్ ప్రాజెక్ట్ గా అమలు చేస్తున్నామని దశలవారిగా అన్ని సచివాలయాలకు ప్రవేశ పెడతామని ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. చింతూరు మండలం ఎజి కోడూరు, ఏటపాక మండలం విసాపురం, విఆర్ పురం మండలం ములకనాపల్లి, కూనవరం మండలం జగ్గవరం, రంపచోడవరం మండలం రంపచోడవరం -2 సచివాలయాల ఫరిధిలో పైలట్ గా ఎఐ సాంకేతికతను వినియోగిస్తున్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో డిఆర్డిఎ పిడి వి. మురళి, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ వాలంటీర్ అంత్యక్రియల్లో పాల్గొన్న పాడేరు శాసనసభ్యులు మచ్చరస విశ్వేశ్వర రాజు.

చింతపల్లి మార్చి 29 ప్రభాతవార్త.



మండలంలోని అంతర్ల గ్రామం మాజీ వాలంటీర్ కావడం సోమలింగం అనారోగ్యంతో మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న పాడేరు శాసనసభ్యులు విశ్వేశ్వర రాజు సోమలింగం అంత్యక్రియలు హాజరై నివాళులర్పించారు. కుటుంబ సభ్యులందరూ ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో గూడెం కొత్త వీధి మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్, చింతపల్లి సూపర్ సర్పంచ్ దురియా హేమంత్ కుమార్, వైసీపీ సీనియర్ నాయకులు మోర్ రవి పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎపి గురుకుల విద్యాలయంలో ప్రవేశాలకు గడువు పొడిగింపు

పాడేరు,మార్చి 29, ప్రభాతవార్త:

ఆంధ్ర ప్రదేశ్ గురుకుల విద్యాలయాలంలో 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు పొడిగించడం జరిగిందని తాటిపూడి ఎపి ఆర్ స్కూలు ప్రిన్సిపాల్ జె. ఎస్ సంధ్యా భార్గవి శనివారం ఒక ప్రకటనలో తెలియ జేసారు. దరఖాస్తుల స్వీకరణ గడువును ఈనెల 31 ప నుండి వచ్చే నెల 6 వ తేదీ వరకు పొడిగించడం జరిగిందన్నారు. 5, 6,7,8 తరగతలులో బ్యాక్ ల్యాగ్ సీట్లు భర్తీకి, జూనియర్ ఇంటర్మీడియట్, మరియు డిగ్రీలో ప్రవేశాలకు సీట్లు భర్తీ చేస్తున్నారని చెప్పారు. అర్హులైన విద్యార్థులు వెబ్సైట్లో లాగిన్ అయి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను ఆన్లైన్లో మాత్రమే పంపించాలని చెప్పారు. దరఖాస్తులను నేరుగా గాని మెయిల్ ద్వారా పంపిస్తే చెల్లవని పేర్కొన్నారు. అర్హత ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈనెల 31 పతేదీలో దరఖాస్తు చేయాలన్నారు.

## తారు రోడ్డు మంజూరు కోరుతూ ఆందోళన

హుకుంపేట, మార్చి 29, ప్రభాతవార్త :



మండలం లోని, గన్నేరు పుట్టు పంచాయితీ, గొప్పుగరువు,పోర్లు గ్రామాల ప్రజలు తారు రోడ్డు మంజూరు చేయాలని కోరుతుశనివారం సీపీఎం పార్టీ ఆధ్వర్యం లో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ సూడి పల్లి కొండలరావు మాట్లాడుతూ,గవ్వల మామిడి జంక్షన్ నుండి గొప్పుగరువు, పీవీటీజీ గ్రామం, పోర్లు వరకు సుమారుగా 3 కిలో మీటర్లు దూరం సరేనా రోడ్డు సదు పాయం లేని కారణంగా అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందు లు పడుతున్నారని ఆయన అన్నా రు.గతంలో రూ 2.50 లక్షలు మండల పరిషత్ నిధుల తో మట్టి రోడ్డు నిర్మాణం చేపట్టినప్పటికీ వర్షాకాలం లో రహదారి కోతకు గురి కావడంతో అంబులెన్స్, జీపు లు,వ్యాన్ లు కూడ గ్రామాలకు రావడం లేదని, ప్రభుత్వం మంజూ రు చేసిన ఇల్లు కట్టుకోవాలన్న, కావలసిన సామాగ్రి సిమెంట్ మెటీరియల్ తేవడానికి కష్టం గా ఉందని ఆయన తెలిపారు . ఈ రహదారిలో ద్విచక్ర వాహనాలు గోతుల్లో పడి అవస్థలకు గురి కావాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు గుర్తించి తారు రోడ్డు మంజూరు చేయాలని ఆయ న డిమాండ్ చేశారు.లేకుంటే జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఐటీడీఏ ఎదు ట ఆందోళన లు చేపడతామనీ ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో వంతాల నాగేశ్వరరావు, అప్పన్న,లచ్చన్న,సుబ్బారావు,సింహాచలం,మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## నాట్ సారాకు వ్యతిరేకంగా ప్రచార రథం.

**చింతపల్లి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐ జే.కూర్మారావు.**



చింతపల్లి మార్చ్ 29 ప్రభాతవార్త.

నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా చింతపల్లి జీకే వీధి మండలాల్లోని ఆసరాడ ,పెదవలస ,రొంపుల, లంబసింగి ,తాజంగి, లోతుగడ్డ జంక్షన్ మరియు కొయ్యూరు మండలంలోని పరదేశి పాకలు బంగారంపేట గ్రామాల్లో నాటు సారకు వ్యతిరేకంగా ప్రచార రథాన్ని ఏర్పాటు చేసి అవగాహన కల్పించినట్లు ఎక్సైజ్ కూర్మారావు తెలిపారు. నాటు సారా తయారీ చేసిన ,అమ్మకాలు జరిపిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నాటు సారా సంబంధిత ఫిర్యాదుల కొరకు 14405 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయవచ్చు అన్నారు. ఆంధ్రప్రదేశ్ను నాట్ సారహితంగా తయారు చేసేందుకు ప్రారంభించిన నవోదయం2.0 కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

**300 లీటర్ల బెల్లపువ్వుట ధ్వంసం.**

నవోదయం 2.0 లో భాగంగా పాత కిన్నెరలా గ్రామం వద్ద జరిపిన దాడులలో నాటు సారాయిబట్టిని సారా వండుతుండగా గుర్తించినట్లు సీఐ కూర్మారో తెలిపారు. సారాయి వండుతున్న వారిని గుర్తించి 300 లీటర్లు బెల్లపువ్వట నాటు సారాయిని కొండవాలు ధ్వంసం చేయడం జరిగిందని తెలిపారు . నిందితులు తమను చూసి పారిపోయారని వారిని గుర్తించేందుకు ఎంక్వైరీ జరుపుతున్నామన్నారు. త్వరలోనే వారిని గుర్తించి అరెస్టు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కరుణలత, కానిస్టేబుళ్లు జి. చంద్రరావు, డి .రవితేజ, ఆర్డి నాయుడు లు పాల్గొన్నారు

## కిండంగిలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం:

పాడేరు,మార్చ్29,ప్రభాతవార్త:



పాడేరు మండలం కింద%శీ%గి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం స దర్భంగా టిడిపి జెండాను ఎగురవేసి పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు,మాజీ ఎం పీ పీ బొర్రా విజయ రాణి తదితరులు నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ టిడిపి హయాంలో గిరిజనాభివృద్ధి సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...!



కూనవరం, మార్చి 29, ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని అల్లూరి జిల్లా కూనవరంలో మండల పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో ఉన్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బరపాటి ప్రకాశరావు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎడవల్లి భాస్కరరావు, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ఎడవల్లి కన్యకా పరమేశ్వరిలు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఆత్మగౌరవం కోసం ప్రజలే దేవుళ్ళు.. సమాజమే దేవాలయం.. అన్న నినాదంతో పార్టీ పెట్టిన 9 నెలలకే అధికారం చేపట్టడం జరిగిందన్నారు. దేశంలోనే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానిదేనని అన్నారు. రాష్ట్ర రాజకీయాలలోనే కాక, దేశ రాజకీయాల్లో కూడా అప్పటినుండి ఇప్పటివరకు క్రియాశీలక పాత్ర పోషిస్తుందన్నారు. అన్న ఎన్టీఆర్ ఆశయాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారన్నారు. పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు షరీఫ్, గడ్డిపాటి ప్రసాద్, చెలకాని ఉమా, సోడి ధనలక్ష్మి, చందు, నోముల సత్యనారాయణ, హెచ్ రాము, ప్రతాప్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఉపవాసం దేవునికి సాన్నిత్యాన్ని పెంచే ఆధ్యాత్మిక క్రమశిక్షణ

**జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్**

పాడేరు,మార్చ్29,ప్రభాతవార్త



రంజాన్ ఉపవాసం దేవునికి సాన్నిత్యాన్ని పెంచే ఆధ్యాత్మిక క్రమశిక్షణకు ప్రతీకగా జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వం తరపున జిల్లా మైనార్టీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్థానిక కాఫీ హౌస్ లో నిర్వహించిన ఇఫ్తార్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇస్లామిక్ క్యాలెండర్ లో 9వ నెల అయిన రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ అంటే ఉపవాసం విరమించడం అనేది అత్యంత ప్రాధాన్యమైనదిగా తెలిపారు. రంజాన్ నెలలో ప్రతిరోజు తెల్లవారుజాము నుండి సూర్యాస్తమయం వరకు ముస్లింలు ఆహారం నీరు తీసుకోకుండా ఉంటారని, రోజు చివరలో ప్రార్థన మరియు ఇఫ్తార్ అని పిలవబడే పండగ భోజనంతో ఉపవాసం విరమిస్తారని వివరించారు. ఈ ఉపవాసం ప్రధానంగా ఆధ్యాత్మిక క్రమశిక్షణతో పాటు స్వీయ నియంత్రణ ఏర్పాటు చేసుకోవడానికి, అన్ని శారీరిక కోరికలను ఇష్ట పూర్వకంగా త్యజించడానికి భక్తితో కూడిన వ్యాయామంగా భావించ వచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి, మాజీ ఎంపీపీ విజయ రాణి, ఏపీ ఎమ్ఐపి ప్రొజెక్ట డైరెక్టర్ ఎస్ ఏ రహమాన్, విశాఖపట్నం మైనార్టీ కార్పొరేషన్ ఏవో శర్మ, సిబ్బంది ప్రకాష్, వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ అహ్మద్, జిల్లా కాజీ రజ్వి, ఇమామ్ అహమ్మద్ అలీ, ముస్లిం మత పెద్దలు యాసీన్, హైదర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ లో భద్రపరిచిన పింఛన్ సొమ్ము.!



(నక్కపల్లి, ప్రభాతవార్త )

నక్కపల్లి మండలానికి సంబంధించిన పింఛన్ దారులకు ఒకటో తారీఖున పంపిణీ చేసే సొమ్మును రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సూచనల అనుసరించి సీఐకే. కుమారస్వామి సమక్షంలో పోలీస్ స్టేషన్ లాకర్లో శనివారం రాత్రి ఎండిఓ దెందుకూరు సీతారామరాజు పర్యవేక్షణలో భద్రపరిచారు. పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశారు. సీతారామరాజుతోపాటు ఇంచార్జ్ ఈవో పి ఆర్ డి మజ్జి శ్రీనివాసరావు, కార్యదర్శులు సత్యనారాయణ, నర్సింగరావులు ఉన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం

25 Glorious years

వార్త

# పేదల సంక్షేమం కోసం పుట్టిన పార్టీ టిడిపి

### ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు



నెల్లిమర్ల, మార్చి 29 ప్రభాతవార్త

పేద ప్రజల సంక్షేమం కోసం ఏర్పాటయిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్, ఇఫ్కో జాతీయ డైరెక్టర్, టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. ఇలాంటి సంక్షేమ పార్టీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన స్వర్గీయ ఎన్‌టి రామారావు ఎప్పటికి ప్రజల గుండెల్లో నిలిచిపోతారని బంగార్రాజు అన్నారు. నెల్లిమర్లలో శనివారం పార్టీ సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజక వర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మార్క్‌ఫెడ్ చైర్మన్ బంగార్రాజు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తొలుత ఎన్‌టి రామారావు చిత్ర పటానికి పూలమాల వేసి బంగార్రాజు, రవిశేఖర్‌లతో పాటు పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే పార్టీ జెండాను బంగార్రాజు ఎగుర వేశారు. పలువురు సీనియర్ కార్యకర్తలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ దేశంలోని రాజకీయ పార్టీలన్నింటిలోనూ టిడిపి కి ప్రత్యేకత ఉందని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఏర్పాటైన పార్టీ టిడిపి అని అన్నారు. ప్రజలకు రాజకీయ విలువలు నేర్పినపార్టీ టిడిపి అని పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వాలు అమలుచేసిన సంక్షేమ పథకాలు మరే రాష్ట్రంలోనూ అమలు కాలేదని బంగార్రాజు అన్నారు. పార్టీని ప్రారంభించిన స్వర్గీయ ఎన్‌టిఆర్ చిరస్మరణీయుడని అన్నారు. ఈ కార్య క్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌తో పాటు పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, పార్టీ నాయకులు బయిరెడ్డి నాగేశ్వరరావు, అవనాపు సత్యనారాయణ, ఆల్తి శ్రీనివాసరావు, నడిపేన నారాయణరావు, రెడ్డి వేణు, కలిశెట్టి కన్నం నాయుడు, బయిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి, లెంక గురునాయుడు, మజ్జి ఆదినారాయణ, రాజగిరి వాసు, ముడిమంచి లక్ష్మణరావు, చందక పెంటంనాయుడు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని బొడ్డపేట లో జరిగిన కార్యక్రమంలో సీనియర్ కార్యకర్త కడగల వరలక్ష్మిని, పంచాది తాతినాయుడులను పార్టీ నాయకులు రవిశేఖర్ తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పంచాది సూరినాయుడు, పంచాది జగన్నాధం, లెంక సన్యాసిరావు, తలచుట్ల మహాలక్ష్మినాయుడు, మంగం శ్రీనివాసరావు, పైడి మల్లేష్, పాపినాయుడు, రాముునాయుడు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# బంగారయ్య మాస్టారికి 'గురు బ్రహ్మ' పురస్కారం

నెల్లిమర్ల, మార్చి 29 ప్రభాతవార్త



మండలంలోని తంగుడుబిల్లి ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు శివుకు బంగారయ్యకు విశాఖపట్నానికి చెందిన మదర్ థెరిసా స్వచ్ఛంద సంస్థ ఉగాది పురస్కారాన్ని అందజేసింది. విశాఖపట్నంలో శనివారం నిర్వహించిన ఉగాది వేడుకలను పురస్కరించుకుని బంగారయ్య మాస్టారికి గురు బ్రహ్మ అవార్డుతో పాటు విద్యా రంగంలో ఆణిముత్యం అవార్డును కూడా అందజేసింది. జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సూరంపూడ ఎవిఎస్ఎస్ మూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మదర్ థెరిసా సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.కృష్ణమూర్తి, పలువురు ప్రముఖులు ఆంధ్ర యూనివర్శిటీ జియో ఫిజిక్స్ విభాగ ఆచార్యులు డాక్టర్ పెంటకోట త్రినాధరావు, సామాజిక సేవకుడు చెల్లూరు భాస్కరరావు, చేతుల మీదుగా బంగారయ్య మాస్టారికి ఈ అవార్డును అందజేశారు. ఈ పురస్కారం కింద బంగారు పతకం, మెమెంటో, శాశ్వత షీల్డ్, ప్రశంసాపత్రం అందజేశారు. కృషి పట్టుదలతో నిస్వార్ధంగా విద్యా రంగానికి అందిస్తున్న సేవలను గుర్తించి బంగారయ్యకు ఈ పురస్కారాలను అందజేస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. హైదరబాద్‌కు చెందిన సర్వే జనా సుఖినోభవంతు సంస్థ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందజేసిన వారం రోజుల్లోనే విశాఖకు చెందిన మదర్ థెరిసా సంస్థ మరో రెండు పురస్కారాలను అందజేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతున్నది. ఈ సందర్భంగా మాస్టార్ని గ్రామ పెద్దలు, పాఠశాల హెచ్.ఎం రొంగలి సత్యం, ఉపాధ్యాయులు, పిఎంసి కమిటి చైర్మన్ పల్లి శ్రీను, విద్యార్డుల తల్లిదండ్రులు అభినందించారు.

# ఈవిఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా.అంబేద్కర్





విజయనగరం, మార్చి 29 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా ఈవిఎం గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ శనివారం తనిఖీ చేశారు. షట్టర్లకు వేసిన సీళ్లను తెరిపించి, లోపల గదుల్లో ఉంచిన ఈవిఎంలను పరిశీలించారు. మొత్తం ఏడు నియోజక వర్గాల గదులను తెరిపించి తనిఖీ చేశారు. అనంత రం దగ్గరుండి సీళ్లను వేయించారు. గోదాములవద్ద భద్రతను సమీక్షించారు. అప్రమత్తంగా ఉండాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీల్లో డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, ఆర్‌డిఓ దాట్ల కీర్తి, నెల్లిమర్ల తహసీల్దార్ బి.సుదర్శనరావు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ భాస్కరరావు, నెల్లిమర్ల డిప్యూటీ తహసీల్దార్ వివిఆర్ జగన్నాధరావు, రెవెన్యూ సిబ్బంది, నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, టిడిపి నాయకుడు గేదెల రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# ఫారం పాండ్ల పరిశీలన.. వేతనదారులకు ఓఆర్ఎస్ పాకెట్స్ పంపిణీ

మక్కువ, మార్చి 29, ప్రభాతవార్త



మార్కొండ పుట్టి పంచాయతీ పాత గాదెల గ్రామంలో కేంద్రుల కృష్ణ పొలం దొర పంట పొలాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా తీసినటువంటి ఫారం పాండ్సను ఎంపీడీవో డి సర్వారావు శనివారం పరిశీలించారు. ఆమె వేతనదారులతో మాట్లాడుతూ భూగర్భ జలాలు పెరగడానికి ఫారం పాండ్స్ ఎంతగానో ఉపయోగపడతా యని అన్నారు. ప్రతి రైతు తమ వ్యవసాయ క్షేత్రంలో తప్పనిసరిగా ఫారం పాండ్లను తీసుకోవాలని సూచించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున వేతనదారులు తప్పకుండా నీళ్లు తీసుకోవాలని నీటితోపాటు ఓఆర్ఎస్‌ను సేవించాలని తలకు రుమాలు గాని టోపీ గాని ధరించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఈశ్వరమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ కోట అప్పారావు పాల్గొన్నారు.

### ఓబి ఎంఎంఎస్ ఇంటర్వ్యూలు...

కార్పొరేషన్ లోన్‌కు అప్లై చేసుకున్న వారు ఏప్రిల్ మూడవ తేదీన ఉదయం 10 గంటల నుండి మండల పరిషత్ కార్యాలయము సమావేశ భవనంలో ఇంటర్వ్యూలు జరుగును ఎంపీడీవో డి సర్వారావు రాజి తెలిపారు. మార్కొండ పుట్టి మక్కువ సంబర వెంకి 3 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ధరఖాస్తుదారులు మధ్యాహ్నం 2గంటలకు హాజరు అవ్వాలని అన్నారు. మిగతా 18 గ్రామపంచాయతీల వారు ఉదయం 10 గంటలకు వారి వెరిఫికేషన్ కాబడిన ధరఖాస్తులు, ఒరిజినల్ ధ్రువపత్రములతో హాజరు కావాలని సూచించారు. ధరఖాస్తుదారులు వారి, ధరఖాస్తులను వెంటనే వారి గ్రామ సచివాలయం వెల్ఫేర్ సహాయకుల వద్ద వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు.

# ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కొత్తవలస, మార్చి 29, ప్రభాతవార్త

కొత్తవలస మండలం నిమ్మలపాలెం, చిన్నిపాలెం, తుమ్మికాపల్లి, కోతుగు, రెల్లి, మంగళపాలెం గ్రామాలలో గ్రామ పార్టీ అధ్యక్షతన 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కొత్తవలస టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గోరపల్లి రాము, బొబ్బిలి అప్పారావు ఆధ్వర్యంలో నిమ్మలపాలెం గ్రామంలో సుమారు 40 మందికి నిత్యావసరాలు పంపిణీ చేయడం జరిగింది. గ్రామ పార్టీ అధ్యక్షుడు వర్రి రాము, యూనిట్ ఇన్‌చార్జి గొంప దుర్గ ఉమేష్, బూత్ ఇన్‌చార్జి గొంప పోతు నాయుడు, వార్డు మెంబర్ చీపురుపల్లి దాలి నాయుడు, సిరిపల్లి పైడిరాజు, గొంప అయ్యన్న, గొంప పెద బాబు, మండల సత్యనారాయణ, బొబ్బర బంగారు నాయుడు, అక్కిరెడ్డి అచ్చిం నాయుడు, ముమ్మన నారా యణరావు, పాపాన కృష్ణ, గుడివాడ వీర్రాజు, సిరికి శ్రీరామ మూర్తి, పల్లె వెంకట రమణ..ఎస్.పైడిరాజు, పాల్గొన్నారు.

# తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో హుండీల లెక్కింపు

గరుగుబిల్లి, మార్చి 29, ప్రభాతవార్త



గరుగుబిల్లి మండలం, తోటపల్లి గ్రామం లోని పవిత్ర నాగావళినది ఒడ్డున స్వయం వ్యక్తమై వేంచేసి ఉన్న ప్రఖ్యాత పుణ్యక్షేత్ర శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయాల హుండీలు లెక్కింపు కార్యక్రమం శనివారం దేవస్థానం అధికారులు చేపట్టారు. శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలోని హుండీల్లో భక్తులు కానుకల రూపంలో సమర్పించిన ఆదాయము గ్రామపెద్దలు, దేవాదాయ శాఖ అధికారుల సమ క్షంలో తెరిచి లెక్కించడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ తెలిపారు. శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం నుండి లక్షా 85 వేల 042 రూపాయలు, శ్రీకోదండ రామస్వామి ఆలయం నుంచి 12,093 ఆదాయం వచ్చిందని ఈవో సూర్యనారాయణ పేర్కొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా దేవాదాయ శాఖ కార్యాలయం నుండి వచ్చిన వై ఇందిర పర్యవేక్షణలో హుండీల లెక్కింపు చేపట్టుమ న్నారు. ఈహుండీల లెక్కింపు కార్య క్రమంలో టిటిడిసేవ సభ్యులు, శ్రీవేంక టేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు వివి అప్పలాచార్యులు, దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు, పెదరావు పోలిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



పార్వతీపురం, మార్చి 29, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జెండాను 42 సంవత్సరాల నుండి మోస్తున్న ప్రతి సీనియర్ కార్యకర్తకి శిరస్సు వంచి వందనం చేస్తున్నానని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. శనివారం తెలుగు దేశం పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాయి. ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి కేక్ కట్ చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యాలయం నుంచి పాత బస్టాండ్‌కు చేరుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి 13వ వార్డు ఇందిరా కాలనీ జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం ప్రాణం ఇస్తానని అన్నారు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ గల పార్టీ అని, ఇక్కడ ప్రతి కార్యకర్తకు తగిన ప్రాధాన్యం ఉంటుందని అన్నారు. మహానుభావుడు స్వర్గీయ ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగు దేశం పార్టీ 43 సంవత్సరాలుగా తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిందని అన్నారు. పార్టీ స్థాపించి అది కొద్ది నెలల్లోనే జరిగిన ఎన్నికల్లో విజయ బావుటా ఎగరేసిన ఘనత తెలుగుదేశం పార్టీ ఇదేనని అన్నారు. ఆడవాళ్లకు సమాజంలో ఉన్నత స్థానాన్ని కల్పించింది, వారి హక్కులను తెలియజేసిన వ్యక్తి వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు, అప్పట్లో తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టి, కాపాడి ఈరోజు మనం సగౌరవంగా నిలబడ్డామంటే అది అన్న నందమూరి తారక రామారావు ఆశీస్సులేనని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ అన్ని వడిదుడుకులను ఎదుర్కొని చెక్కుచెదరకుండా ఉన్నదంటే అది నాయకులు, కార్యకర్తలు, అభిమానుల వల్లేనని అన్నారు. రైతును రాజులా చేసింది కూడా తెలుగుదేశం పార్టీ అని గుర్తు చేశారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు మంచి విజనున్న నాయకుడని మన ఆంధ్రప్రదేశ్ ప్రతి రంగంలో అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం అవసరమని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌బాబు ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యత ఇస్తున్నారు అని అన్నారు. చంద్రబాబు నాయుడు, లోకేష్‌లను ఆదర్శంగా తీసుకుని వారి అడుగుజాడలలో నడవడానికి తనకు అవకాశం కల్పించినందుకు పార్టీకి, పార్టీ కార్యకర్తలకు ఎప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు.

# కూడు గూడు గుడ్డ అనే నినాదంతో ఆవిర్భవించిన పార్టీ తెలుగుదేశం పార్టీ..

### మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు

చీపురుపల్లి, మార్చి 29, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రతి ఒక్కరికి కూడు గూడు గుడ్డ అందించాలని దృడ సంకల్పంతో ఆవిర్భవిం చిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా చీపురుపల్లి మండల కార్యాలయం ముందు గల ఎన్టీ రామారావు విగ్రహం వద్ద గద్దె పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుపరిపాలన కానరాక ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్న తరుణంలో పేద బడుగు బలహీన వర్గాలకు మేలు చేకూర్చే విధంగా పలు విధానాలతో రూపకల్పన చేసి ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించారని ఆయన అన్నారు. నిరంకుశ పాలనాలతో విసిగి చెందిన రాష్ట్ర ప్రజానీకం ఎన్టీ రామారావు రూపకల్పన చేసి ప్రచారం చేసిన విధానాలకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని ఆయన అన్నారు. పార్టీ స్థాపించిన 9నెలలలోని భారీ మెజారిటీతో తెలుగుదేశం పార్టీ అధికారాన్ని చేజెక్కించుకుందని అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు ప్రజలు పార్టీని వేడి లేదని ఆయన అన్నారు. ఎన్టీ రామారావు ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని ఆయన అన్నారు. తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన ఏకైక వ్యక్తి ఎన్టీ రామారావు అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లి నాయుడు, గద్దె అనురాగ్, తెలుగుదేశం పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ కే త్రిమూర్తులు రాజు, మండల పార్టీ అధ్యక్షుడు రౌతు కామ నాయుడు ఆర్ఇసిఎస్ మాజీ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలో గల తెలుగుదేశం పార్టీ నాయకులు ఎలకల అప్పారావు నాయుడు అలజంగి నుండి చలపతి శ్రీనివాసరావు, మహంతి అప్పలనాయుడు కెల్ల రామారావు శ్రీనివాస రావు, బాణాల రామకృష్ణ, మహంతి అప్పలనాయుడు, రాంబాబు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# అప్పుడేమో ఆదర్శం - ఇప్పుడేమో నిర్లక్ష్యం



సాలూరు, మార్చి 29, ప్రభాతవార్త

సాలూరు మున్సిపాల్టీ అంటే ఒకప్పుడు బ్రాండ్ ఎందుకంటే రాష్ట్రంలో ఉన్న మున్సిపల్ అధికారులు అక్కడ లేనిది ఇక్కడ ఏముందో అని పరిశీలించే స్టేజ్‌లో ఉండేది. ఇప్పుడేమో పాలకవర్గం మొదలుకొని అధికారుల నిర్లక్ష్యంతో పూర్తిగా డామేజ్ అయిపోయి కొట్టుమిట్టాడుతుంది. ఎంతలా అంటే పట్టణాభివృద్ధి అటుంచి కనీసం పారిశుధ్య నిర్వహణలో చూస్తే చెత్తతో వ్యర్ధాలతో మున్సిపాలిటీ కంపుకొడుతుంది. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నా మున్సిపల్ అధికారులు చేతలలోకి వచ్చేసరికి చేతులెత్తేస్తున్నారు. ఇంకా గోరం ఏమిటంటే నిన్న జరిగిన కౌన్సిల్ సమావేశంలో కొందరు వార్డు కౌన్సిలర్లు తమ వీధిలో దోమలతో చచ్చిపోతున్నాం ఫాగింగ్, స్ప్రేయింగ్ చేయించండి అని దీనంగా అడగడం ఈ సమస్యతో పాటు అన్ని సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని కూల్‌గా అధికారులు చెప్పడం ఇదంతా నిజమని మనం భ్రమపడడం రొటీన్‌గా జరుగుతుంది. జాతీయస్థాయిలో గుర్తింపు పొంది నెంబర్ వన్ స్థానంలో ఉన్న మున్సిపాల్టీ అలాగే ఎన్నో అవార్డులు రివార్డులు అందుకున్న మున్సిపాలిటీకీ ఏ గ్రహణం పట్టిందోఅని చిలక జోస్యం చెప్పించాలని పట్టణ ప్రజలు గట్టిగా కోరుకుంటున్నారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

కురుపాం, మార్చి 29, ప్రభాతవార్త



పారా లీగల్ వాలంటీర్స్‌కు చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని లోక్ అదాలత్ మెంబర్, ఎన్ జి ఒ గొౌటారి వెంకటరావు అన్నారు. శనివారం కురుపాం కోర్టు వద్ద మండల న్యాయ సేవాదికార సంస్థ ఆధ్వర్యంలో పార లీగల్ వాలంటిరీల అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో చిన్న చిన్న తగాదాలు ఉంటే ఇరు వర్గాలకు రాజీ చేసే ప్రయత్నం వాలంటిరీల చేయాలని అన్నారు. అలాగే లోక్ అదాలత్ కోసం అవగాహన కల్పించారు. న్యాయవాది గంటా రాజ కుమార్, మీడియేషన్, లోక్ అదాలత్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాలకొల్లు శ్రీనివాస్, పార లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# అడ్డగోలుగా నిర్మాణాలు..పట్టించుకోని అధికారులు..



చీపురుపల్లి, మార్చి 29, ప్రభాతవార్త

పంట పొలాలకు వర్షపు నీరు పారే కాలువ సైతం యదేచ్ఛగా కబ్జాకి గురవుతున్నప్పటికీ సంబంధిత అధికారులు గానీ పాలకులు గానీ పట్టించుకోకపోవడం పట్ల పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చీపురుపల్లి పట్టణం నుండి కూత వేటు దూరంలో గల శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి సమీపంలో ప్రధాన రహదారికి ఆనుకుని పంట పొలాలకు వర్షపు నీరుని అందించే కాలువను కొంతమంది యదేచ్ఛగా కబ్జా చేస్తూ శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నారు. నిర్మాణాల్లో భాగంగా ఇప్పటికే సిమెంట్ పిల్లర్లు సైతం పూర్తి చేశారు. వర్షాలు పడే సమయంలో పొలాలకు అవసరమైన సాగునీరు ఈ నిర్మాణాలు కారణంగా నిలిచిపోవడంతో పాటు పంట పొలాల పైకి ఉప్పొంగి పోయే ప్రమాదం ఉందంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా కాలువ నీరు పొంగితే సమీపంలో గల కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ ప్రాంగణము కూడా ముంపునకు గురి అయ్యే ప్రమాదం ఉందంటూ కనకమాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు చీపురుపల్లి పోలీసులతోపాటు రెవెన్యూ ఇరిగేషన్ అధికారులకు సైతం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి ఉన్నారు. నిర్మాణాలను నిలుపుదల చేయక పోతే రానున్న వర్షాకాలంలో కాలువ ముంపునకు పోయే ప్రమాదం ఉందంటూ తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఇటువంటి అనుమతులు లేకుండా గత నెల రోజులుగా ప్రధాన రహదారిని ఆనుకుని నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ ఏ ఒక్క అధికారి ఎందుకు పట్టించుకోవడం లేదంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, తదితర శాఖల అధికారులు యదేచ్ఛగా జరుగుతున్న అక్రమ కట్టడాల పైన దృష్టి సారించి పరిష్కరించాలని కోరుతున్నారు.

# తోటపల్లిలో ఆక్రమణకు గురైన స్థలంను పరిశీలించిన తహశీల్దార్

### మండల తహశీల్దార్ పి.బాల-ఆలయ భూములను సర్వే చేసి అభిప్రాయాలు తీసుకున్న అధికారులు -పాల్గొన్న ట్రస్ట్ కార్యదర్శి డా.డొల్లు పారినాయుడు, తదితరులు... తోటపల్లి ఈవో సూర్యనారాయణకు వినతిపత్రం అందజేత

గరుగుబిల్లి, మార్చి 29, ప్రభాతవార్త

తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంకు సంబంధించి కొంతమేర స్థలము ఆక్రమణకు గురైందని జిల్లా కలెక్టర్‌కు పలువురు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో శుక్రవారం మండల తహశీల్దార్ పి.బాల పరిశీలిం చారు. తోటపల్లి శ్రీవెంకటే శ్వరస్వామి ఆలయంకు గతంలో పలువురు దాతలు భూమిని విరాళంగా ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. అయితే ఇందులో కొంతమేర స్థలము ఆక్రమణకు గురైం దని జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. దేవాలయంకు విరాళము ఇచ్చిన 44 సెంట్లు భూమికి సంబంధించి సబ్ డివిజన్ చేయాలని కోరారు. ఈనేపథ్యంలో మండల సర్వేయర్ గాంధీ దేవాలయ భూములను సర్వే చేశారు. అదేవిధంగా తోట పల్లి ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంక్‌కు వసతులు కల్పించాలని, మూలన పడేసిన హుండీలను తిరిగి ఏర్పాటు చేయాలని కోరుతూ పలువురు మహిళలు దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వివి సూర్యనారాయణకు వినతి పత్రమును అందజేశారు. టెంపుల్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ కార్యదర్శి డా.డొల్లు పారి నాయుడు, మార్కొండ పకీరు నాయుడు, మార్కొండ వాసుదేవ రావు, అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



విజయనగరం, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఈరోజు పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముం దుగా పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు పార్టీ జెండా ను ఎగురవేశారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. తరువాత పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున, లోక్ సభ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు నివాళులు అర్పించారు. తదుపరి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్‌పై పార్టీ విశిష్టతను వివరిస్తూ వీడియోను ప్రద ర్శించారు. అదేవిధంగా పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు మాట్లాడుతూ భవిష్యత్ తరాల కొరకు ప్రకృతిని కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని, అందుచేత మొక్కలు నాటాలని, పిట్టలకు నీరు అందించేలా ఒక పాత్రలో ప్రతిరోజూ అందుబాటులో నీటిని ఏర్పాటు చేసేలా అందరు కృషి చేయాలనీ, అందుకు గాను నియోజకవర్గంలో గల అన్ని వార్డులు/గ్రామాలకు ఒక మట్టి పాత్రను, ఒక మొక్కను అందజేశారు. ఇదే స్ఫూర్తితో అందరు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో గల పార్టీ శ్రేణులు అందరు పాల్గొన్నారు.



# ఉగాది అందరికీ.. శుభాలనివ్వాలి

### జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి

శ్రీవిశ్వావసు నామ సంవత్సరం జిల్లాలోని ప్రతి ఒక్కరికి శుభాలను అందించాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ ఇన్చార్జ్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఆకాంక్షించారు. ఈ ఏడాది పొడవునా జిల్లాలోని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆశించారు. తెలుగువారి నూతన సంవత్సరాది సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరికీ ఆయన ఒక ప్రకటనలో ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంవత్సరంలో రెండు జిల్లాల్లో పంటలు సమృద్ధిగా పండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో తులతూగాలని చైర్పర్సన్ కోరారు.

# ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే బేబీనాయన



బొబ్బిలి, మార్చి29, ప్రభాతవార్త

బొబ్బిలి పట్టణం పాతకోటలో ఉన్న ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను శనివారం ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థినులతో మాట్లాడి బోధనా విధానం, మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజనం గురించి అడిగితెలుసుకొన్నారు. అప్పుడప్పుడు భోజనం బాగోవడంలేదు అని ఎమ్మెల్యే దృష్టికి విద్యార్డులు తీసుకువచ్చారు. ఎమ్మెల్యే పిల్లలకు స్వయంగా భోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. పిల్లలు చిన్న చిన్న ప్లేట్లలో భోజనం చేయడం గమనించిన ఎమ్మెల్యే బేబీనాయన వారందరికీ ఒకే లాంటి ప్లేట్లను తాను కొని పంపిస్తానని చెప్పారు. అలాగే, ఆహారం విషయంలో ఎటువంటి రాజీ పడవద్దని, నాణ్యత లోపించకుండా ప్రతిరోజూ పిల్లలకు రుచికరమైన ఆహారం పెట్టాలని హెచ్చరించారు. ఉపాధ్యాయులతో మాట్లాడి పిల్లలకు మెరుగైన విద్యను అందించాలని, అందుకు ప్రభుత్వం తరుపున ఎలాంటి సహకారం కావాలన్నా తనతో చెప్పమని తెలిపారు.

# వాడవాడల పంచాంగశ్రవణం

బొబ్బిలి, మార్చి29, ప్రభాతవార్త




రెండుజిల్లాలో కొత్తసంవత్సర వేడుకల్లోభాగంగా ఆనాదిగి వస్తున్న ఆచారం కొన సాగుతుంది. ప్రతీ గ్రామంలో ఉగాది కొత్తసంవత్స రంగా వేడుకలు చేసుకొంటారు. గామాలాలో ప్రతీ సంవత్స రం ఉగాది పంచాంగ శ్రవణం చేస్తున్నాంటారు. గ్రామంతా రైతులు పెద్దలు చేరుకొని వేద మంత్రాలతో పంచాంగా శ్రవణం చేస్తు సంవత్స రం మొక్క లాగనష్టాలను ముందుగా తెలుసుకొంటారు. రైతులకు ఉగాదిఅంటే ఎంతో భక్తి శ్రద్దలుతో కొత్త నాగలి, కొత్త ఏరువాక ప్రారంబించడానికి కొత్తకర్రతో విశ్వబ్రాహ్మణుల వద్ద కొత్త నాగలి, నక్కు, కొత్తతాళ్ళు మొదలగునవి సమకూర్చు కొంటారు. దానితోపాటు నాగలిని దీవించి రైతులకు అప్పజెప్పి మరుచటి నాడు ఉగాది రోజు వేకువజామున బ్రమ్మమూర్తింలో పాడిపశువులకు అలంకరణచేసి దుక్కిదున్నాతారు. అనంతరం ఉగాదిరోజు రైతులు పిల్లాది మొదలు అంనందోత్స వాలుతో పండగ నిర్వహించుకొంటారు.

### కొంతకాలంగా కనుమరుగు అవుచున్న పూర్వవైభవం

విశ్వకళ కనుమరుగు అవుచున్నది. ఆధునిక యుగంలో విశ్వకళ కనుమరుగుఅవుతుందని మేధావులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యంత్రాలతోవాడకంతో కొయ్యనాగళ్ళు, బల్లు, తదితర పరికరాలు కనుమరుగు అవుచుంది. రానురాను గ్రామ స్థాయి నుంచి యంత్రా పరికరాలు వాడడంతో చెక్క నాగళ్ళు చేసిన వడ్రంగి పనులు అంతరించి పోతున్నాయి. గ్రామ స్థాయిలో రైతులు ఉన్న గ్రామంలో 2వందలవరకు రైతులు చెక్క నాగల్ళు ఉపయోగించేవారు. ప్రస్తుతం రైతులు పాడిపశువులు, ఎడ్లు పెంచడం కనుమరుగుకావస్తుంది.

# ఆవిర్భావ దినోత్సవాన్ని బొబ్బిలి కోటలో ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే బేబీనాయన




బొబ్బిలి, మార్చి29, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ నేటికి 42 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈరోజు బొబ్బిలి కోటలో 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన గౌరవ ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) మొదటగా ఎమ్మెల్యే బేబీనాయన పార్టీ జెండాను ఎగురవేసి, పార్టీ సీనియర్ నాయకులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. దక్షిణ దేవిడీ జంక్షన్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేశారు. అనంతరం, పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన లినిదీ స్క్రీన్ పై పార్టీ విశిష్టతను గురించి వివరిస్తూ ప్రదర్శించిన వీడియోను పార్టీ శ్రేణులతో కలిసి వీక్షించారు. తదుపరి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అల్పాహారం చేశారు. పార్టీ యొక్క గొప్పతనం వివరించారు.

# నేను ఎమ్మెల్యేను కాదు .. మీ సేవకురాలను

### ఎమ్మెల్యే తోయిక జగదీశ్వరి

కురుపాం, మార్చి29, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకే పెద్ద పేట వేసిన పార్టీ అని నేను మీ సేవకురాలనే తప్ప ఎమ్మెల్యేను కాదని ప్రభుత్వ విప్పు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం కురుపాం నియోజకవర్గ కేంద్రంలో జరిగిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ఆమె పాల్గొన్నారు. టీడీపీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత ఎన్టీఆర్ పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని ఎమ్మెల్యే తెలిపారు. ముందుగా పార్టీ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి జండా వందనం చేశారు. అనంతరం గాంధీ నగర్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం నాకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకంలో నవ్వాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లోకేష్ వలెనే జరుగుతుందని ఆమె అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో పరుగు తీయించుతున్నారని ఆమె పేర్కొన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ కింద వచ్చే చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి సీనియర్ కార్యకర్తలకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కద్రక కళావతి, ట్రైకర్ రాష్ట్ర డైరెక్టర్ లావణ్య, మాజీ సమితి ప్రెసిడెంట్ వెంపుటాపు భారతి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం పార్టీ ఆశయాలు కోసం వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కొండయ్య, సోషల్ మీడియా కన్వీనర్ సుకేస్ చంద్ర పండ, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, మాజీ మండల అధ్యక్షుడు రమణమూర్తి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళింగ కోమటి ఢిల్లీ పయనం జయప్రదం

## దేశ రాజధాని ఢిల్లీలో ఆంధ్రాభవన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బోయిన గోవిందరాజులు మీడియా సమావేశం





శ్రీకాకుళం, మార్చి 29, ప్రభాతవార్త

కళింగ కోమట్లను ఓబీసీల్లో చేర్చే ప్రక్రియలో భాగంగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పార్లమెంట్ సమన్వయ హాల్‌లో కళింగ కోమటి, అరవల, సొండి, తూర్పు కాపు, శిష్టకరణ కులాల ప్రతినిధులు సుమారు 80 మందితో కేంద్ర సోషల్ జస్టిస్ మినిస్టర్, ఎన్‌సిబిసి చైర్మన్‌తో ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి ఓబీసీల్లో చేర్చే ప్రక్రియకు బలం చేకూర్చేవిధంగా అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో విపులంగా చర్చించి త్వరిత గతిన ఓబీసీల్లో చేర్చే ప్రక్రియకు చేసిన కృషికి ధన్యోష్మి అంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బోయిన గోవిందరాజులు అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోరాడ శ్రీనివాసరావు, కోశాధికారి పట్నాల కిరణ్ కుమార్‌తో కలసి ఆంధ్రాభవన్‌లో గోవిందరాజులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఐదు కులాలతో సమావేశం అనంతరం రాత్రి ఎయిర్ పోర్ట్ గెస్ట్ హౌస్‌లో ఢిల్లీ వచ్చిన ఐదు కులాల ప్రతి నిధులకు చక్కనైన విందు భోజనం ఏర్పాటు చేసి సుమారు మూడు గంటల పాటు మాతో గడిపిన క్షణాలు మరచిపోలేనివని ఉత్తరాంధ్రకి వన్నె తెచ్చిన రాజకీయ మణిహారం కింజరాపు రామ్మోహన్ నాయుడుకి కళింగ కోమటి సమాజం తరపున హృదయపూర్వక ధన్యవాదములని అన్నారు. జీవితాంతం కింజరాపు రామ్మోహన్ నాయుడుని తెలుగుదేశం పార్టీని గుర్తుపెట్టుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్య దర్శి కోరాడ హారగిలోపాల్ పి.వి.రమణ, అరుకు పార్లమెంట్ అధికార ప్రతినిధి కెంగువ ప్రదీప్, రాష్ట్ర సంఘం అధికార ప్రతినిధి తంగుడు నాగేశ్వరరావు, సాగర్ నగర్ సంఘం అధ్యక్షులు తంగుడు సంతోష్, విశాఖపట్నం డా.లోకనాథం, సోంపేట సంఘం అధ్యక్షులు సానా షణ్ముఖ రావు, కంచరపాలేం సంఘం అధ్యక్షులు విశ్వేశ్వరరావు, సానా మోహనరావు, రాష్ట్ర సంఘం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కోరాడ రమేష్, పొట్నూరు లక్ష్మణరావు, రాష్ట్ర సంఘం ఉపాధ్యాక్షులు నారాయనసెట్టి శ్రీనివాస రావు, అందవరపు రాఘవ, కోరాడ వెంకటరమణ, శాసనపురి మధు, ఎచ్చర్ల సంఘం అధ్యక్షులు కెవివిఎన్ మూర్తి, రాష్ట్ర కళింగ కోమటి బి.సి.సాధికారిక డైరెక్టర్ వారణాసి మల్లిబాబు, రాష్ట్ర సంఘం మీడియా కో-ఆర్డినేటర్ టంకాల గణేష్‌తో పాటు తదితరులున్నారు.

# ఓండ్రుజోలలో ఘనంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు



కొత్తూరు, మార్చి 29, ప్రభాతవార్త

కొత్తూరు మండలం ఓండ్రుజోల గ్రామంలో తెదేపా నేత, సామాజిక వేత్త బామిడి రాజు పిలుపు మేరకు గ్రామంలో పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడు కలు ఘనంగా జరిగాయి. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండూ సమపాళ్లలో పాలనను అందిస్తుందని ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరైన పలువురు తెదేపా నేతులు అన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలు గుర్తించి రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో పార్టీ ఆవిర్భావ దినోత్సవ దినోత్సవ సంబరాలు అంగరంగ వైభవంగా జరుపుకోవడం విశేషం. నగ్రామంలో పలువురు తెదేపా నేతలుబామిడి రాజు సూచనలతో గ్రామంలో పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘ అధ్యక్షులు బామిడి సుందరరావు, నిమ్మగడ్డ కోటేశ్వరరావు, సనపతి సత్యనారాయణ, గురుమి నాయుడు, రేగాన తిరుపతిరావు, ఆదినారాయణ, శంకర్, కొర్నాన అసిరినాయుడు, అమ్మన్నాయుడు, పట్టా శ్యామ్, గంధవరపు కృష్ణమూర్తి, బడ్డి అప్పలనాయుడు, హడ్డుబంగి మణికంఠ, నక్క చలపతిల తో పాటు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ చేయాలి



నందిగాం, మార్చి 29 ప్రభాతవార్త

ఇటీవల రాజమండ్రిలో పాస్టర్ ప్రవీణ్ కుమార్ హత్య చేయడం హేయమైన చర్య అని మండల దళిత సంఘ ప్రతినిధి ఎ.సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాటి మానవులు సమాజంలో బతికేందుకు భయం కలుగుతుం దన్నారు. స్వాతంత్య్రం వచ్చి 70 ఏళ్ల కావస్తున్నా నేటికి దళితులపై దాడులు ఆగడం లేదని, దీనిని దృష్టిలో ఉంచుకుని పాలకులు పాస్టర్ హత్యకు పాల్పడిన వారిని ఉరిశిక్ష విధించాలని ఆయన డిమాండ్ చేశారు.

# తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మండల అధ్యక్షులు జర్జాన రాంజీ



నందిగాం, మార్చి 29 ప్రభాతవార్త

తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం సందర్భంగా మండలంలో ఉన్న తెలుగు ప్రజలందరికీ టెక్కలి బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ శుభాకాంక్షలు తెలి పారు. ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతో షాలతో ఉండాలని, ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ఒక ప్రకటనలో తెలి పారు. మార్పునకు ప్రత్యేక అయిన విశ్వావసు నామ సంవత్సర ఉగాది మీ అందరి జీవితాలలోకి సానుకూల మార్పులని తీసుకు రావాలని ఆకాంక్షిస్తు న్నానని ఆత్మవిశ్వాసాన్ని అలంబనగా చేసుకుంటే ప్రతి కొత్త ప్రయాణం ఎప్పుడూ ఆశా జనకంగానే ఉంటుందన్నారు. అలాంటి ప్రతి ప్రయత్నానికి ఉగాది లాంటి ఓ రోజును ప్రారంభంగా తీసుకోవాలని, మార్పు దిశగా ముందుకు సాగే క్రమంలో ఆనందం అనేది కొత్త పల్లవి కావాలని తెలిపారు. ప్రజల జీవితాలలో అన్ని అంశాలలోనూ కొత్త ఏడాది కొత్త సంతోషాలు నింపాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.

# ఇళ్లు తొలగించి పేదలపై కక్షసాధింపు తగదు


## -చేసిన తప్పులకు తగినమూల్యం చెల్లించుకోక తప్పదు -బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం : తిలక్



కోటబొమ్మాళి, మార్చి 29, ప్రభాతవార్త

పేదలకు ప్రభుత్వం ఇచ్చిన కాలనీ ఇళ్లను రాజకీయ కక్షతో కూల్చివేత తగదని అధికారులు, కూటమి నాయకులు చేసిన తప్పులకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ అన్నారు. నారాయణ వలస మండలం యలమంచిలి గ్రామంలో వీరఘట్టం రజినికి ఇచ్చిన కాలనీలో పట్టా ఇవ్వగా రజని ఆ స్థలంలో ఇంటి నిర్మాణం ప్రారంభించింది. పునాదులు వేయగా రాజకీయ కక్షతో శనివారం తెల్లవారుజామున రెవెన్యూ, పోలీస్ అధికారులు సమక్షంలో జేసిబితో కూల్చివేశారు. దీంతో గ్రామాన్ని తిలక్ సందర్శించి బాధితులను ఓదార్చారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన పట్టాలో ఇల్లు కట్టుకుంటుంటే మంత్రి అచ్చెన్నాయుడు ప్రోత్సాహంతో ఇళ్లు కూల్చివేయడం అమానవీయ చర్యలని తిలక్ అన్నారు. దీనిపై న్యాయపోరాటం చేస్తామని బాధితులకు న్యాయం చేయకుంటే కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తామని తిలక్ తెలిపారు. బాధితురాలికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున అండగా ఉంటామని, ఎటువంటి ఆందోళనకు గిరి కావద్దని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నెపు రామారావు, కోటబొమ్మాళి జెడ్పీటీసీ సభ్యులు దుబ్బ వెంకటరావు, ఎంపీపీ ప్రతినిధి రోణంకి ఉమామల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు సంపతిరావు హేమసుందర్‌రాజు, వైస్ ఎంపీపీ దుక్క రోజారామకృష్ణ, మెట్ట సింహాచలం, యలమంచిలి సర్పంచ్ ఎంపీటీసీ సభ్యులు కవిటి రామరాజు, గోవిందరావు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఇచ్ఛాపురం, మార్చి 29, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడు కలు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్‌లో నూత నంగా నిర్మించిన పార్టీ స్థూపాన్ని, జెండాను ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాళం ఆవిష్కరించారు. అంతకు ముందు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కవిటి నుంచి ఈదుపురం మీదుగా బైక్ర్యాలీ నిర్వహించారు. కేశుపురంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాళ్ల ధర్మారావు, నందికి జాని, మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, సాడి సహదేవరెడ్డి, పండి దేవ్, కృష్ణారావు, కామేశ్వరరావు, జోగారావు, భీమరాజు, కామరాజు, పురుషోత్తం, హరికృష్ణ, ఢిల్లీ, టొంకారావు, హేమసుందర్, తిరుపతి, శంకర్, రామలక్ష్మణ్, సుభాష్‌రౌళో, సాలిన ఢిల్లీ, మేరుగు సూర్యనారాయణరెడ్డి, మణిచంద్ర ప్రకాష్, కొండ శంకర్‌రెడ్డి, ఆశి మాధవరెడ్డి, ఆశి చిరంజీవులురెడ్డి, లోపింటి తారకేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారు ఉన్నంత వరకు తెదేపా ఉంటుంది ..రాష్ట మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, మార్చి 29 ప్రభాతవార్త

తెలుగు ప్రజలు ఉన్నంత కాలం తెలుగుదేశం పార్టీ సజీవంగా ఉంటుందని, తెలుగువారి ఆత్మ గౌరవం కోసం ఏర్పడిన పార్టీ తెలుగు దేశం పార్టీ అని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు అన్నారు. తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక టీడీపీ పార్టీ కార్యాలయ ఆవరణలో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల సుదీర్ఘ చరిత్రలో టీడీపీ ఎన్నో ఆటుపోట్లు చవి చూసింద న్నారు. ఎందరో అభాగ్యుల కన్నీళ్లు తుడిచిన మహనీయుడు ఎన్టీఆర్ అని పేద, బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలను అందించిన మొట్టమొదటి వ్యక్తి ఎన్‌టిఆర్ అని కొనియాడారు. ఆ మహనీయుని స్ఫూర్తితో ప్రస్తుత టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా టీడీపీని నిలిపారన్నారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ఢిల్లీకి చాటి చెప్పినా, ప్రపంచ పటంలో నిలబెట్టినా అది ఒక్క టీడీపీకే సాధ్యమన్నారు. పసుపు జెండానే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, టెక్కలి నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజ, మాజీ ఎంపీపీలు తర్ర రామకృష్ణ, వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, టీడీపీ నాయకులు చల్ల రాము, పట్ట సింహాచలం, కర్రి అప్పారావు, శిమ్మ సింహాచలం, నంబాళ శ్రీనివాస్, బాడాన రమణమ్మ, సాసుమంతు ఆనందరావు, హనుమంతు అప్పలరాజు, రోణంకి లీలామోహన్, తంగుడు సునీల్, దేవాది సింహాద్రమ్మ, కల్లి లక్ష్మణరెడ్డి, నాగయ్యరెడ్డి, వాన లక్ష్మి, ముత్తురాజు, జి.నర్సింగరావు, టెక్కలి నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి కోట సంతోష్‌కుమార్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైస ఎంపీపీ జన్మదిన వేడుకలు



కోటబొమ్మాళి, మార్చి 29 ప్రభాతవార్త

మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దుక్క రోజా రామకృష్ణ జన్మదిన వేడుకలు ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వర రావు చాంబర్‌లో వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలతో కలిసి శనివారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా రామకృష్ణ కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. రామకృష్ణకు కార్యకర్తలు, నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి జెడ్పీటీసీ సభ్యులు దుబ్బ వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షులు సంపతిరావు హేమసుందర్‌రాజు, మెట్ట సింహాచలం, కవిటి రామరాజు, గోవిందరావు, నూక సత్యరాజు, బొడ్డు అప్పన్న, గుంట సోమేశ్వరరావు పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# అర్జునాపురంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



కంచిలి, మార్చి 29 ప్రభాతవార్త

కంచిలి మండలం అర్జునాపురం గ్రామంలో ఎన్ఆర్ ఈసీఎస్ నిధులు 4లక్షలతో సిమెంట్ రోడ్డు పనిని గ్రామ పెద్ద బుడ్డెపు కామేష్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు బుడ్డెపు బైరాగి, గుజ్జు మోహన్, బుడ్డెపు కృష్ణమూర్తి, రంగాల మోహన్, కిలుగు వెంకటరావు మహిళలు పాల్గొన్నారు.

# వాడవాడలా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



కంచిలి, మార్చి 29 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం కంచిలి మండలంలో వాడవాడలా ఘనంగా టీడీపీ కార్యకర్తలు జరుపుకున్నారు. కంచిలి మండలంలో మఠం కంచిలిలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం పతా కాన్ని ఆవిష్కరించారు. కేశరపద, ఎంఎస్‌పల్లి గ్రామాల్లో కూడా కార్యకర్తలు జెండాను ఆవిష్కరించారు. తెలుగు దేశం నాయకులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ చేస్తున్న అభివృద్ధి కోసం తెలియజేశారు. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలు సైనికుల్లా పని చేస్తున్నారని అన్నారు. అధికారం ఉన్న లేకున్నా పార్టీకే నమ్ముకుని అన్ని వేళలా పార్టీకి సేవలు అందిస్తూ ఆంధ్ర రాష్ట్రంలో పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిలో ఉండాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

# వైస్ చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణిపై అనర్హత వేటు

## మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం



ఇచ్ఛాపురం, మార్చి 29 ప్రభాతవార్త

మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణిపై అనర్హత వేటు వేశారు. ఈ మేరకు కౌన్సిల్ ఆమోదం తెలుపుతూ తీర్మానం చేసింది. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన శనివారం కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. టేబుల్ అజెండగా వైస్‌చైర్‌పర్సన్ స్వర్ణమణి అనర్హత అంశాన్ని కౌన్సిల్ ముందు ఉంచారు.ఇటీవల ఇన్‌చార్జ్ కమిషనర్ హోదాలో టౌన్ ప్లానింగ్ అధికారి టి.వినయ్ ప్రసాద్, వైస్ చైర్‌పర్సన్‌పై అనర్హత షోకాజ్ నోటీసు జారీ చేశారు. దీనిపై స్వర్ణమణి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఈ అంశాన్ని నాటకీయ పరిణామాల మధ్య రహస్యంగా టేబుల్ అజెండా ద్వారా తెరపైకి తీసుకు రావడంతో ఒక్కసారిగా కౌన్సిల్‌లో సంచలనం రేకెత్తించింది. ఈ అంశంపై టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్‌ప్రసాద్ సుదీర్ఘ వివరణ ఇచ్చారు. స్వర్ణమణి వైస్ చైర్‌పర్సన్‌గా, వార్డు సభ్యురాలుగా తాను చేయాల్సిన విధులు చేయకుండా అన్ని శాఖలపై ఫిర్యాదులు చేస్తున్నారని, బిల్డింగ్ నిర్మాణాలపై సమాచార హక్కు చట్టం ద్వారా ధరఖాస్తు చేస్తున్నారని, ధరఖాస్తుదారులతో లాలూచీ పడి లబ్ధి పొందాక పిటీషన్‌ను మధ్యలో ఉపసంహరించుకుంటున్నారని, పేర్లతో సహా ఆధారాలు వెల్లడించారు. మున్సిపాలిటీ లబ్ధి కోసం కృషి చేయకుండా సొంత లబ్ధి కోసం సమాంతర కౌన్సిల్‌ను నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ అంశాలన్నింటిపై ఇటీవల సవరించిన మున్సిపల్ చట్టం ప్రకారం వైస్ చైర్‌పర్సన్ పదవికే కాకుండా కౌన్సిలర్ పదవికి కూడా అనర్హురాలుగా ప్రకటించాలని చెప్పారు. ఈ విషయమై 9వ వార్డు కౌన్సిలర్ బచ్చు జగన్ స్వర్ణమణికి మద్ధతుగా తీవ్ర వాదోపవాదాలు చేసారు. చర్చ జరుగుతుండగానే స్వర్ణమణి తన వివరణ ఇచ్చే లోపే అంశాన్ని ఆమోదిస్తున్నట్లు చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి ప్రకటించారు. ఓటింగ్ నిర్వహించాలని స్వర్ణమణి పట్టుపట్టగా తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు టేబుల్ అజెండా ఇచ్చిన వెంటనే తాము డీసెంట్‌ను ప్రకటిస్తున్నట్లు అర్థాంతరంగా బయటకు వెళ్లేందుకు ప్రయత్నించగా చైర్‌పర్సన్ వారిని వారించి కౌన్సిల్‌లో కూర్చోబెట్టారు. అనంతరం ఓటింగ్‌లో పాల్గొనేందుకు ముగ్గురు తెలుగుదేశం కౌన్సిలర్లు, ముగ్గురు వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లు చేతులెత్తే క్రమంలోనే మరో అంశంలోకి వెళ్తూ ఆమోదించినట్లు చైర్‌పర్సన్ ప్రకటించారు. వాదోప వాదాలు జరుగుతున్న సమయంలోనే మిగిలిన రెండు అంశాలు కూడా చదివి ఆమోదిస్తున్నట్లు ప్రకటించి వెళ్లిపోయారు. సభ నుంచి బయటకు వెళ్లిన తెలుగుదేశం కౌన్సిలర్లు మరల లోపలకు వచ్చి తాము కూడా ఆమోదం తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ విషయమై స్వర్ణమణి విలేకర్లకు వివరణ ఇస్తూ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి, ఆమె భర్త సంతు తెలుగుదేశం నాయకులతో చేతులు కలిపి తనను పదవి నుంచి దించేందుకు కుట్రలు చేశారని అన్నారు. మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతిని ప్రశ్నించినందుకే అధికారులతో కలిసి ఇటువంటి చర్యలకు పాల్పడ్డారని తెలుగుదేశం నేతలతో ఉన్న ఆధారాలతో పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు.

# పేదల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ ధ్యేయం

వీరఘట్టం, మార్చి 29 ప్రభాతవార్త



పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని ఆ దిశగానే పార్టీ ముందుకు సాగుతుందని పాల కొండ నియోజకవర్గం టీడీపీ మాజీ ఇన్‌చార్జ్ నిమ్మక పాండు రంగ, మాజీ ఎఎంసీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయ భాస్కర్‌లు అన్నారు. శనివారం 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్న సందర్భంగా వారు మాట్లాడారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అంటూ అన్న నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవంలో పాల్గొనడం తమకెంతో ఆనందాన్ని ఇస్తుందని వారు ఈ సందర్భంగా అన్నారు. తెలుగుదేశం పార్టీని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభివృద్ధి పథంలో నడిపిస్తూ రాష్ట్రం సుభిక్షంగా ఉండేటట్టు దూసుకుపోతున్నారని వారన్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వీరఘట్టం టీడీపీ పార్టీ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మినారాయణ, పట్టణశాఖ నాయకులు బల్ల హరిబాబు, వైశ్య సంఘం నాయకులు తూముల రమేష్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు గొర్లె గౌరునాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షులు మాచర్ల అనిల్‌బాబు, తెలుగుదేశం నాయకులు పొన్నాడ నాగేశ్వరరావు, మత్స వెంకటరమణ సంత నర్సిపురం నాయకులు కర్రి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



# గుంటూరు అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న అంపిలి ప్రశాంత్‌కుమార్



కొత్తూరు, మార్చి 29 ప్రభాతవార్త

గ్లోబల్ కౌన్సిలింగ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ వారు గుంటూరులో ఈ నెల 28, 29 తేదీల్లో యువత కొరకు నిర్వహించిన మనోవైజ్ఞానిక సామర్థ్యాలు అనే అంశంపై నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో మండలంలోని గూనభద్ర గ్రామానికి చెందిన యువకులు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు, కెరీర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సిలింగ్ అంపిలి ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్‌కుమార్ సెకండరీ పాఠశాల స్థాయి విద్యార్థుల మానసిక ఆరోగ్యం ప్రాధాన్యత అనే అంశంపైన మాట్లాడారు. అనంతరం అతనిని షేక్ సజీలా, మేయర్ గుంటూరు, ప్రొఫెసర్ సరోజ సైకాలజిస్ట్ ఆచార్య నాగార్జున యూనివర్శిటీలు ప్రశాంత్‌కుమార్‌ను అభినందిస్తూ ప్రశంస పత్రాన్ని అందజేశారు. పెద్దల చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకోవడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. మంచి అంశంపై మాట్లాడినందుకు అంపిలిని అనతి మిత్రులు అభినందించారు.

# ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



ఆముదాలవలస, మార్చి 29 ప్రభాతవార్త

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని భావించి ఎన్‌టిఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని కాళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, రాష్ట్ర లీగల్ సల్ కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్ అన్నారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆదేశాల మేరకు తొగరాం గ్రామంలో తమ్మినేని చంద్రశేఖర్, టీడీపీ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, 13వ వార్డులో రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి తమిళనాడు విద్యాసాగర్ వేర్వేరుగా టీడీపీ జెండాను శనివారం ఎగురవేశారు. తలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1982 మార్చి 29వ తేదీన ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో తెలుగుదేశం పార్టీని నందమూరి తారకరామారావు స్థాపించారన్నారు. రాష్ట్రంలో ఆహార భద్రత, పేదవారికి పక్కా ఇళ్లు, జనతా వస్త్రాలు, వృద్ధాప్య, వేదాంత, వికలాంగుల ఫించన్లు లాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ఢిల్లీ వరకు చాటిన మహోన్నత వ్యక్తి ఎన్‌టిఆర్ అని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# రైలు ఢీకొని వ్యక్తి మృతి



ఆముదాలవలస, మార్చి 29 ప్రభాతవార్త

ఆముదాలవలస (శ్రీకాకుళం రోడ్డు) రైల్వేస్టేషన్ అండర్ టర్నల్ సమీపంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందినట్లు జిఆర్‌పి ఎస్సై మధుసూదనరావు శనివారం తెలిపారు. మృతుడు శ్రీకాకుళం పట్టణం గునాపాలెంకు చెందిన రమణారావు (49)గా గుర్తించినట్లు తెలిపారు. రైలు పట్టాలు దాటుతున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించినట్లు వెల్లడించారు.

# ఉగాది వేళ ప్రజలకు శుభాలు కలగాలి : ఎమ్మెల్యే కూన



ఆముదాలవలస, మార్చి 29 ప్రభాతవార్త

శ్రీవిశ్వావసు నామ సంవత్సరంలో తెలుగువారి ఉగాది పండుగ వేళ ప్రజలందరికీ ఈ కొత్త వసంతం అందరికీ కోటి సంతోషాలను తీసుకు రావాలని, సుఖశాంతులు వెల్లి విరియాలని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ ఆకాంక్షించారు. ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# తెలుగువారి ఆత్మ గౌరవం కోసం పుట్టిన పార్టీ టీడీపీ



సంతబొమ్మాళి, మార్చి 29 ప్రభాతవార్త

తెలుగువారి ఆత్మ గౌరవం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఇది తెలుగువారు ఉన్నంత కాలం ఇది మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజిల్లుతుందని మండల టీడీపీ నాయకులు జీరు భీమారావు అన్నారు. మండల కేంద్రం సంతబొమ్మాళి బస్టాండ్‌లో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. ముందుగా అన్న స్వర్గీయ ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ చేసి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రెడ్డి అప్పన్న, కూచెట్టి కాంతారావు, బాడాన రమణమ్మ, పప్పు కృష్ణారావు, చల్ల జగ్గారావు, అల్లు రమేష్, లమ్మత చక్రవర్తి, పంగ అసిరినాయుడు, తెదేపా నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

# ఉపాధి పనుల్లో రూ.4కోట్లు దుర్వినియోగం

## -ప్రజావేదికలో తేటతెల్లం



సంతబొమ్మాళి, మార్చి 29, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధిహామీ పథకంకు సంబంధించి పనుల్లో లక్షలాది రూపాయలు పక్కదారి పట్టినట్లు తేలింది. సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో డ్వామా పీడీ సుధాకరరావు అధ్యక్షతన ప్రజా వేదిక జరిగింది. మండలం మొత్తం మీద గత ఆర్థిక సంవత్సరంలో 1238 పనులకు సంబంధించి 26 కోట్ల 22 లక్షలు నిధులు ఖర్చు చేశారు. ఇందులో వేతనదారులకు 2 కోట్లు 13లక్షలు పైబడి ఖర్చు చేయగా, 2 కోట్ల 8లక్షలు పైబడి మెటీరియల్ పనులు చేశారు. ఇందులో దాదాపు రూ.4 కోట్లు పైబడి నిధులు దుర్వినియోగం జరిగినట్లు సామాజిక తనిఖీ బృందం గుర్తించింది. ఈ పనులపై సామాజిక బృందాలు ఈ నెల 15 నుంచి గ్రామ పంచాయతీలలో తనిఖీ చేసి నివేదిక తయారు చేసి ఆయా పంచాయతీ కేంద్రాల్లో గ్రామ సభలు పెట్టి ప్రజలకు వివరించారు. ప్రతి పంచాయతీలో జరిగిన ఉపాధి పనులకు సంబంధించి ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది అక్రమాలు ప్రజావేదికలో వెలుగు చూశాయి. చనిపోయిన వారి పేరున వేతనాలు చెల్లింపులు, విదేశాల్లో ఉన్నవారు, ఆశావర్కర్లు, వలంటీర్లు అంగన్వాడీ ఆయా, అనారోగ్యంతో మంచాన పడిన వారి పేరున లక్షలాది వేతనాలుచెల్లింపులు జరిగినట్లు ప్రజావేదికలో పీడీ ముందు డీఆర్‌పిలు చదివి వినిపించారు. అలాగే మస్టర్‌లలో కనీసం సంతకాలు, వేలిముద్రలు లేకుండా, మస్టర్ దిద్దుబాట్లు లక్షలాది రూపాయలు పక్కదారి పట్టినట్లు డీఆర్‌పి పీడీ ముందు చదివి వినిపించారు. అలాగే గ్రామ పంచాయతీలోని చెరువు పనులలో కొలతలు తేడా ఉన్నాయని జరిగిన పనుల కంటే అదనంగా పేమెంట్‌లు జరిగినట్లు గుర్తించామని వారు వివరించారు. దీనిపై పీడీ అదనపు మేమెంట్స్‌పై రికవరీ పెట్టండని ఏపీడీలకు సూచించారు. అలాగే చెరువు పనులకు సంబంధించి ఏపీడీ విచారణ చేపట్టాలని ఆదేశించారు. మండలంలో ఇక మీదట ఇలాంటి పొరపాట్లు జరగకుండా సిబ్బంది ఫీల్డ్‌లో తిరగాలని పీడీ సూచించారు. మీ పనితీరు మార్చుకోకపోతే మీరు ఇక్కడ నుంచి మారిపోతారని పీడీ సిబ్బందికి హెచ్చరించారు. సామాజిక తనిఖీ బృందం సభ్యులు కొంత మంది అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు తన దృష్టిలోకి వచ్చిందని ఇది రుజువైతే వచ్చే ఆడిట్‌కు మీ బృందం ఈ జిల్లాకు రాకుండా చేస్తానని పీడీ అన్నారు. ఈ ప్రజావేదికలో ఏపీడీలు శైలజ, రాధ, డీవీఓ స్వరూప రాణి, అసిస్టెంట్ డివీఓ శ్రవణ్‌కుమార్, ఎంపీడీఓ జయంత్‌ప్రసాద్, ఎస్‌ఆర్‌పి తిరుపతి నాయుడు, ఏపీఓ పంగ నర్సింహమూర్తి, డిఆర్‌పిలు, ఉపాధిసిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు నూతన వ్రసాలు పంపిణీ



సీతంపేట, మార్చి 29 ప్రభాతవార్త

ఉగాది పర్వదినం పురస్కరించుకుని సీతంపేట గ్రామ పంచాయతీలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులందరికీ నూతన వస్త్రాలు పంపిణీ చేయడం జరిగిందని ఎంపీడీఓ గీతాంజలి తెలిపారు. శనివారం సచివాలయం వద్ద పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందజేయడం ఎంతో ఆనందదాయకం అన్నారు. ఐటి డిపి నియోజకవర్గ కన్వీనర్ ఇమరక పవన్, సర్పంచ్ కళావతి, కార్యదర్శి బి.రామకృష్ణ పాల్గొన్నారు.

30-3pg9Cheli.qxd:30-3pg9Cheli.qxd 1/1/02 5:55 AM Page 1



# ఉగాది రుచులు

జీవితమంటేనే కష్టసుఖాల సమ్మేళనం. తీపి,చేదు వగరు, పులుపు.. ఇలా జీవితంలో ఎదరయ్యే వివిధ అనుభవాలకు ప్రతీకగా నిలిచే ఉగాది పచ్చడితో కొతనత సంవత్సరాన్ని సరికొత్తగా ప్రారంభించడం మనందరికీ అలవాటే. మరి ఉగాదిని మరింత ఉత్సాహంగా జరుపుకొనేందుకు మీరూ సిద్ధమయ్యాకా? ఈ శుభవేళ మనవైన సంప్రదాయ రుచులతో మీ ఇంటిల్లిపాదికీ విందు చేయండి.



## ఉగాది పచ్చడి..

**కావలసినవి పదార్థాలు :** కొత్త చింతపండు- కొద్దిగా, వేపపూత-తగినంత, తురిమిన కొత్త బెల్లం-సరిపడినంత, చిన్న తరగిన మామిడికాయ ముక్కలు కొద్దిగా, నీళ్లు - ఒక లీటరు.

**తయారు చేసే విధానం :** చింతపండులో గింజలు, నార లేకుండా శుభ్రం చేసి కొద్దిసేపు ఓ గిన్నెలో నానబెట్టాలి. ముందుగా వేపపూతను నీటిలో పోసి కడగాలి. మామిడి ముక్కలు, బెల్లం తురుము సిద్ధంగా ఉంచుకోవాలి. ఓ పాత్రలో చల్లటి నీటిని తీసుకోవాలి. అందులో సిద్ధంగా వుంచుకున్న చింతపండు రసం, బెల్లంతురుము, మామిడిముక్కలు వేయాలి. తరువాత కొద్దిగా వేపపూత వేయాలి. పడీ పడనట్లుగా చిటెడు ఉప్పు వేసి బాగా కలిపితే బెల్లం తురుము కరిగి ఉగాది పచనచడి తయారువుతుంది. తాగే సమయంలో ఒకద్దిమంది పుట్నాలపప్పు వేసుకుంటారు. మరికొంతమంది చెరకుముక్కలు, కొబ్బరి పొడి, పండుముక్కలు కలుపుకుంటారు.

## బొబ్బట్లు

**కావలసిన పదార్థాలు :** మైదా-అరకిలో, పచ్చి సోనగపప్పు- పావు కిలో, బెల్లం-పావు కిలో,



యాలకుల పొడి-కొద్దిగా, నెయ్యి - సరిపడినంత.

**తయారు చేసే విధానం :** మైదాపిండి జల్లించి పెట్టుకోవాలి. మైదా పిండిలో సరి పదినన్ని నీళ్ల పోసి ముద్దగా కలిపి పక్కన పెట్టుకోవాలి. ఒక పాత్రలో సెనగపప్పును వేసి మెత్తగా ఉడికించుకోవాలి. పప్పు ఉడికిన తర్వాత మిగిలిన నీటిని పూర్తిగ వంపేయాలి. ఈ పప్పులో బెల్లం తరుము, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. కలపిన తర్వాత చిన్న చిన్న ఉండలుగా తీసుకొని రెడీ చేసి పెట్టు కున్న సెనగపప్పు ముద్దని మధ్యలో పెట్టి మళ్లీ ఉండలుగా చేసి కాస్త మందంగా చపాతిలా చేసి పెనంపై నెయ్యి వేసి కాల్చాలి.

## గసగసాల పాయసం

**కావలసినవి :** గసగసాలు-3 టేబుల్ స్పూన్లు, బియ్యం-అర కప్పు, జీడిపప్పు, బాదం-పావు కప్పు, బెల్లం- ముప్పావు కప్పు, యాలకుల పొడి-పావు చెంచా, కొవ్వరి తురుము-కప్పు, నెయ్యి-2 చెంచాలు, పిస్తా-12, కిస్‌మిస్-2 టేబుల్ స్పూన్లు.

**తయారీ :** అన్నం వండి పక్కనుంచాలి. కడాయిలో గసగసాలు, జీడిపప్పు, బాదం పప్పులను తక్కువ సెగ మీద వేయించాలి. దోరగా వేగాక దించి.. చల్లారాక మెత్తగా పొడి చేయాలి. పిస్తా, కిస్‌మిస్‌లను నేతిలో వేయించాలి. కొబ్బరి తురుమును అర కప్పు నీళ్ల పోసి గ్రైండ్ చేయాలి. ఒక మందపాటి గిన్నెలో కప్పున్నర నీళ్లు, బెల్లం వేసి రెండు నిమిషాలు మరిగించాలి. అందులో వండిన అన్నం, గసగసాల పొడి వేయాలి. ఐదు నిమిషాల తర్వాత వేయించిన పిస్తా కిస్‌మిస్‌లు, యాలకుల పొడి, గ్రైండ్



చేసిన కొబ్బరి వేసి.. కలియ తిప్పాలి. ఇంకో రెండు నిమిషాలు సన్న సెగ మీద ఉంచి, దించేస్తే సరిపోతుంది. గరంగరంగా గసగసాల పాయసం తిని ఆనందించడమే తరువాయి.

## మామిడి బజ్జీలు

**కావల్సినవి :** బియ్యపిండి- కప్పు, శెనగపిండి-ముప్పావు కప్పు, మామిడికాయ తురుము- అరకప్పు, ఉల్లిపాయలు-అరకప్పు, ఉల్లికాడలు- అరకప్పు, కొత్తిమతీర-పావు కప్పు, చాట్ మసాలా-అర టీస్పూను, కరివేపాకు-టేముల్‌స్పూను, పుదీనా-టేముల్ స్పూను, అల్లం-అంగుళం ముక్క, వెల్లుల్లి-రెండు రెబ్బలు, జీలకర్ర పొడి- అర టీస్పూను, పచ్చిమిర్చి-ఒకటి బేకింగ్‌సోడా-చిటికెడు, వాము-పావు టీస్పూను, నూనె-డీప్‌ఫ్రైకి సరిపడా, ఉప్పు తగినంత,

**తయారీ :** ముందుగా అల్లం, వెల్లుల్లిని మెత్తని పేస్ట్‌లా చేసుకొని పెట్టుకోవాలి. ఆపై మిగిలిన పదార్థాలనినంటినీ ఒక బౌల్‌లో వేసి నీళ్ల పోస్తూ బజ్జీల పిండిలా జారుడుగా



కలుపుకోవాలి. ఆ తర్వాత నూనె వేడి చేసి ఈ మిశ్రమాన్ని మనకు నచ్చిన సైజులో బజ్జీల్లా వేతసుకొని వేయించుకోవాలి. బంగారం రంగు వచ్చిన తర్వాత దింపి సర్వ్‌చేస్తే సరి. ❐





# సరికొత్త శోభతో 'శ్రీవిశ్వావసు' నామ ఉగాది



మన భారతదేశంలో తెలుగు పండుగలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకొన్నాయి. పురాణాల్లో కూడా తెలుగు పండగలకు అధిక ప్రాధాన్యత నిచ్చారు. ఇలా అన్నింటా తెలుగు పండుగలకు పెద్దపీట వేశారనే చెప్పాలి. పండుగ వచ్చిందంటే లోగిళ్ళన్ని మామిడి తోరణాలతో, రంగమల్లులతో, పసుపు కుంకుమలతో కళకళలాడుతూ ఊరంతా దేదీప్యమానంగా వెలిగిపోతుంటుంది.

కొత్త అల్లుళ్ళతో, కొత్త కోడళ్ళతో ఊరు వాడ సందడే సందడి. చిన్నారులతో, బోసినవ్వుల బామ్మతాతయ్యలతో ఇల్లంతా నవ్వులుపువ్వులు విరబూస్తాయి. ఇంతటి ప్రాధాన్యతను సంతరించుకున్న పండుగలలో ఉగాదిని మనమంతా ఎంతో ఇష్టమైన పండుగగా జరుపుకుంటాము. ఉగాది అనగానే మొదటగా మనకి గుర్తుకు వచ్చేది తెలుగు నూతన సంవత్సరం, ఉగాది పచ్చడి. మన తెలుగు కొత్త సంవత్సరం పేరు "విశ్వావసు" నామ సంవత్సరం. విశ్వావసు నామ సంవత్సరము అంటే 'విశ్వ ఆ వసు' అంటే స్థిరత్వము, పోషకాలు, కరువు కాటకాలు లేకపోవడం. ఇవన్నీ కూడా అంటే ప్రతికూలాలు ఏమీ లేకుండా ఈ సంవత్సరం అనుకూలంగానే ఉంటుంది అందరికి. ఈ సంవత్సరంలో భూమి తన శక్తిని పుంజుకుంటుంది.

మన పురాణాల ప్రకారం ఉగాది ఎలా వచ్చిందంటే బ్రహ్మ సృష్టిని నిర్మించే కార్యక్రమాన్ని మొదలుపెట్టి ఒక రోజు పూర్తయ్యేసరికి సృష్టి నిర్మాణాన్ని నిర్మించుకొని యోగ నిద్రలోకి వెడతాడు. ఆ సమయంలో పెద్ద ప్రళయం వచ్చి సృష్టి మొత్తం అంతరించిపోతుంది. తిరిగి మళ్ళీ సృష్టిని ప్రారంభిస్తాడు. ఇలా బ్రహ్మ జీవితంలో గడిచే ఒక రోజుని "కల్పం" అంటారు. ఇదే 'కల్పం' మనిషి జీవితంతో పోలిస్తే అది 4.32 బిలియన్ సంవత్సరాలు. ఇలా బ్రహ్మ సృష్టి ప్రారంభించి యోగనిద్రలోకి వెళ్ళగానే సోమకాసురుడు అనే రాక్షసుడు బ్రహ్మ వద్దనున్న నాలుగు వేదాలను దొంగలించాలనుకుంటాడు. ఈ నాలుగు వేదాలు 'ఋగ్, యజుర్, సామ, ఆదర్వణ' వేదాలు. ఈ నాలుగు సృష్టికి మూలం. వీటిని బట్టే మనిషి నడవడిక, ఎలా జీవించాలో తెలుస్తాయి. మానవుడు మళ్ళీ జన్మించడం రాక్షసుడికి నచ్చలేదు. అందుకే ఈ జ్ఞానం వాళ్లకి దక్కకూడదు అనే ఉద్దేశంతో బ్రహ్మ నుంచి వేదాలను దొంగిలించి సముద్రంలో దాక్కున్నాడు. ఇలా వేదాలను దొంగలించడం అంటే ధర్మాన్ని పడదోసి, అధర్మాన్ని స్థాపించడం. ధర్మం గతి తప్పినప్పుడు విష్ణువు తన బాధ్యత ప్రకారం ధర్మాన్ని రక్షి ంచ డం కోసం దశావతారాల్లో మొదటి అవతారమైన మత్స్యావ తారమెత్తి సోమకాసురుడు అనే రాక్షసుణ్ణి సంహరించి వేదాలను బ్రహ్మకు అప్పగించింది చైత్ర శుద్ధ పాడ్యమి రోజునే. వేదాలను పొందిన బ్రహ్మ అదే రోజు సృష్టిని ప్రారంభించాడు. ఇలా ఈ ఉగాది నుండే తెలుగు సంవత్సరం మొదలవుతుంది కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ. ఉగాది గురించి మరింత వివరంగా తెలుసుకుందాం. ఉగా అంటే నక్షత్ర గమనం లేదా జన్మ మరియు ఆయుషు అని అర్థాలు కూడా ఉన్నాయి. వీటికి ఆది ఉగాది అంటే ప్రపంచంలోని జనుల ఆయుష్షుకు మొదటి రోజు కాబట్టి ఉగాదిగా మారింది. తెలుగు వారికి ఎంతో ఇష్టమైన ఈ ఉగాదిని వివిధ రాష్ట్రాల్లో వివిధ పేర్లతో జరుపుకుంటారు. కర్ణాటక ఆంధ్ర రాష్ట్రాల్లో 'ఉగాది'గా పిలిస్తే, మహారాష్ట్రలో 'గుడిపాడ్వాగా' తమిళనాడులో 'పుత్తాండు' అని, మలయాళీలు :విష్ణు అని, సిక్కులు 'వైశా' అని, బెంగాలీలు 'పొయిలాబాయి శాఖ' గాను, అస్సాంలోని 'బిహు' అని, కేరళలో 'కొల్లవర్షం' అని జరుపు కుంటారు. అలాగే చైత్ర శుద్ధ పాడ్యమిరోజే కలి యుగం ప్రారంభమైంది. రావణ సంహారం తర్వాత సీతా లక్ష ్మణ సమేతుడైన శ్రీ రామచంద్రుడుఅయోధ్యకు తిరుగు ప్రయాణమైంది ఈరోజే. శక పురుషుడైన శాలివాహనుడు పట్టాభిషేకం చేసుకుంది, శాలివాహన శకం మొదలైంది ఉగాది రోజే. ఉగాది రోజున మనం ఏం చేస్తాము అంటే ఇల్లు శుభ్రం చేసుకుని నువ్వుల నూనెను తలకు



రాసుకొని తలంటు పోసుకుంటాం. నూతన వస్త్రాలు దారిస్తాము. గుమ్మాలకు మామిడి తోరణాలు కడతాము. ఇష్ట దైవాన్ని ప్రార్థించాలి. ఈ ఆచారాల వెనుక ఉన్న అంతర్యాలు ఏమిటో చూడండి పర్వదినాల్లో తైలంలో లక్షీ ్మదేవి, నీటిలో గంగాదేవి నివాసం ఉంటారు. అందుకని పండగ రోజు తలకి నూనె రాసుకుని తలస్నానం చేస్తే లక్షి ్మ, గంగా మాతల అనుగ్రహం సమృద్ధిగా లభిస్తుంది. ఇక ఉగాది భావాన్ని తెలిపేది ఉగాది పచ్చడి. జీవితంలో జరిగే వివిధ అనుభవాలకు ప్రతీక. జీవితం అన్ని అనుభవాలు కలిగినదైతేనే అర్థవంతం అని చెప్పే భావం ఇమిడి ఉంది. పచ్చడిలో ఉండే ఒక్కో పదార్థం ఒక్కో అనుభవానికి ప్రతీక. బెల్లం తీపి, ఆనందానికి సంకేతం. ఉప్పు జీవితంలో ఉత్సాహం, రుచికి సంకేతం. వేప పువ్వు చేదు, బాధ కలిగించే అనుభవాలకి సంకేతం. చింతపండు పులుపు, నేర్పుగా వ్యవహరించవలసిన పరిస్థితులు. పచ్చిమామిడి ముక్కలు వగరు కొత్త సవాళ్లు. కారం సహనం కోల్పోయేటట్టు చేసే పరిస్థితులు. ఇలా ఇది వైద్య పరంగా వ్యాధి నిరోధక శక్తిని ఇస్తుంది. ఇక పోతే ఉగాది పచ్చడి తినేటప్పుడు పటించవలసిన మంత్రం కూడా ఉంది. "త్యామష్ట శోక నరాభిష్ఠ/ మధుమాస సముద్వని భూమి/ శోక సంతప్తాం మామ/ సోకతదా గురు/". ఈ శ్లోకాన్ని చదువుతూ ఉగాది పచ్చడిని తినాలని పెద్దలు చెబుతారు. మధు మాసంలో వచ్చే సోక బాధలను మన దగ్గరకు రాకుండా చేయడానికి, బాధలు లేకుండా చూడాలని దేవుని కోరడమే ఈ శ్లోకం అర్థం.

ఈరోజు పంచాంగ శ్రవణం కూడా ముఖ్యం. ఇది వేద కాలం నుంచి ఆనవాయితీగా వస్తున్న ఆచారం. మనకు 15 తిథులు, ఏడు వారాలు, 25 నక్షత్రాలు, 27 యోగాలు, 11 కరణాలు ఉన్నాయి. వీటన్నింటి గురించి పంచాంగం వివరిస్తుంది. వీటితోపాటు నవగ్రహాల సంచారం, వివాహాది శుభకార్యాల ముహూర్తాలు, ధరలు, వర్షాలు, వాణిజ్యం... ఇలా ప్రజలకు అవసరమైన వాటికి అధిపతి ఎవరు, అందువల్ల కలిగే లాభనష్టాలు ఏమిటి అన్న విషయాలతో పాటు దేశం స్థితిగతుల్ని కూడా పంచాంగంలో ప్రస్తావిస్తారు. ఇలా ఈ ఐదు అంశాలను ప్రతినిత్యం అనుభవిస్తూ ఏ పని చేసినా మంచిగా చేయాలి, మంచి ఫలితాలను సాధించాలి, అందరికీ మంచిని పంచాలి ఇదే పండుగలోని పరమార్థం. ఇక ప్రకృతి పరంగా చూస్తే మోడువారిన చెట్లు చిగురిస్తూ పూల పరిమళాలతో గుభాళిస్తూ పుడమి తల్లిని పులకింపజేసే వసంత ఋతువు కూడా చైత్ర శుద్ధ పాడ్యము నుంచే మొదలవుతుంది. అలాగే ఉగాదితో వేసవికాలం మొదలవుతుంది కాబట్టి వేసవిలో సూర్యుడి నుంచి వెలువడే అధిక ఉష్ణోగ్రత వేడిని తట్టుకోవడా నికి పానకం లాంటి ద్రవపదార్థాల అవసరాన్ని ఇది గుర్తు చేస్తుంది. పెసరపప్పు ఇది శరీరానికి చల్లదనాన్ని ఇచ్చి వేసవి తాపం నుండి ఉపశమ నం కలిగిస్తుంది. ఇంతటి విశిష్ట కలిగిన ఈ "విశ్వావసు" ఉగాది నామ సంవత్సరం సర్వ జనులకు ఆయురారోగ్యాలు, ఆహ్లాదాలు, ఆనందాన్ని కలిగించి సంపదలు, సుఖమయ జీవనాన్ని అందించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే శక్తి గలదిగా ఉండాలని కోరుకుంటూ.. మిత్రులందరికీ శ్రీ విశ్వావసు నామ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు, జేజేలు, వందనాలు.

- పింగళి భాగ్యలక్ష్మి

# ఇంటికి 'పండగ' శోభ !

పండగంటేనే పచ్చపచ్చని తోరణాలు- రంగురంగుల పూలతో అలం కరించిన గుమ్మలు.. రంగవల్లికలతో తీర్చిదిద్దన ముంగిళ్లు.. ఇలా ప్రతి ఇల్లూ ఓ సరికొత్త కళను సంతరించు కుంటుంది. అలాంటి కొత్త సంవత్సరాది ఉగాది అంటే ఇంటి అలంకరణలో మరింత శ్రద్ధ వహిస్తుంటాం. అప్పుడు పండగ శోభ రెట్టింపవుతుంది. ఈ సంతోషం ఏడాదంతా మనతోనే ఉంటుంది. మరి శ్రీ విశ్వావసు సంవత్సర ఉగాదికి ఇంటిని ఎలా ముస్తాబు చేసుకోవాలో చూద్దాం.

**పచ్చటి తోరణాలు-ముచ్చటైన ముగ్గులు!..** పండగైనా, శుభకార్యమైనా, ఉదయాన్నే ఇంటి ముంగిట్లో ముచ్చటైన ముగ్గల్ని తీర్చిదిద్దడం మన సంప్రదాయం, అలాగే ఉగాది రోజునా ఇంటి ముంగిట్లో రంగులు, పూలతో ముగ్గులు తీర్చిదిద్దితే ఇంటికి సంగం పండగ కళ వచ్చేసినట్టే, ఇక ముగ్గు త్వరగా వేయడానికి మీలుగా ప్రస్తుతం వివిధ డిజైన్లలో రూపొందించిన రంగోలీ స్టెన్సిల్స్ మార్కెట్లో దొరుకుతున్నాయి. ఇక పండగ రోజున ఉదయాన్నే లేచి, తలస్నానంచేసి, కొత్త బట్టలు ధరించి.. ఇంటి గుమ్మాలకు పచ్చటి మామిడాకు తోరణాలు కట్టాలి. తద్వారా ఈ పచ్చటి



ఆకుల్లాగే మన సంసారం ఎప్పుడూ పచ్చగా, సుఖసంతోషాలతో, ఆయురారోగానయలతో, ధనధాన్యాలతో తులతూగు తుందని చాలామంది నమ్మకం! ఇక మామిడాకులతో పాటు పూల దండల్ని కూడా గుమ్మాలకు వేలాడదీయచ్చు. ఇక రాత్రి పూట పండగ శోభ ఉట్టపడేలా ఫ్లోరసెంట్ లైట్లతో ఇంటి ముంగిలిని అలంకరించచ్చు.

**.పూజకి ముస్తాబు ఇలా..** ప్రతి పండక్కి పూజగదికి చేసే అలంకరణే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంటుంది. ఉగాది రోజున కూడా దీన్ని కొనసాగిస్తుంటాం. ఉదయాన్నే చక్కగా తల స్నానం చేసిన తర్వాత పూజ గదిని శుభ్రం చేసి ముగ్గులు వేయాలి. ఆపై దేవుడి విగ్రహాలను శుభ్రం చేసి.. పసుపు, కుంకుమ, పూలతో అలంకరించాలి. అనంతరం గది గుమ్మానికి పచ్చటి మామిడాకులు కట్టి, పూలదండలతో అలంకరించాలి.ఇందులోనూ కాస్త వైవిధ్యం కోరుకునే వారు పూలు, మామిడాకులు కలిపి సరికొత్తగా లభిస్తున్న తోరణాలను ఇంటి గుమ్మానికి, పూజ గది గుమ్మానికి వేలాడదీస్తే పండగ శోభ ఉట్టిపడుతుంది. రాత్రిపూట శోభా యమానంగా కనిపించడానికి, చిన్న చిన్నఫ్లోరసెంట్ బల్బులను కూడా మందిరానికి అమర్చవచ్చు. అలాగే గుమ్మాలకు టెర్రాకోటాతో రూపొందించిన డోర్ హ్యాంగింగ్స్‌ని కూడ వేలాడదీయచ్చు. ఇక సాధారణంగా పూజగదిలో రోజూ ఇత్తడి సామగ్రిని ఉపయోగించడం మనకు అలవాటు! అయితే ఈ పండగ రోజున మీకు వీలుంటే వీటికి బదులుగా వెండి, రాగి వంటి వస్తువుల్ని వాడచ్చు. ఇక పూజ పూర్తయ్యాక నైవేద్యాల కోసం రాగి, చెక్కతో తయారుచేసిన ప్లేట్స్/ బౌల్స్ వంటివి ఎంచుకుంటే వింటేజ్ లుక్‌నీ తీసుకురావచ్చు.

**పూలతో కొత్త లుక్కు....** అలంకరణతో పాటు ఆహ్లాదం కోసం ఇప్పుడు చాలామంది ఇండోర్ ప్లాంట్స్‌ని పెంచుకోవడం కావనైపోయింది. అలాగే కొంతమంది బయటదొరికే ఫ్లవర్‌వాజుల్నీ ఇంట్లో అలంకరించుకుంటారు. అయితే ఈ పండగ సందర్భంగా వీటవిలో ఉండే ప్లాస్టిక్ పూలును తొలగించి.. చామంతి, బంతి.. వంటి నిజమైన పూలను అమర్చుకోవచ్చు. అంతేకాదు బయట దొరికే బ్లష్ ఫ్లవర్స్‌నీ మధ్యమధ్యలో చేర్చుకుంటే మరింత ఆకర్షణీయంగా ఉంటుంది. ఇక ఇంటి ముంగిట ఏర్పాటు చేసే పాత్రలోనూ నీళ్ల మార్చి రంగురంగుల పూలతో అలంకరిస్తే ఇంటికొచ్చే అతిథులకు స్వాగతం పలికినట్లుగా ఉంటుంది. ❐



## మన ఉగాది ముచ్చట్లు

ఉగాది ఆగమనం తెలుగోళ్లకు సంతోషం
తెలుగువారి తొలిపండుగ తెలుగుజాతి పెద్దవేడుక
చైత్రమాసం ఆరంభం వసంతకాలం ప్రారంభం
ఋతువు మార్పు కొత్త సంవత్సరం మొదలు
మల్లెల గుబాళింపులు కోకిలల కుహూకుహూలు
పంచాగ శ్రవణాలు, షడ్రుచుల ఆరగింపులు
కవితల సమ్మేళనాలు కవులకు సన్మానాలు
శుభాకాంక్షలు చెప్పటాలు, కలసి యుగాదిసంబరాలు
కొత్తబట్టల దరించటం
గడపలకు తోరనాలుకట్టటం
కొత్తకోడళ్ళు కోదరికానికిరావటం
సలిబిండిపందేరాలు ఉగాది సంప్రదాయం
గుళ్లల్లో పూజలు దేవుళ్ల ఊరేగింపులు
భాజాభజంత్రీలు భజనలు
కోలాటకోలాహలాలు మధుమాసమాదుర్యాలు
విశ్వావసు ఉగాదికి ఆహ్వానం పలుకుదాం
నూతన సంవత్సరాన్ని ఆనందంగా గడుపుకుందాం

- గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్

## ఉగాది ఉషోదయం

తెలుగుదనం నిండుగా వెలుగొందిన
తెలుగువారి తొలి పండగ ఉగాది
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
కొత్త ఆశలకు కొంగ్రొత్త కాంక్షలకు
మధుర ఊహలకు
సుమధుర భావాలకు
తీయని అనుభవాలకు నాంది
నవ జీవనానికి పునాది
ఆ శుభ మూహూర్తమే ఉగాది
వసంతాన్ని ఆహ్వానిస్తూ
మామిడి నవ్వుతోంది
కొత్త చిగుళ్ళతో కోయిల పాడుతోంది
కమ్మని రాగాలతో
షడుచుల కమ్మదనం
కష్ట జీవులకు శుభదినం
శ్రావ్యమైన పంచాంగ శ్రవణం
ఉగాది పండుగ చిహ్నాలు
ఉగాది ఉషోదయం
తెలుగునాట శుభోదయం

- కాయల నాగేంద్ర

# మొటిమల్ని తగ్గించే 'కలబంద' ప్యాక్

చర్మానికి చల్లనాన్ని అందించడమే కాదు.. ముఖంపై ఏర్పడిన మొటిమలు, మచ్చలను తగ్గించడంలోనూ కలబందను మించిన ఔషధం మరొకటి లేదని చెప్పచ్చు. అందుకే దీన్ని వివిధ రకాల సౌందర్య ఉత్పత్తుల తయారీలో ఉపయోగిస్తారు. ఈ కలబందతో పాటు ఇంట్లో లభించే కొన్ని పదార్థాలను కలిపి ఫేస్‌ప్యాక్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం..

**కావాల్సినవి:** కలబంద గుజ్జు -మూడు టేబుల్ స్పూన్లు పసుపు- రెండు టేబుల్స్పూన్లు, 'రోజ్ వాటర్- రెండు టేబుల్ స్పూన్ శనగపిండి - టేబుల్ స్పూన్



**ప్యాక్ తయారీ:** కలబంద గుజ్జు, పసుపు, రోజ్ వాటర్,.. ఈ మూడింటినీ గ్రైండర్లో వేసి మిక్సీ పట్టుకోవాలి. ఆపై ఇందులో శెనగపిండి వేసి మరోసారి మిక్సీ పట్టుకోవాలి. అవసరమైతే ఇందులో ఇంకాస్త రోజా వాటర్ లేదంటే శినగపిండి వేసుకొని పేస్ట్ చేసుకోవాలి. 20 నిమిషాల్లో ఉంచి.. ఆపై గోరువెచ్చటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి.

ఇలా చేయడం వల్ల మొటిమల సమస్యను ఇట్టే తగ్గించు కోవచ్చంటున్నారు నిపుణులు. ❐

# పండగ పని తేలికిక !

పండగ వస్తుం దంటే గవ్వలు చేయాలి. అరిసెలు వండాలి. కజ్జికాయలు చేయాలి కదా!



పూర్వ అంటే పెద్ద కుటుంబాలు, తలోచేయి వస్తే చకచకా వంటలు అయిపోయేవి. మరిప్పుడు అన్నీ చిన్న కుటుంబాలు కదా! అందుకే ఆన్‌లైన్‌లో అవసరమైన పరికరాలు తీసుకోండి. చకచకా వంటకాలు కానిచ్చేయండి.

అదిరసం ప్రెస్సర్: అదిరసాలు అంటే అరిసెలు. వీటిని నూనెలో వేయించిన తర్వాత దానిలో నూనెంతా పోయేలా బలంగా ఒత్తాలి కదా! మామూలుగా అయితే రెండు చిల్లుల గరిటెల మధ్యలో ఉంచి ఒత్తుడి. నూనెంతా బయటకు పోయేలా. అలా చేసేటప్పుడు నూనె మీదికి చిందినా చిందొచ్చు. అలా జరగకుండా ఉండాలంటే.. ఈ ప్రెస్సర్ మధ్యలో ఉంచి పైనున్న పిడితో ఒత్తితే చిల్లుల నుంచి నూనెంతా బయటకు పోతుంది. పిల్లలు ఇష్టపడే గవ్వలు, కజ్జికాయలు చేయడానికి చెక్కలు, కజ్జికాయ మేకర్లు, గులాబీ గుత్తులు కూడా ఎక్కువ వెతకాల్సిన అవసరం లేకుండా ఆన్‌లైన్‌లో దొరుకుతున్నాయి. ❐

# తెలుసుకుందాం.



♦ ప్రపంచంలో అత్యధిక మహిళా అక్షరాస్యత రేటు ఉన్న దేశం తైవాన్ ఆట. అత్యధిక విద్యా వంతులైన మహిళలు ఉన్నది ఐర్లాండ్ లోనట.

♦ సైన్స్ విభాగంలో భార తీయ మహిళలు ఊహించని శిఖరాలను అధిరోహించారు. తింగ వివక్ష పరిమిత అవకాశాలు.. వీటి మధ్యనే తమ కలల్ని నిజం చేసుకుం టున్నారు. ❐

# 'రాబిన్‌హుడ్' సక్సెస్ మీట్

హీరో నితిన్ సమ్మర్ క్లీన్ ఫ్యామిలీ బ్లాక్ బస్టర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయిక గా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమా ని మైత్రి మూవీ మేకర్స్ హై బడ్జెట్‌తో నిర్మించారు. ఈ చిత్రం లో నట కిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఆస్ట్రేలియా డైనమిక్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ప్రత్యేక అతిథి పాత్రలో నటించారు. మార్చి 28న విడుదలైన ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా బ్లాక్ బస్టర్ రెస్పాన్స్‌తో హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో సక్సెస్ ఫుల్ రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్‌మీట్ నిర్వహిం చారు. ప్రెస్ మీట్‌లో డైరెక్టర్ వెంకీ కుడుముల మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. రిలీజ్ అయిన మా రాబిన్ హుడ్ సినిమాకి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. మేము రెండు థియేటర్స్‌ని విజిట్ చేశాము. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. నితిన్ పెర్ఫార్మెన్స్‌తో పాటు వెన్నెల కిషోర్ రాజేంద్రప్రసాద్ ట్రాక్‌ని హిలేరియస్‌గా ఎంజాయ్ చేస్తున్నారు. అలాగే క్లైమాక్స్‌లో వచ్చే ఎమోషన్, ట్విస్ట్ ల గురించి గొప్పగా మాట్లాడు తున్నారు. ఆడియన్స్ రియాక్షన్ చూస్తున్న ప్పుడు చాలా హ్యాపీగా అనిపించింది. సినిమాని చిన్నపిల్లలు కూడా చాలా ఎంజాయ్ చేస్తున్నారు. వార్నర్ క్యామియోకి కూడా చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఆయన ఎంట్రీకి థియేటర్ అదిరిపోయింది. ఇది ఫ్యామిలీ అందరికీ నచ్చే సినిమా. ఈ ఉగాదికి చాలా మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ అవుతుంది. అందరూ థియేటర్స్‌కి వెళ్లి సినిమా చూడండి. ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు అన్నారు. నిర్మాత వై రవిశంకర్ మాట్లాడుతూ, రిలీజ్ అయిన మా రాబిన్ హుడ్ సినిమాకి ప్రేక్షకులనుంచి అద్భుతమైనటువంటి రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా ఉంది. మేము సినిమాని థియేటర్స్‌లో చూసి వచ్చాం. ఆడియన్స్ అందరూ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. ఇదిఅడిటోరియంలో సూపర్‌హిట్ సినిమా. థియేటర్స్‌లో అందరూ ఎంజాయ్ చేసే క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టై నర్. ఫ్యామిలీయాత్ అందరూ వెళ్లి ఎంజాయ్ చేసే సినిమా. ఇందులో మంచి కథతో పాటు బ్యూటిఫుల్ సాంగ్స్ ఎంటర్టై న్మెంట్ ఫైట్స్ అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి. ఈ సినిమా సమ్మర్‌కి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా నిలుస్తుందని నమ్ముతున్నాం. గ్రాడ్యుల్‌గా ఈ సినిమా పెరుగుతూ వెళ్తుందని గట్టిగా నమ్ముతున్నాం. డిస్ట్రిబ్యూ టర్స్ అందరు కాల్ చేసి చాలా బాగుందని చెప్పారు. ప్రతి షోకి కలెక్షన్స్ ఇంప్రూవ్ అవుతున్నాయి. సినిమా ఖచ్చితంగా విన్నర్ అవుతుందని నమ్ముతున్నాం.



# అల్లు అర్జున్ 22ఏళ్ల నటప్రస్థానం పూర్తి

వినుగునా వీడి..విజయంకోరి.. విరామం ఎరుగక పనిచేయలోయ్.. అసాధ్య మనేది అసలే లేదని, చరిత్ర నేర్పెను పవిత్ర పాఠం అన్న కవి మాటలు లక్ష్యం దిశగా పయనం సాగించే ప్రతి వ్యక్తి విషయంలో అక్షర సత్యాలు. విజయ మనేది ఏ ఒక్కర్ని రాత్రికి రాత్రే వరించదు. తన బలము, బలహీనతలను బేరీజు వేసుకుని, జయ పజయాలను సమానంగా స్వీకరిస్తూ.. ఉన్నత లక్ష్యాన్ని సాధించాలనే పట్టు దలతో శ్రమించే వ్యక్తులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు. ఆత్మ విశ్వాసంతో, సంకల్పంతో సాధించలేనిది ఏమీ లేదు అని నిరూపి స్తారు. సరిగ్గా పైన చెప్పిన విషయాలు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ విష యంలో అక్షర సత్యాలు. ఈ రోజు ఆయనకు ఐకాన్ స్టార్ అనే కిరీటం, ప్రపంచ స్థాయి గుర్తింపు, ఉత్తమ నటుడిగా నేషనల్‌అవార్డు.. ఇవన్నీ రాత్రికి రాత్రే వరించ లేదు.. దీని వెనుక 22ఏళ్ల పట్టు దల, ఆత్మవిశ్వాసం, అనుకున్నది సాధించాలనే తపన అతన్ని కార్యో న్ముఖుడిని చేసింది. గంగోత్రిసమయంలో ఆయన ఓసాధారణ హీరో.. ఇప్పుడు ప్రపంచస్థాయి గుర్తింపు, భారతదేశంలో అత్యున్నత స్థానంలో ఉన్న హీరోల్లో ఒకరిగా నిలిచాడు. పుష్ప2 చిత్రంతో భారతదేశంలోనే అత్యధిక వసూళ్లు సాధించిన తొలిచిత్రంగా సరికొత్త రికార్డును నెలకొల్పి విజయపథంలో దూసుకెళ్లిన ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ తొలి చిత్రం గంగోత్రి విడుదలై నేటికి 22 ఏళ్లు అంటే నటుడిగా ఐకాన్‌స్టార్ 22 ఏళ్లు పూర్తిచేసుకున్నాడు.



గంగోత్రి సినిమాతో తన సినీ ప్రయాణాన్ని ప్రారంభించిన అల్లు అర్జున్, తనపై వచ్చిన విమర్శలను సవాల్‌గా తీసు కున్నాడు. మలి చిత్రం ఆర్యలో తన మేకోవర్‌తో అందర్ని ఆశ్చర్య పరిచాడు. ఆ చిత్రంలో వన్‌సైడ్ లవర్ ఆర్యగా ఆయన నటనకు వచ్చిన ప్రశం సలు అన్నీ ఇన్నీ కావు. ఇక ఈ చిత్రమే ఆయన కెరీర్‌కు టర్నింగ్ పాయింట్ నిలిచింది. ఇక సినిమా సినిమాకు ఇంతింతయి, నటుడింతయి అన్న చందాన తన స్టార్‌డమ్‌ను పెంచుకుంటూ ఎవరూ ఊహించని ఉన్నతస్థానంలో నిలిచాడు. ఈ రోజు ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ అంటే క్రేజీ పాన్ ఇండియా స్టార్, ఆయన డేట్స్ కోసం బాలీవుడ్ కూడా ప్రముఖ నిర్మాణ సంస్థలు, దర్శకులు వెయిట్ చేస్తున్నారంటే ఆయన క్రేజ్ ఎలాంటిదో ప్రత్యేకంగా చెప్పా ల్సిన అవసరం లేదు. ఇక అల్లు అర్జున్ ఆర్య2, పరుగు, బన్నీ, హ్యాపీ, వంటి కమర్షియల్ సినిమాల మధ్యలో వేదం వంటి కాన్సెప్ట్ ఓరియెంటెడ్ సినిమాలో నటించి నటుడిగా మరో మెట్టు ఎదిగాడు. అంతేకాదు తెలుగు సినీ పరిశ్రమలో మొట్టమొదటి సారి సిక్స్ ప్యాక్ బాడీ చూపించిన హీరోగా దేశ ముదురు లో కనిపించి అందరిని సంభ్ర మాశ్చర్యాలకు గురి చేశాడు. అప్పట్లో ఆయన సిక్స్ ప్యాక్ హాట్ టాపిక్‌గా మారింది.

# 'అర్జున్ S/O వైజయంతి' ఫస్ట్ సింగిల్

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్ర లో కనిపిస్తున్నారు. ఈ యాక్షన్‌ప్యాక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండ బోతున్నాయి. ప్రదీప్ చిలుకూరిదర్శకత్వం వహించి న ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్ లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఇటీవలే రిలీజ్ చేసిన టీజర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్‌ని కిక్ స్టార్ట్ చేయబోతు న్నారు. ఈ సినిమా ఫస్ట్ సింగిల్ నయాల్టి సాంగ్‌ని మార్చి 31న రిలీజ్ చేస్తున్నారు. కళ్యాణ్ రామ్ స్టన్నింగ్ క్లాస్ లుక్‌లో, ఉర్రూతలూగించే మాస్ డ్యాన్స్ చేస్తూ కనిపించిన పోస్టర్ అదిరిపోయింది. బ్యాక్ డ్రాప్ లో కార్నివాల్ వాతావరణం, డ్యాన్స్ ట్రూప్ పండుగ వైబ్ ని పెంచుతోంది. నాయాల్టి మాస్ డ్యాన్స్ నంబర్ అని పోస్టర్ సూచిస్తోంది. ఈ సినిమా కోసం అజనీష్ లోక్‌నాథ్ బ్లాక్ బస్టర్ ఆల్బమ్ కంపోజ్ చేశారు. ఈ చిత్రంలో సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి రామ్ ప్రసాద్ సినిమాటోగ్రాఫర్ గా పని చేస్తున్నారు. ఎడిటింగ్ తమ్మిరాజు నిర్వహించగా, స్క్రీన్‌ప్లేను శ్రీకాంత్ విస్సా రాశారు. ఈ సినిమా రిలీజ్ డేట్ ని మేకర్స్ త్వరలో అనౌన్స్ చేస్తారు.

నటీనటులు: నందమూరి కళ్యాణ్ రామ్, విజయశాంతి, సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ప్రదీప్ చిలుకూరి, నిర్మాతలు: అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్ డీవోపీ: రామ్ ప్రసాద్, బ్యానర్లు: అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్, ఎడిటర్: తమ్మిరాజు, సమర్పణ: ముప్పా వెంకయ్య చౌదరి, స్క్రీన్ ప్లే: శ్రీకాంత్ విస్సా.



గౌరీ జి. కిషన్
నయా లుక్



# 'కథాసుధ' మీట్ ది ప్రెస్

కొత్త వారిని తయారు చేయడంలో ఆనందం వేరు. మంచి కథలకు, కొత్త టాలెంట్‌ని ఎంకరేజ్ చేయడానికి కథాసుధ గొప్ప వేదికఅన్నారు దర్శకేంద్రుడు కే రాఘవేంద్రరావు. కథాసుధకి సంబంధించిన టైటిల్, ప్రోమో లాంచ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. ఈ ఈవెంట్‌లో బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి, డైరెక్టర్ సతీష్ వేగ్నేశ, బివిఎస్ రవి, తనికెళ్ళభరణితో పాటు కథాసుధ టీం అంతా పాల్గొన్నారు. ప్రెస్‌మీట్‌లో దర్శ కేంద్రుడు కే రాఘవేంద్రరావు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. బిగినింగ్ డేస్‌లో దర్శకుడు కావాలని అవకాశాల కోసం చాలా ఇబ్బంది పడతాం. ఎన్నో సక్సెస్ఫుల్ సినిమాలు తీసిన తర్వాత నాకు ఒక ఆలోచన వచ్చింది. పాత నీరు వెళ్లి కొత్త నీరు రావడం సహజం. మనం ఫ్యూచర్ లో ఏం చేయాలి అని ఆలోచిస్తున్న ప్పుడు అప్పుడే ఈటీవీ కూడా స్టార్ట్ అయింది. ఈటీవీ ద్వారా రామోజీరావు, బాపినీడు, అజయ్ శాంతి అందరం కలిసి శాంతినివాసం సీరియల్ స్టార్ట్ చేశాం. కొత్త దర్శకుల్ని రచయితల్ని నటీనటుల్ని పరిచయం చేయొచ్చు అనే ఉద్దేశంతో చేసిన కార్యక్రమం ఇది. శాంతి నివాసం ద్వారా రాజమౌళిని పరిచయచేసి తర్వాత దర్శకుడిగా స్టూడెంట్ నెంబర్ వన్ సినిమాని చేయడం జరిగింది. దానికి బహుమతిగా రాజమౌళి బాహుబలి సినిమాని ఇచ్చారు. శాంతి నివాసం నుంచి ఇప్పుడు కలిసుందాం రా వరకు ఈటీవీకి నాకు ఆ అనుబంధం కొనసాగుతూనే ఉంది. యూట్యూబ్లో చాలా అద్భుతమైనటువంటి ప్రతిభావంతులు ఉన్నారు. ఇందులో నాలుగు ముప్పై నిమిషాల నిడివి గల సినిమాలు 17 రోజుల్లో తీశాం. కొత్త టాలెంట్‌ని ఎంకరేజ్ చేయడానికి కథా సుధా గొప్ప వేదిక. కొత్త దర్శకులు రచయితలు నటీనటులు దీంతో పరిచయం కావడం చాలా ఆనందంగా వుంది అన్నారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ప్రారంభమైన యాదాదిలోనే ఈటీవీ విన్ తనకంటూ ఒక డిఫరెంట్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. కుటుంబం అంతా కలిసి చూడదగ్గ హెల్దీ కంటెంట్ తో ఆకట్టుకుంటుంది. కథాసుధ చాలా గొప్ప ఆలోచన. మంచి కథలు, కొత్త ప్రతిభను తీసుకురావడానికి ఇది మంచి వేదిక. స్మాల్ స్క్రీన్ నుంచి బిగ్ స్క్రీన్‌కి వెళ్లాలని డ్రీమ్ అందరికీ ఉంటుంది. కానీ బిగ్ స్క్రీన్‌లో అద్భుతమైనటువంటి మరపురాని చిత్రాలను తీసిన దర్శ కేంద్రుడు రాఘవేంద్రరావు కొత్త ప్రతి పని ప్రోత్సహించడానికి ముందుకు రావడం నాకు చాలా ఇన్స్పైరింగ్‌గా అనిపించింది. ఆయన్ని చూసి చాలా నేర్చుకోవాలి. ఆయన తపనకి హ్యాట్సాఫ్.



# తెలుగు సినిమా అభివృద్ధిలో నా వంతు కృషి

కథా బలమున్న చిత్రాల్లో నటిస్తూ తెలుగు సినిమా అభివృద్ధిలో ఒక స్టార్ హీరోగా తన వంతు కృషి చేస్తానని అన్నారు హీరో విజయ్ దేవరకొండ. టీవీ9 ఢిల్లీలో నిర్వహించిన వాట్ ఇండియా థింక్స్ టుడే కార్యక్రమంలో గెస్ట్‌గా పాల్గొన్నారు విజయ్ దేవరకొండ. హీరోగా తన సక్సెస్, గ్లోబల్‌గా తెచ్చుకున్న గుర్తింపు, పాన్ ఇండియా ట్రెండ్‌లో టాలీవుడ్ క్రియేట్ చేస్తున్న సెన్సేషన్ వంటి అంశాలతో పాటు తన కొత్త సినిమా "కింగ్ డమ్" విశేషాలు ఈ కార్య క్రమంలో తెలిపారు విజయ్ దేవరకొండ.హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, హీరోగా గ్లోబల్ గుర్తింపు తెచ్చుకోవడం, ఇంతమంది అభి మానం పొందడం మాటల్లో చెప్పలేని సంతో షాన్నిస్తోంది. ఎంతోమంది ప్రతిభావంతులు ఉన్నా, ఏ కొద్ది మందికో దక్కే అవకాశమిది. మనం అన్నిసార్లూ సక్సెస్ ఫుల్ సినిమాలు చేయకపోవచ్చు. కానీ ప్రతి సందర్భంలో ప్రేమిం చే ఫ్యాన్స్ ఉండటం నా అదృష్టం. స్టార్‌గా ఎదిగిన తర్వాత నాలో కలిగిన ఫీలింగ్ ఒక రిలీఫ్ లాంటిది. మనం సాధించాల్సింది సాధిం చిన తర్వాత దక్కే సంతృప్తి అది. ఇప్పుడున్న టెక్నాలజీలో ప్రపంచం చాలా చిన్నదైంది. మనం రీ డ్రామాస్ చూస్తున్నాం, కొరియన్ బీటీఎస్‌ను ఇష్టపడుతున్నాం. అలాంట ప్పుడు సౌత్ సినిమాను నార్త్ ప్రేక్షకులు అభిమా నించడంలో ఆశ్చర్యం లేదు. సక్సెస్, ట్రెండ్ అనేది ఒక సర్కిల్ అయితే అందులో ఇప్పుడు టాలీవుడ్ వంతు వచ్చింది. రేపు మరో ఇండస్ట్రీ లీడ్ తీసుకోవచ్చు. మనదగ్గర ప్రతిభావంతులైన దర్శకులు ఉన్నారు. నేను ప్రతి ఒక్కరితో వర్క్ చేయాలని అనుకుం టున్నా. దర్శకులు నాగ్ అశ్విన్, తరుణ్ భాస్కర్, సందీప్ రెడ్డి వంగా తమ మొదటి సినిమా నాతో చేశారు. ఇవాళ నేనిక్కడ ఉన్నానంటే వారి కాంట్రి బ్యూషన్ ఎంతో ఉంది. రాజమౌళి బాహుబలి తీసినప్పుడు అదొక పెద్ద రిస్క్. దాని ఫలితం ఎలా ఉంటుందో తెలియదు కానీ సాహసం చేశారు. ప్రతి ఇండస్ట్రీ ఇలాంటి స్ట్రగుల్ పడాలి. అప్పుడే ట్రెండ్ క్రియేట్ చేయగలదు. నా కొత్త సినిమా "కింగ్ డమ్" టీజర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. తెలుగులో తారక్ అన్న, తమిళంలో సూర్య, హిందీలో రణ్ బీర్‌కపూర్ తమ వాయిస్ లతో మా టీజర్‌ను మరింత ఎఫెక్టివ్‌గా చేశారు. వారి వాయిస్ వల్ల మా టీజర్ ఇంకా బాగా ఆడియెన్స్‌కు రీచ్ అయ్యింది. టాలీవుడ్ సక్సెస్‌లో నా వంతు కృషి చేయాలని ప్రయత్నిస్తున్నా అన్నారు.



# యూనిక్ స్టోరీ, స్క్రీన్ ప్లేతో వస్తున్న మూవీ '28$^{0}$సి'

పొలిమేర చిత్రం విజయంతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు డా. అనిల్ విశ్వనాథ్. ఆయన దర్శకత్వం వహించిన మొదటి సినిమా "28$^{0}$ది" ఏప్రిల్ 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఎమోషనల్‌గా సాగే అద్భుతమైన ప్రేమ కథతో తెరకెక్కిన ఈ చిత్రంలో నవీన్ చంద్ర హీరోగా నటించగా.. షాలినీ వడ్నికట్టి హీరోయిన్‌గా కనిపించనుంది. "28$^{0}$ది" చిత్రాన్ని వీరాంజనేయ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ప్రొడ్యూసర్ సాయి అభిషేక్ నిర్మిస్తున్నారు. జరిగిన ఇంట ర్వ్యూలో ఈ మూవీ హైలైట్స్ తెలిపారు డైరెక్టర్ డా.అనిల్ విశ్వనాథ్. "28$^{0}$ది" సినిమాతో నాకు ఎమోషనల్ కనెక్షన్ ఉంది. ఇది మొదటి సినిమా. స్క్రిప్ట్‌ను బాగా లవ్ చేశాను. 2017లో స్టార్ట్ చేశాం. క్వాలిటీ పరంగా రాజీ పడకపోవడంతో బడ్జెట్ పెరిగింది. 2020 మేలో రిలీజ్ చేయాలని ప్లాన్ చేశాం. మార్చిలో లాక్ డౌన్ వచ్చింది. ఆ తర్వాత సినిమాల రిలీజ్‌ల పరిస్థితి ఎలా మారిందో మీకు తెలుసు. ఓటీటీకి ఆఫర్స్ వచ్చాయి గానీ మేము సినిమాకు పెట్టిన ఖర్చుకు వారు ఆడిగిన రేట్ కు సంబంధం లేదు. అందుకే మూవీని ఓటీటీకి ఇవ్వలేదు. పైగా మా సినిమాను థియేటర్స్ లో రిలీజ్ చేసుకోవాలనే కోరిక ఉండేది. ఏది జరిగినా మన మంచికే అనుకుంటా. "28$^{0}$ది" సినిమా ఇప్పుడు రిలీజ్ కావడం వల్ల మంచే జరిగిందని భావిస్తా, ఇద్దరు మెడికల్ స్టూడెంట్స్ మధ్య జరిగే ప్రేమ కథ ఇది. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, సూపర్ న్యాచురల్ షేడ్స్ ఉంటాయి. మెడికల్‌గా "28$^{0}$ది" అనే అంశాన్ని కథలో మిక్స్ చేశాం. బ్రెయిన్ డ్యామేజీ అయిన వారు ఎక్కువ వేడి, చల్లదనం తట్టుకోలేరు. అది థియరీగా ఉంది. ఈ అంశాన్ని సినిమా కోసం ఎఫెక్టివ్‌గా ఉపయోగించాం. టైటిల్ కనిపించే ప్రశ్నార్థకం మిమ్మల్ని సినిమా చివరి వరకు క్యూరియాసిటికి గురిచేస్తుంది. ఈ సినిమాను మొదట అడివి శేష్ కోసం అనుకున్నాం. అయితే శేష్ క్షణం తర్వాత బిజీ అవడం వల్ల కుదరలేదు. నవీన్ చంద్రకు స్క్రిప్ట్ చెబితే ఆయనకు బాగా నచ్చి చేసేందుకు ముందుకొచ్చారు. జార్జియాలో 25 డేస్ షూటింగ్ చేశాం. ఆ షెడ్యూల్ కోసం మేము పడిన కష్టం మాటల్లో చెప్పలేను. అనివార్య కారణాలతో రెండుసార్లు జార్జియాకు వెళ్లకుండా అధికారులు తిరిగి పంపేశారు. థర్డ్ టైమ్ మేము అక్కడికి వెళ్లి షూట్ చేయగలిగాం. మూడోసారి కెమెరా కిట్స్ ఉన్నబ్యాగులు మిస్ అయ్యాయి. జార్జియాలో షాపింగ్ చేసి వాటిని కొని షూటింగ్ చేశాం. ఇలాంటి ఎక్స్‌పీరి యన్స్‌లు చాలా ఉన్నాయి కాబట్టే "28$^{0}$ది" సినిమా అనుభవా లతో పుస్తకం రాయాలని అనుకున్నా. "28$^{0}$ది" రిలీజ్ ఆగి పోయినప్పుడు నా పర్సనల్, ప్రొఫెషనల్ కెరీర్ ప్రశ్నార్థకంలో పడింది. ఈ మూవీలో నేను కూడా ఇన్వెస్ట్ చేసి ఉన్నాను. సినిమా రిలీజ్ ఆగిపోయి నెక్స్ట్ ఏంటి అనే డైలమాలో ఉండేవాడిని.



డా.అనిల్ విశ్వనాథ్


# టీనేజ్ లవ్ స్టోరీ 'మధురం'

యంగ్ హీరో ఉదయ్ రాజ్, వైష్ణవి సింగ్ జంటగా శ్రీ వెంకటేశ్వర ఎంటర్ టైన్మెంట్ పతాకంపై రాజేష్ చికిలే దర్శకత్వంలో అభిరుచి గల నిర్మాత యం.బంగార్రాజు నిర్మించిన చిత్రం మధురం. ఎ మెమొరబుల్ లవ్ అనేది ట్యాగ్ లైన్. టీనేజ్ లవ్ స్టోరీగా తెరకెక్కిన ఈ చిత్రం.. ఇప్పటికే షూటింగ్‌తో సహా పోస్ట్ ప్రొడక్షన్ కార్య క్రమాలు కూడా పూర్తి చేసుకుని విడుదలకు రెడీ అవుతోంది. ఏప్రిల్ 18న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో ఉదయ్ రాజ్ మాట్లాడుతూ, శ్రీ వెంకటేశ్వర ఎంటర్ టైన్మెంట్స్ అధినేత బంగార్రాజు ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చి ఎక్కడా కాంప్ర మైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నిర్మించా రు. అలాగే దర్శ కుడు రాజేష్ అత్యద్భుతంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిం చారు. మా కెమెరామెన్ మనోహర్ ఎక్సలెంట్ ఫోటోగ్రఫీ చేశారు. అలాగే మా మ్యూజిక్ డైరెక్టర్ వెంకీ వీణ సూపర్బ్ సాంగ్స్ ఇచ్చారు. మధురం ఎ మెమొరబుల్ లవ్.. ఇట్స్ ఎ క్లీన్ యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్, అందరూ ఎంజాయ్ చేసే విధంగా ఈ చిత్రం ఉంటుంది. ఈ సినిమా నాకు టర్నింగ్ పాయింట్ అవు తుంది" అనిఅన్నారు. చిత్ర దర్శకుడు రాజేష్ చికిలే మాట్లా డుతూ, 1990 నేపథ్యంలో జరిగే టీనేజ్ లవ్ స్టోరీ ఇది. అప్పటి స్కూల్ వాతావరణం, ఆటలు, అల్లర్లు, గొడవ లు ఎలా ఉండేవో నేటి తరానికి కళ్ళకు కట్టిన్నట్లు చూపిస్తూ.. ఈ చిత్రాన్ని తెరకెక్కించడం జరి గింది. సినిమా చూశాక అప్పటి వాళ్ళ స్కూల్ డేస్.. కాలేజ్ డేస్ గుర్తుకు తెచ్చేలా ఈ మూవీ ఉంటుంది. ఎంతో కష్ట పడి ఈ చిత్రాన్ని రూపొందించాం. మా నిర్మాతబంగార్రాజు మా వెన్నంటే ఉండి సపోర్ట్ చేస్తూ ఎంకరేజ్ చేశారు. అలాగే మా డిఓపి మనోహర్ బ్యూటిఫుల్ విజువల్స్ ఇచ్చాడు. ఈ సినిమా ప్రతి ఒక్కరికి కనెక్ట్ అయ్యే లా ఉంటుంది') అని చెప్పారు.నిర్మాత యం బంగార్రాజు మాట్లాడుతూ, "రొమాంటిక్ లవ్ ఎంటర్ టైనర్ గా ఈ చిత్రాన్ని తెరకెక్కిం చాం. పోస్ట్ ప్రొడక్షన్ సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్నాం. ఏప్రిల్ 18న సినిమా విడు దల చేస్తు న్నాం అన్నా రు.



# 'ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ' టైటిల్ పోస్టర్

మురళీ మోహన్, ఆమని ప్రధాన పాత్రధారులుగా ఉషారాణి మూవీస్ బ్యానర్ మీద వల్లూరి రాంబాబు నిర్మాతగా టి.వి. రవి నారాయణ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ'. ఈ చిత్రానికి రాహుల్ శ్రీవాస్తవ్ కెమెరామెన్‌గా పని చేశారు. కార్తిక్ కోడకండ్ల సంగీతాన్ని అందించారు. ఎం. రవి కుమార్ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేశారు. ఈ మూవీ టైటిల్ పోస్టర్ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంబికా కృష్ణ, రేలంగి నరసింహారావు వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అనంతరం అంబికా కృష్ణ మాట్లాడుతూ, 'డొక్కా సీతమ్మ లాంటి మహనీయులైన కథతో సినిమా తీస్తుండటం గొప్ప విషయం. ఇలాంటి గొప్ప వ్యక్తుల్ని, విషయాల్ని సినిమాల ద్వారా చూపిస్తే అందరికీ తెలుస్తుంది. ఇలాంటి వారి గురించి జనాలకు తెలియాలి. నాలుగు వందల ఎకరాలు అమ్మేసి అందరికీ అన్నం పెట్టిన మహనీయురాలు. మురళీ మోహన్ మాట్లా డుతూ, 'డొక్కా సీతమ్మ వంటి మహనీయురాలి కథతో సినిమాను చేస్తున్నాం. అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది. వచ్చిన ప్రతీ ఒక్కరికీ కడుపునిండా అన్నం పెట్టి పంపే వారు. ఇలాంటి గొప్ప వారి గురించి ప్రస్తుత తరానికి తెలియాలి. డైరెక్టర్ రవి చాలా రీసెర్చ్ చేసి ఈ కథను తయారు చేశారు. ఆమని చాలా మంచి ఆర్టిస్ట్. అలాంటి గొప్ప ఆర్టిస్ట్‌కు డొక్కా సీతమ్మ పాత్ర వచ్చింది. ఆమనికి ఈ సినిమాతో జాతీయ అవార్డు రావాలి. అందరూ ఈ సినిమాను చూడాలి. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్' అని అన్నారు. ఆమని మాట్లాడుతూ, 'దర్శకుడు వచ్చి డొక్కా సీతమ్మ గారి కథను చెప్పారు. నేను బెంగళూర్‌కు చెందిన వ్యక్తిని. నాకు ఆమె గురించి ఎక్కువగా తెలీదు. దర్శకుడు కథ చెప్పిన తరువాత గూగుల్‌లో ఆమె గురించి సర్చ్ చేశాను. ఆవిడ ఎంత గొప్ప వ్యక్తి అన్నది నాకు అర్థమైంది. ఇలాంటి పాత్రలను చేయాలంటే రాసి పెట్టి ఉండాలి. ఇలాంటి పాత్ర దొరకడం నా అదృష్టం అన్నారు. నిర్మాత రాంబాబు మాట్లాడుతూ, 'డొక్కా సీతమ్మ గారి కథను, చరిత్రను అందరికీ చెప్పాలనే ఉద్దేశంతోనే ఈ సినిమాను తీస్తున్నాం. డొక్కా సీతమ్మగా ఆమని నటన అందరినీ ఆకట్టుకుంటుంది. త్వరలోనే ఈ చిత్రం ఆడియెన్స్ ముందుకు రానుంద'ని అన్నారు. రేలంగి నరసింహా రావు మాట్లాడుతూ, 'డొక్కా సీతమ్మ లాంటి మహనీయుల కథను సినిమాగా అనుకోవడమే పెద్ద సాహసం అన్నారు.






# టెన్నిస్ మాస్టర్స్ టోర్నీలో సెమీస్‌కు జోకోవిచ్

**న్యూఢిల్లీ:** సెర్బియా టెన్నిస్ స్టార్ నొవాక్ జోకోవిచ్ సెమీస్‌కు చేరాడు. ఇదే సమయంలో అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. మయామి ఓపెన్ ఏటీపీ-1000 మాస్టర్స్ టోర్నీలో సెమీస్‌కు చేరిన పెద్ద యస్కుడిగా జోకోవిచ్ నిలిచాడు. గతంలో ఈ రికార్డు స్విట్జర్లాండ్‌కు చెందిన రోజర్ ఫెదరర్ పేరిట ఉంది. 37 ఏళ్ల జోకోవిచ్ ఫ్లోరిడాలో జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో 6-3, 7-6 (7/4)తో అమెరికాకు చెందిన సెబాస్టియన్ కోర్డాపై విజయం సాధించాడు. 1 గంట 24 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో నాలుగో సీడ్ జోకోవిచ్ 11 ఏఎస్‌లు కొట్టగా, కోర్డా ఏడు ఏస్‌లకు పరిమితమయ్యాడు. సెర్బియా వీరుడు రెండు బ్రేక్ పాయింట్లు కాచుకోవడంతో పాటు, ఒక దశలో వరుసగా 12 పాయింట్లు సాధించి ఆధిక్యం కనబర్చాడు. ఇప్పటికే ఆరుసార్లు మయామి ఓపెన్ టైటిల్ చేజిక్కించుకున్న జోకోవిచ్ ఏడోసారి ఛాంపియన్‌గా నిలిచేందుకు రెండడుగుల దూరంలో ఉన్నాడు. సీజన్ ఆరంభ గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియా ఓపెన్ మధ్యలో గాయం కారణంగా తప్పుకున్న జోకోవిచ్ ఇటీవలే ఇండియన్ వెల్స్ టోర్నీ తొలి రౌండ్‌లో పరాజయం పాలయ్యాడు. గ్రాండ్‌స్లామ్ చాంపియన్ పీటర్ కోర్డా కుమారుడైన సెబాస్టియన్ కోర్డా రెండో సెట్ ఆరంభంలో 4-1తో ఆధిక్యంలో నిలిచినా, దాన్ని చివరి వరకూ కొనసాగించ లేకపోయాడు. మరోవైపు మహిళల సింగిల్స్‌లో ప్రపంచ నంబర్ వన్, బెలారస్‌కు చెందిన సబలెంక 6-2, 6-2తో ఇటలీకి చెందిన జాస్మిన్ పావోలినిపై గెలుపొందింది. తద్వారా తొలిసారి మయామి ఓపెన్ ఫైనల్లో అడుగుపెట్టింది.




## ఇండియన్ అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రీలో..
# గుర్విందర్‌కు పసిడి పతకం

న్యూఢిల్లీ: పంజాబ్ అథ్లెట్, 24 ఏళ్ల స్ప్రింటర్ గురిందర్వీర్ 100 మీటర్ల రేసులో కొత్త జాతీయ రికార్డును నెలకొల్పాడు. అంతే కాకుండా పసిడి పతకంతో మెరిశాడు. బెంగళూరులో జరిగిన ఇండియన్ గ్రాండ్ ప్రిక్స్ 1లో అతను నేషనల్ రికార్డు సాధించాడు. 100 మీటర్ల రేసును 10.20 సెకన్లలో పూర్తి చేసి పసిడి పతకంతో మెరిశాడు. 2023 అక్టోబర్లో మణికంఠ హోబ్లిధర్ నెలకొల్పిన 10.23 సెకన్ల నేషనల్ రికార్డును గురిందర్వీర్ సింగ్ బద్దలుకొట్టాడు. ఈ ప్రదర్శన కంటే ముందు అతనికి 2021లో 10.27 సెకన్లు పర్సనల్ బెస్ట్గా ఉండేది. తాజా ఈవెంట్ ఫైనల్లో గురిందర్వీర్, హోబ్లిదర్ స్వర్ణ పతకం కోసం పోటీపడ్డారు. గురిందర్వీర్ 10.20 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని కొత్త జాతీయ రికార్డు సృష్టించడంతోపాటు స్వర్ణ పతకం సాధించాడు. హోబ్లిదర్ 10.22 సెకన్లతో రెండో స్థానంలో నిలువగా, అమ్లాన్ బోర్గోహైన్ 10.43 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు. గురిందర్వీర్ సింగ్ 2021, 2024 నేషనల్ ఇంటర్ స్టేట్ చాంపియన్‌షిప్‌తో పాటు, 2024 ఫెడరేషన్ కప్‌లో గోల్డ్ మెడల్ సాధించాడు.




## రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో..
# మనీషాకు స్వర్ణం
## అంతిమ్‌కు కాంస్యం

**న్యూఢిల్లీ:** ఆసియా సీనియర్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్ మహిళల ఫ్రీస్టయిల్ విభాగంలో భారత్ రెజ్లర్ మనీషా భన్వల్ పసిడి పతకాన్ని కైవసం చేసుకుంది. అలాగే యువ రెజ్లర్ అంతిమ్ పంఘాల్ కాంస్యాన్ని సాధించిది. జోర్డాన్‌లో హోరాహోరీగా సాగిన మహిళల 62 కేజీల విభాగం ఫైనల్లో మనీషా 8-7 పాయింట్ల తేడాతో కొరియాకు చెందిన ఓక్ జే కిమ్‌పై విజయం సాధించింది. ఒక దశలో 2-7తో వెనుకంజలో నిలిచిన మనీషా చివరి నిముషంలో అసమాన పోరాటంతో వరుసగా 6 పాయింట్లు సాధించి బంగారు పతకాన్ని చేజిక్కించుకుంది. ఆసియా చాంపియన్‌షిప్‌లో 3 కాంస్యలు గెలిచిన మనీషాకు ఇదే తొలి స్వర్ణం కాగా, సెమీ ఫైనల్లో 5-1తో బిలిమ్‌బెక్ కైజీపై విజయం సాధించింది. అంతకు ముందు కజకిస్తాన్‌కు చెందిన టైనిస్ దుబెక్, కొరియాకు చెందిన హాన్‌బిట్ లీ పై ఏకపక్ష విజయాలతో మనీషా సెమీస్‌కు దూసుకెళ్లింది. కాగా 2021 ఆసియా చాంపియన్‌షిప్ తర్వాత ఈ పోటీల్లో భారత్‌కు ఇదే తొలి పసిడి పతకం కావడం విశేషం. ఆ పోటీల్లో భారత్ తరపున వినేశ్ ఫోగాట్, సరితా మోర్ భారత్ తరపున సర్వర్ణాలు గెలిచారు. ఈ ఆసియా చాంపియన్‌షిప్‌లో యువ రెజ్లర్ అంతిమ్ పంఘాల్ మహిళల 53 కేజీల విభాగంలో కాంస్యం కైవసం చేసుకుంది. సెమీ ఫైనల్లో జపాన్‌కు చెందిన మోయో కియోకా చేతిలో ఓడిన అంతిమ్ కాస్య పతక పోరులో సత్తా చాటింది. 57 కేజీల విభాగంలో నేహ శర్మ, 65 కేజీ విభాగంలో మోనిక, 72 కేజీల విభాగంలో జ్యోతి వెరివాల్ మెడల్ రౌండ్స్‌కు అర్హత సాధించలేకపోయారు. ఈ టోర్నీలో భారత్ 1 స్వర్ణం, 1 రజతం, 6 కాంస్యాలతో మొత్తం 8 పతకాలు సాధించగా, పురుషుల ఫ్రీస్టయిల్ పోటీలు ఈ నెల 30వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి.

# టాప్ ప్లేస్‌లో ఆర్సీబి
## సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐదో స్థానం
## ఏడో స్థానంలో సీఎస్కే

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 సీజన్ రెండో వారంలో అడుగుపెట్టింది. ఈ సీజన్‌లో అన్ని జట్లలో మార్పులు జరగడంతో మ్యాచ్‌లు కూడా చాలా ఆసక్తికరంగా సాగుతున్నాయి. తొలి మ్యాచ్‌లో గెలిచిన జట్లు రెండో మ్యాచ్‌లో ఓడిపోతుండగా, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు మాత్రం వరుస విజయాలతో దూసుకుపోతోంది. రాజస్థాన్ రాయల్స్ జట్టు ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ ఓడిపోయి పాయింట్ల పట్టికలో లాస్ట్ ప్లేస్‌లో కొనసాగుతోంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు వరుస విజయాలతో పాయింట్ల పట్టికలో దూసుకుపోతోంది. ఆర్సీబీ జట్టు ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ విజయం సాధించింది. కోల్‌కతాతో జరిగిన ఆరంభ మ్యాచ్‌లో ఆర్సీబీ గెలుపొందగా, చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో మెమరబుల్ విక్టరీ అందుకుంది. ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ విజయం సాధించి 2.26 నెట్ రన్‌రేట్ నాలుగు పాయింట్లతో టాప్ ప్లేస్‌లో ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై గ్రాండ్ విక్టరీ అందుకున్న లక్నో సూపర్ జెయింట్స్ జట్టు రెండో స్థానంలో ఉంది. రెండు మ్యాచ్‌లు ఆడిన లక్నో 0.93 రన్‌రేట్‌తో ఒక మ్యాచ్‌లో ఓడి, మరో మ్యాచ్‌లో గెలిచింది. శ్రేయాస్ అయ్యర్ సారథ్యంలోని పంజాబ్ కింగ్స్ ఆడిన ఒక్క మ్యాచ్‌లో గెలిచి 0.550 రన్‌రేట్‌తో మూడో స్థానంలో ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కూడా ఒక మ్యాచ్ ఆడి అందులో గెలిచింది. 0.371 రన్‌రేట్‌తో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు రెండు మ్యాచ్‌లు ఆడి ఒక మ్యాచ్‌లో ఓడింది. దాంతో 0.128 పాయింట్లతో ఐదో స్థానానికి పడిపోయింది. కోల్‌కతా నైట్ రైడర్స్ రాజస్థాన్ రాయల్స్‌పై విజయంతో ఆరో స్థానానికి వచ్చింది. ఆర్సీబీపై ఘోర పరాజయం పాలయిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఏడో స్థానానికి పడిపోయింది. 1.013 పాయింట్లతో కోల్‌కతా తర్వాత స్థానంలో ఉంది. ముంబయి ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ జట్లు ఆడిన తొలి మ్యాచ్‌లలో ఓడి ఎనిమిది, తొమ్మిది స్థానాల్లో ఉన్నాయి. ప్రతి ఏడాది పాయింట్ల పట్టికలో టాప్‌లో కనిపించే రాజస్థాన్ రాయల్స్ మాత్రం ఈ సీజన్‌లో అట్టడుగున పడి ఉంది. ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ ఓడిపోయి ఆర్ ఆర్ పదో స్థానంలో ఉంది. తొలి మ్యాచ్‌లో సన్‌రైజర్స్‌పై, రెండో మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై రాజస్థాన్ రాయల్స్ జట్టు ఓటమిపాలయింది.




# వన్డేల్లోనూ పాక్ ఘోర ఓటమి
## 73 రన్స్ తేడాతో న్యూజిలాండ్ తొలి విజయం

**న్యూఢిల్లీ:** ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను కోల్పోయిన పాకిస్థాన్, తాజాగా వన్డేల్లోనూ అదే పరాజయాన్ని ప్రారంభించింది. పరిమితి ఓవర్ల సిరీస్‌ల కోసం న్యూజిలాండ్‌లో పర్యటిస్తున్న పాకిస్థాన్ జట్టు వరుస పరాజయాలతో దూసుకుపోతోంది. ఈ పర్యటనలో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 1-4 తేడాతో కోల్పోయిన పాకిస్థాన్ తదుపరి ప్రారంభమైన వన్డే సిరీస్‌లోని తొలి మ్యాచ్‌ను కూడా ఘోర పరాజయంతో ప్రారంభించింది. న్యూజిలాండ్‌లోని నేపియర్ వేదికగా శనివారం జరిగిన వన్డే తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్ 73 పరుగుల తేడాతో ఓటమిని మూటుగట్టుకుంది. టాస్ గెలిచి తొలుత బౌలింగ్ చేసిన ఆ జట్టు ప్రత్యర్థిని భారీ స్కోర్ చేయనిచ్చింది. టీ20లో రాణించిన హారిస్ రౌఫ్ (10-1-38-2) ఒక్కడే ఈ మ్యాచ్‌లోనూ రాణించాడు. ఇర్ఫాన్ ఖాన్ (5-0-51-3), అకీఫ్ జావెద్ (10-1-55-2), నసీం షా (10-1-60-1), మొహమ్మద్ అలీ (10-0-53-1) వికెట్లు తీసినా ధారళంగా పరుగులు సమర్పించుకున్నారు. ఫలితంగా న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లు నష్టానికి 344 పరుగులు చేసింది. న్యూజిలాండ్ బ్యాటర్లలో మార్క్ ఛాప్‌మన్ (111 బంతుల్లో 132, 13 ఫోర్లు, 6 సిక్సర్లు) శతకొట్టాడు. డారిల్ మిచెల్ (84 బంతుల్లో 76, 4 ఫోర్లు, 4 సిక్సర్లు) అర్ధ సెంచరీతో విరుచుకుపడ్డారు. కెరీర్‌లో తొలి మ్యాచ్ ఆడుతున్న ముహమ్మద్ అబ్బాస్ దుమ్ము రేపాడు. అతడు 26 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 52 పరుగులు చేశాడు. ఇక 50 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉండిన న్యూజిలాండ్‌ను చాప్‌మన్, మిచెల్ ఆదుకుని నాలుగో వికెట్‌కు 199 పరుగులు జోడించి భారీ స్కోర్ చేయడానికి దోహదపడ్డారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో పాకిస్థాన్‌కు శుభారంభం లభించింది. ఓపెనర్లు అబ్దుల్లా షఫీక్ (36), ఉస్మాన్ ఖాన్ (39) తొలి వికెట్‌కు 83 పరుగులు జోడించారు. అయితే వీరిద్దరూ 5 పరుగుల వ్యవధిలో ఔటయ్యారు. తర్వాత బాబర్ అజమ్ (76), మొహమ్మద్ రిజ్వాన్ (30), సల్మాన్ అఘా (58) సాయంతో ఇన్నింగ్స్‌ను నిర్మించాడు. బాబర్ 249 పరుగుల స్కోర్ వద్ద నాలుగో వికెట్‌గా వెనుదిరిగాడు. తదుపరి పాక్ ఇన్నింగ్స్ పేకమేడలా కుప్పకూలింది. 22 పరుగుల వ్యవధిలో మిగిలిన 6 వికెట్లు కోల్పోయి ఘోర పరాజయాన్ని చవిచూసింది. బాబర్ ఔట్ కావడంతో పాక్ ఇన్నింగ్స్ ఒక్కసారిగా పతనమ ఐంది. పాక్ చివరి వరుస ఆటగాళ్లుఓ ముగ్గురు ఒక్క పరుగు చేయగా, ఇద్దరు డకౌట్లయ్యారు. చివర్లో నాథన్ స్మిత్ (8-1-0-60-4) చెలరేగి పాక్ ఇన్నింగ్స్‌ను దెబ్బతీశాడు. ఈ సిరీస్‌లో రెండో వన్డే ఏప్రిల్ 2న హ్యామిల్టన్‌లో జరగనుంది.

# గోల్డ్ బాండ్స్ ఉన్న వారికి ఆర్‌బిఐ అలర్ట్..

**న్యూఢిల్లీ, మార్చి 29:** సాధారణంగా భారతదేశంలో బంగారాన్ని ఆభరణాలు కిందే ఎక్కువ మంది కొంటూ ఉంటారు. అందువల్ల దేశంలో బంగారం దిగుమతులు భారీగా పెరిగాయి. బంగారం దిగుమతులను కంట్రోల్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం గోల్డ్ బాండ్స్ జారీ మొదలుపెట్టింది. ముఖ్యంగా పెట్టుబడిలా బంగారం కొనుగోలు చేసే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ గోల్డ్ బాండ్స్‌ను కొనుగోలు చేశారు. అయితే ఎస్‌జీబీలో పెట్టుబడి పెట్టి, దానిని ముందస్తుగా రీడీమ్ చేసుకోవాలని ప్లాన్ చేసే ఆర్‌బీఐ గుడ్ న్యూస్ చెప్పింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏప్రిల్ 2025 కోసం ఎస్‌జీబీ ప్రీ మెచ్యూర్ తేదీలను ప్రకటించింది. ఈ ప్రకటన ద్వారా మూడు ఎస్‌జీబీ సిరీస్‌ల మెచ్యూరిటీ కంటేముందే ఉపసంహరించుకునేందుకు అవకాశం ఇచ్చారు. ఆర్‌బీఐ తెలిపిన వివరాల ప్రకారం మూడు సిరీస్‌ల ఎస్‌జీబీ బాంద్రలను ఏప్రిల్ 2025 నాటికి ముందస్తుగా రీడీమ్ చేసుకోవచ్చు. ఎస్‌జీబీ 2017-18 సిరీస్ వి బాండ్లు అంటే అక్టోబర్ 16, 2017న జారీ చేశారు. ఈ బాండ్లను ఏప్రిల్ 16, 2025న విత్‌డ్రా చేసుకోవచ్చు. ఎస్‌జీబీ 2017-18 సిరీస్ బాండ్లను అక్టోబర్ 23, 2017న జారీ చేశారు. ఈ బాండ్లను ఏప్రిల్ 23, 2025న ప్రీ మెచ్యూర్ స్కీమ్‌లో భాగంగా విత్‌డ్రా చేసుకోవచ్చు. ఎస్‌జీబీ 2017-18 సిరీస్ వి బాండ్లను ఇది అక్టోబర్ 30, 2017న జారీ చేశారు. వీటిని ఏప్రిల్ 30, 2025న ఉపసంహరించుకోవచ్చు. ప్రీ మెచ్యూర్ ధర నిర్ణయం ఇలా ఎస్‌జీబీ పథకం కింద ఇండియా బులియన్ అండ్ జ్యూయెలర్స్ అసోసియేషన్ లిమిటెడ్ ప్రచురించిన గత మూడు ట్రేడింగ్ రోజుల లో 999స్వచ్ఛత కలిగినబంగారం సగటుధర ఆధారంగా బంగారు బాండ్ల ప్రీ మెచ్యూర్ ధర నిర్ణహిస్తారు. ఈ ఎస్‌జీబీ పథకాన్ని 2015-16 కేంద్రబడ్జెట్‌లో ప్రకటించారు. చివరిఎస్‌జీబీ బాండ్లను ఫిబ్రవరి 2024లో జారీ చేశారు. ఈ పథకం కింద, పెట్టుబడిదారులు పెరుగుతున్న బంగారం ధరల ప్రయోజనాన్ని పొందడంతో పాటు ఏటా 2.5 శాతం వడ్డీని కూడా పొంద వచ్చు.




# 'ఎక్స్'ను విక్రయించిన ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, మార్చి 29:** బిలియనీర్ ఎలాన్ మస్క్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రముఖ సామాజిక మాధ్యమం 'ఎక్స్'ను విక్రయించినట్లు ప్రకటించారు. అయితే అది బయటి వ్యక్తులకు కాదు, మస్క్ నేతృత్వంలోని కృత్రిమ మేధ అంకుర సంస్థ 'ఎక్స్ఏఐ'కే విక్రయించారు. ఈ మేరకు మస్క్ 'ఎక్స్'లో పోస్టు చేశారు. 33 బిలియన్ డాలర్లకు ఎక్స్‌ను అమ్మివేసినట్లు మస్క్ ప్రకటించారు. సామర్థ్యాన్ని, ఎక్స్‌కు అనుసంధానిచడం ద్వారా ఉత్తమ ఫలితాలు రాబట్ట వచ్చని మస్క్ తన పోస్టులో పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు సలహాదారుగా వ్యవహరిస్తున్న మస్క్, టెస్లా, స్పేస్ఎక్స్ సిఇఒగానూ కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 2022లో 'ట్విటర్'ను మస్క్ 44 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు. అనంతరం దాని పేరును 'ఎక్స్'గా మార్చేశారు. ఎక్స్‌ను సంతం చేసుకున్న తర్వాత సిబ్బందిని తొలగించడం, ద్వేశపూరిత ప్రసంగాలు అప్పట్లో ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. చాట్‌జిపిటికి పోటీగా గతేడాది మస్క్ 'ఎక్స్ఏఐ' పేరుతో అంకుర సంస్థను ప్రారంభించారు. ఎక్స్ఏఐ, ఎక్స్ భవిష్యత్‌లు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. డేటా మోడల్స్‌ను అనుసంధానం చేయడం ద్వారా మరిన్ని ఉత్తమ ఫలితాలురాబట్టేందుకు ముందడుగు వేస్తున్నాం. ఎక్స్ఏఐ అధునా తన సామర్థ్యం ఎక్స్ పరిధిని మరింత పెంచుతుంది అని మస్క్ పేర్కొన్నారు. ఈ రెండు సంస్థల కల యిక కోట్లాది మంది ప్రజలకు అత్యద్భుత అనుభూతిని అందిస్తుందని మస్క్ అన్నారు. తాజాగా ఎక్స్ఏఐ విలువను 80 బిలియన్ డాలర్లుగా నిర్ధరించారు. ఎక్స్ఏఐ అధునాత ఏఐ



# వాణిజ్యం

**ముంబై, మార్చి 29:** ఒకప్పుడు బ్యాంక్‌కు వెళ్లనిదే పనులు జరిగేవి కావు. సాంకేతికత అందుబాటులోకి వచ్చాక మొబైల్‌లోనే దాదాపు అన్ని ఆర్థిక కార్యకలాపాలూ జరిగిపోతున్నాయి. అయితే, బంగారం తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవాలన్నా, లాకర్‌లో వస్తువులు దాయాలన్నా బ్యాంకులకు వెళ్లాల్సిందే. ఇవి కాకుండా ఇతర ఏ పని మీద బ్యాంకుకు వెళ్లాల్సి వస్తే.. ముందుగా ప్లాన్ చేసుకోవాలి. తీరా ఆ రోజు సెలవు అని తెలిస్తే ఇబ్బంది పడాల్సి రావొచ్చు.


# ఏప్రిల్‌లో బ్యాంకు సెలవులు..

కాబట్టి బ్యాంకు శాఖలు పనిచేసే రోజులు తెలుసుకోవాలి. ఏప్రిల్ నెలలో చాలా రోజులు బ్యాంకులకు సెలవులు వస్తున్నాయి. దేశవ్యాప్తంగా శని, ఆదివారాలతో కలిపి దాదాపు 15 రోజుల పాటు బ్యాంకులకు సెలవులు రానున్నాయి. స్థానిక పండగల దృష్ట్యా రాష్ట్రాలకు, రాష్ట్రాలకు మధ్య సెలవుల్లో వ్యత్యాసం ఉంటుంది. ఏప్రిల్ 1న ఆర్థిక సంవత్సరం ప్రారంభం నేపథ్యంలో ఖాతాల సర్దుబాటు దృష్ట్యా బ్యాంకులు సాధారణ కార్యకలాపాలు నిర్వహించవు. ఇక ఏప్రిల్ 5న బాబూ జగ్జీవన్ రామ్ జయంతి, 14న అంబేద్కర్ జయంతి, 18న గుడ్ ఫ్రైడే కారణంగా తెలంగాణలో బ్యాంకులకు సెలవులు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని బ్యాంకులకు జగ్జీవన్‌రామ్ జయంతి రోజు మినహా తెలంగాణ మాదిరిగానే ఏప్రిల్ 1, 14, 18 తేదీల్లో బ్యాంకులు పనిచేయవు. శని, ఆదివారాలు కలుపుకొంటే ఏప్రిల్ నెలలో తెలంగాణలో మొత్తం 11 రోజులు, ఆంధ్రప్రదేశ్‌లో 10 రోజులు బ్యాంకులు పనిచేయవు.




# ఇంధన రంగంలో పెరుగుతున్న నియామకాలు!

**న్యూఢిల్లీ, మార్చి 29:** జాబ్ మార్కెట్లో పునరుత్పాదక ఇంధన రంగం హవా కొనసాగుతూనే ఉంది. 2025 ఏడాదికి కూడా అధిక సంఖ్యలో ఉద్యోగాలను సృష్టిస్తుందని తాజా నివేదిక వెల్లడించింది. 2025లో ఈ రంగంలో ఏకంగా 18.9శాతం నియామకాలు పెరుగుతాయని అంచనా వేసింది. పునరుత్పాదక ఇంధన రంగంలో నియామకాల జోరు 2024 లో 23.7శాతం ఉండగా, 2023లో8.5శాతం, 2022లో 10.4శాతంగా ఉంది. 2030 నాటికి 500 గిగావాట్స్ శిలాజేతర ఇంధన సామర్థ్యం పెంచేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో మునుముందు ఈ రంగంలో ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు గణనీయంగా పెరగనున్నాయి. ముఖ్యంగా పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన, నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్, పిఎం కుసుమ్, సోలార్ పివి మాడ్యూల్ పిఎల్ఐ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలు పునరుత్పాదక ఇంధన రంగంలో వృద్ధిని సాధించడంలో కీలక పాత్ర పోషించాయి. ఈ విధానాలు శ్రామిక శక్తి విస్తరణ, నైపుణ్య అభివృద్ధికి గణనీయంగా దోహదపడుతున్నట్లు నివేదిక పేర్కొంది.కంపెనీలు సామర్థ్యాన్ని పెంచడానికి డిజిటల్ ఆవిష్కరణలను ఎక్కువగా అవలంబిస్తున్నందున సౌర, పవన, హైబ్రిడ్ ఇంధన వ్యవస్థలలో సాంకేతికత ఆధారిత రోల్స్‌కు డిమాండ్ పెరుగుతున్నట్లు నివేదిక వెల్లడించింది. ముఖ్యంగా సోలార్ ప్యానెల్ ఇన్‌స్టాలర్లు, ఎనర్జీ ఆడిటర్లు, ఆపరేషనల్ సపోర్ట్ నిపుణులతో పాటు, సోలార్ పివి టెక్నీషియన్లు, రూఫర్లు, ప్రొడక్షన్ ఆపరేటర్లు, స్టోరేజ్ ఆపరేటర్లు, వేస్ట్ మేనేజ్‌మెంట్ స్పెషలిస్టుల అవసరం పెరుగుతున్నట్లు నివేదిక తెలిపింది. దేశంలో సౌరశక్తి ఉత్పత్తిలో అగ్రగామిగా ఉన్న రాజస్థాన్, గుజరాత్, కర్ణాటక,యు తమిళనాడు వంటి రాష్ట్రాలు ఈ రంగంలో ఉపాధి కల్పనలో ముందంజలో ఉన్నాయి. ఆయా రాష్ట్రాల్ల సౌరశక్తి ప్లాంట్లు అత్యధికంగా ఉన్నాయి. అంతే కాకుండా ఈ రంగంలో కాంట్రాక్టు ఉద్యోగుల్లో 44.1శాతం మంది ఐటీఐ లేదా డిప్లొమా, 28.9శాతం గ్రాడ్యుయేట్లు, 14.6శాతం 12వ తరగతి ఉత్తీర్ణత, 4.1శాతం పోస్ట్ గ్రాడ్యుయేట్లు ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. అధిక యువత ఈ రంగంలో పని చేస్తున్నారు. దాదాపు 54.8శాతం మంది ఉద్యోగులు 26 నుంచి 35 ఏళ్ల వయస్సు గలవారే కావడం విశేషం. ఇక అనుభవజ్ఞులైన 35-40 ఏళ్ల వయసున్న నిపుణులు 16శాతం మంది, 40 ఏళ్లకు పైబడిన ఉద్యోగులు 18.2శాతం మంది మాత్రమే ఉన్నారు.



# భారత్-అమెరికా మధ్య బలమైన భాగస్వామ్యం: పియూష్ గోయల్

**ముంబై, మార్చి 29:** భారత దేశం అమెరికా సంబంధం విస్తరిస్తున్నందుకు వాణిజ్యం, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ విశ్వాసం వ్యక్తం చేశారు. రెండు దేశాలకు పరస్పర ప్రయోజనాలను పెంపొందుతాయన్నారు. ఈ సందర్భంగా వాణిజ్య చర్చలు, భౌగోళిక రాజకీయ గతిశీలతతోపాటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య బలమైన వ్యక్తిగత బంధాన్ని కేంద్ర మంత్రి వెల్లడించారు. ట్రంప్ పాలన సమయంలో విధించిన సుంకాలను ప్రస్తావిస్తూ,చర్చలు సానుకూలంగా సాగుతున్నాయన్నారు. ఈ సంవత్సరం శరదృతువు నాటికి ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే అవకాశం ఉందని గోయల్ హామీ ఇచ్చారు. ఈ చర్చల గోప్య స్వభా వాన్ని చెబుతూనే, బలమైన మోదీట్రంప్ సంబంధం భారత దేశానికి అనుకూలమైన ఫలి తాన్ని ఇస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వివరాలు బహిరంగంగా కాకుండా, మూసిన తలుపుల వెనుక బయటకు వస్తున్నాయి అని ఆయన పునరుద్ఘాటించారు. భారత దేశం అమెరికా భాగస్వామ్యం శక్తివంతమైందని గోయల్ అన్నారు. ఇది ప్రపంచ వేదికపై ఒకరి బలాలను మరొకరు విస్తృతం చేస్తుంది. మోదీ - ట్రంప్ మధ్య వ్యక్తిగత సంబంధం సున్నితమైన చర్చలను సులభతరం చేయడానికి, సహకార స్ఫూర్తిని పెంపొందించడానికి దోహదపడిందని ఆయన ప్రశంసించారు. ఒపిఎం మోదీకి ట్రంప్‌తో ఉన్న వ్యక్తిగత సంబంధం మాకు పనిని సులభతరం చేస్తోంది అని ఆయన అన్నారు. న్యాయవ్యవస్థ, స్వేచ్ఛా మీడియా వంటి అంశాలతో పాటు, భారతదేశం ప్రపంచ ప్రభావం పెరుగుతోందని గోయల్ అన్నారు. వాణిజ్య, భౌగోళిక రాజకీయ భాగస్వామ్యాలను కోరుకునే అభివృద్ధి చెందిన దేశాల విశ్వాసం, గౌరవాన్ని సంపాదించుకున్నాయని ఆయన అన్నారు. అంతర్జాతీయ ఒప్పందాలలో పరస్పర ప్రయోజనకరమైన ఫలితాలను నిర్ధారించుకుంటూ, తన సొంత ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడంలో భారతదేశం నిబద్ధతతో ఉందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.



# టివిని దాటేసిన డిజిటల్ మీడియా

**న్యూఢిల్లీ, మార్చి 29:** దేశీయంగా డిజిటల్ మీడియా జోరుగా వృద్ధి చెందుతోంది. 2024 లో సాంప్రదాయ టివి మాధ్యమాన్ని కూడా దాటేసి మీడియా, వినోద రంగంలో (ఎంఅండ్ఇ)అతిపెద్ద సెగ్మెంట్‌గా ఆవిర్భవించింది. మొత్తం ఆదాయాల్లో 32శాతం వాటాను దక్కించుకుంది. పరిశ్రమల సమాఖ్య ఫిక్కీ-ఇవై నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం 2026లో ప్రకటనలపై ఆదాయాలపరంగా రూ.1లక్ష కోట్ల మార్కును అధిగమించే తొలి ఎంఅండ్ఇ విభాగంగా డిజిటల్ మీడియా నిలవనుంది. దేశీయ ఎంఅండ్ఇ రంగం వచ్చే మూడేళ్లలో 7శాతం వృద్ధితో రూ.3లక్షల కోట్ల స్థాయిని దాటుతుందని నివేదిక వివరించింది. 2024లో దేశీయ ఎంఅండ్ఇ రంగం రూ.2.5లక్షల కోట్ల స్థాయికి చేరుకోగా, స్థూల దేశీయోత్పత్తిలో 0.73శాతం వాటాను దక్కించుకుంది. ఈ పరిశ్రమ 2025లో 7.2శాతం వృద్ధిచెంది రూ.2.7 లక్షల కోట్లకు, ఆ తర్వాత 7శాతం వార్షికవృద్ధి రేటుతో 2027 నాటికి రూ.3.1 లక్షల కోట్ల స్థాయికి చేరుకుంటుంది అని నివేదిక వివరించింది. ఈ భారీ వృద్ధికి వినూత్న వ్యాపార విధానాలు, వ్యూహాత్మక భాగస్వామ్యాలు, పరిశ్రమలో స్థిరీకరణ తదితర అంశాలు తోడ్పడనున్నాయి.దేశీయఎంఅండ్ఇ రంగం 2023లో 8.3శాతం పెరగ్గా, గతేడాది 3.3శాతం వృద్ధి చెందింది. సబ్‌స్క్రిప్షన్ ఆదాయాలు తగ్గడం, భారత్‌కి యాని మేషన్, విఎఫ్ఎక్స్ ఔట్‌సోర్సింగ్ వర్క్ తగ్గిపోవడం వంటి అంశాలు ఇందుకు కారణం. మరోవైపుఇ-కామర్స్ వెబ్‌సైట్లు సహా డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై ప్రకటనలు, ప్రీమియం డిజిటల్ అవుటాఫ్ హోమ్ (ఒఒహెచ్) మీడియాకు డిమాండ్ పెరగడంతో పరిశ్రమ అడ్వర్టైజింగ్ ఆదాయాలు 8.1శాతం పెరిగాయి. డిజిటల్ మీడియా 17శాతం, లైవ్ ఈవెంట్లు 15శాతం, ఒఒహెచ్ మీడియా 10శాతం ఈ వృద్ధికి దోహదపడ్డాయి. డిజిటల్ వినియోగం వేగవంత మవుతుండడం, వినియోగదారుల ప్రాధాన్యతలు మారుతున్నాయన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.